Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శ్రీ శంకరాచార్య

పింగళి సూర్యసుందరం

DONATI

Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

Forwarded free of cost, and with the compliments of the Department of Education, Government of India New Delhi.

శంకరాచార్య

8629

పింగళి సూర్యసుందరం

ఆంగ్ల మూలం

మాడుగుల ఇందుశేఖర శాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"Sri Sankaracharya" by P.S. Sundaram
Translation of "The Acharya" in English by I.S. Madugula.

(Copyright of the original vests in Motilal Banarsidas, Publishers Pvt. Ltd. Delhi)

మొదటి కూర్పు : 1000 కాపీలు 1993
వెల : 30 రూపాయిలు
హక్కులు అనువాదకునివి
ప్రతులకు :
1. పి.ఎస్.సుందరం
8-3-970, శ్రీనగర్ కాలనీ,
హైదరాబాద్ - 500 873
ఫోన్ : 221663

2. విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్
విజ్ఞాన్ భవన్
4-1-435, బ్యాంక్ స్ట్రీట్,
హైదరాబాద్ - 500 001.

3. విశాలాంధ్ర బుక్ హౌస్
విజయవాడ, హైదరాబాదు, విశాఖపట్నం, తిరుపతి, కాకినాడ.

ముద్రణ : సమతాపవర్ ప్రెస్
లింగంపల్లి, హైదరాబాదు - 500 027.
ఫోన్ : 665071

This book is published with financial assistance of :-

1. Tirumala Tirupati Devasthanams, Tirupathi under their Scheme, "Aid to Publish religious books" and

2. Sri Ramanachala Trust, Bangalore.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సమర్పణము

"బ్రహ్మకడిగిన పాదము"లకు

భక్తితో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విషయసూచిక

		పుట
	అనువాదకుని వినతి	i
	ఉపోద్ఘాతం (ఇంగ్లీషు పుస్తకంలో)	iii
	ప్రస్తావన	vi
.	సనందనుడు ఆచార్యుని కలిసికోవటం	1
.	కాలడిలో శంకరుని జననం	4
.	రాజశేఖర భూపాలుడు శంకరుని సందర్శించటం	11
.	శంకరుని పరిత్యాగం	14
.	గోవిందపాదుడు శంకరుని శిష్యునిగా స్వీకరించటం	19
.	శంకరుడిప్పుడు ఆచార్యుడు	26
.	సనందనుడు పద్మపాదుడగుట	31
.	వ్యాసమహర్షి ఆచార్యుని పరీక్షించుట	33
.	గురుశిష్యుల లక్షణాలు	37
0.	కుమారిలుని ఆత్మాహుతి	42
1.	భారతీ విశ్వరూపుల వివాహం	48
2.	మండన మిశ్రునితో సమావేశం	53
3.	వాదోపవాదములు	59
4.	మండనుని ఓటమి – అద్వైత సిద్ధాంతావలంబన	66
5.	మండనుని ఆఖరి సందేహం	76
6.	కాపాలికుడు ఆచార్యుని శిరస్సును కోరటం	79
7.	హస్తామలకుడు బృందంలో చేరటం	84
8.	నాల్గవ శిష్యుడు, తోటకుడు	87
9.	"బ్రహ్మం" గురించిన బోధన	90
0.	శిష్యుల మధ్య పోటీ	94

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

		పుట
21.	పద్మపాదుని రామేశ్వర యాత్ర	98
22.	మాతృవియోగం	104
23.	ఒక వేదపిల్లవానికీ, అతని తల్లికీ ఆచార్యుల వారు ఊరట కల్పించుట	107
24.	పాండిత్యం యొక్క స్థానం.	111
25.	వేదాంతం ఎందుకు?	115
26.	శివభక్తుడు, నీలకంఠుడు	119
27.	సత్యం గురించిన అపోహలు	123
28.	ఆచార్యులపై దుష్టమంత్ర ప్రయోగం	129
29.	సర్వజ్ఞతా పీఠాన్ని ఆచార్యుల వారధిరోహించటం	132
30.	మరికొన్ని ప్రశ్నలకు సమాధానాలు	138
31.	విలక్షణతకిది అంతమా – లేక ఆరంభమా.	146
	చివరిమాట.	152

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనువాదకుని వినతి

"శ్రుతిస్మృతి పురాణామాలయం కరుణాలయం
నమామి భగవత్పాదశంకరం లోక శంకరం"

భారతీయ సంస్కృతి గురించి స్థూలంగా నైనా తెలిసిన వారికి శ్రీశంకరాచార్యులవారి జీవితచరిత్ర రేఖామాత్రంగానైనా తెలిసి ఉంటుంది. వారి జీవిత చరిత్ర ఎంత ప్రసిద్ధమో, వారికి సంబంధించిన వాఙ్మయం కూడా అంత విస్తృతమే. అటువంటి వారి గురించి మరొక పుస్తకం ఎందుకనుకుంటారేమో, ఇది కేవలం జీవిత చరిత్రా కాదు, కేవల కల్పనా కాదు. రెంటి సమ్మేళనమూను. కథ పాతదే అయినా, కథనంలో కొత్తదనముంది. భగవత్పాదుల మొదటి శిష్యుడు పద్మపాదుడు. అతను గురువుగారి బోధనలకు వారి జీవిత చరిత్రను జోడించి మనకి చెప్తున్నట్టు ఊహించి శ్రీ మాడుగుల ఇందుశేఖర శాస్త్రిగారు ఇంగ్లీషులో "ది ఆచార్య" అన్న పుస్తకాన్ని ప్రచురించారు. ఒక నవల లాగ సాగిపోయే ఆ పుస్తకాన్ని చదివి, సమ్మోహితుడనై ఈ అనువాదాన్ని చేశాను. ఈ అనువాదం మూలవిధేయం. తన పుస్తకాన్ని అనువదించటానికి అనుమతి నివ్వటమే కాక, నా అనువాద భాగాలని కొన్నింటిని చదివి, ఆమోదించిన శ్రీ శాస్త్రిగారికి కృతజ్ఞుణ్ణి.

కొందరి మైత్రి అమూల్యమైనది. నాకు ప్రొఫెసర్ కె. సుబ్రహ్మణ్యం గారి మైత్రి అటువంటిది. ఇంగ్లీషు దినపత్రిక 'హిందూ'ని చదివే వారికి, "Know your English" అన్న శీర్షికను నిర్వహించేవారుగా వీరు సుపరిచితులు. వీరు ఎంతటి విద్వాంసులో అంతటి నిరాడంబరులు. అతి చిన్న వయస్సులోనే భగవాన్ శ్రీ రమణ మహర్షి సాన్నిధ్యానికి నోచుకున్న వీరు, అనుష్ఠాన వేదాంతులు. హైదరాబాదులోని "రమణ కేంద్ర" స్థాపకులు. "ది ఆచార్య"ని నాకు చదవమంటూ ఇచ్చిన వారు వీరే. ఆ పుస్తకాన్ని చదివింతరువాత నేను అనువాదానికి పూనుకొన్నప్పటి నుండీ పుస్తక ప్రచురణ వరకూ శ్రీసుబ్రహ్మణ్యం గారు నాకిచ్చిన సహాయమూ, ప్రోత్సాహమూ అపరిమితం. వారికి కృతజ్ఞుణ్ణి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ పుస్తక ప్రచురణకు ఆర్థిక సహాయం చేసిన తిరుమల-తిరుపతి దేవస్థా
వారికీ, శ్రీ రమణాచల ట్రస్ట్ వారికీ కృతజ్ఞుణ్ణి. ఈ ఆర్థిక సహాయమే లేకపోతే,
పుస్తకం ప్రచురింపబడేదే కాదు.

ఇంగ్లీషు పుస్తకాన్ని చదివిన తర్వాత నాకు కలిగిన సంతృప్తిలో రవ్వంతై నా
అనువాదాన్ని చదివిన తర్వాత మీకు కలిగితే - నా ప్రయత్నం సఫలమైందనే భావిస్తా

పి.ఎస్. సుంద

శ్రీముఖ ఉగాది
24-3-1993
హైదరాబాద్.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉపోద్ఘాతం

(ఇంగ్లీషు పుస్తకంలో)

మానవాళికి శంకరుని ఆవశ్యకత ఉన్నదనీ, ఈ కథ అట్టి ఆవశ్యకత గురించిన ధ్యానమనీ నా ఉద్దేశం. అందువల్ల ఈ చిన్న ఉపోద్ఘాతం, అట్టి ధ్యానానికి సమాయత్త పరచేదవు తుంది. కాని, ధ్యానానికి సాధారణంగా సమాయత్తపరపబడటమంటూ ఉండదని మీరు భావిస్తే ఈ నాలుగు ముక్కలూ అనవసరమేమో కూడా!

ఈ కథలో క్రొత్త ఏమీలేదు, ఎటొచ్చీ, కథనంలోనే కొంత క్రొత్తదనం. గురువు గారంటే ఎంతో భక్తిగల శిష్యుడు, ఇంచుమించు గురువు గారంతటి మహనీయుడైన శిష్యుడు, గురువుగారి విశ్వాసానికి పాత్రుడైన శిష్యుడు, చెప్పినట్లు ఊహింప బడింది ఈ కథనం. ఈ కథని సురేశ్వరుడో, తోటకుడో, హస్తామలకుడో కూడా చెప్పి ఉండవచ్చు. వారంతా ప్రతిభాశాలురే. కాని వారందరిలోకీ పద్మపాదుడు ఒకింత ఉన్నతుడని నా భావం. అందగికంటె ముందు ఆచార్యులవారిని చేరినవాడు, అందరి కంటె వారితో ఎక్కువ కాలం గడిపినవాడు, అతడే. గురువు గారంటే ఆతనికి గల ఆత్మీయత, సాన్నిహిత్యం, ఇతరులకు అంతగా లేవేమో. సురేశ్వరుడు గొప్ప పండితుడు, తోటకుడు విశ్వసనీయమైన పరిచారకుడు, హస్తామలకుడు యోగి. వారికీ– గురువు గారికీ– పద్మపాదునికీ– గురువు గారికీ ఉన్నట్టు పాండిత్యపరంగా గాని, మేధాపరంగా గాని, వ్యక్తిగతంగా గాని అంత సాన్నిహిత్యం లేదేమో. కాబట్టి, అందరి కన్నా పద్మపాదుడే, గురువు గారి జీవిత కథని చెప్పటానికి అర్హుడేమో. ఇక్కడ మనం అర్హత గురించే మాట్లాడుతున్నాం. నిజానికి పద్మపాదుడు శంకరుని జీవిత చరిత్రని వ్రాయలేదు.

తాను గ్రంథాన్ని ఏ కారణం చేత వ్రాశానో చదువరులకు చెప్పే బాధ్యత ప్రతి రచయితకీ ఉంది. అద్వైతమంటే అంతో ఇంతో తెలిసిన ప్రతివారికీ శంకరుని జీవిత కథ తెలుసు. మళ్లీ చెప్పవలసిన అవసరమేమిటి? శంకరాచార్యుల వారు జీవితాన్ని ఎల్లా ఎదుర్కొన్నారో నన్న విషయం ఎన్నటికీ వృధాపునశ్చరణ కానేరదు. శంకరుని ఆయుఃప్రమాణం అతి స్వల్పమైనా అది మహనీయమైనదవటం ఒక చిత్రమైన విరోధాభాస! ఇటువంటిదే పారలౌకిక చింతనగల అనేక యోగులకూ ఉంది. ఆయన ఋషి, అయినా మానవాళి అంతటిలో అత్యంత మానవత కలవారు. ఏ కొడుకూ తల్లి పట్ల చూపలేని అనురాగం కలిగిన తనయుడాయన. ఆయనకు తన కుటుంబ మంటూ ఏమీలేదు, కాని; ఏ తండ్రీ చూపలేనంతటి వాత్సల్యాన్ని శిష్యులపట్ల చూపేవారు. వారు నిరంతరం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శుద్ధ చైతన్య పరివేష్మలై ఉండేవారు. అయినా తన ప్రతినిశ్వాసాన్ని మానవాళి వ్యాకులపాటును దూరం చేయటానికే వినియోగించారు. పరోపకారార్థమే జీవిస్తారు మహాత్ములు. అట్టివాడు శంకరుడు. ఒక్కమాటలో చెప్పాలంటే శంకరుడు మానవోత్తముడు, ఋషిపుంగవుడు, దేశిక సార్వభౌముడు. తనకోసం ఏమీ కొరుకోలేదాయన – వినగోరిన వారందరికీ సర్వమూ ధారపోశాడు.

శంకరుని కథని మళ్లీ చెప్పటంలో కొంత స్వార్థం కూడా ఉన్నదినాకు. ఆ కథని మళ్లీ వినాలనిపించింది! ఇంతకు పూర్వం వచ్చిన జీవిత చరిత్రల కంటె బాగా వ్రాయగలుగుతానని నా కెప్పుడూ తోచలేదు. అసలు వాటిమీదే నేనెంతో ఆధారపడ్డాను – ముఖ్యంగా రామకృష్ణ మిషన్ వారు ప్రచురించిన విద్యారణ్యుని గ్రంథానికి అనువాదంపై. కథా నాయకుని వ్యక్తిత్వాన్ని వెల్లడి చేసే కొన్ని సంఘటనలను మాత్రమే తీసుకొన్నాను. ఆయా వృత్తాంతాలను కూర్చాను. కథనంలో పాఠకునికి ఆసక్తి చివరి దాకా నిలవాలని గుర్తుంచుకొన్నాను. ఆ సంఘటనల గురించి ఎవరు ఏ విధంగా వ్యాఖ్యానించు కొన్నా. ఆ సంఘటనలు కూడా కథా గమనానికి తోడ్పడేలాగ ఉండాలి.

ఈ సంఘటనలను ఆచార్యుని ప్రబోధనలతో మేళవించాను. మన మనస్సులలో ఉండే ముఖ్య సమస్యలకి సంబంధించినవి కావటం వల్ల వాటి ప్రాముఖ్యం ఏలాగూ ఉంది. మన వయస్సుని బట్టీ, సంఘంలో స్థానాన్ని బట్టీ, ధార్మిక అభీష్టాలని బట్టీ మనకి గల అక్కరలు మారుతూంటాయి. సరిగ్గా ఈ పుస్తక వ్రాత ప్రతిని చదివిన చాలా మందికి, ఇందులోని రెండు పేటలూ – అంటే కథా, ప్రబోధమూ– సమపాళ్ళలో ఉన్నట్టు తోచింది. ప్రకృతీ, మనస్సూ– వీటి రహస్యాల గురించి తీవ్రమయిన చింతన జరుగుతున్న యుగం మనది. అట్టి యుగమే శంకరునిది, జీసెస్‌ది, బుద్ధునిదీను. మనమూ చింతనని కొనసాగిస్తూనే ఉంటాం. శంకరుని వంటి ప్రతిభావంతుల చింతన నుండి లబ్ధిని కూడా పొందుతూంటాం.

మీరు ఈ కథను మరచి పోవచ్చు "వేదాంతా"న్ని మరచి పోవచ్చు కాని 'చింతన' చేసుకునే వరం మీకున్నదన్న విషయాన్ని మాత్రం మిమ్మల్ని మరువనీయదీ పుస్తకం. మీ చుట్టూ ఉన్న ప్రపంచం గురించీ, జీవితం గురించీ, ఆఖరికి మీ గురించీ యోచించటం మానలేరని ఈ పుస్తకం జ్ఞాపకం చేస్తుందెప్పుడూ. ఇది మీకు.. మీకు... ఎక్కడున్నా సరే వర్తిస్తుంది.

ఏ పుస్తకానికైనా ఇంతకన్నా ప్రయోజనమేమి కావాలి?

* * *

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రస్తావన

ఆదిలో అంతా నిశ్శబ్దమే. ఆ నిశ్శబ్దానికి తన గురించి పూర్తిగా ఎరుకే. అది శక్తిమంతము, సచేతనము, నిరాకారము. అందువల్లే ఒక రూపాన్ని ఊహించు కొంది. నిరాకారమైనది పురుషుడు. నలుదెసలా పరికించి, ఆ నాలుగు వైపులకూ వ్యాప్తి చెందుతున్నట్లు గ్రహించింది. పురుషుడు నిదురించి తన గురించి కలగన్నాడు. అంతర్ముఖుడై తనని తాను గుర్తు పట్టాడు. పురుషుని సంపూర్ణంగా ఆవహించింది నిశ్శబ్దం. ఆ మౌనమే ఆత్మ. సర్వ వ్యాప్తమవటం వల్ల అదే పరబ్రహ్మం.

కల్పాంతరాలకు పురుషునికి తన నుండి ఎన్నో అంశలుత్పన్నమవాలని అనిపించింది. ఆ నిశ్శబ్దం నుండి, ఆ ఆత్మనుండి, ఆది పదార్థాన్ని కల్పించి విడిచాడు. అందుండే కొండలూ, కోనలూ, నదులూ, సాగరాలూ, ఆకాశమూ, విద్యుల్లతా, పక్షులూ, మృగాలూ, మానవులూ ఉద్భవించారు. నిశ్శబ్దం సజీవమయింది.

మరికొన్ని కల్పాంతరాలకు తమకూ ఆ ఆదిమ నిశ్శబ్దతకూ, తమ ఆత్మకూ పరమాత్మకూగల సంబంధాన్ని మరచారు జనం. ఆత్మే పరబ్రహ్మమనీ, తామే పరబ్రహ్మమనీ విస్మరించారు జనం. వారికి పునరావాసం కల్పించవలసిన అవసర మేర్పడింది. వారెవరో వారికి తెలియపరచటానికి అసాధారణమైన, నిరుపమానమైన, జగద్గురువనదగ్గ ఆచార్యుని అవసరమేర్పడింది. అట్టి పరమాచార్యుడు ఆది శంకరుడు.

* * *

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1

సనందనుడు ఆచార్యుని కలసికోవటం

నిన్న జరిగిన ఉదంతం వలె అంతా స్పష్టంగా గుర్తున్నది నాకు. ఇరవై వసంతాలు గడచినా, ఆ వసంతోదయవేళ తేజోవంతమైన మీ ముఖాన్ని చూచి, మీ పాదాక్రాంతుడనైన సంఘటన నాకు ఎంతో ప్రస్ఫుటంగా కనబడుతోంది. మణికర్ణిక ఘట్టం దగ్గర నిర్మలమైన జలాలలో ప్రతిబింబించిన ఆ ముఖవర్చస్సు పాదకమలాలని వికసింప చేసినట్టుంది! గంగా జలాలలో విహరిస్తున్న హంసలు మోసపోయాయి కదా– తూండ్లు లేకపోవటం వల్ల! కమలాలే ఉండెనాయె! అవి నీటిలో తలదించగానే ఆ సుమాలూ అదృశ్యమైనాయి. అవి ఇంకా అయోమయపడ్డాయి. ఎంత మనోహరదృశ్యమది! అసంఖ్యాకమయిన ఆలయ శిఖరాలొక వంక, అరుణసిక్తమై అనంతమైన జలప్రవాహమొకవంక. ఆ శిఖరాలనన్నిటినీ అధిగమించి, విశ్వనాథుని ఆలయగోపురమదిగో– ప్రాజ్ఞునికీ,పామరునికీ ఒకే రకపు పవిత్రపులోచనలతో హృదయాలు నిండిపోయాయి. అందరూ అంతర్ముఖులైనారు.

ఆత్మసంచలనాన్ని కలిగించే కాశీపుర ఔన్నత్యాన్నీ, సౌందర్యాన్నీ మీ వలె ఎవరు కొనియాడగలరు? దేవేంద్రుని నగర శోభను మించినది కదా కాశీనగర శోభ! కాని రెంటికీ ఒక తేడా ఉంది– భవబంధవిమోచనానికి దారి తెరిచే ద్వారం కాశికాపురి; భోగప్రియత్వాన్ని అధికం చేసుకోవటానికి దోహదకారి దేవేంద్రుని నగరం. ఆ నగర వాసులకు భోగాలే బంధాలు. మీరు అతిమనోహరంగా వర్ణించినట్టు, మన అంతరాంతరాలలో ఉండే జీవశక్తే కాశీ. స్వచ్ఛమై, నిర్మలమై ప్రవహించే జ్ఞానవాహినే జాహ్నవి. అందరూ కాశీకి ఆకర్షితులవటానికి కారణాలు రెండు ; అక్కడ బ్రతికి ఉన్నన్నాళ్లూ వారికి తమ నిజాంతరంగంతో సాంగత్యముంటుంది, అక్కడ బ్రతుకు చాలించిన తరువాత పునరావృతి నుండి, ఈ సంసారం నుండి, విముక్తి లభిస్తుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మీ పలుకులెంత మధురం, ఎంత నాద భరితం!

"కాశ్యాంతు కాశితే కాశీ
కాశీ సర్వప్రకాశికా
సా కాశీ విదితా యేన
తేన ప్రాప్తాహి కాశికా"

చోళమండలానికి చెందిన నేను బాల్యంలోనే చతుర్వేదాలనూ తత్సంబంధ శాస్త్రాలనూ అభ్యసించాను. కాని కేవలం పుస్తకాలలో ఉన్న జ్ఞానాన్ని సంపాదించటమే వ్యర్థమని బాధపడుతూండేవాడిని. ఆత్మసాక్షాత్కారాన్ని పొంది, ఆ విజ్ఞతతో అనుక్షణం జీవించే గురుసమ్ముఖంలోనే అసలైన జ్ఞానం లభిస్తుందని నేనెఱుగుదును. స్వానుభవహీనమైన పరిజ్ఞానం గల ఎందరో గురువులను నేను కలసికొన్నాను. కాని వారు నన్ను ప్రభావితం చేయలేదు. నా అదృష్ట దేవత రూపం వహించినట్టు మీరు– ఆచార్యులకు ఆచార్యులు– నాకగుపడ్డారు.

"ఎవరు నీరు" అన్న మీ స్వరమెంత ఆదరపూరితం.

"మానవ హృదయాలలో విశ్వాసాన్నీ, భక్తినీ ప్రేరేపిస్తూ ప్రవహించే కావేరీ తీరవాసిని. జన్మతః బ్రహ్మణుడను. ఆధ్యాత్మిక ప్రగతిననే్వషిస్తూ పయనిస్తూన్న వాడిని. ఒంటరి వాడిని. నాకు ఏ బంధాలూ లేవు. నన్ను సనందనుడంటారు".

"సరేకాని, నీవెవరవు?"

"ఆచార్యవర్యా! ఆ ప్రశ్నకి సమాధానాన్ని మీ శిక్షణతో, అనుగ్రహంతో తెలుసుకుందామనే నా ఉద్దేశం. నేను ఇందుకు అర్హుడననే నా భావం. అవిద్యా, మోహమూ వల్ల కలిగే అరిశక్తులు – కామము, కాంక్ష ఈర్ష్యలతో నిండిపోయిన ఈ జీవితము నిష్ప్రయోజనమని నాకు తోస్తుంది. విషయవాంఛల వల్ల ఇంకా ఊబిలోకి ఇంకి పోవటమే తప్ప వేరేమీ లేదు. నాకా వాంఛల పట్ల ఆసక్తి లేదు. నాకున్న వాంఛల్లా ఒక్కటే. అది మీ సేవచేసుకొని మీ సాంగత్యం వల్ల కలిగే అనిర్వచనీయమైన పరమానందాన్ని అనుభవించటం. ఒంటరిగా కూర్చుండి, రాజ దర్పంతో సాగిపోయే మేఘాలపంక్తులను చూచినప్పుడూ, గ్రుడ్డును చీల్చుకొని వెలికి వచ్చిన పక్షి కిలకిలారవము విన్నప్పుడూ, నాకు తెలియని భావాలేవో నన్ను ముంచేస్తాయి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అన్నీ నాలో ఉన్నట్లూ, నేను అన్నిట్లో ఉన్నట్టూ అనిపిస్తుంది నాకు. నిజమేమిటో తెలియదు, నాకేమీ అర్థంకాదు. నేను భౌతిక దేహానికే పరిమితుడనా? లేక మనస్సునకా? లేక బుద్ధికా? ఇంత శక్తివంతంగానూ ఇంత నిస్సహాయంగానూ ఉన్నట్లు నాకేల తోస్తుంది? ఇంత ఆనందభరితంగానూ, ఇంత శోకమయంగానూ ఎందుకుంటోంది? జీవితానికి అర్థమేమిటి? దయామయా - నిజమైన జ్ఞానానికి సంబంధించిన శిక్షణను అనుగ్రహించు. మీ యత్నం వృథాకాదనీ, నేను కృతఘ్నుడను కాననీ మీరే గ్రహిస్తారు. మిమ్ములను శంకరులంటారు కదా - అంటే సమాశ్వాసం కలిగించే వారనీ, అవిద్యను రూపుమాపే వారనీ అర్థం కదా"

నా వేడికోలును మీరు అంగీకరించారని మీ దరహాసం వల్లనే గ్రహించాను. నా కళ్లల్లోకి, నా హృదయాంతరాళంలోకి మీరు తీక్షణంగా వీక్షించారు. ఆ మౌనంతోనే నాకు సన్యాసజీవితంలోకీ, ఆత్మజ్ఞానాధ్యయనంలోకీ ప్రవేశం కలిగించారు. ఆ చూపులోనే, "నాయనా, నీవు సనందుడవు కావు. కావేరి తీరవాసియైన బ్రాహ్మణకుమారుడవు కావు. నీవు వేదపండితుడివి కావు. నీవు బుద్ధీ, మనస్సూ, దేహమూ కానేకావు. నీవు నీవే. నీవు 'అదే'. అదొక్కటే ప్రధానమైనది. సర్వాంతర్యామియైన చైతన్యానివి నీవే, పుణ్యమూ పాపమూ, సుఖమూ దుఃఖమూ, ఉష్ణమూ శీతలమూ, మంత్రమూ, తంత్రమూ, ఇవేవీ నిన్ను సోకవు. నీకు మిత్రులులేరు, బంధువులు లేరు గురువుకూడ లేడు. నీవు చైతన్య స్వరూపుడివి" అని పలికినట్లనిపించింది.

నా అసలు జీవితానికి అదే నాంది. ఆ నాటి నుండి దేహంతో ఈ భూతలాన్ని మీరు పునీతం చేసినంత కాలమూ మీ వెంటనే ఉన్నాను. మీరు పదార్థమైతే నేను నీడను. మీ దివ్యసమ్ముఖాన గడపిన మధురక్షణాలని మాత్రమే ఇప్పుడు నెమరువేయగలను. మీ జననమే ఒక అద్భుతాంశమనీ, జన్మతః మీరు ఆచార్యవర్యులనీ అంటారు లోకులు. మీరు మాతో ఇంకా కొంతకాలం గడిపి ఉంటే బాగుండేదని ఎంతగా అనుకొన్నానో! అసలు మీరు బోధించిన పాఠాలునాకు ఒంటపట్టినట్టయితే, మీరు దేహాన్ని విడవటం గురించి నేను చింతించకూడదేమో! కాని మానవ సహజమైన దౌర్బల్యానికి నేను ఎప్పుడైనా వశుడనైతే మీరు నన్ను క్షమిస్తారు కదూ. మీరు రూపం వహించిన మానవతే కదా!

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కాలడిలో శంకరుని జననం

కేరళప్రాంతపు నడిబొడ్డులో ఉన్న ఆ చిన్న గ్రామం అతి ప్రశాంతమయం. పూర్ణానది కౌగిటిలో, పోషణలో భూములూ, తోటలూ కల కాలడి గ్రామానికి దప్పిక అంటే తెలియదు, దుర్భిక్షమంటే కూడా తెలియదు. ఆ గ్రామ బ్రాహ్మణుల ప్రార్థనలనూ, బ్రాహ్మణేతరులు సక్రమ విధి నిర్వహణనూ మెచ్చిన ఏ దేవతో ఆ గ్రామానికి రక్షయై నిలచింది. ధనికులు నిరుపేదలనూ, బలాఢ్యులు బలహీనులనూ ఆదుకొనేవారు. తండ్రిని తనయుడు గౌరవించేవాడు, ఆతడు తన తండ్రిని గౌరవించేవాడు, మూడు తరాలవారూ ఒకే పజ్జను జీవించేవారు. ప్రతియొక్కడూ తన కర్తవ్యాన్ని ఇతరుల ప్రయోజనానికై నిర్వహించేవాడు - వ్యక్తికీ, సమష్టికీ తేడాలేనే లేదుకదా! అందరి ధ్యేయమూ సౌఖ్యమే. అందరూ సాధించిందీ అదే. తన ఏలుబడిలో ఉన్న ఈ విశిష్టమైన గ్రామమంటే గర్వపడేవాడు రాజశేఖర భూపాలుడు. తరచూ ఆ గ్రామాన్ని సందర్శించేవాడాయన. సామాన్యునకూ, వణిక్ప్రముఖునకూ, పండితునకూ, పామరునకూ, సన్యాసికీ, గృహస్థుకూ - అందరికీ ఆయన స్నేహపాత్రుడే.

ఆ గ్రామమంతటిలోనూ ప్రసిద్ధుడు విద్యాధిరాజనే బ్రాహ్మణుడు. దైవభక్తిలోనూ, పాండిత్యములోనూ అతడే మిన్న. గార్హస్థ్య జీవితం పట్ల ఆసక్తి లేకపోయినా, నిత్యాగ్నిహోత్రాది అనుష్ఠానాలను నిర్వహించటానికి కొడుకు అవసరం కాబట్టి, అతడు గృహస్థుడయినాడు. కొంతకాలానికి అతనికి కొడుకు కలిగాడు. అతడు శివగురువు. ఒక్క సత్పుత్రుడు పదితరాల పాపాలను పోగొట్ట గలడంటారు. పవిత్రతలో శివుని, పాండిత్యంలో బృహస్పతిని పోలినవాడు శివగురువు.

గురుకులంలో తన విధులను శ్రద్ధాభక్తులతో నిర్వహించేవాడు బాలశివగురువు, కాని, శబ్ద సౌందర్యానికీ, మంత్రమహిమకీ మాత్రమే చేసే వేదాధ్యయనం చాలక - వేదార్థాలను తెలిసికోవలెననే అభిలాష కలిగింది ఆ బాలునికి. ఆ వేదాల గంభీరార్థాలను తెలిసికోకుండా పఠించేవారు చందనపు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చెక్కలను తన మూపుపై వేసుకొని, ఆ సుగంధాన్ని ఏ మాత్రమూ ఆస్వాదించలేని గార్ధభాల వంటివారు. అందువల్లనే ఆ బాలుడు ఋక్కులను సరియైన శబ్దోచ్చారణతో బాటు, అర్థగ్రాహ్యంతో కూడా అధ్యయనం చేసేవాడు. గురుకులం నుండి తిరిగి యింటికి వెళ్ళవలసిన సమయం దగ్గరపడింది. కాని ఆ బాలునికి ఆ తొందరే లేకపోయింది. ఒకనాడు గురువుగారు అతనిని చేరదీసి "నాయనా, నీ విద్య సమాప్తమయింది. నేనెఱిగినదంతా, నీవూ ఎఱుగుదువు. నీ కోసం ఎదురు చూచే వారిని కలిసికోవటానికి నీవు ఇంటికి తిరిగి వెళ్ళాలి. విద్యాభ్యాసం పూర్తికాగానే వివాహం చేసుకోవటం ఆచారం. ఇదే సరియైన సమయం కూడా. మీ నాయనగారు నీ వివాహ ప్రయత్నాలు చేస్తున్నారేమో కూడా" అన్నారు.

దానికా బాలుడు, "గురువర్యా, వేదోక్తమైన జీవనపద్ధతి గురించి మీరు చెప్పినది కొంతవరకే సత్యము, విద్యాభ్యాసం తరువాత బ్రహ్మచారి సన్న్యాసి కాదలచుకొంటే, దానిని కూడా సమ్మతిస్తుంది శాస్త్రం. నేను సంసారాన్ని త్యజించి, మీ గురుకులంలోనే ఉండిపోయి వేదాలను పఠిస్తూ కాలం గడపాలను కుంటున్నాను. జ్ఞానమొసగే గురుసేవకంటె ఉత్కృష్టమైన దేదీ లేదు ఈ లోకంలో. సంసార జీవితం నాకక్కర్లేదు. కొంతకాలం మాత్రమే గార్హస్థ్య జీవితం ఆకర్షవంతంగా ఉంటుంది. ఆ తరువాత వీచ్చే సమస్యలకి అంతేలేదు. ఈ సంగతి అందరూ ఎఱిగినదే. కుటుంబపోషణకీ, అతిధి సత్కారానికీ, గృహస్థుకు ధనమవసరం. భార్యతలు పెరిగిన కొద్దీ డబ్బు అవసరమూ ఎక్కువవుతూంటుంది. ఎంతో వ్యయప్రయాసలతో ఒక క్రతువుని నెరవేర్చినా, అది సక్రమంగా నిర్వహించానా అన్న అనుమానం అతనికి కలుగుతూనే ఉంటుంది. సక్రమంగా నిర్వహించని యాగం, హానికరం కదా. నన్ను పంపేసి, పెళ్ళి చేసుకోమని మాత్రం అనకండి" అన్నాడు.

ఆ బాలుని ఒప్పించే మార్గమేమిటా అని గురువుగారు చింతిస్తున్న సమయంలో, కుమారుని తోడ్కొని పోవటానికి విద్యాధిరాజు గురుకులానికి వచ్చాడు. బాలుని ఒప్పించవలసిన పని ఇప్పుడు తండ్రిదయింది. ఎట్టకేలకు ఒప్పించాడు. శివగురుని తల్లీ, ఇతర బంధువులూ అతనికి ఇంటివద్ద ఘనమైన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

స్వాగతమిచ్చారు. తల్లి సంబరానికి అవధులు లేవు. తన చిట్టితండ్రి ఎంత ఎదిగాడో, ఎంత విద్యాధికుడయాడో అని మురిసిపోతూ ఒకటే కబుర్లు! తండ్రికి మాత్రం తనయుడే మాత్రం పాండిత్యం సంపాదించాడో తెలిసికోవాలని ఆత్రుత. వేదాంత విషయాలలో, సాహిత్య విషయాలలో క్లిష్టమైన ప్రశ్నలు వేశాడు. అతనికి శీఘ్రమే తెలిసిపోయింది తన తనయుడు వినయశీలేకాక, విజ్ఞుడుకూడానని.

ఆ తరువాత యథాప్రకారం ఎందరో తండ్రులు తమ తమ కుమార్తెలతో శివగురువుకి, కట్నకానుకలతో సహా ఇవ్వటానికి వచ్చారు. ఆ సద్బ్రాహ్మణుడు గుణవతీ, రూపవతీ అయిన ఒక కన్యను ఎంపికచేసి, ఆమె తండ్రి మాఘపండితునకు పిల్ల కట్నకానుకలు లేకుండా వస్తేనే వివాహం జరుగుతుందని చెప్పాడు. సంప్రదాయానికి విరుద్ధంగా విధించిన ఈ ఆంక్షకి మాఘపండితుడు ఆశ్చర్య పోయాడు. సంతోషించాడు కూడా, ఉచితరీతిని శివగురువు – ఆర్యల వివాహం జరిపించారు పెద్దలు. దంపతులు ఒకరికొకరు నిశీధికి చంద్రుని వలె సరిపోయారు. శివగురువు నీలమేఘమైతే దానిని పెనవేసుకొనే మెరుపు తీగె ఆర్య. ఆతను సుమమైతే, ఆమె నెత్తావి, అని కవులు కొనియాడారు.

గృహస్థుల విధికృత్యములైన అనుష్ఠానమును, ఆర్య సహకారంతో అతి శ్రద్ధగా నిర్వహించేవాడు శివగురువు. వారిరువురు ఎన్నో క్షేత్రాలను దర్శించారు, ఎన్నో పుణ్యనదులలో తానమాడారు. వారు కాలడికి సమీపమున ఉన్న త్రిచూర్ లోని శివాలయంలో విశ్రమిస్తున్నారొక రోజున. ఆ పర్వదినాన ఉపవాసదీక్షతో ధ్యానమగ్నులై ఉన్నారు. అన్ని విదాలా సౌఖ్యంగా ఉన్నా తమకొక కొరత ఉన్నట్లనిపించింది వారికి. సంతతి లేకపోవటమే ఆ కొరత. నిస్సంతవటం కన్నా గృహస్థుకు శాపమేమిటి? అది తమప్రారబ్ధమో పూర్వజన్మ కృతపాపఫలమో అనుకొన్నారు. తమపై జాలినొంది, శివుడే కటాక్షించి ఒక బిడ్డనొసగాలి. శివుడు భక్తసులభుడని ప్రతీతి. ఈ ఊహలిద్దరకీ ఒకేసారి కలగటం వల్ల శివగురువు భార్యని సంప్రదించ వలసిన పనిలేకపోయింది. ఉపవాసదీక్షని మరిరెండు దినాలు కొనసాగించ వలెనుకొన్నాడు. ఫలహారం మాత్రం తీసుకొంటూ, నిర్మలమైన మనస్సుతో హృదయ పూర్వకంగా శివుని ధ్యానించాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మూడవనాటి రాత్రికి, శివగురువు నీరసించి పోయాడు అతని కల్లంత దూరాన ఆలయ మంటపంలో ఆర్య గాఢనిద్రలో మునిగిఉంది. నిద్దురకీ మెలకువకీ మధ్యస్థితిలో అతనున్నాడు. తేజోపుంజము నడుమ నున్న శివుడు తనతో ఇట్లా పలికినట్లనిపించింది అతనికి, "నీ భక్తికి మెచ్చాను. నీ తపస్సుకి కారణమేమిటో నేనెఱుగుదును. అర్ధాయుష్కుడైనా ప్రతిభావంతుడైన కుమారుడు కావాలా లేక దీర్ఘాయుష్కుడైన సామాన్యుడైన కుమారుడు కావాలా కోరుకో" శివగురువుకి ఏ మాత్రమూ సందేహము కలుగక, మొదటి రకం బిడ్డనే కోరుకున్నాడు. లోకం తన కుమారుని శ్లాఘించటం, ప్రతి తండ్రీ కోరుకొనేదే కదా ఎన్నో సంవత్సరాలు కాకిగా బ్రతకటం కంటె, ఆరునెలలపాటు హంసగా జీవించటం, నయం కాదా? శివగురువు కోర్కెని మన్నించాడు స్వామి. అతనింకా ఆ సంభ్రమావస్థలో ఉండగానే గర్భగుడిలోని శివలింగం నుండి ఒక కాంతికిరణం తన భార్యవైపు పయనించటం గమనించాడు. వివరాలనేమీ చెప్పక, తమ కోర్కెఫలింప నున్నదని మాత్రం భార్యకి చెప్పాడు. ఆ మర్నాడు ఇంటికి తిరిగి వచ్చారు.

భగవంతుని కాంతిరేఖ ఆర్య గర్భస్థమై వృద్ధినొందజొచ్చింది. తన సంకుచిత పరిధులను దాటి ఆమె దేహమంతటా వ్యాపించింది. ఆమెకు పులుపు పదార్థాలే రుచింపసాగాయి. ఆమె నడక మందమయింది. త్వరలో అలసిపోవ జొచ్చింది. మలయ పవనాలకు కూడ ఆమె తాళలేకపోయింది. గుబాళించే మల్లెల చెండులనుకూడ ఆమె భరింపలేకపోయేది. ఆమె అతిస్వల్పమైన ఆహారాన్నే తీసుకునేది. సమస్త దేవతలూ ప్రస్తుతిస్తూండగా, తెల్లని ఎద్దుపై ప్రభువు వస్తునట్లనిపించేది ఆమెకు. దివ్యానందం ఆమె వక్షాన్ని నింపేది – దానినే దివ్యుడైన పసికందు తాగి, దానిగురించే లోకానికి చెప్పుతాడు ముమ్ముందు.

ఆ రోజురానే వచ్చింది. అన్ని రోజుల వంటిదీ కాదది. గ్రామమంతటా ప్రశాంతత నెలకొంది. కాని ఆనందంతో పరవళ్లు త్రొక్కే నదీ తరంగాలు గట్టులను పదేపదే కొట్టుకొంటున్నాయి. ఆకాశం నిర్మలంగా మేఘచ్ఛాయలైనా లేకుండా ఉన్నా నెమళ్ళు నాట్యమాడసాగాయి. వసంతం వెళ్ళిపోయినా కోకిల రాగమాలాపిస్తోంది. కొత్త ఆశతో ప్రకృతే పరవశించిపోయింది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రసవం తల్లికి పునర్జన్మమే నంటారు. కాని ఆర్యకి ప్రసవ వేదనకన్నా ఆనందమే ఎక్కువైంది. ముఖవర్చస్సులో, పొందికగల అంగాలలో శివుని పోలిఉన్నాడు పాపడు. పసివానిని చూడటానికి అన్ని గ్రహాలూ నక్షత్రాలూ శుభసూచకంగా గగనవీధిని సమకూడాయి. శివగురువు భగవంతుని ఆరాధించాడు. మిత్రులనూ, బంధువులనూ కానుకలతో సత్కరించాడు. అతని ప్రగాఢమైన కోరిక మహనీయమైన రీతిని నెరవేరింది.

బిడ్డ అత్యంత విశిష్టడవుతాడనీ, విజ్ఞానంలో, వాక్చాతుర్యంలో అనన్య సామాన్యుడవుతాడనీ జ్యోతిష్కులు చెప్పారు. మిథ్యావాదాలనీ వక్రమైన మతాలనీ ధ్వంసం చేయటంలో, అరటితోటను ధ్వంసం చేసే ఏనుగును పోలిన వాడవుతాడన్నారు. అతని సామర్థ్యం అపరిమితన్నారు. పిల్లవాని ఆయుర్దాయం గురించి శివగురువు తడబడుతూ అడిగినప్పుడు ఆ ప్రశ్నకు సమాధానం ఎనిమిదవ యేడు దాటాక చెప్పే ఆనవాయితీ ఉందంటూ దాటేశారు.

కుటుంబానికి అంతటి ఆనందాన్ని కలిగించినందుకు బాలునికి శంకరుడన్న పేరు పెట్టాడు శివగురువు. తన ఇష్టదైవం పేరు కూడా అదే. ఒకటవ యేడు దాటేలోగానే అడుగులు వేయనారంభించాడు శంకరుడు. ఆ బిడ్డ పలికిన మొదటి మాట "నేను" అని. ఉత్తరోత్రా ఆ పదం యొక్క అర్థాన్నే ప్రపంచానికి చాటి చెప్పాడు. బిడ్డ ఎంతో ప్రవీణుడని అంతా అన్నారు. అతని సహజస్థితే అది.

శంకరుడు బాల్యంలోనే భాషాప్రవీణుడయాడు. ఏక సంథగ్రాహి ఆ బాలుడు. అందువల్ల అతనంటే గురువులకు ప్రీతి. తక్కువ గ్రహణశక్తి ఉన్న బాలురకు పాఠాలు చెప్పటానికి అతనిని ఉపయోగించుకొనేవారు. వేదాలను పలకటం గాని, పురాణేతిహాసాల వ్యాఖ్యానాలు గాని ఆ బాలునికి ఏమీ కష్టం కాలేదు. ఇదంతా ఒక్క సంవత్సరంలో పూర్తిచేసేశాడు. ఇతరులు పన్నెండు సంవత్సరాలు శ్రమిస్తేనే గాని సాధ్యంకాని పని ఇది. ఈ అద్భుతశక్తికి ఒకే ఒక కారణం కనబడింది – నేర్వవలసిన విద్యలనన్నిటినీ అతడు పూర్వజన్మలలోనే అధ్యయనం చేశాడని. ఆ నేర్చిన విద్యలనే ప్రస్తుతం పునశ్చరణ చేసుకొంటున్నాడు. ఈ ప్రజ్ఞ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గురువులకు కొంత ఇబ్బంది కలిగించింది. ఈ విద్యలనేర్పటం యొక్క ధ్యేయమేమిటనీ, ఈ విద్య మనిషికి ఏ రకమైన విజ్ఞానాన్ని ప్రసాదిస్తుందనీ ప్రశ్నించేవాడు. ఇంకో ప్రశ్నకూడా అడిగేవాడుఃతానెవరో, తన చుట్టూ ఉన్న ప్రపంచపు యదార్థస్థితి యేమిటో తెలుసుకోవటానికి ఉపకరించని విజ్ఞానమెందుకని. గ్రంథాల వెలుపల ఇంకేదో జ్ఞానముండ వచ్చన్న సంశయం ఆ గురువుల కెప్పుడూ రాలేదు. క్రతువులను సక్రమంగా నిర్వహించే విధానాన్ని తెలిపేవి వేదాలు, జీవితంలో సక్రమంగా నడచుకొనే తీరుని చెప్పేవి శాస్త్రాలు. ఇవికాక వేరే ఇంకేమైనా ఉందా? పరిస్థితుల మార్పులకనుసరించి వారు ఉప్పొంగిపోయేవారు, క్రుంగిపోయేవారు. వాంఛలతో నిండిపోయేవారు. అంతకంటె వారెఱిగిన దేమీ లేదు.

తన గురువులవలె కాక, ఆ బాలుడు ఎప్పుడూ అతిలోకమైన ప్రశాంతతను కనబరచేవాడు. తన మూడవయేట తండ్రి చనిపోతే ఆ పిల్లవాడు కంటనీరు పెట్టలేదు. అయినా, చావు అంటే ఏమిటి? అది అంతమా, ఆరంభమా? దేనికి ఆరంభం? దేనికి అంతం? ఈ రెంటిలో ఒకటైతే ఎంత రోదించి ఏమిఫలం? ఈ రెంటిలో ఏదీకాకపోతే – పట్టించు కోవలసిన దేదీలేదు. విషయాన్ని తెలిసిన వారు దీని గురించి మాట్లాడరు. మాట్లాడే వారికి విషయం తెలియదు.

ఇంకా పండితులైన గురువులు చెప్పిన విషయాల బట్టి, కంటికి కనబడే దాని కంటే ఇంకా ఏదో ఉన్నదన్న అభిప్రాయం ఆ బాలునిలో ధృవపడింది. ఒక చిక్కుప్రశ్న ఏమిటంటే – ఈ ప్రపంచాన్ని ఎవరు సృష్టించారు? ఎందుకు సృష్టించారు? తనంతట తానే పరిణామ మొందితే ఎక్కడనుంచి ఉత్పన్నమైనది? ఆ మూలస్థానానికీ, వ్యక్తికీ గల సంబంధమేమిటి? ఈ ప్రశ్నలకి సమాధానం కనుగొనాలనీ, పరమ సత్యాన్ని స్వయంగా గ్రహించాలనీ అనుకొన్నాడు.

ఏ విషయం గురించన్నా అధ్యయనం చేయాలంటే ఆ విషయానికి బాహ్యంగా ఉండి, తటస్థవైఖరితో అధ్యయనం చెయ్యాలి. సంసారం గురించి తెలుసుకోవాలంటే దానిని త్యజించాలి, మమతాదూరమవాలి, నిష్పక్షపాత

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri
బుద్ధినలవచ్చుకోవాలి. బాహ్య ప్రపంచం గురించి తీక్షణంగా విమర్శించాలి. ఒక మూసలో పడిపోకూడదను కొన్నవారికి అదే లక్ష్యమవాలి. ఏడు సంవత్సరాల ప్రాయంలో గురుకులం నుండి ఇంటికి తిరిగివస్తున్న బాలుని మనస్సులో మిగిలిన భావాలివి. అతని ధ్యానమూ అదే. తన వయసు బాలురు ఆటపాటలలో కాలం గుడుపుతూంటే, భావి ఆచార్యుడు విశ్వనాదాన్ని వినటానికి ప్రయత్నిస్తూండేవాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

3

రాజశేఖర భూపాలుడు శంకరుని సందర్శించటం

ఆచార్యుని బాల్యజీవితం ప్రసిద్ధం. శంకరుడు గురుకులంలో ఉన్న మూడేళ్ళూ, వృద్ధురాలవుతున్న తల్లి ఒంటరిగానే కాలం గడిపేది. ఆమెకి తోడూ, ఆసరా అవసరమైనాయి. ఈ రెంటినీ శంకరుడు సంతోషంతో సమకూర్చాడు. "మాతృదేవోభవ" అన్న ఉపనిషద్వాక్యాన్ని అతను నేర్చుకొన్నాడు. తల్లిని ప్రేమానురాగాలతో చూచుకొనేవాడు.

అతని దినచర్య నియమబద్ధమైంది. తల్లి అభీష్టాలని తీర్చేవాడు. వేదాధ్యయనం చేసి రెండు పూటలా క్రతువు నిర్వహించి ఇతర విధులను పాటించేవాడు. అతనిని చూచినా, అతని మాటలు విన్నా గ్రామస్థులు పులకరించి పోయేవారు. వారందరి పట్లా సౌమ్యంగా ఉండేవాడు. నలుదెసలా ప్రాకుతున్న యశస్సు వలన ఎందరో అతని దర్శనార్థం వచ్చేవారు, అతని చూపే ఆదరాన్ని చాటేది. పరిసరాలలో ఉన్న పండితులతో గోష్ఠి జరిపే సమయాలలో, అతనిలో ఏమాత్రమూ గర్వం కనిపించేది కాదు.

కొడుకు తిరిగి వచ్చిన తర్వాత తల్లి ఆధ్యాత్మిక చింతనలో, వ్యాపకాలలో పడింది. తరచూ ఉపవాసాలుండేది, స్నానాలాడేది, గంటల తరబడి పూజలు చేసేది. ఒక మండు వేసవినాడు స్నానానికై నదివైపు బయలుదేరింది. అప్పటి వరకూ ఉపవాసం చేసిన కారణంగా నదివరకూ నడిచే ఓపిక లేకపోయిందామెకు. మార్గమధ్యంలోనే నీరసంతో తూలిపడిపోయింది. ఎంతసేపటికీ ఇంటికి తిరిగిరానందున ఆందోళితుడై తల్లిని వెతుక్కుంటూ పయనమయాడు తనయుడు. మండుటెండలో పడి ఉన్న తల్లిని చూచి చింతించాడు. ఇంటికి ఆమెను ఎత్తుకు వచ్చి ఆమెకు చల్లని నీళ్లతో, పళ్లతో సేదతీర్చాడు. కొంతసేపటికి అతని సేవలవల్ల తెప్పరిల్లిన తల్లి కుమారుని వంక కృతజ్ఞతతో, వాత్సల్యంతో చూచింది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆ సంఘటన ఆచార్యుని ఎంతో వ్యాకులపరిచింది. తన తల్లిపై కరుణ చూపమంటూ ఆ నదీమతల్లిని మనసారా ప్రార్థించాడు. మాతృభక్తితో ఆయన చేసిన ప్రార్థనను మెచ్చింది ఆ నదీమతల్లి. ఆ మర్నాడు, నది తమ సమీపానికే రావటం చూచి గ్రామస్థులు ఆశ్చర్యపోయారు. వారి పాలాలకు, తోటలకు నీటి సదుపాయమింకా ఎక్కువైంది. తమకి ఉపకారం చేసినది ఆచార్యుడని తెలిసి, ఆయనకు కృతజ్ఞత చెప్పుకొన్నారు. వర్షాకాలం వచ్చిన తరువాత బయటపడిన సమస్యను ఆ బాలుడు తన ఉత్సాహంలో ఊహించలేదు. ఆ లోయలో ఉన్న కృష్ణాలయము మునిగిపోయే ప్రమాదమేర్పడింది. దీనిని తక్షణమే సరిచేశాడాయన. విగ్రహాన్ని మరికొంత ఎత్తైన స్థలంపై ప్రతిష్ఠించాడు. ఈ నాటికీ కాలడికి వెళ్లే అసంఖ్యాక తీర్థప్రజలను ఆ ఆలయం ఆకర్షిస్తూనే ఉంటుంది.

రాజశేఖర భూపాలుడు స్వయంగా గొప్ప పండితుడు. ఆచార్యుని కీర్తి విని తన ఆస్థానానికి సమావేశార్థమై ఆహ్వానింప నిర్ణయించాడు. అనేక కానుకలతో ఒక దూతను ఆ బాలవిద్వాంసుని వద్దకు పంపాడు. ఆ దూత బాలునితో సగౌరవంగా "కేరళ ప్రభువులు తమ పట్ల తమ గౌరవ సూచకంగా ఈ కానుకలను తమకు అర్పించమంటూ నన్ను పంపారు. ఆ ప్రభువు రణరంగంలో చూపే ధైర్యసాహసాలకు ఎట్లా ప్రసిద్ధుడో, పాండిత్యంలో కూడా అంత ప్రవీణుడే. ధర్మవర్తన విషయంలో సలహాలనిచ్చే పండితులు ఎందరో ఆయన కొలువులో ఉన్నారు. వారి వంశోత్తముడాయన. రాజాస్థానానికి తాము సాధ్యమైనంత త్వరలో విచ్చేయాలని ప్రభువుల అభీష్టం. తమర్ని తీసుకొని వెళ్ళటానికి ఏనుగు అంబారీని కూడ తీసుకు వచ్చాను. తమ ప్రత్యుత్తరాన్ని అర్థిస్తున్నాను" అని పలికి మర్యాదగా ఊరుకున్నాడు.

ఈ పలుకులకు ఆచార్యుడిట్లా బదులు చెప్పారు. "మీ శ్రమకూ, నన్ను తలచుకొన్న రాజుకూ కృతజ్ఞత. వారికి నా అభివాదములు తెల్పి, నేను రాజాస్థానమునకు రాజాలనందుకు నా క్షమాపణలను వారికి తెలియజేయండి. నేను కొన్ని విధులను నిర్వహించవలసిన బ్రహ్మచారిని. నిత్యాగ్నిహోత్రిని. నేను వేదాధ్యయనము చేసుకోవలసిన వాడిని. ఏనుగు అంబారీలపై సవారీ, రాజమందిరాలలో నివాసమూ నా ప్రస్తుత స్థితికి అవసరము కావు. అంతేకాదు,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నాకెంతో ప్రీతిపాత్రమయిన నా తల్లిని విడువలేను. ప్రభువుల అభీష్టాన్ని తీర్చలేనందుకు చింతిస్తున్నాను.

ఆచార్యుని మనస్సును గ్రహించాడా రాజు. కాని ఎట్లాగైనా ఆ బ్రహ్మచారిని కలిసి కోవాలన్న కోర్కెతో తానే స్వయంగా కాలడి వచ్చాడు. తన రాచరికాన్ని ప్రక్కకు పెట్టి ఆ ఆచార్యునికి సాగిలపడి మ్రొక్కాడు వెంటనే. ఆత్మ సాక్షాత్కారం తప్ప వేరే చింతనా, ఆపేక్షాలేనివారు ఎంతటి చక్రవర్తి కన్నా అధికులే. ఆచార్యుడు తన శక్తి మేరకు రాజుని సత్కరించి వచ్చిన పనేమిటో కనుగొన్నారు.

బంగారము, వజ్రవైఢూర్యాలు ఆదిగాగల విలువైన కానుకలను ఆచార్యుని కర్పించి, తాను రచించిన మూడు నాటకాలను వినమని కోరాడు ప్రభువు. వాటిని శ్రద్ధగా విని వాటి సారస్వత లక్షణాలను ఎంతగానో మెచ్చుకొన్నాడు ఆచార్యుడు. రాజు తిరిగి వెళ్లబోతూండగా, ఆచార్యుడు ఆ కానుకలను చూపుతూ "రాజోత్తమా, మీరు తెచ్చిన ఈ కానుకలకు ఎంతగానో కృతజ్ఞుణ్ణి. కాని యాచకునిగా జీవిస్తున్న నాకు వీటి అవసరం లేదు. గ్రామంలోని పేదవారికి వీటిని పంచి పెట్టండి" అన్నారు.

స్వయంగా చూచి ఉండకపోతే, అంతటి మమతామూరులుండ గలరని చక్రవర్తి నమ్మేవాడు కాడు!

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శంకరుని పరిత్యాగం

ఆ తరువాత సంవత్సరమంతా కార్యనిమగ్నులయ్యారు ఆచార్యులవారు. వారివద్ద సాహిత్యమూ, వ్యాకరణమూ, తర్కమూ, వేదాంతమూ అభ్యసించే శిష్యులనేకులుండేవారు. గురువుగా కూడ గొప్పకీర్తి నార్జింప నారంభించారు. వారి బోధనా పద్ధతి అందరికీ నచ్చేది. శిష్యులనే, చదువుకొని అర్థం చేసుకోవటానికి ప్రయత్నించమనేవారు. స్వతంత్రంగా విశ్లేషణ చేసుకోవటానికి ప్రోత్సహించేవారు. ఈ వివేచనాపటిమ శిష్యులకు ఉత్తరోత్రా ఎంతో ఉపయోగించేది. తన విధికృత్యాలను కూడ ఆచార్యులవారు నిర్వహించేవారు. భావికాలంలో కర్మకాండ కంటె జ్ఞానమే ఆత్మసాక్షాత్కారానికి ఉత్తమమైన సాధనమని ఆయన చెప్పటానికి పూర్వరంగం, ఈ రెండు విధానాలలో ఆయనకి గల అనుభవమే. బంధువులు వివాహ ప్రసక్తి తెస్తే అందు తనకి ఆసక్తి లేదనీ, మాతృసేవే తన ధ్యేయమనీ వారించేవారు.

ఆ బ్రహ్మచారిసంయమసచ్ఛీలాలను దేవతలూ, ఋషులూ మెచ్చుకొన్నారు. ఒకనాడు, ఆచార్యుని గృహానికి ఉపమన్యుడు, దధీచి, గౌతముడు, అగస్త్యుడు నలుగురు ఋషులు విచ్చేశారు. సామాన్యులు దివ్యచక్షువులను పోగొట్టుకొన్న ఈ కలికాలంలో అటువంటి మహనీయులు తమ నివాసానికి రావటాన్ని తల్లీ తనయుడూ ఎంతో స్తుతించారు. వారిని యథోచితంగా సత్కరించారు. పితృదేవతల లోకాల గురించీ, వారి పట్ల తమ విధులగురించీ అడిగి ఆ ఋషుల నుండి ఎన్నో విషయాలను గ్రహించారు.

ఆచార్యుని తల్లి ఉండలేక వారిని ఇట్లా అడిగింది "మహర్షులారా – మీ రాకతో మా ఇల్లు పావనమయింది. మీ దర్శనమే మా కల్మషాన్ని కడిగివేస్తుంది. మా పట్ల మీ అనుగ్రహాన్ని పురస్కరించుకొని మిమ్మల్ని ఒక ప్రశ్న అడగటానికి సాహసిస్తున్నాను – నా చిట్టితండ్రి శంకరుడు సకల విద్యాపారంగతుడయ్యాడు. అలౌకిక శక్తులు కలవాడయ్యాడు. వీటిని చూస్తే నాకు భయంవేస్తోంది. ఇతడు సామాన్య బాలుడుగా నాకు తోచటం లేదు. అందువల్లనే నాకుదిగులు. ఈ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri
దిగులుతోనే అడిగారున్నాను – ఇతని భవిష్యత్తు ఎలా ఉంటుంది. మీవంటి త్రికాలజ్ఞులు, కాలాతీతులు అన్నీ ఎఱిగి ఉంటారు. ఈ ప్రశ్నకి సమాధానమిచ్చి నా మనస్సు కుదుట పడేట్లు చేయండి".

అందరి తరుఫునా ప్రాతినిధ్యం పూని అగస్త్యుడు కరుణతో "అమ్మా నీవూ నీ భర్త త్రిచూరులోని శివాలయంలో పూనిన దీక్షవల్లనే శంకరుడుదృవించాడని గుర్తుందా? నీ భర్తకి దర్శనమిచ్చినప్పుడు శివుడు దీర్ఘాయుష్మంతుడై అప్రయోజకుడైన కొడుకుకావాలో, అల్పాయుష్కుడైన ప్రతిభావంతుడైన కొడుకు కావాలో కోరుకోమన్నపుడు నీ భర్త రెండవకోవ కొడుకునే కోరుకున్నాడు. మీకు పరమోత్కృష్టమైన సంతతి నను గ్రహించటానికై శివుడే నీ కడుపున పుట్టాడు – ఆయన కంటె ఉత్కృష్టులెవరు మరి? నీ పిల్లవాని అలౌకికశక్తులకు కారణమిది. అతని భవిష్యత్తంటావా – అతను లోకంలో పదహారు సంవత్సరాల కంటె ఎక్కువ ఉండడు అయినా–" అంటూ, దయామయుడే అయినా ఔచిత్యమెఱుగని అగస్త్యుడు ఆ బాలుని భవితవ్యం గురించి ఇంకా ఎన్నో వివరాలు చెప్పబోతుంటే మిగిలిన ఋషులు తిరిగి వెళ్లే సమయమయిన దంటూ అతనికి అంతరాయం కలిగించారు. అయినా, అగస్త్యుడు వెళ్లేముందు ఆరంభించిన వాక్యాన్ని "అయినా కొన్ని పరిణామాల వల్ల అతనికి మరో పదహారు సంవత్సరాల ఆయుర్దాయం కలుగుతుంది" అంటూ పూర్తిచేశాడు. తాను ఎట్టి పరిస్థితులలో మాతృమూర్తి అయినదో ఎఱుగక పోవటం వల్ల ఇప్పుడు తెలిసిన వివరాల వల్ల ఆమె కలవర పడింది.

ఆమె నోదార్చటానికి ఆచార్యులవారు అనేక విధాల ప్రయత్నించారు. "అమ్మా నీవు దేని గురించి ఇంత కలవరపడుతున్నావో నా కర్థంకావటం లేదు. ఈ సంసారంలో బ్రతకటమే దుఃఖంతో కూడినది. అసలు పుట్టకుండా ఉంటేనే బాగుండునని మానవులు అనుకొంటూనే ఉంటారు. ఈదురు గాలుల వల్ల చినిగిపోయే పట్టుకేతనం వంటిది జీవితం. నిర్ణీతదినం నాడు ఈ తనువు రాలి పోతుందని ఎంతటి తెలివితక్కువ వానికైనా గ్రహింపు ఉంటుంది. కాని యోగులకు తెలిసిన విషయమిదిః ఈ సంసార చక్రంలో ప్రతివాడూ కోటాను

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri
కోట్ల సార్లు పుట్టుతాడు గిట్టుతాడు. తనయునిగానో, తండ్రిగానో, భర్తగానో, కుమార్తెగానో, తల్లిగానో, భార్యగానో - ఏదో ఒక పాత్రలో విరామంలేని విధంగా జన్మిస్తూనే ఉంటాడు. నిజమైన శాశ్వతమైన ఆనందం పొందటానికి ఒకే ఒక మార్గం ఆత్మజ్ఞానానికి దారిని చూపే సంసార త్యాగమే నమ్మా. ఆ స్థితిని నేను ఎంచుకొని, స్వల్పమైన ఈ జీవితకాలంలో ఆత్మసాక్షాత్కారాన్ని పొందటానికి అనుమతి నివ్వు" అన్నారు.

కుమారుడు అల్పాయుష్కుడన్న తలంపు కంటె, అతని ఈ కోరిక ఆమె నింకా కలవర పెట్టింది. ఎంతో దిగులుగా ఆమెః "అల్లా ఎప్పుడూ అనకు నాయనా. నా పేద గుండె పగిలిపోతుంది. నీవు ఎక్కువ కాలం బతకవని తెలిసినా, నిన్నొక గృహస్థుగా చూడాలనే నా కోర్కె. ఎంత తక్కువ కాలమైనా సరే నీవంటి వానికి భర్తగా పొందటానికి ఏ యువతియైనా గర్వపడుతుంది. నీ వంటివానికి భార్య అవటం వల్ల ఆ స్త్రీకి ఎంతో పుణ్యం లభిస్తుంది. నా మాటవిని ఈ వృద్ధురాలికి సంతోషం కలిగించు నాయనా" అన్నది.

తల్లి విచిత్ర వాదం ఆచార్యులకు వినోదం కలిగించింది. కొడుకుపై గల మమకారం ఆమెచే ఇతరులకు కలిగే కష్టాన్ని విస్మరించేట్టు చేసింది. యుక్త వయస్సులోనే ఒక యువతి వితంతువైనా ఫరవాలేదు, తాను మాత్రం మనుమలతో కాలం గడపవచ్చునట! మాయ అంటే ఇదే. తాను ఎంత వారించినా ఏమీ ప్రయోజనముండదని గ్రహించారు. ఆ విషయం చర్చించటానికి ఇంకా కావలసినంత సమయమున్నదంటూ మౌనం వహించారు. కాని చిక్కేమిటంటే శాస్త్ర ప్రకారం తల్లి అనుమతిలేనిదే అతడు సన్యాసికాలేడు. తగిన సమయం కొరకు వేచియుండి, తన ప్రార్థనను మళ్లీ విన్నవించుకొందామనుకొన్నారు.

కొన్నాళ్ల తరువాత ఆయన తల్లితో సహస్నానానికై నదికి వెళ్లారు. అమె బట్టలు ఉతుక్కొంటూండగా, ఆయన నీటిలో జొరబడ్డారు. ఉత్తరక్షణం ఆమెకు కుమారిని ఆర్తనాదం వినబడింది. "అమ్మా నా కాలిని ఒక మొసలి పట్టుకొంది. ఎంత ప్రయత్నించినా కాలుని విడిపించుకోలేక పోతున్నాను. ఏమి చేయాలో తోచటం లేదు" అప్పటికే ఎఱ్ఱబడిన ఆయన ముఖమొక్కటే నీటిపై నుండి కనబడుతోంది. ఆమె గుండెలను బాదుకోవటం తప్ప ఏమీ చేయలేకపోయింది. "నాభర్త కొద్ది సంవత్సరాల క్రితమే పోయారు. అప్పటినుండి ఈ కొడుకే నాకు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri
ఆశగా మిగిలాడు. ఈ ఆధారం కూడా ఇప్పుడు పోయేట్టుంది భగవంతుడా, ఇంత నిర్దయయేల? ఏం చేయగలను? ముందుగా, నా ప్రాణాలు పోయినా బాగుండు" అంటూ విలపించింది.

గిలగిలలాడుతున్న కుమారుని చూచి ఆమె విలవిలా ఏడ్వసాగింది. ఇప్పటికే బాగా నీరుమింగేసిన ఆ బాలుడు అతి కష్టమ్మీద "అమ్మా దీనికి ఒక పరిష్కారముంది. ప్రమాదావస్థలో ఉన్నప్పుడు సన్న్యాసం స్వీకరిస్తే ప్రమాదం తప్పుతుందని శాస్త్రం చెపుతుంది. ఈ మొసలిపట్టునుంచి తప్పించుకోవాలంటే నేను ఆ పద్ధతినే అవలంబించాలను కుంటాను. ఈ సంసారాన్ని త్యజించటానికి నాకు అనుమతి అనుగ్రహించు" అన్నాడు. పాపం, తాను సందిగ్ధావస్థలో పడింది. కుమారుని సూచనను ఒప్పుకోవలసి వచ్చింది. ఆమె అంగీకారం తెలిపిన వెంటనే 'సన్యస్తోహం' అని మూడు సార్లు అన్నారు ఆచార్యులవారు. ఆయన కాలు వీడింది. సంసారంతో తన బంధం తెగిపోయింద నటానిక సూచికగా యజ్ఞోపవీతాన్ని త్రుంచి వేసి నీటిలో విసరవేశారు.

శంకరునికి రెండు విధాల విముక్తి లభించింది. మొసలి పట్టునుండి, ఆయన ఎంతగానో కాంక్షిస్తున్న సంసారబంధం నుండీను. అదంతా భగవదేచ్ఛయేనని అనుకొన్నారు. ఆఖరి సమయంలో ఆయన రక్షింపబడ్డారు, తల్లి సంతోషించింది. ఇక మనుమల ఆశలేకపోయినా, కొడుకైనా బ్రతికాడని ఆమె కృతజ్ఞురాలైంది.

తన అభీష్టం సిద్ధించినా, తన వల్ల తల్లికి సేవలు జరుగవే అని ఆచార్యులవారు విచారించారు. ఆమెతో ఆప్యాయంగా "అమ్మా నేను సన్న్యాసినైనా నీవు నా తల్లివి కాకపోవు, నేను నీ కుమారుణ్ణి కాకనూపోను. నిన్ను ఎవరు చూస్తారని భయపడకు. నా ఆస్తికి వారసులయే మన బంధువులు నిన్ను చూస్తారు. నీవు చనిపోతే అంతిమసంస్కారాలు వారు చేస్తారు." అన్నారు.

"సన్న్యసించటం వల్ల నీవు బ్రతికావు, నాకు అంతే చాలు. నాకు వయస్సు ముదిరిపోయింది. ఆరోగ్యము అంతంతమాత్రమే, నా ఆఖరి ఘడియలు దగ్గరపడ్డాయను కుంటాను. ప్రతి తల్లీ, తండ్రీ కోరుకునేది ఒక్కటే, వారి ఆఖరి క్షణాలలో కొడుకు దగ్గర ఉండాలనీ, అతని చేతుల మీదుగానే ఆఖరి సంస్కారాలు జరగాలనీను. అంతే కాని ఈ పనులను ఎవరో పరాయివారు చేయాలని కోరుకోరు. నేనూ అంతే! నా అంతిమ ఘడియలలో నీవు నాదగ్గరకు రావాలి,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నీవే నా అంత్యక్రియలు జరిపించాలి. కొడుకుకి ఉన్న ముఖ్యమైన విధి ఇదే. తనకి జన్మనిచ్చిన తల్లిదండ్రుల ఋణాన్ని ఈ విధంగా కొడుకు తీర్చుకుంటాడు".

"అమ్మా, నా కర్తవ్యమైంది నీ మాట. నీ కోర్కెని తప్పక తీరుస్తాను. నీకు జబ్బు చేసినా, ఆఖరి ఘడియ దగ్గర పడుతోందనిపించినా, నన్ను ఒక్కసారి తలచుకో, వెంటనే నీ ప్రక్కన ఉంటాను. ఆ విషయం నీవేమీ సందేహించకు. నీకు అంత్యక్రియలు నేనే జరుపుతాను. అయినా, ఇప్పుడా విషయాలన్నీ ఎందుకు? కొత్తగా సన్న్యసించిన వాడు, గురువుని సంపాదించుకోవాలి. నేను వెంటనే గురువుని వెతుక్కుంటూ వెళ్లాలి. నా నిజ తత్త్వమేమిటో తెలుసుకోవాలి. బూటకపు సిద్ధాంతలనన్నిటినీ ప్రక్కకు నెట్టేయ్యాలి. నన్ను ఆశీర్వదించి సెలవీయి తల్లీ".

"నిన్ను మనసారా దీవిస్తున్నాను, నాయనా. నీ వెక్కడికి వెళ్లినా భగవంతుడు నీకు తోడుగా ఉండి నిన్ను కాపాడుగాక. అయినా నీ భోజనం గురించీ, నీ వసతి గురించీ నాకు బెంగగానే ఉంది. ఎక్కడ ఉంటావు? నీ ప్రయాణాలలో నిన్ను ఎవరు చూస్తారు?"

"అమ్మా, ఇంతవరకూ నా ఆలనాపాలనా చూశావు. ఇంక నేను ప్రపంచంలోకి వెళ్తున్నాను. నాకెవరు ఆహారమిస్తే ఆమే నా తల్లి. ఎవరు జ్ఞానమిస్తే వారే నా తండ్రి. నా శిష్యులే నా సంతతి, శాంతమే నా వధువు, ఏకాంతమే నా ఆనందం. నేను పూనిన దీక్షకు ఇవే నియమాలు"

ఆ సాధ్వికన్నీటితో కొడుకుని కౌగలించుకొని, అయిష్టంగానే వీడ్కోలు చెప్పింది. తనకొడుకు సాక్షాత్తూ శంకరుడంతటి వాడన్నది ఆమెకేమీ సంతృప్తి నివ్వలేదు. ఆమెకు సంబంధించినంత వరకూ, శంకరుడు ఆమె చిట్టి తండ్రే!

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

5

గోవిందపాదుడు శంకరుని శిష్యునిగా స్వీకరించటం

విపరీతమైన పరిస్థితులలో సన్న్యాసం పుచ్చుకొనేప్పటికి ఆచార్యుని వయస్సు ఎనిమిది సంవత్సరాలే. ఇంకొక నాలుగు సంవత్సరాల వరకూ ఆయన "ఆచార్యుడు" కానేలేరు.

ఎప్పుడూ సన్న్యాసి కావాలనే అనుకొనే వారాయన. కాని ఇప్పుడు నిజంగానే సన్న్యాసియై, కాషాయవస్త్రాలను ధరించిన తర్వాత ఆయన అనుసరించవలసిన నియమాలు మారాయి. చేతిలో దండాన్ని, నీటితో కమండలాన్ని ధరించవలసి వచ్చింది. ఎంత దూరమైనా నడిచే వెళ్ళవలసి వచ్చింది. ఏ ఒక్కచోటా ఎక్కువ కాలం ఉండకూడని పరిస్థితి ఏర్పడింది. ఏ ప్రదేశం పట్లా మమకారం పెంచుకోకుండా ఉండటానికే ఈ నియమం.

అన్నిటికంటె ముఖ్యమైనదిది : ఇతర గురువుల వంటి వానినికాక, విజ్ఞుడైన గురువును సంపాదించవలసిన అవసరం వచ్చింది. అట్టి గురువు వద్ద విద్యనభ్యసించిన దాకా, ఆయన ఇతరులకు బోధించే అర్హత పొందరు. ఆచార్యులవారి విషయంలో ఈ నిమ్మయం అవసరం లేకపోయినా, ఆ లాంఛనాన్ని కూడా పూర్తి చేసుకోవలసిన అవసరం ఏర్పడింది.

ఆధ్యాత్మిక క్షేత్రంలో గురువు నన్వేషిస్తూ ఆ బాలుడు బయలుదేరాడు. గురువు ఎక్కడ కనబడుతాడో, ఎట్లా ఉంటాడో కూడ అతనికి తెలియదు. నిర్విరామంగా, రోజు వెంటరోజు, నడక కొనసాగించారు. పగలు భిక్షాటనం, రాత్రెళ్లు చెట్ల నీడను విశ్రమం. ఒకసారి మండుటెండలో, నీడ ఏ మాత్రమూ లేని ప్రదేశంలో నడువవలసి వచ్చింది, కొద్దిగా నీడ ఉన్న ఒక పెద్దబండరాయి మాటున తలదాచుకొన్నాడా బాలుడు. అక్కడ ఒక చిత్రం జరిగింది. సమీపాననే ఒక త్రాచుపడగ నీడను కొన్ని కప్పలు తలదాచుకొన్నాయి. సహజంగా వైరమున్న రెండు రకాల ప్రాణులు అట్లా శాంతియుతంగా ఉండటం ఆ సమీపాన ఒక

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మహాయోగి ఉన్నప్పుడే సాధ్యమన్న ఆర్యోక్తి ఆయనకు గుర్తువచ్చింది. విచారించ
కొన్ని శతాబ్దాల క్రితం ఋష్యశృంగుడనే మహాతాపసి ఆ పరిసరాలలో నివసిం
వారని, అప్పటి ప్రశాంతతే ఇంకా అక్కడ ఉన్నదనీ తెలిసికొన్నారు.
విషయాన్ని మనసులో పెట్టుకొన్నారు. ఆ తరువాత కొన్ని నెలలపాటు కొ
వందల మైళ్ళు వెళ్లగా, వెళ్లగా నర్మదానదీ తీరాన్ని చేరుకొన్నారు. అక్క
చేరినంతనే తాను గమ్యాన్ని చేరుకొన్నాననన్న భావమేర్పడింది. తాను చేరుకొ
తీర్థస్థానం, ఓంకారనాథ్ అనీ, అక్కడ అనేకమంది యోగులూ, సిద్ధపురుషులు
ఉంటారనీ గ్రహించారు. వారిలో ఎవరైనా తనకి సహాయపడక పోతారా అ
అనుకున్నారు. సూర్యుని తీవ్రత తగ్గేవరకూ ఆ చల్లని ప్రదేశంలో విశ్రమించార
అక్కడికి వచ్చిన యాత్రికులను విచారించారు. వారి ఎఱుకను ఏ గురువై
ఉన్నారేమో నని. ఆ బాలుని చిత్తశుద్ధికి అంతా ఆశ్చర్యపోయే వారేగాని, ఎవ్వర
సహాయ పడలేకపోయారు. తన అన్వేషణ కొనసాగించటానికి, దేవాలయాని
సమీపించారు. అక్కడ ఎవరో చెప్పగా విన్నారుఃసమీపాననే ఒక గుహ
గోవిందపాదుడనే ఋషి ఉన్నారనీ, ఆయన ఆత్మ సాక్షాత్కారం పొందిన వారనీ
శంకరులా గుహను చేరుకొనేప్పటికి సూర్యుడస్తమిస్తున్నాడు. దరి చేరుకొన్నా
అనుకొన్నారు.

గోవిందపాదుడుండే గుహ చిన్నది. ముఖద్వారం కూడ చిన్నదే.
ఋషిని చూచిన వారుగాని, పలుకరించిన వారుగాని ఎవ్వరూ లేరు. పరిసరాల
ఉన్న ఎందరో యోగులు, యాత్రికులు ఆ ఋషిని కలసికొని తమ అభివాదములు
తెలుపుకోవాలని అన్నుకొన్నవారే, కాని ఎవ్వరికీ ఆయన దర్శనమే దొరకలేదు
ఎవ్వరినీ చూడటానికి ఇష్టపడలేదు ఆ ఋషి. ఆ బాలునికి ఏమి చేయాలో
తోచలేదు. గుహలో ఉన్న ఋషిపట్ల గౌరవసూచకంగా, గుహచుట్టూ మూ
ప్రదక్షిణలు చేసి, గుహ ఎదుట సాగిలపడి, ఆ ఋషిపట్ల అత్యంత భక్తి శ్రద్ధలతో
ఒక స్తోత్రాన్ని ఆలపించాడు "గోవిందపాదా, మహనీయా. నా ప్రణామములం
సకల విద్యాపారంగతుడైన ఆదిశేషుని అవతారమే మీరు. మీ ఖ్యాతి విశ్వమం
వ్యాపించింది. దీనికి కారణం మీ అంతరాంతాలలోకి మీరు చేసిన యానమే.
ప్రపంచంలో ఆత్మసాక్షాత్కారాన్ని పొందిన మహనీయులు మీరే. మాండలోరు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



క్యోపనిషత్తుకు భాష్యకారుడూ, అద్వైత సిద్ధాంతానికి మూలపురుషుడూ అయిన మీ గురుదేవులు గౌడపాదుని యొద్దనుండే మీరు బ్రహ్మజ్ఞానము గురించి శిక్షణ పొందారు. గౌడపాదుడు వ్యాసుని తనయుడైన శుకుని శిష్యుడు. ఇక వ్యాసుడో వేదాలను క్రోడీకరించి, బ్రహ్మసూత్రాలను రచించిన వాడు కదా. వ్యాసుడ్డు, ఋష్యశృతికర్తయైన పరాశరుని పుత్రుడు. ఈ రీతిగా మీ గురుపరంపర ఉత్కృష్టమైనదీ మహనీయా. అల్పుడైన ఈ సన్న్యాసిని తమ శిష్యునిగా స్వీకరించి, దేవతలు సైతం సముపార్జింపగోరే బ్రహ్మజ్ఞానాన్ని అనుగ్రహించండి".

గోవిందపాదుడు జాగృత్-స్వప్న-సుషుప్త్యవస్థలకు ఆవలకల చేతనత్వంలో ఉండి, శంకరుని ప్రార్థనలో కొంతభాగాన్నే ఆలకించారు. ఆ విన్న కాస్తా ఆయనని ఆకర్షించింది. ఆ బాలుడు అసాధారణ ప్రజ్ఞాశీలి అని గ్రహించారు.

"ఎవరు నాయనా నీవు?"

8629

ఈ ప్రశ్నకి ఆ బాలుడిచ్చిన సమాధానం భావనలో, భావప్రకటనలో అపూర్వమైనది. ఆ చిన్ని సన్న్యాసి అసాధారణుడన్న భావం గురువులో ధృడపడింది.

'మహనీయా నేను పృథివ్యాకాశాలను కాను, నీరును కాను, అగ్నిని కాను, వీటన్నిటి సమ్మేళనమూ కాను. వాటి లక్షణాలేవీ నాకు లేవు. నేను శివుడనే నిత్యాత్మమైన చేతనత్వాన్ని. స్వచ్ఛమూ, నిర్మలమూ, అభేద్యమూనైన చేతనత్వాన్ని. నేను కులానికీ దాని కట్టుబాట్లకూ అతీతుడను, యోగానికీ దాని అభ్యాసానికీ అతీతుడను. స్వప్నరహితమైన సుషుప్తిలో మనమంతా అనుభవించే చైతన్యాన్ని నేను. తండ్రితోగాని, తల్లితోగాని, దేవతలతోగాని, లోకాలతోగాని, వేదాలతోగాని, యాగాలతో కాని, తీర్థంతోగాని నాకు తాదాత్మ్యం లేదు. నేను శూన్యాన్ని కాను లేమినీ కాను. నేను ఒక్కడనే శివుడను. కేవలుడను.

నమాతా పితా వాన దేవానలోకాः
నవేదా న యజ్ఞో న తీర్థం బ్రువన్తి.

నాకు సాంఖ్య, శైవ, జైన, పాంచరాత్ర మీమాంసాది వాదాలతో నిమిత్తం లేదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

న సాంఖ్యం న శైవం నతత్ పాంచారాత్రం
న జైనం న మీమాంసకా దేర్మతాం వా ॥

నేను ఊర్ధ్వమందున గాని, అధమమందున గాని, అంతరమందున గాని. బాహ్యమందున గాని, మధ్యమందునగాని, తీరమందునగాని, పూర్వమందున గాని, పశ్చిమ మందున గాని లేను-నేను సర్వాంతర్యామిని, నేను శివుడను.

న చోర్ధ్వం నచాదోः న చంతర న బాహ్యం
న మధ్యం న తీర్యాన్ న పూర్వాపరా దిక్।

నా వర్ణం శుక్లంకాదు, కృష్ణం కాదు, అరుణం కాదు, హరితం కాదు, నేను పొట్టి కాదు, పొడవు కాదు, ఒంగినవాడను కాదు, నిటారుగా ఉండను, - నేను రూపరహితమైన తేజస్సును

న శుక్లం న కృష్ణం న రక్తం న పీతం
న కుబ్జः న పీనం న హ్రస్వం న దీర్ఘం ॥

నా నిజతత్త్వం గురువును గాని, శాస్త్రాన్నిగాని, బోధనునుగాని, శిష్యునిగాని, నన్ను గాని, దృశ్యమానమైన ప్రపంచాన్ని గాని ఎఱుగదు.

న శాస్తా న శాస్త్రం న శిష్యోన శిక్షా
న చత్వం న చాఽహం న చఽయం ప్రపంచः।

మనం చూచి, తాకి, అనుభవించే వాటికన్నిటికీ భిన్నమైన ఆత్మను. అందుచే గోవిందపాద మహాశయా మీ ప్రశ్నకు ఒక్క వివరణతో, ఒక్క పేరుతో సమాధానమెట్లా ఈయగలను?"

ఆ ఋషి పుంగవుడు ఆ బాలుడిచ్చిన సమాధానాన్ని విని తన ప్రశ్నకు వేరే సమాధానముండనేరదని ఎఱిగి, ఆ బాలుని విశిష్టతను గ్రహించాడు. ఈ పదిశ్లోకాలను ఆచార్యులవారు ఆశువుగా చెప్పారు. తదాది అద్వైత సిద్ధాంతానికి అవే మూలమయినాయి. తమ శిక్షణను ప్రారంభించేముందు నిత్యమూ విద్యార్థులు ఈ శ్లోకాలని వల్లిస్తూంటారు.

"నాయనా, నీ సమాధానం నాకు నచ్చింది. మానవాళికి మహోపకారం చేసే ఏ మహనీయ సందేశాన్నో ఇవ్వటానికి మానవరూపం దాల్చిన మహా తాత్ముడవు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నీవని నా ఊహ. నిన్ను శిష్యునిగా అంగీకరిస్తున్నాను. నీ లక్ష్యసిద్ధికి సహాయ పడతాను" అంటూ గుహ వెలుపలికి తన పాదాలను చాచాడు. ఆ పాదాలకు ప్రణామము లర్పించాడు ఆ బాలసాధకుడు. గురువుతో వీడని బంధమేర్పడింది. సర్వవిధాలా యోగ్యుడైన ఆ శిష్యుని పట్ల అత్యంత వాత్సల్యాన్ని చూపాడా గురువు. ఆ శిష్యునకు పరబ్రహ్మ తత్త్వాన్ని ఈ రీతిగా బోధించారు.

ప్రజ్ఞానం బ్రహ్మ	–	బ్రహ్మము స్వచ్ఛమైన చేతనత్వము
అయమాత్మా బ్రహ్మ	–	ఈ ఆత్మా బ్రహ్మము
తత్త్వమసి	–	నీవు అదే
అహం బ్రహ్మాస్మి	–	నేను బ్రహ్మమును.

ఈ సూత్రాల విశదీకరణ రమారమి ఒక సంవత్సరకాలం సాగింది. ఆత్మ జ్ఞాన సముపార్జనకి చివరి సోపానంగా బ్రహ్మ సుత్రాలను కూడ ఆచార్యులవారు అధ్యయనం చేశారు.

* * *

గురూపదేశము ననుసరించి ఆత్మసాక్షాత్కారానికి కావలసిన ధ్యానం చేస్తూ ఒకనాడు వర్షాకాలంలో, నది ఒడ్డున కూర్చున్నారు ఆచార్యులు. కొన్నిదినాలుగా వర్షాలు పడుతూనే యున్నాయి. ఆనాడు మరీ ఉధృతమయింది వర్షం. ఆకాశం నీలి మేఘాలతో నిండిపోయింద. ముందు చిన్న జల్లుగానే ప్రారంభించింది. ఆకాశాన్నీ భూమినీ కలిపే వంతెనవలె నీరు జాలువారుతోంది. పెనుగాలి వచ్చి, వర్షపు నీటి బిందువులను కలిపి ధారలుగా చేసింది. క్రింద ఒక నది పరవళ్లు త్రొక్కుతోంది పై నుండి మరొక నది దూసుకువస్తోంది. ఈ రెంటి సమ్మేళనానికీ తాళలేక పోయాయి నది గట్లు, ఉరుములతో మెరుపులతో ప్రకృతి అంతా వికృతమైంది. చెట్లూ గుడిసెలూ నేలమట్టమయాయి వరదలో కొట్టుకు పోతున్నాయి. అంతా గందరగోళం, హాహాకారాలు, ఇళ్లనూ, తమ సర్వస్వమును పోగొట్టుకొన్న వారి ఆర్తనాదాలు!

ప్రకృతి వికటాట్టహాసం కంటె ఈ దీనుల ఆక్రందనలే ఆచార్యుని ఈ లోకంలోకి తీసుకువచ్చాయి. అస్తవ్యస్తత ఆయనకి కనబడింది. సురక్షిత

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar,

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri
ప్రాంతాలకి చేరటానికి పెద్దలూ పిన్నలూ స్త్రీలూ పురుషులూ ఒకరిపై ఒకరుపడి పారిపోవటానికి ప్రయత్నిస్తున్నారు. తన గురువుండే గుహవైపు నుండి ఇంకా ఎత్తైన్న ప్రదేశాన్ని చేరుకోవటానికి జనం ఎగబడుతున్నారు. కాని ఆ సమూహంలో తన గురువు లేడు. నీరు గుహముఖాన్ని చేరుకొంది. గురువు గారెట్లా ఉన్నారో అనుకొంటూ గుహని చేరుకున్నారు ఆచార్యులు. ఆయన నిశ్చలంగా, కళ్లు మూసుకొని, పద్మాసనంలో కూర్చున్నారు. బయట జరిగే గందరగోళమేమీ ఆయనను సోకలేదు. గురువుగారినీ, భయకంపితమైన ప్రజానీకాన్ని రక్షించే బాధ్యత తనదనుకొన్నారు ఆచార్యుల వారు. అప్పుడే ఒక పెద్ద వెల్లువ కొట్టుకు వచ్చి గుహను సమీపించింది. ఆచార్యులవారు ఒక మంత్రాన్ని మూడుసార్లు పలికి గుహ ముఖద్వారం వద్ద తన కమండలాన్ని ఉంచారు. అంతటి వెల్లువా ఆ కమండలంలో ఇమిడి పోయింది. వరద తగ్గు ముఖం పట్టింది. అందరూ ఆశ్చర్యపోయారు.

గోవిందపాదుడు మామూలుగా ఉన్నప్పుడు జనం ఆయనకు జరిగిన విశేషం చెప్పారు. తాను రక్షింపబడటం, రక్షింపబడక పోవటమంత ముఖ్యం కాకపోయినా, జరిగినదానికి ఆయన సంతసించారు. ఆ సంతోషానికి కారణం, పూర్వం హిమాలయాలలోని వ్యాసమహర్షి ఆశ్రమం వద్ద జరిగిన ఒక సంఘటన గుర్తురావటం. ఆచార్యునితో ఇట్లా అన్నారాయన "బ్రహ్మం యొక్క అమరత్వాన్ని గురించి వ్యాసులవారు ఋషులందరకూ బోధిస్తున్నప్పుడు నాకొక సందేహం కలిగి అడిగాను, వ్యాఖ్యానము లేకుండా బ్రహ్మ సూత్రాలను ఎవరు ఆర్థం చేసుకో గలరని. ఆయన, "గోవిందా నిజమే. నేను తేలికైన ఇతిహాసాలు వ్రాశాను. వేదాలను సంస్కరించాను అతి సూక్ష్మాలైన బ్రహ్మసూత్రాలని వ్రాశాను. అయినా నీవు చింతించ నవసరం లేదు. కొంత కాలం తరువాత నీ వద్దకు ఒక చిన్న పిల్లవాడు, సన్న్యాసి, శిష్యుడుగా వస్తాడు. నీవు కోరిన పని అతను చేస్తాడు. అంత వరకూ ఓపిక పట్టు. ఈ అసాధారణమైన శిష్యుడు తన కమండలంలో నర్మదానదిని పట్టుతాడు. దానిని బట్టే అతనిని నువ్వు గుర్తిస్తావు" అన్నారు. అంటే, వ్యాసుడు చెప్పిన బాలుడవు నీవే నని ఇప్పుడు గ్రహించాను. ఈ మహానదిని నీ కమండలంలో ఇమిడ్చి నట్టే వేదాలసారాన్ని బ్రహ్మసూత్రాలపై భాష్యంగా వ్రాయి. ఇది వ్యాస మహర్షి కోరిక. ఇంకా ఏమైనా నీవు అడగవలసినవి ఉన్నాయా?"

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"మహనీయా, నిరంతరమూ బ్రహ్మానందంలో ఉండటం కన్నా నేను కోరేది ఏమీలేదు"

"నాయనా అది అసాధ్యం. అటు పండితులకూ ఇటు పామరులకూ నిజమైన జ్ఞానదానం చేయవలసిన బాధ్యత నీపై ఉంది. పండితులు స్వానుభవంతో నిమిత్తం లేకుండా చర్చలతోనే అన్నీ సాధించగలమను కొంటున్నారు. ఇక పామరులో, మూఢనమ్మకాలకు బానిసలు. ఈ రెండు రకాల అవిద్యనీ పోగొట్టు "ఆత్మజ్ఞానం ప్రతిజీవికీ అవసరమని నీవు బోధించాలి". వారికోసం నీవు నిరంతరమూ మామూలుగా వ్యవహరించాలి". కాస్సేపాగి గోవిందపాదుడు "ఈ దేహ రూపంతో ఉండే ఆఖరి రోజు నాకు ఇది. దేహము నిత్యమనిగాని, మృత్యువు చరమమని గాని మోసపోరు విజ్ఞులు. తన విధిని నిర్వహించిన ఈ రూపాన్ని విసర్జిస్తున్నానంతే. ఇదంతా నాకు సుపరిచితమే. నా అభీష్టాన్ని విను. వెంటనే కాశీకి వెళ్ళి అక్కడ నిజతత్వాన్ని తెలుసుకొనే విధానం గురించి ప్రచారం చెయ్యి. కాశీలో అన్ని మతాలలోనూ ప్రవీణులైన పండితులున్నారు. వారందరితో చర్చలు జరిపి వారిని సరియైన మార్గంలో పెట్టు. చర్చల వల్ల పెద్ద ప్రయోజనం లేకపోయినా, ఆదిలో అవీ అవసరమే. నీవు చేయవలసిన పనికి వెంటనే ఉపక్రమించు. ఆలస్యం చేయకు. ఇక నేను కూడ నా జీవి ప్రస్థానానికి ఉపక్రమించాలి. పరమశాంతి నీకు తోడుగా ఉండుగాక" అంటూ ఆ మహర్షి ఆశీఃపూర్వకంగా చేయినెత్తి కళ్లు మూసుకొన్నారు. అలౌకికమైన ప్రశాంతత నెలకొని, ఆయన ముఖంలో కనబడింది. దీర్ఘ శ్వాసని తీసుకొని ప్రణవనాదాన్ని ఉచ్చరించారు. అంతా నిశ్శబ్దం. మెల్లగా ఆయన చేయి క్రిందికి జారి పడింది.

* * *

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

6

శంకరుడిప్పుడు ఆచార్యుడు

నన్ను శిష్యునిగా ఆచార్యులు స్వీకరించిన తరువాత కొద్ది కాలానికే ఆయనకు అనేకులు శిష్యులు నమకూడారు. అంతేకాక, కాశీలోని పుణ్యాత్ములనేకులు, పరమసత్యాన్ని ఎఱుక పరచే జ్ఞానాన్ని పంచుకోవటానికి ఆయన చెంత చేరేవారు. ఆచార్యుని బోధన ఆచరణీయము, సహేతుకము, శాస్త్రీయమూ నని వారు గ్రహించారు. గ్రుడ్డిగా దేనినీ వారు నమ్మవలసిన అవసరమే లేకపోయింది.

శాస్త్ర బోధనకి ఉపక్రమించే ముందు అందరికీ శారీరకంగాను, మానసికంగాను సంయమన ముండాలని ఆచార్యులు నిర్దేశించారు. ఒకనాడు మట్టమధ్యాహ్నపు వేళ మాధ్యాహ్నికానికై మేము గంగవైపు వెళ్తున్నాము. భౌతిక బంధంలేని ఆచార్యునికైతే కష్టమనిపించలేదుగాని, యోగాభ్యాసాన్ని అప్పుడే ప్రారంభించిన మాకు ఆ ఎండతీవ్రత దుస్సహమయింది. ఆయనని వెంబడిస్తున్న మాకు, ఆయన ఏమీ పట్టించుకోకుండా అట్లా నడచిపోవటం ఆశ్చర్యం కలిగించింది. నీటిలో మునగగానే మాకు ప్రాణాలు లేచివచ్చాయి, బయటకు రావాలనిపించలేదు. కాని చేయవలసిన పనులెన్నో ఉండటం వల్ల, తిరుగు ప్రయాణం ప్రారంభించాం.

ప్రాచీనమైన నగరాలన్నిటిలో వలె కాశీలోని వీధులు కూడా ఇరుకుగా ఉండేవి. మేము వెళ్తున్న సందు ఎంతో ఇరుకైనది, కొద్ది అడుగులే దాని వెడల్పు. మేమా సందులో వెళ్తూండగా ఒక ఛండాలుడు, నాలుగు కుక్కలని పట్టుకొని, చేతిలో కల్లు ముంత పెట్టుకొని ఎదురయినాడు. అతను దూరంనుంచి వస్తూండగా చూశాం, అతనికి మాకు దారినివ్వాలని అనిపించలేదు. పైగా అడ్డగించాడు. ఆనవాయితీ ప్రకారం ఎదురుగా వచ్చేవారికి దారి ఇచ్చి ఛండాలులు ప్రక్కకి తప్పుకోవాలి, అంతేకాదు, ఉత్తమ జాతి వారి పట్ల గౌరవసూచకంగా వారు కొంత యెడంగా కూడా ఉండాలి. కాని ఈ మోటుమనిషి మా వైపే నడుస్తూ వచ్చాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మా అందరికీ ముందుగా నడిచే ఆచార్యులు ఈ మనిషి తటస్థపడటం గురించీ, అతని కుక్కలు నమీపించటం గురించీ కలవర పడ్డారు. అతనిసిగాని, ఆ కుక్కలని గాని ప్రమాదవశాత్తూ తాకినా, మళ్ళీ స్నానానికి వెళ్లవలసి వచ్చేదే శుద్ధి చేసుకోవటానికి. "దారినుంచి తప్పుకో" అంటూ ఆచార్యులు ఆదేశించారు. మామూలుగా ఏ చండాలుడయినా వెంటనే దారి విడచి, క్షమాపణ కోరుకొనేవాడు. కాని అతను మాత్రం ఆచార్యునికొక సమస్యని ఇచ్చాడు. మర్యాదగా ఇట్లా అన్నాడు: "బ్రాహ్మణోత్తమా! నన్ను వైదొలగమంటున్నావు కదా- పదార్థం నుండి పదార్థం వైదొలగాలా - ఆత్మ నుండి ఆత్మా? ఆకాశంలో మణివలె మెరిసే సూర్యుడు గంగాజలంలో ఒక విధంగానూ, నా ముంతలోని కల్లులో వేరొక విధంగానూ ప్రతిబింబిస్తున్నాడా? సర్వవ్యాప్తమైన చైతన్యం దృష్టిలో బ్రాహ్మణునికీ, కుక్కమాంసం తినే చండాలునికీ ఏమైనా తేడా ఉన్నదా? అద్వైతమైన బ్రహ్మ మొక్కటే పరమ సత్యమనీ, దానికి మార్పుగాని మైలపడటమంటూగాని ఏమీలేదని బోధిస్తావే ఆచార్యా. ఆ ఆత్మ వాగతీతమనీ, భావాతీతమనీ, నిరాకారమనీ, ఆద్యంత రహితమనీ, పవిత్రమనీ నీవు విస్మరించటం లేదా? నీవూనేనూ విడివిడిగా కనబడే ఈ దేహాలమనే గాని, అభేద్యమై జ్యోతిర్మయమైన ఆ ఆత్మే మనమని విస్మరిస్తున్నావే. అందరిలో ఉత్తముడు కూడా ఈ ద్వైతభావాన్నీ, ఈ భేదభావాన్నీ విడనాడక పోవటం "మాయ" ముసుగు వల్లనే కదా!"

తన అంతరంగంలోని భావాలకు విరుద్ధమైనా, సాంఘిక ఆచార ప్రభావం వల్లా, తన పెంపుదల వల్లా కలిగిన దోషాన్ని ఆచార్యులు గ్రహించారు. ఆ చండాలుని పలుకులతో ఏకీభవిస్తూ "మీరన్నది నిజమే. నా నాడులలోనూ, మీ నాడులలోనూ ప్రవహించే రక్తమొక్కటే. మీలోనూ, నాలోనూ ఉండే అంతరాత్మ ఒక్కటే. ఆచార ప్రభావం వల్ల ఒక్క క్షణంపాటు మైమరచాను. నా తప్పిదాన్ని మీరు గుర్తు చేయటం ముదావహం. ఎందరో వేదాంతం గురించి చర్చిస్తారు, ఆత్మ గురించి ధ్యానం చేస్తారు కాని భావనలో ఉండే ద్వైతాన్ని కొందరే అధిగమిస్తారు. సృష్టిలో మహావిష్ణువు నుండి క్రిమికీటకాదుల వరకూ దృశ్యమానమైన ప్రపంచంలో భిన్నభిన్నంగా కనబడే చేతనత్వం అసత్యమనీ, అంతటిలో అంతర్లీనమైన ఆత్మ ఒక్కటే సత్యమని దృఢవిశ్వాసం కలిగిన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మహనీయుడే నాకు గురుతుల్యుడు. ఆయన విప్రుడైనా, చండాలుడైనా సరే. మనందరిలో ఉన్న సత్యమొక్కటే. అంతటి అవగాహనను ప్రదర్శించిన మీరే నా గురువులు. మీకు నా ప్రణామములు" అంటూ తలవంచి ఆ చండాలునికి అంజలి ఘటిస్తున్నప్పుడు తనని ప్రశ్నించిన మనిషి పరమశివుడేననీ, తనలో ఇంకా అవలేశమై మిగిలి ఉన్న ద్వయీభావాన్ని పోగొట్టి వేదాంత సారాన్ని కార్యరూపేణా బోధించటానికి విచ్చేసిన వాడనీ, ఆచార్యునికి తోచింది. ఆ నాలుగు శునకాలూ చతుర్వేదాలే అనిపించింది. పరమాత్ముడు ఇంతటి అధమునిగా వచ్చి వేదాంత లక్ష్యాన్ని ప్రస్ఫుటంగా తనకి విశదపరచటం తన భాగ్యమని ఆచార్యులు భావించారు. ముక్కంటినిట్లా స్తుతించారు.

"నేను ఈ దేహాన్నే అనుకొన్నప్పుడు, త్రినేత్రా, నేను నీ దాసుడను. నేను జీవాత్మననుకొన్నప్పుడు కూడా నేను నీలో భాగాన్నే. ఆ పరమాత్మే నేనని గ్రహించినప్పుడు నేను నీలో లీనమవుతాను. శాస్త్రాల ఉపదేశమిదే. దీనిని గ్రహించటానికే యోగులు ఏకాంతంలో ధ్యానమగ్నులవుతారు. నాకు భిన్నం కాని ఆ పరమ సత్యానికిప్రణామములు".

ఆచార్యులే ఊహాలోకంలోనో విహరించటం లేదు. ఆ చండాలుని రూపంలో పరమశివుని, ఆ కుక్కల రూపంలో నాలుగు వేదాలనీ ఆయన దర్శించారు. తన తప్పుని ఒప్పుకొన్న ఆచార్యుని జూచి ప్రసన్నుడైనాడు ప్రభువు. ఆయననాశీర్వదించి, ఆయన నెరవేర్చవలసిన కార్యాన్ని నిర్దేశించాడు: "వేదార్థాన్ని నిజంగా ఎఱిగిన వాడవు కావున, మీ గురువు గోవిందపాదులు చెప్పినట్టు, బ్రహ్మసూత్రాలపై భాష్యం వ్రాయి. అద్వైత మతం యొక్క ప్రాశస్త్యాన్ని అందరి చేత ఒప్పించిన తరువాత, దేశం నలుమూలలా మఠాలను స్థాపించు. వాటివల్ల ధర్మప్రచారం జరుగుతుంది. ప్రజలూ సంతోషంతో, సంతృప్తితో జీవిస్తారు". తన పట్ల ప్రభువు చూపిన అనురాగానికీ, ఆసక్తికీ ఆచార్యులు ముగ్ధులయ్యారు. పరమశివుడు సతీసమేతుడై అర్ధనారీశ్వర మూర్తిగా లోకాన్ని దీవించటం. ఆయనకు అపురూపమైనదిగా తోచింది. ఒకరు లేక మరొకరు అశక్తులు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"చంద్రుని శిరోభూషణంగా తాల్చి, ఒండ్రురులను తపశ్శక్తితో పొందిన జ్ఞానసారమైన ఆ పరదేవతలిద్దరికీ నా ప్రణామములు. ఒండ్రురుల కలయికకై మీ అపరిమితమైన వాంఛవల్లనే కదా ఏకశరీరధారులై నారు!

"ప్రాపంచిక వాంఛలను తమ భక్తులకు తీర్చగల దేవతలు అసంఖ్యాకంగా ఉన్నారు, నాకు వారి యందుగాని, వారి వరాలయందు గాని ఆసక్తి లేదు. మీ పాద పంకజాలను ఆరాధించవలెనన్నదే నా వాంఛ. గురువై నా, శిష్యుడై నా, అస్పృశ్యుడై నా, సన్న్యాసియైనా, గృహస్థైనా ఎవరై నాసరే, సర్వమూ త్యజించి మనసారా మీ కర్పితమైతే - మీ కృపకు పాత్రులవుతారు.

"నా చిత్తం మాయావనంలో నిరంతరం సంచరించే వానరం; స్త్రీల పయోధరాలను కాంక్షతో చూస్తూ వాంఛలనే శాఖా చంక్రమణం చేస్తూంటుంది. నా ఈ మనస్సును మీ పట్ల అకుంఠితమైన భక్తితో నింపండి.

"విత్తనం వృక్షాన్ని అంటి పెట్టుకొన్నట్టు, ఇనుపరజను అయస్కాంతాన్ని అతుక్కున్నట్టు, పతివ్రత భర్తని అనుసరించినట్టు - 'భక్తి' తన ఆరాధ్యదైవాన్ని హత్తుకు పోతుంది. కిరాతుడు అరిగిపోయిన తన చెప్పులతో నీ నెదతీర్చి, తన ఉమ్మితో నీ కభిషేకం చేసి, తాను ఎంగిలి చేసిన మాంసాన్ని నీ కర్పించి - నీ అనుగ్రహానికి పాత్రుడు కాలేదా? నీ పరీక్షకి నిల్వటానికై తన కంటిని ఊడతీసి నీ కర్పించలేదా?

" నీ ఆహారమే గరళమనీ, నీ ఆభరణమే సర్పమనీ, నీ ఆచ్ఛాదనమే ఏనుగు చర్మమనీ - నేనెఱుగుదును, ఆదిభిక్షూ! నీ వంటి భిక్షుకులకు నీవు ఇవ్వదగ్గ దేమీలేదు. అటువంటప్పుడు, నీ పాదసేవని నాకేల అనుగ్రహించవు? ఆది చాలు నాకు. నా మనస్సు నావహించే అవిద్యాకారు మేఘాలని పటాపంచలు చేయటానికి బ్రహ్మజ్ఞానమనే ఆ జ్యోతి!

ఆద్యావిద్యా హృద్గతా నిర్గతాసీత్।
విద్యా హృదయా హృద్గతా త్వత్ ప్రసాదాత్॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నిన్ను స్తుతింపక, కాంచక, ఆరాధించక, ధ్యానించక – నా జిహ్వగాని, నేత్రాలుగాని చేతులుగాని, మనస్సుగాని వృథాయేకదా.

సా రసనా తె నయనె
తావయేవ కరే ఏవ కృతకృత్యా:
యాయే యౌ భార్గమ్
వదత్ ఈక్సతె సదార్చత స్మరతి ॥

అపరిమితమైన నీ మహనీయతను నేను సంపూర్ణంగా వర్ణించలేను, ఇది సత్యం. బ్రహ్మ విష్ణువులే నిన్ను పరమాత్మగా స్తుతిస్తారు. ఇతర దేవతలందరూ నీ ముందు ఎందుకూ కొరగాని వారేకదా".

* * *

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

7

సనందనుడు పద్మపాదుడగుట

పరమశివుడూ, వ్యాసమహర్షీ ఆదేశించినట్టు, ఆచార్యులవారు తన భాష్యాలని, ముఖ్యంగా బ్రహ్మసూత్రాలపై భాష్యాన్ని రచించటానికి ఉపక్రమించారు. కాశీనగరంలో జనసమర్థమెక్కువ. పైగా అక్కడ చర్చలతో కాలం అధిక భాగం పోతుంది. అందువల్ల, హిమాలయాలలోని బదరికి పోదామని వారు తీర్మానించారు. ఆ తరువాతి మూడు సంవత్సరాలూ మా నివాసమక్కడే. అలకనందా తీరాన, కొండవాలులో ఉండే సుందరప్రదేశం బదరీ. పరిసరాలన్నీ అతిరమణీయం. అక్కడ ఆచార్యుల వారి బృహత్కార్యానికి అనుకూలమైన ప్రశాంతతా, సమయమూ లభించాయి. ఆ ప్రాంతపు పాలకుడు మా అవసరాలని, – ఆఖరికి వ్రాసుకొనే సామగ్రితో సహా – తీర్చటానికి సన్నద్ధుడయాడు.

రోజంతా రచనా వ్యాసంగంలో గడచినా, ఆచార్యులవారు కొంతసేపైనా శిష్యులకు బోధన చేయటంలో గడిపేవారు. ఈ ప్రవచనాలు ఆహ్లాదకరంగా, విజ్ఞానదాయకంగా ఉండేవి.

ఆధ్యాత్మిక విద్యనిగాని, లౌకిక విద్యనిగాని గరపే ఏ గురువైనా, వివేకి అయిన శిష్యుని మెచ్చుకొంటాడు. అతని పట్ల కొంచెం పక్షపాతవైఖరి చూపుతాడు. ఆచార్యులవారు బోధించే క్లిష్టమైన వేదాంత సూత్రాలను ఇతరుల కంటె నేను శీఘ్రంగా గ్రహించటం వలన వారికి నాపై మక్కువ ఏర్పడింది. కాని నా సహాధ్యాయులకు ఇది నచ్చలేదు. నా పట్ల ఆచార్యుల వారి ప్రత్యేక శ్రద్ధకి కారణం వారికి తెలియలేదు. వారి అసూయను ఆచార్యుల వారు గమనించినా ఏమీ అనక ఊరుకొన్నారు.

ఒకనాడు ఆచార్యునితో ఇతర శిష్యులు వేదార్థాన్ని దేనినో చర్చిస్తున్నప్పుడు, నేను కార్యార్థినై నదికి ఆవలి ఒడ్డున ఉన్నాను. హఠాత్తుగా నన్ను పిలుస్తున్నట్లు కేక వినబడింది. తలఎత్తి చూడగానే ఆచార్యులవారు నన్ను వెంటనే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రమ్మంటూ సంజ్ఞ చేశారు. వారి గొంతులోని తొందరపాటుని గ్రహించి నా అవసరమేదో ఏర్పడిందనుకొన్నాను. కారణం తెలుసుకొందామని ఆచార్యుని చెంతకు పరుగెట్టాను. నాకు సమాధానం చెప్పకపోగా ఆచార్యులవారు నన్ను చిరునవ్వుతో చూస్తున్నారు. మిగిలిన వారంతా నా వైపు తేరిపార చూస్తున్నారు, నన్ను మొదటి సారిగా చూస్తున్నట్టు! వారి వింతప్రవర్తనా, నా సంభ్రమమూ ఒకింత గడిచాక ఆచార్యుల వారు నా భుజము మీద చేయివేసి, నన్ను నదివైపు తిప్పారు. వేగంగా ప్రవహించే ఆ నదిలో రెండేసి అడుగుల కొకటి చొప్పున తెల్లని పద్మాలు నిటారుగా నిలబడి ఉండటం గమనించాను. ఆ పువ్వులకీ, నాకూ సంబంధమేమిటో అర్థంకాక వారివైపు మళ్లీ చూచాను. ఆచార్యుల వారు జరిగిన దానినిట్లా విశదీకరించారు.

"సనందనా – నీకై కేకవేసి నిన్ను ఇక్కడికి రమ్మని నేను పిలువగానే ఇక్కడికి రావటానికి అడ్డదారి ఎంచుకొన్నావు – ఏమి చేస్తున్నావో కూడ తెలియక నదిమీదుగా నడచి వచ్చావు. నీవు ఒక్కొక్క అడుగు వేస్తూంటే ఒక్కొక్క పద్మమే లేచి నీ పాదానికి ఆధారమైంది. నీ మనస్సు నా ఆజ్ఞను పాలిద్దామన్న విషయం పైనే కేంద్రీకృతమవటం వల్ల దేనినీ నీవు గమనించలేదు. మామూలుగా అయితే, నది ఒడ్డున ఒక వందగజాలు నడచి వెళ్ళి అక్కడున్న వంతెన మీదుగా ఇక్కడికి చేరేవాడివి. నీ పాదాలకి పద్మాలు ఆధారాలయినాయి కాబట్టి, ఇక నుండి నీవు 'పద్మపాదుడు'గా చెలామణి అవుతావు"

ఇదంతా నాకు కొత్తగా, వింతగా తోచింది. ఆచార్యులవారి అనుగ్రహమే లేకపోతే ఆ మహత్కార్యాన్ని చేసే శక్తి నాకు లేదని గ్రహించాను. తీవ్రమూ, నిస్సంకోచమూ నైన భక్తియుంటే అనుగ్రహప్రాప్తి కలుగుతుందని ఇతర శిష్యులకు చూపటానికి దీని నుద్దేశించారేమో కూడా. వారంతా సిగ్గిల్లి ఆచార్యులవారినీ నన్నూ కూడా క్షమించమని వేడుకొన్నారు. ఇక నుండి నా వలనే భక్తి భావాన్ని అలవరచుకొంటామన్నారు. ఈ సంఘటన మాత్రం నాకు ఇబ్బంది కలిగించింది. నా వలన నా సహాధ్యాయులకు కష్టం కలగటం నాకే మాత్రమూ ఇష్టం లేక పోయింది. అయినా, నాలో ఏ చిన్న సుగుణమున్నా దానిని పెద్దగా చేసి చూపటం ఆచార్యుని అభీష్టం, దానికి నేనేమీ చేయలేక పోయాను.

* * *

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

8

ఆచార్యుని వ్యాసమహర్షి పరీక్షించుట

ఎన్నో ఉద్గ్రంథాలనూ భాష్యాలనూ ఆచార్యులవారు రచించారు. ఉపదేశ సహస్రి, ఆత్మబోధ వంటి లఘుగ్రంథాలనే కాక వారు భగవద్గీతపై, ప్రధాన ఉపనిషత్తులపై బ్రహ్మసూత్రాలపై విపులమైన భాష్యాలు వ్రాశారు. వేదవిదితమైన, సర్వవ్యాప్తమైన ఋతాన్ని అవన్నీ సమర్థించాయి.

ఈ రచనలు దేశంలోని పండితులందరికీ అందజేయాలన్న ఉద్దేశంతో మేము దక్షిణముఖంగా ప్రయాణం సాగించాం. గంగాతీరాన ఉత్తరకాశీలో ఆగాము. అది ఒక చిన్న పట్టణం. మనోహరమైన ఆ ప్రదేశంలో కొంతకాలం గడుపుదామను కొన్నాం. మాకు బోధన యథావిధిగా సాగుతూనే ఉంది. ఒకనాడు మరీ ఆసక్తి దాయకమైన చర్చసాగింది. దీనిని ముగించుకొని లేవబోతూండగా ఒక వృద్ధ బ్రాహ్మణుడు ఆచార్యుని సమీపించి, అతివినయంగా, "మీరే విషయం చర్చించు కొంటున్నారు. తమరెవరు" అని అడిగాడు.

ఈ అంతరాయానికి మాకెంతో విసుగు కలిగింది. అప్పటికే జరిగిన చర్చవల్ల అలసిపోయి యున్నామేమో లేచివెళ్లి పోవటానికి ఆతురతలో ఉన్నాం. ఈ వృద్ధబ్రాహ్మణుడు బాగా చదువుకొన్న వానివలెనే కనబడ్డాడు. మా ఆచార్యుని గురించి చిన్నపిల్లలతో సహా అన్ని బ్రాహ్మణ కుటుంబాలకూ తెలుసు. అటువంటి వారి గురించి ఈయన వినలేదా అనిపించి కొంచెం పరుషంగానే అన్నాను "అయ్యా, ఈయన ప్రసిద్ధుడైన శంకరాచార్యులు. అద్వైత సిద్ధాంతానికి ప్రవక్త, బ్రహ్మసూత్ర భాష్యకారుడు. మీరు అంతరాయం కలిగించినప్పుడు మేమా సూత్రాలనే చర్చించుకొంటున్నాం".

నావైపు మొగమై, ముదుసలి, చిరునవ్వుతో, "మీకు అంతరాయం కలిగించి నందుకు చింతిస్తున్నాను. నేను ఈ దారిన వెళ్తూ పాండిత్యం తొణికిసలాడే మీ చర్చను విన్నాను. ఏమిటి అసలు విషయమని తెలిసి కోవాలనిపించింది. శంకరుని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri
స్వయంగా కలసుకోవటం నాకెంతో సంతోషదాయకం. ఆచార్యులవారు ఏ సూత్రాన్నైనా, నా కొరకు వివరిస్తే సంతోషిస్తాను" అన్నాడు.

పూజనీయుడైన ఆ అభ్యాగతునితో సవినయంగా ఆచార్యుడిట్లా అన్నారు "సూత్రకారునికి పాదాభివందనములు. సూత్రవాఙ్మయమంతటినీ నేను కూలంకషంగా గ్రహించానని చెప్పుకోను. అయినా, తమరే సూత్రం గురించి అయినా అడిగితే నాకు చేతనయినంత వరకూ ప్రత్యుత్తర మీయటానికి ప్రయత్నిస్తాను".

మూడవ అధ్యాయంలోని మొదటి సూత్రాన్ని "తదంతర ప్రతిపిత్తౌ రమ్హతి సంపరిస్వక్తః ప్రశ్న నిరూపనాభ్యాం" చెప్పి ఆ బ్రాహ్మణుడు మిన్నకున్నాడు.

ఆచార్యులు మెల్లగా నిర్దుష్టంగా చెప్ప నారంభించారు "ఆత్మ ఒక దేహాన్ని ఆక్రమించుకోవటానికి సన్నద్ధమైనప్పుడు వాసనల సూక్ష్మరూపంలో పరివృతమై వెళ్తుందేకాని, వాసనలతోనే కాదు. ఇదే ఆ సూత్రం అసలు ఉద్దేశం. దీని గురించి ఉపనిషత్తులలో ఒక చర్చ కూడా ఉంది".

ఆ బ్రాహ్మణుడు ఈ వ్యాఖ్యానానికి అభ్యంతరం ఇట్లా చెప్పాడు "కాదు స్వామీ ఆ సూత్రం అర్థమిది. ప్రాణం పోయింతరువాత, ఆత్మ ఆ జీవి చేసిన కర్మల ఫలితంగా ఏర్పడిన వాసనలన్నిటితోనూ మరొకదేహం దొరికే వరకూ జలగవలె చాచుకొంటుంది. స్పష్టంగా కనబడే ఈ అర్థాన్ని విడిచిపెట్టి, కేవలం మేధాశక్తితో రకరకాల సిద్ధాంతాలను చెప్తూంటారు. కొందరు ఇంద్రియాలు కూడా ఆత్మతో బాటు కొత్త దేహానికి వెళ్తాయంటారు. మరికొందరు, ఆత్మతో బాటు మనస్సు వెళ్తుందంటారు. ఇంకా మరికొందరు ఒక దేహం నుండి మరొక దేహానికి కోతివలె గెంతుకుంటూ తనంతట తానే ఆత్మపోతుందంటారు. వేదాలుగాని ఉపనిషత్తులు గాని ఈ సిద్ధాంతాలని బలపరచవు" ఇంతేకాక, ఆ బ్రాహ్మణుడు ఇంకా ఎన్నో సహేతుకమైన అభ్యంతరాలను చెప్పాడు. కాని వాటినన్నిటినీ ఆచార్యులవారు విజయవంతంగా మార్కొన్నారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"పాతదేహాన్ని విడిచిపెట్టేటప్పుడు ఆత్మను నీరు పరివేష్ఠించి ఉంటుందంటారు"

"కాదు. అక్కడ 'నీరు' అన్నమాటలో గాలి, అగ్ని కూడ ఇమిడి ఉన్నాయి. అన్ని జీవరాసులలోనూ, రక్తము, వీర్యము ఇత్యాది రూపాలలో నీరు ఉండటం వల్ల, అధికాంశంనీరే. అందువల్లనే 'నీరు' అన్న పదాన్ని వాడుతారు. అంతేకాక, సూక్ష్మరూపంలో అంగాలన్నీ కూడా ఆత్మతో బాటు ప్రయాణం చేస్తాయని శాస్త్రాలు చెప్తున్నాయి."

మామూలుగా ప్రారంభమయిన ఆ సంభాషణ ఎంతో విజ్ఞానయుతమైన వాగ్వివాదంగా, శాస్త్రాల ఉటంకింపులతో, మారింది. ఆచార్యునకు తారసిల్లిన ఇతరుల వలె కాక, ఆ బ్రాహ్మణుడు అతి ప్రశాంతంగా ఉన్నాడు. అతని జ్ఞానసంపద అనంతం. ఇదంతా గమనిస్తూ కూర్చున్నాను. మొదట ఆ ఆగంతుకుని పట్ల నాకు కలిగిన వైరిభావం పోయి, ఆయన వాదనాపటిమ వల్ల, ఆయన పట్ల గౌరవమేర్పడింది. హిమాలయాలలో అమరుడై నివసించు వ్యాసుడేమో ఆయన అని స్ఫురించి, ఆచార్యునికి ఆ మాట చెప్పాను. నా అనుమానాన్ని ధృవపరచారు ఆచార్యులు. వ్యాసునికి నమస్సులర్పిస్తూ "ఋషిపుంగవా! దేశికోత్తమా! మీతో వివాదానికి పూనుకొన్న నా అహంకారాన్ని మన్నించండి. నా జ్ఞానమంతా మీరు పెట్టిన భిక్షే. మీ రాకవల్ల నేనూ, నా శిష్యులూ, ధన్యమైనాము. మీరు అన్యథా భావించకపోతే, నేను వ్రాసిన బ్రహ్మసూత్ర భాష్యాన్ని చూచి, వలసిన మార్పులను చేయండి" అన్నారు.

వ్యాసుని ఔదార్యం నిరుపమానం. " నాయనా శంకరా నీ గురించీ, నీ విద్వత్తు గురించీ విన్నాను. నా రచనపై నీవు భాష్యం చెప్పావని కూడా విన్నాను. నిన్ను స్వయంగా చూద్దామని వచ్చాను. ఇప్పుడు నేను చూచినదీ, విన్నదీ – నాకెంతో ఆనందాన్నిచ్చాయి. నీవు వ్రాసిన భాష్యాన్ని చూడాలనే నా ఉద్దేశం – ఇప్పటి వరకూ జరిగిన చర్చ కేవలం కాకతాళీయం" అన్నారు.

వ్యాసమహర్షి ఆ భాష్యాన్ని ఏకాగ్రతతో, శీఘ్రగతిని చదివారు. సంతృప్తి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చెందిన మనస్సుతో ఆయన, "శంకరా, నీ కృతిని సాంతం చదివాను. ఒక్క దోషమూ నాకు కనబడలేదు. అయినా, గోవిందపాదుని శిష్యుని రచనలో దోషమెట్లా ఉంటుంది? నీవు చెప్పిన తీరూ, చెప్పటానికి అనుసరించిన విధానమూ, చాలా బాగున్నాయి. మొదట సూత్రానికి శాస్త్రానుసారమైన విశ్లేషణ ఇచ్చి, తరువాత దానికి గల విపరీతాలను చెప్పి, ఆ పిదప యదార్థమేమిటో నిరూపిస్తావు – వీటన్నిటిలో కనబడే నీ తార్కికదృష్టి అసాధారణము. అన్నిటికంటె విశేషమేమంటే – నా సూత్రాలలో నిక్షిప్తమైన గంభీరార్థాలని కూడ అతి సరళమైన శైలిలో నీవు విశదీకరించటం. నీకూ, నీ అంతేవాసులకూ నా ఆశీస్సులు. అంతేకాదు, నీవు ఇంకా కొన్ని ముఖ్యమైన పనులు చెయ్యాలి. పనికిమాలిన సిద్ధాంతాలను ఖండించాలి. ఈ పనులు చేయటానికి వీలుగా, నీ ఆయుర్దాయాన్ని మరొక పదహారు సంవత్సరాలు పొడిగిస్తున్నాను. నీవు తలపెట్టిన ఈ భాష్యరచన పూర్తవటం వల్లా, నీ నిర్ణీత ఆయుర్దాయం కూడ ముగియటం వల్లా, ఈ దేహం నుండి గంగానదీ తీరాన నా సమ్ముఖాన విముక్తి పొందాలని అనుకొంటున్నావని నాకు తెలుసు. కాని దారితప్పిన అన్యమతావలంబుల సరిదిద్ది అద్వైత సిద్ధాంతాన్ని సుస్థిరం చేయవలసిన బాధ్యత కూడా నీదే".

తనకీ ప్రపంచంలో ఉండాలన్న ఇచ్ఛ లేదని ఆచార్యులు చెప్పబోయారు. కాని వ్యాసమహర్షి "ఈ జీవితానికీ, ఈ దేహానికీ ఒకే ఒక ధ్యేయమున్నది, అది పరోపకారం. ఇప్పుడు దేశప్రజలకు ఆత్మజ్ఞానం బోధించ వలసిన అవసరమెంతైనా ఉన్నది. రాబోయే పదహారు సంవత్సరాలూ – నీవు జీవించేది నీకోసమే కాదు".

ఋషి పుంగవుని ఆజ్ఞను శిరసావహిస్తున్నట్లు ఆచార్యులు అధోముఖులై నిలబడ్డారు. ఆచార్యుని మార్గదర్శకత్వంలో ప్రజలు సఫలులై, సంతుష్టులై మనుగడ సాగిస్తారన్న తృప్తితో మహర్షి నిష్క్రమించారు.

* * *

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

9

గురుశిష్యుల లక్షణాలు

కాశీనగరానికి మొదటిసారిగా ఆచార్యులు వెళ్ళినప్పటినుండీ వారి మేధా సంపత్తికీ, వాగ్వివాదపాటవానికీ ప్రజలు చకితులవుతూనే ఉన్నారు. నేను వారిని కాశీలో ప్రథమంగా కలిసికొన్నప్పుడు వారి వయస్సు పన్నెండు సంవత్సరాలే. అప్పటికే, అటువంటి దేశికుడు లేడన్న ప్రఖ్యాతి పొందారాయన. విచ్చినపూవు తేనెటీగలను ఆకర్షించినట్టు వారిలో ఏదో సమ్మోహనశక్తి ఉండేది. దానికి, మహోన్నతమైన వారి వేదాంతం కూడా తోడయింది. మానవుని – ప్రతిమానవుడినీ భగవంతునితో సరిసమానం చేశాడాయన. ఇది ఎవరో ఇచ్చిన వరం కాదు. గ్రహింపు ఉండాలేగాని, మానవుడెప్పుడూ భగవత్సమానుడే, అంతేకాదు ఎప్పటికైనా పరే ప్రతిమానవుడూ తన నిజతత్త్వాన్ని తెలిసికోవటం, ఆత్మ సాక్షాత్కారాన్ని పొందటం, తథ్యం. కాని, చిత్తశుద్ధితో, సరియైన మార్గాన్ని అనుసరిస్తే ఒక జన్మలోనే దీనిని సాధించవచ్చు. మానవాళి పట్ల ఆయన అభిమానమూ, ఇందులో ఆయన చూపిన సాహసమూ అందరినీ ఆకర్షించాయి. అంతకు పూర్వం, ప్రవక్తలు, సాధువులు, ద్రష్టలూ మోక్షసాధనకై ప్రజలు అవలంబించవలసిన వర్తన గురించీ, ఆచరించవలసిన క్రతువుల గురించీ, చేయవలసిన త్యాగాల గురించీ చెప్పేవారు. అంతేకాక, సహజంగా మనిషి పాపి అనీ, భగవంతునికి సందాత అవసరమనీ, మానవునికీ, భగవంతునికీ నడుమ దుర్భేధ్యమైన అంతరమున్నదనీ చెప్పేవారు.

ఈ ఉపదేశాలకు ప్రయోజనమున్నది నిజమే. కాని అవి అధమస్థాయికే పరిమితం. కాని, భగవంతునితో తన తాదాత్మ్యం గ్రహించి, అనుభవించే వరకు మానవుడు విశ్రాంతి చెందడు, చెందకూడదు. తన వాదనాబలంతో ఇది సుసాధ్యమే నని ఆచార్యులు నిరూపించారు. మన పవిత్రగ్రంథాలు మహనీయుల స్వానుభవాలకూ, వారికి గోచరించిన సత్యాలకూ నిలయాలు. వాటినే ఆచార్యుల వారు విశ్లేషించారు. ఇతరులకు ఇట్టి విశ్లేషణ చేయటం చేతకాలేదో, లేక వారు చేయటానికి వెనుకాడారో. కాశీపురవాసులు ఆ బాలకుని సాక్షాత్తూ విశ్వనాథుడే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అని కొనియాడటంలో విశేషమేముంది? అటువంటి ఆచార్యుడు 'నభూతో నభవిష్యతి' అన్నారు.

పరాయి వారు వెళ్ళిపోయిన తర్వాతనే తన శిష్యులకు బోధన ప్రారంభించే వారు. అప్పుడు జ్ఞాన ప్రదాత అయిన దేశికుని వలెకాక, ప్రియమిత్రునిగా గోచరించే వారాయన. మా సూచనలను త్రోసిపుచ్చక, స్వీకరించే వారు. కాని మా మాటలు అసమర్థనీయాలైతే 'సమస్యని విపులీకరించేవారు. నిజజీవితంలో తారసిల్లే అనుభవాలను ఉదాహరణలుగా చెప్పి వేదాంత రహస్యాలను సులభ గ్రాహ్యములుగా, ఆచరణ యోగ్యములుగా చేసేవారు. ఆయన చెప్పేవరకూ ఏ విషయమైనా అంత తర్క-బద్ధమైనట్టు మాకు గోచరించేది కాదు.

నాకు మా తరగతి మొదటి సమావేశం బాగా గుర్తుంది. ఆచార్యులు, వారి శిష్యగణమైన మేమూ గంగాతీరాన ఇసుక తిన్నెలపై కూర్చున్నాము. చల్లని గాలి వీస్తోంది. గంగానది రవళులు తప్ప వేరే శబ్దాలే లేక అంతా ప్రశాంతంగా ఉంది. కొంతసేపు మౌనం పాటించాక ఆచార్యులు ఈ ఉపనిషద్వాక్యాన్ని ఉచ్చరించి, తన తరువాత మమ్మల్ని కూడా పలుకమన్నారు.

"సహనౌ అవతు
సహనౌ భునక్తు
సహవీర్యం కరవావహై
తపస్వి నావ ధీతమస్తు
మా విద్విసావహై"

"పరమేశ్వరుడు మమ్ములను కాపాడుగాక! మేమందరమూ కలిసి ఈ విద్యను సుఖముగా స్వీకరింతుముగాక. ఈ విద్యాభ్యాసానికి మాకు శక్తి ఉండుగాక. అమరులైన ఋషులు మాపట్ల దయాళులుగుదురు గాక మాలో భేధభావము లేకుండు గాక!"

ప్రతి సమావేశ ప్రారంభమందూ ఈ శ్లోకాన్ని పఠించేవారం. పఠనం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రారంభింపక పూర్వం ఆచార్యులవారు ఇట్లా అడిగారు. "మిత్రులారా ఎవరికైనా బోధన చేయబూనే గురువుకి ఉండవలసిన లక్షణాలేమిటో తెలుసా?"

ఆయనవలె ఉండాలని తప్ప వేరేమీ మాకు తెలియదన్నాము. 'నా ప్రశ్నకు సమాధానమది కాదు. ఏ సమస్య కైనా పూర్వాపరాలను చర్చించ గల సమర్థుడై ఉండాలి గురువు. శిష్యుల ప్రశ్నలను అర్థం చేసుకోగలగాలి, జ్ఞాపక ముంచుకో గలగాలి. అతనికి ఆత్మ నిగ్రహం, కరుణ, శాంతం, శిష్యులకు సహాయ పడవలెనన్న కోరికా ఉండాలి. పవిత్ర గంధాలన్నిటినీ క్షుణ్ణంగా అధ్యయనం చేసి ఉండాలి. తాను చూచినదైనా, చూడనిదైనా, ఏ పదార్థంపట్లనైనా మమకారం ఉండకూడదు. బ్రహ్మజ్ఞానం కలిగి దానితో తాదాత్మ్యం చెందినవాడై ఉండాలి. దర్పము, కాపట్యము, అసూయ, అసత్యమాడటం, అహంకారం – వంటి సామాన్య లోపాలు లేకుండా ఉండాలి. శిష్యులకు బోధన చేయటమొక్కటే లక్ష్యంగా కలిగి ఉండాలి. అవే ఉత్తమ గురువు లక్షణాలు"

ఆసక్తి కొద్దీ నేనడిగాను "ఆచార్యా! మీరు వివరించిన లక్షణాలు కల గురువు మాకు లభ్యం కావటం మా అదృష్టం. శిష్యునికి కూడా కొన్ని అర్హతలు కావాలా?"

ఆచార్యులిట్లా అన్నారు "తప్పకుండాను, నీవీ ప్రశ్న అడిగినందుకు సంతోషిస్తున్నాను. అసలు శిష్యునికి ఉండవలసిన మొదటి లక్షణం జ్ఞానాన్ని సంపాదించాలన్న తపన. ప్రాపంచిక విషయాలపై ఆసక్తి లేక, ఆస్తిపాస్తులను సన్న్యసించిన వారై ఉండాలి. మనోనిగ్రహమూ, సకల జీవరాశిపై కరుణా ఉండాలి. గురువు గారిని ఉచితరీతిని సమీపించాలి పవిత్రగ్రంథాలను అర్థం చేసుకోగలగాలి, వాటిని జ్ఞాపకముంచుకోగలగాలి". ఇంకా ఆచార్యులిట్లా కొనసాగించారు "మీకూ, నాకు మనమే విధంగా ఉండాలో తెలిసింది కాబట్టి ఇంక అధ్యయనానికి ఉపక్రమిద్దాం. దేనినైనా అధ్యయనం చేయటమంటే, అసలు విషయమంటూ ఒకటి ఉండాలి కదా. మనకి విషయం – ఆత్మజ్ఞానం. ఈ ఆత్మజ్ఞానం కలిగితే అన్నీ తెలిసినట్టే".

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆ తరువాత 'ఆత్మ' అన్న భావం గురించి క్రమబద్ధంగా, నెమ్మదిగా విశదీకరించారు. "ఆత్మజ్ఞానాన్ని మించిన సాధన ఏదీ లేదు. ఏ ఇతర పరిజ్ఞానమైనా నిజమైన జ్ఞానం కానేరదు. అది అవిద్యే. కర్మఫలాలు తాత్కాలికాలు. ఆత్మజ్ఞానం చిదానంద హేతువు. ఆ ఆత్మయే అస్తిత్వం అదే చిత్ అదే సత్యం కూడా. అదె పరమము. మనకి కనబడే రూపాలన్నీ ఆత్మేతరములైన మనస్సూ, ఇంద్రియాలు, బుద్ధీ, కల్పించినవే. అందువల్లనే ఇవన్నీ మిథ్య! ఆత్మ వాటి ద్వారా ప్రకటిత మైనంత వరకే అవి ప్రకాశిస్తాయి. వీటికి అస్తిత్వం లేదని చెప్పటానికి మరొక దృష్టాంతం కూడా ఉంది. చేతనత్వమున్నా, అవి కలలులేని గాఢ నిద్రలో ఉండవు. ఆత్మ ఒక్కటే అన్నిటినీ గ్రహించేదీ, చూచేదీ అన్నిటికీ సాక్షీభూతమైనదీను. దానిని గ్రహించటానికి వేరే సాధనమేమీ అవసరం లేదు – ఒక దీపాన్ని చూడటానికి మరొక దీపమవసరం లేదు కదా? మెలకువగా ఉన్నప్పుడు స్థూలరూపంలోనూ కలలలో సూక్ష్మరూపంలోనూ పడే ఇంద్రియాల ముద్రలకు దూరంగా ఉండటం వల్ల ఆత్మ యొక్క స్వరూపం గురించి సూచనప్రాయంగా తెలుస్తుంది. నిరంతరం ఇంద్రియ నిగ్రహాన్ని, ఇతర సంయమనాన్ని అలవర్చుకోవటంతో, ఆత్మ సాన్నిహిత్యం అభిస్తుంది. అటువంటి వ్యక్తే – విముక్తుడు – అతనికి పునర్జన్మ అంటూ ఉండదు. అతడు పాపపుణ్యాలకు అతీతుడు – అసలు భయానికి కారణం, ఆత్మకి భిన్నంగా మరొకటి ఉన్నదన్న తలంపే. ఒకే ఒక ఆత్మ ఉన్నదనీ, అది నీవేననీ గ్రహించిన తరువాత భయానికి తావెక్కడ? ఆత్మ ఇతరులను స్వీకరించటంగాని, తిరస్కరించటంగాని అంటూ జరగదు".

బ్రహ్మము విశ్వవ్యాప్త మనటానికి ఆయన ఒక దృష్టాంతాన్ని చెప్పారు "బ్రహ్మమునకూ విశ్వానికీ కల సంబంధం, ఒక కలపముక్కకీ దానితో చేయబడిన ఏనుగు ప్రతిమకీ ఉన్నటువంటిదే. ఆ ప్రతిమలోని కలపనే చూస్తే ఏనుగు మాయమౌతుంది. అట్లాగే బ్రహ్మమే విశ్వం. అప్పుడు విశ్వం బ్రహ్మంలో లీనమై పోతుంది.

"ఆత్మ సాక్షాత్కారాన్ని పొందిన వ్యక్తికి మనస్సంటూ ఏమీ ఉండదు. పదార్థం వేరువై నా దాని రంగునే ప్రతిబింబించే నిర్మలమైన స్ఫటికం వంటిది అతని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మనస్సు. అతడు ఋషి అయిపోయిన తాడుకి గల బహిర ఆకారం వంటివాడు – లోపల ఏమీ ఉండదు. అతడు స్వచ్ఛందంగా దేహాన్ని విడువగలడు. ఈ దేహాన్ని ధరించి ఉన్నంత కాలమూ సామాజిక కట్టుబాట్లకు లొంగే ఉంటాడు, తాను ఉండే సమాజానికి ఆమోదయోగ్యం కాని పనులు చేయడు. కేవలం పరోపకారానికే జీవిస్తాడు. అతడు ఏమైనా చేసినా చేయక పోయినా అతని ఉదార బుద్ధి అంతటినీ ప్రభావితం చేస్తుంది. ఏదో ఒకటి చేయాలన్న నిర్బంధం అతనికి ఉండదు"

కొద్ది నిముషాలలో, కొద్ది వాక్యాలలో వేదాల సారాంశాన్ని మా ముందు నిలిపారు ఆచార్యులవారు. "మనమధ్యయనం చేయబోయే గ్రంథాలలో, బాష్యాలలో కూడా ఈ విషయాన్నే పదేపదే చర్చిస్తాం. అంతా ఒక్కసారే గ్రహించ గలమని అనుకోకండి, జ్ఞానోదయమవటానికి కొంత కాలం పడుతుంది. ఆ జ్ఞానాని కనుగుణంగా వర్తించటానికి, చేసే ప్రతిపనిలో అది ప్రతిబింబించటానికి, ఇంకా ఎక్కువ కాలం పడుతుంది. ప్రస్తుతానికి, నేను చెప్పిన విషయాన్నే మననం చేసుకుందాం. తరువాతి సమావేశాలలో మీరు వేయదల్చుకొన్న ప్రశ్నలు వేయవచ్చు మీకున్న సందేహాలు వెలిబుచ్చవచ్చు. ప్రశ్నించటం మాత్రం ఆపకండి. ఆత్మని అనుభవపూర్వకంగా తెలిసికోండి. ఈనాటినుండే, ఈక్షణం నుండే ఆ పని ప్రారంభించండి"

సాయంకాలపు అనుష్ఠానానికి సమయమైంది. లేచివేళ్లే ముందు ఈ ప్రార్థనని చెప్పుకొన్నాం. ఇదే మాకు నిత్యకృత్యమయింది.

"స్వస్తి ప్రజాభ్యః పరిపాలయన్తాం
న్యాయ్యేనమార్గేణ మహీం మహేశాః
గోబ్రాహ్మణేభ్యః శుభమస్తు నిత్యం
లోకాః సమస్తాః సుఖినో భవన్తు
కాలేవర్ష తుపర్జన్యః పృధివీ సన్యశాలినీ
దేశోఽయం క్షోభ రహితో బ్రాహ్మణాఃసన్తు నిర్భయా
అపుత్రాపుత్రిణస్సన్తు పుత్రిణస్సన్తు పౌత్రిణః
అధనాస్సధనా స్సన్తు జీవన్తు శరదాంశతమ్"
ఓం శాంతిః శాంతిః శాంతిః

* * *

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

10

కుమారిలుని ఆత్మాహుతి

ఇతర సిద్ధాంతాలనీ కుతత్వాలనీ క్రమబద్ధంగా ఖండించి వేదాంతాన్ని ప్రచారం చేసే మా ప్రయత్నంలో - గంగాయమునా సరస్వతీ త్రివేణి సంగమమైన ప్రయాగను చేరుకున్నాం. సరస్వతి అంతర్ధాన మయిందంటారు. కాని మిగిలిన రెండు నదుల సంగమమూ, భూమ్యాకాశాల శాశ్వత సమ్మేళనం వంటిది. గంగానదీ జలాలు ఈ ప్రదేశంలో స్ఫటికం వలె తెల్లనై తే, యమునా నదీ జలాలు నీలపు రంగువి. ఆ మధురమైన దృశ్యాన్నీ, అక్కడి ప్రజల జీవనసరళినీ వర్ణిస్తూ కవులు పరవశించి పోయారు. త్రివేణీ సంగమంలో తానమాడటం వలన జన్మజన్మాంతరాలలో చేసిన పాపాలు క్షాళనమవుతాయని భక్తులు విశ్వసిస్తారు.

జైమిని మీమాంస సూత్రాలకు భాష్యం వ్రాసి నిష్ఠాగరిష్ఠుడైన కుమారిల భట్టునితో వాగ్వివాదం జరుపుదామనే ఉద్దేశంతోనే ఆచార్యులవారు ప్రయాగకు చేరారు. ఆయనని వాదంలో పరాజితుని చేయటమేగాక, తాను రచించిన బ్రహ్మసూత్ర భాష్యానికి ఆయనచే వివరణ కూడ వ్రాయిద్దామన్న ఉద్దేశంతో వచ్చారు. కుమారిలుడు ద్వైత - అద్వైత మార్గాలలో నిష్ణాతుడు. అంతేకాక, ఆయన సచ్ఛీలుడనీ, నిజాయితీ పరుడనీ ఆచార్యుల వారికి గౌరవం. కానిప్రయాగ చేరుకునే టప్పటికి తనకి ఎదురైన సంఘటననీ - అనుభవాన్నీ - ఆయన ఊహించలేదు. త్రివేణీ సంగమం వద్ద అనుష్ఠానాన్ని ముగించుకొని, దైవప్రార్థన చేసుకొని, బయటకు వచ్చేప్పటికి, కుమారిలుడు నెమ్మదిగా అగ్నికి ఆహుతి అవుతున్నారని తెలిసింది. ఇంక ఎక్కువ సమయం లేదని గ్రహించారు.

ఆ పండిత ప్రకాండుడు తనకు తానై విధించుకొన్న శిక్షను అనుభవిస్తున్న ప్రదేశానికి ఆచార్యులవారూ, నేనూ పరుగెత్తాం. ఆ దృశ్యమెంత హృదయ విదారకం! మెడవరకూ ఊకరాసులలో మునిగి ఉన్నారాయన. ఆ ఊక సగం కాలింది. దట్టమైన పొగ, మాడువాసన, ఆ పొగల నడుమ, సూర్యాస్తమయ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సమయంలో ఎలా ముందారంపలె ఆ బ్రాహ్మణుని ముఖం ప్రకాశిస్తోంది. మెల్లగా కాలిపోతున్న శ[illegible]తో తనకేమీ సంబంధం లేనట్టు ఆయన కళ్లు ప్రశాంతంగా మూసుకొని ఉన్నాయి. భౌతిక బంధాలని అతిక్రమించి ఆ దారుణ దృశ్యాన్ని నిర్లిప్తంగా ఆయన ఆత్మ చూస్తోందా అనిపించింది. ఆయన శిష్యులు నిస్సహాయులై నిలబడి ఉన్నారు.

ఆచార్యుల వారిని అంతకు ముందెన్నడూ ఆయన కలిసికొన లేదు. అయినా, వారి దివ్యమైన ఉనికికే ఆయన కళ్లు నెమ్మదిగా విచ్చుకొన్నాయి. వారిని తాను ఆహ్వానిస్తూ ఉచితరీతిని ఆ మహనీయునికి స్వాగతసత్కారాలను జరిపించమని శిష్యులను ఆదేశించారు.

"కుమారిల మహాశయా! మిమ్మల్ని ఈ దుస్థితిలో చూడలేకుండా ఉన్నాను. మిమ్మల్ని వాదనలో ఓడించి, కర్మకాండ ప్రాశస్త్యం పైనే విజయం సాధించాలని వచ్చాను. నా రాకకి మరొక ఉద్దేశం కూడా ఉంది. అది, నేను వ్రాసిన భాష్యానికి మీచేత విశ్లేషణ వ్రాయించుకొందామని. కాని ఇప్పుడది అసంభవమని తెలిసింది".

"శంకరా! నీవు ఉదారుడవు. నీ భాష్యాన్ని చదివాను. అద్భుతంగా ఉంది. నా పాపాలకు ఈ విధమైన ఆత్మాహుతి ద్వారా పరిహారం చేసుకొందామనుకొన్నాను. లేకపోతే, నీ గ్రంధానికి భాష్యం వ్రాసేవాడినే. మనం మాయవల్లనే అవాస్తవాన్ని చూచి వాస్తవమని భ్రమపడతామని నీవు చెప్పిన సిద్ధాంతాన్ని విపులీకరించటానికే దాదాపు ఎనిమిది వేల శ్లోకాలు అవసరమవుతాయి. దానికేం. నా దేహం అంతమవకముందు నీ పవిత్రమైన మూర్తిని చూడగలిగాను. అదే చాలు నాకు".

ఆచార్యులు చకితులై "మహనీయమూర్తీ! మీ అనుమతి ఉంటే, నా కమండలములోని నీటిని జల్లి మీ అవస్థను ఉపశమింప చేయగలను. నేను తలపెట్టిన పని ప్రశస్తమైనది కాబట్టి దైవానుగ్రహం తప్పక ఉంటుంది. మిమ్మల్ని కాపాడే అవకాశం నాకివ్వండి" అన్నారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"ఈపని చేయటానికి నీవు సమర్థుడవని నాకు తెలుసు. నర్మదా నదినే వశపరచు కొన్న నీకు ఇదేమంత కష్టమైన పనికాదు. కాని నీవు చెప్పిన దానిని నేను ఒప్పుకొంటే పిరికిపందగా, మాటతప్పిన వానిగా అవుతాను. ఒక ప్రత్యేకమయిన కారణంతో నేనీ ప్రతిజ్ఞను పూనాను. నన్ను వారించటానికి ప్రయత్నించవద్దు."

పండితునిగా ప్రసిద్ధి కాకపూర్వం తన వృత్తాంతాన్ని ఆచార్యుల వారికీ ఇతరులకూ చెప్పుతూ ఆయన ఇట్లా విశదీకరించారు: "ఆత్మాహుతి ద్వారా తప్ప ఇంకే విధంగానూ నిష్కృతి లేని రెండు పాపాలను నేను చేశాను. అందులో ఒకటి జైమిని సూత్రాలకు భాష్యం వ్రాస్తూ భగవంతుడు లేడనీ, వేదాలే అతని కంటె ఉత్కృష్టమైన వనీ అన్నాను. వేదాలు స్వయం సమృద్ధాలూ, స్వయంభువాలూ కాబట్టి భగవంతుడంటూ వేరే ఉన్నాడనీ, అతడే సృష్టికర్త అనీ చెప్పవలసిన అవసరం లేదన్నాను. కాని ఆత్మని గాని, బ్రహ్మాన్ని గాని నేనెప్పుడూ నిరాకరించ లేదు. అట్లా చేస్తే నా ఉనికినీ, సృష్టినీ, వేదాల ఉనికినీ - తిరస్కరించినట్లే అవుతుంది. ఏ కారణం వల్లనైనా, దయాళువైన ప్రభువుని తిరస్కరించటం క్షంతవ్యం కాదు. వేదాలను తిరస్కరించిన బౌద్ధులకు దేశంలో కొన్ని చోట్ల పలుకుబడి ఉన్నదని మీకు తెలిసిందే వారి వాదం తప్పనీ, వారి భావాలు అసమర్థనీయమనీ ఎందరితోనో, నా చిన్నతనంలో వాగ్వివాదాలు చేశాను. కాని వారి తార్కిక విధానం బాగా అవగాహన కానందువల్ల వారులేవనెత్తే అనేక ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేక పోయాను. బౌద్ధ భిక్షుని వేషంవేసుకొని వారి గురువుల వద్దనే శిక్షణ పొందటం ఉచితమని ఆ పనికూడా చేశాను. కొంతకాలం ఈ నాటకం సాగింది, కాని వారిలో ఒకరు వేదాలను నిందించటం భరించలేక కన్నీరు కార్చాను. అంతటితో బయట పడిపోయాను. నేను బ్రాహ్మణుడననీ, వారి రహస్యాలు తెలిసి కోవటానికై వారిలో కలిసిపోయాననీ వారు గ్రహించారు. అహింసావాదులమంటూ గొప్పలు చెప్పుకొనే వాళ్లు, నన్ను చంపివేయటమే నాకు తగిన శిక్ష అని అనుకొన్నారు. ఆ విహారంలో ఇంక ఉండటం అనుచితమని గ్రహించి నేను అక్కడ్నుంచి బయటకు వచ్చేశాను. కొంతకాలానికి ఉజ్జయినీ ప్రభువు, సుధన్వుని కొలువు చేరాను. ఆయన నన్ను గౌరవమర్యాదలతో ఆహ్వానించాడు. కాని, ఆయన చుట్టూ బౌద్ధ భిక్షువులే ఉన్నారని కనిపెట్టాను. వారి తప్పుడు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వాదాల నుండి రాజును రక్షించాలను కొన్నాను. రాజు కొలువు వెలుపల చెట్టుపై ఉన్న కోకిల నుద్దేశిస్తున్నట్లుగా "నీ స్వరం అతిమధురం కోకిలా, కాని, నీవా కాకిమూకలో లేకుంటే నీ స్వరమింకా మధురంగా, కర్ణపేయంగా ఉంటుంది కదా" అన్నాను. నా మాటలకి తగిన ప్రతిఫలమే దక్కింది. భిక్షులముఖాలు ఎఱ్ఱబడ్డాయి సర్వాలవలె బుస కొట్టనారంభించారు. నన్ను వెంటనే వాగ్వివాదానికి దిగమన్నారు. ఇప్పుడు నాకు వేరొక సమస్యలేదు. వారిని చిటికలో ఓడించాను.

"అంతలో రాజు జోక్యం కలుగ చేసుకొని, కేవలం పుస్తకజ్ఞానం వలనా, వాక్చాతురి వలనా ఒక సిద్ధాంతం మరొక సిద్ధాంతం కంటె గొప్పదని ఋజువు కాదు కాబట్టి తాను కొన్ని పరీక్షలు పెడ్తానన్నాడు. బౌద్ధులూ, నేనూ కూడ ఒప్పుకొన్నాం. వేదాలశక్తిలో నాకెంత మాత్రమూ అనుమానం లేకపోయినా, బౌద్ధుల వాదనలు అసంబద్ధములని నిరూపించటానికి అది మంచి అవకాశమను కొన్నాను. ఊరి చివర ఉన్న కొండకొమ్మ నుండి గాయమంటూ లేకుండా క్రిందికి ఎవరు దూకగలిగితే వారి మతమే గొప్పదని తాను ఒప్పుకొంటానని రాజు అన్నాడు. మతానికి కావలసింది వాదనా బలం మాత్రమేనని నమ్మిన బౌద్ధులు ఈ పరీక్షకు అచ్చెరు వొందారు. అక్కడనుండి తప్పించు కొన్నారు. నేను కొండకొమ్మపైకి చేరాను. "వేదాలే సత్యప్రమాణాలైతే నాకే విధమైన కీడూ జరుగకుండుగాక' అన్న ప్రార్థనని మననం చేసికొంటూ, భగవన్నామస్మరణ చేసుకొంటూ, కళ్లు మూసుకొని దూకాను. దూదిపింజె వలె నేను క్రిందికి ఏ హానీలేకుండా రావటం చూచి ప్రేక్షకులంతా హర్షధ్వానాలు చేశారు. పూర్తిగా విశ్వాసముంటే వేదాలు ఎవరినైనా కాపాడుతా యంటూ కేకలు వేశారు. కాని ఒక్కక్షణం పాటు "వేదాలే సత్యప్రమాణాలైతే" అంటూ సందేహించరాని దానిని సందేహించాను కదా. ఫలితంగా, నాకొక కన్ను పోయింది. ఇంక బౌద్ధుల మతాన్ని శంకింపసాగాడు ప్రభువు. మహాద్భుత కార్యాన్ని చేసినవానిగా నన్ను దర్శించటానికి ఎక్కడెక్కడి నుండో జనం వచ్చారు. బౌద్ధులు మాత్రం ఒప్పుకోలేదు. ఆ అద్భుతకార్యాన్ని ఏ మాంత్రికుడో, తాంత్రికుడో, ఔషధాలను సేవించిన వాడో చేయగలుగుతాడనీ, ఆ పనిచేసినంత మాత్రాన వేదమతం గొప్పదని ఋజువు కాదనీ అన్నారు. రాజు, 'సరే అయితే, మీకింకొక పరీక్ష పెట్టుతాను. ఓడిన వారిని రాజ్యం నుండి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri
బహిష్కరిస్తాను. గెలుపొందిన వారి మతాన్ని రాజమతంగా స్వీకరిస్తా"నన్నాడు. తన మంత్రులతో సమాలోచనలు సల్పి – మూత బిగించబడ్డ మట్టి కుండనొక దానిని తెప్పించాడు. ఆ కుండలో ఏమున్నదో చెప్పుకో మన్నాడు. నేనూ, బౌద్ధులూ కూడా కొంత కాలవ్యవధి కావాలని కోరి, ఆ రాత్రి విశ్రమించటానికై లేచాము. బౌద్ధులు ఆ సమస్య గురించి చింతనలో పడ్డారు. నేను వైదిక దైవమైన ఆదిత్యుని జ్ఞానోదయానికై ప్రార్థించాను. నాకొక స్వప్నంలో ఆయన ప్రత్యక్షమై, ప్రశ్నకి సమాధానం చెప్పాడు.

"మర్నాడు సభ జనంతో నిండిపోయింది. మేము మామా స్థానాలలో కూర్చున్నాం. రాజు, బౌద్ధ భిక్షువులను మొదట అడిగాడు కుండలో ఏముందో చెప్పగలరా అంటూ. వారు వెంటనే అందులో ఒక పాము ఉన్నదన్నారు. ఆ తరువాత రాజు నన్ను ప్రశ్నించాడు ఆదిశేషునిపై శయనించిన శ్రీ మహావిష్ణువున్నా డని నేనన్నాను. తాను కుండలో సాధారణమైన పామునే పెట్టాడు కాబట్టి, నామాటలు విన్న రాజు ఆశ్చర్యపోయాడు. ఇంతలో అశరీర వాణి ఒకటి ఇట్లా పలికింది "రాజా, ఆ బ్రాహ్మణుడు చెప్పినదే నిజము" అని. కుండను తెరచి చూచేప్పటికి శేషశయనుడైన విష్ణువే కనబడ్డాడు. దానితో అతనికి వేదాల పట్ల విశ్వాసమెక్కువైంది. రాజ్యం నుండి బౌద్ధులు బహిష్కరింపబడ్డారు.

"అదంతా పూర్వచరిత్ర, ఆచార్యవర్యా! నేను ఇప్పుడు ఆహుతి అవుతున్నాను. నిన్ను దర్శించినంత మాత్రాననే పాప పరిహారమవుతుంది. ఈ క్రతువు అర్థంలేనిదేమో! నిన్ను ఇంతకు మునుపే కలిసికొని ఉంటే దీనికి ఉపక్రమించే వాడిని కానేమో. నీకొక సలహానివ్వనా? నిన్నొక సహాయం కోరనా? నీవు మాహిస్మతికి వెళ్ళి నా ప్రియశిష్యుడు మండనమిశ్రునితో వాగ్వివాదంలో పాల్గొనాలి. అతను వేదరహస్యాలను నాకంటె బాగా ఎఱిగిన వాడు. అతనిని ఓడిస్తే కర్మకాండపైనే నమ్మకమున్న వారినందరినీ ఓడించినట్టే. ఆ తరువాత నీ భాష్యంపై ఒక గ్రంథాన్ని వ్రాయమని అతనిని అడగవచ్చు. ఇక, నేను కోరేది ఇది, నాకు సన్న్యాస మిప్పించి, బ్రహ్మజ్ఞానోపదేశం అనుగ్రహించు".

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వ్యక్తీ, బ్రహ్మమూ అభేధ్యమనీ, వ్యక్తికీ దృశ్యమానమైన విశ్వానికీ గల సంబంధాన్నీ కుమారిలునకు,దయాళుడు, ఆచార్యవర్యుడు బోధించారు. క్రమంగా విశ్వ చైతన్యంలో అంతర్లీనమై పోయిన ఆ భట్టారకుని వద్ద కొంత సేపూ ధ్యానమగ్నులై ఆచార్యులవారు నిలచారు.

* * *

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

11

భారతీ విశ్వరూపులు వివాహం

సోనా నదీతీరాన గల ఒక చిన్న గ్రామంలో ఒక బ్రాహ్మణుడుండేవాడు. అతని ఏకైక పుత్రిక భారతి అందరికీ కన్నుల పండుగ. తండ్రి శిక్షణలో అన్ని శాస్త్రాలనూ క్షుణ్ణంగా నేర్చింది. రూపవతిగా, విద్వన్మణిగా, ఆమె ఖ్యాతి దక్షిణాన నర్మదానదీ తీరానగల మాహిష్మతి వరకూ వ్యాపించింది. ఆ ఊళ్లో, విద్యాభ్యాసం ముగిసిన తరువాత, మీమాంస శాస్త్ర వేత్తగా ప్రసిద్ధుడైన విశ్వరూపుడుండేవాడు. విశ్వరూపుని సంపదా, విద్వత్తూ భారతి చెవిన కూడా పడ్డాయి. తాము ఒకరికొకరు నిశ్చయింపబడిన వారమని వారిరువురికీ అనిపించినా, పెద్దలకీ విషయం చెప్పటానికి భయపడ్డారు. ఒకరికొరకొకరు పరితపింప సాగారు.

కుమారునిలో వచ్చిన మార్పును కనిపెట్టిన తండ్రి, హిమమిత్రుడు తనయునితో, "నాయనా, నీవేమిటి అదొకలాగ ఉన్నావు. వేదాలను వల్లె వేయటంలో, క్రతువులను చేయటంలో అశ్రద్ధ చూపుతున్నావు. నిన్నేదైనా వేధిస్తూంటే నాతో నిర్భయంగా చెప్పు. ఎదిగిన కొడుకుకి తండ్రి స్నేహితుని వంటి వాడని అంటారు. మీ అమ్మ కూడా నీ గురించి బాధపడుతోంది. సంగతేమిటో కనుక్కోమని నాకు చెప్పింది. చెప్పు నాయనా, ఏమిటి విశేషం?" అన్నాడు.

"మీ అక్కరకు ధన్యుడను. నేను పుట్టినప్పటి నుండీ మీరూ, అమ్మా నా పట్ల ఎంతో ప్రేమానురాగాలు చూపారు. ఆ విషయంలో నాకే లోటూ రాలేదు. మనకి ఆస్తిపాస్తుల కొదవా లేదు. తర్కశాస్త్రంలో నన్ను మించిన పండితుడు ఇంత వరకూ తారసిల్లలేదు. క్రమాన్ని తప్పి నేనెన్నడూ ప్రవర్తించలేదు. కాని నన్నొక విషయం వేధిస్తోంది. ఈ విషయం మాట్లాడటం కొంత ఇబ్బందే అయినా మీ అనుమతితో చెప్తాను.

"శాస్త్రాల ప్రకారం, జీవితంలో రెండవ ఆశ్రమాన్ని చేరుకున్నవాడు,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యజ్ఞయాగాదులను చేయటానికి అర్హుడవాలంటే, అనువైన ధర్మపత్నిని సంపాదించుకోవాలి. మన కులధర్మాన్ని పాటించాలంటే నేనొక ధర్మపత్నిని ఎన్నుకోవాలి. అత్యంత సౌందర్యవతి, విధుషి, సచ్ఛీల, సోనాపురివాసి, విష్ణుమిత్రుని కుమార్తె గురించి విన్నాను. ఆ సద్బ్రాహ్మణునికి కబురంపి తన అనుంగుబిడ్డకు నన్ను తగిన వరునిగా అంగీకరిస్తాడేమో కనుక్కోండి. మీ ప్రశ్నకు నేను సాహసించి ఈ విధంగా సమాధానమిచ్చినందుకు మన్నించండి."

విషయం గ్రహించిన హిమమిత్రుడు నవ్వుకుంటూ, భార్యను సంప్రదించటానికి లోపలికి వెళ్లాడు. సంబంధం నిశ్చయించు కోవటానికి, ఇద్దరు మధ్యవర్తులను సోనాపురికి వెంటనే పంపాడు. ఆ ఊరు చేరి, ప్రయాణబడలిక తీరకుండానే వారు విష్ణుమిత్రునికి సందేశాన్నిట్లా తెలిపారు. "మా ప్రభువు హిమమిత్రుడు, తమకు తన అభివాదములందజేయమన్నారు. వారు, తమ కుమారుడు విశ్వరూపునకు మీ కుమారె భారతిని వధువుగా కోరుతున్నారు. వారిద్దరూ అన్నివిధాలా అనుకూల దంపతులని మా అభిప్రాయం. ఈ ప్రతిపాదనకుమీరేమంటారు."

"మహనీయులారా! ప్రతిపాదనకు సంతోషం. సాధారణంగా, ఆడపిల్ల తల్లిదండ్రులే సంబంధాలను వెతుక్కుంటూంటారు. మీరు నాకాశ్రమను తప్పించారు. మీరు సేదతీర్చుకొని, విశ్రమించండి. ఈలోగా నేను నా భార్యతో విషయాన్ని మాట్లాడుతాను. నా మట్టుకు నాకీసంబంధమిష్టమే. కాని ఆడపిల్ల మనస్సు తల్లికే బాగా తెలుస్తుంది కదా" అంటూ భార్యను వెతుక్కుంటూ విష్ణుమిత్రుడు వెళ్లాడు.

ఆమె కొంచెం అనుమానపు మనస్తత్వం కలది. పైగా, కుమార్తె భవిత్వమంటె ఎక్కువ అక్కర కూడాను. కొంత సందేహిస్తూనే, "వీళ్లెవరో దూరదేశంనుంచి వస్తున్నారు. మనకి వరుని గురించి గాని, అతని తల్లిదండ్రులగురించి గాని, వారి ఆస్తిపాస్తులను గురించి గాని ఏమీ తెలియదాయె. నా బిడ్డ కలకాలం సుఖంగా ఉండటమే నేను కోరుకొనేది. శాస్త్రాల ప్రకారం వరుని కుటుంబ సంప్రదాయం, శీలం, వయస్సు, రూపం, విద్య, సంపదా, పెంపకం – గురించి తెలిసికోవాలి. ఇతని విషయంలో మనకి తెలిసిన వివరాలేమిటి?"

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"వరునిరూపం వధువుకి, అతని ఆస్తి, తల్లికి, అతని విద్యాసంపద తండ్రికి ప్రధానాలని నాకు తెలుసు. కాబట్టి నీ బిడ్డను గురించిన నీ ఆందోళన నాకర్థమయింది. ఈ కుటుంబం గురించి మనకి ఎక్కువగా తెలియదు, నిజమే. కాని, విశ్వరూపుడు కుమారిలభట్టునికి చాలా ప్రియమైన శిష్యుడు. అతని ఆస్తిపాస్తులకంటె నాకిదే ముఖ్యం. విద్యాసంపదని ఏ దొంగలూ, ఉంపుడుకత్తెలూ అపహరించలేరు. డబ్బునీ, ఆస్తినీ బంధువులూ, ఇరుగుపొరుగు వారూ, ప్రభువులూ ఎప్పుడూ ఆశిస్తూనే ఉంటారు. కాని విద్వత్తు ఉన్న వాణ్ణి అందరూ గౌరవిస్తారు. పెళ్లియీడు వచ్చిన ఆడపిల్లని ఇంట్లో ఉంచుకోవటం అంత మంచిది కాదు."

అయిష్టంగానే విష్ణుమిత్రుని భార్య ఒప్పుకొంది. అంత తేలికగా వదలటం ఇష్టంలేక, పై చెయ్యి తనదే కావాలన్న ఉద్దేశంతో, "మీ మాటలకేం లెండి. అమ్మాయి భారతి ఏమంటుందో తెలిసికొందాం. తనకి ఇష్టమైతే నాకూ ఇష్టమే"నన్నది.

స్వభావ సిద్ధంగానూ, పెంపకప్రభావం వల్లనూ, వినయసంపన్నురాలైన భారతి – అంతా తానుకోరినట్లే జరుగనున్నదని తెలిసి సంతోషించింది. తన ఇష్టదైవానికి మ్రొక్కుకుంటూ, తనకీ సంబంధమిష్టమేనని చెప్పింది. అంతేకాక, తన జ్యోతిష్యశాస్త్రజ్ఞానంతో అప్పటికి రెండువారాల తరువాత గల ముహూర్తానికే వివాహం జరగాలని నిర్ణయించింది.

భారతి నిర్ణయం విన్న తరువాత విశ్వరూపుడు కూడ మహదానంద భరితుడయ్యాడు. అతని కలలు ఫలింపనున్నాయి. ఇక విరహతాపాలంటూ లేవు! ముహూర్తం వేళకి తల్లిదండ్రులతో, పరివారంతో తరలివెళ్లాడు. గర్వంతో అతని ముఖం ప్రకాశించింది. భారతిని పొందగలనన్న తలంపుతో అతని మనస్సు ఉప్పొంగిపోయింది. తన ఆత్రుతని ఇట్లా సమర్థించుకొన్నాడు. హిమవంతుని తనయను పొందబోతున్నాన్న ఆత్రం జితేంద్రియుడైన శివుని మాత్రం వేధించలేదా? తానో, అతిలోక మనోహరి అయిన భారతికి వశుడైన సామాన్యుడు మాత్రమే.

సోనానదీ తీరానికి వరుని రాకతో , ఇరువైపుల బంధుమిత్రుల

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆనందోత్సాహాలకి మేరలేకపోయింది. పరాచికాలు, పరస్పర సుహృద్భావ ప్రకటనలూ నిరంతరం కొనసాగాయి. హిమమిత్రుడు, విష్ణుమిత్రుడు తమతమ అదృష్టానికి పొంగిపోయారు. ఆకాశం బాణాసంచాలతో దేదీప్యమానమయింది. భజంత్రీల స్వరఝంకారాలు దిక్కులంతా వ్యాపించాయి, వేదమంత్రఘోషే వాతావరణాన్ని పునీతం చేసింది. భారతీ విశ్వరూపులు ఏకమయ్యారు. ఎంతదాచుకుందామన్నా దాగని ఆనందం వారి ముఖాలలో బయటపడి నాట్యమాడింది. అగ్నిహోత్రం చుట్టూ మూడుసార్లు తిరిగి తమ అనురాగానికి శాశ్వతమైన బంధాన్ని వేసుకొన్నారు. మిత్రులవటానికి కేవలం ఏడడుగులు కలిసి వేస్తేచాలునంటారు. నిస్స్వనాలే అయినా వారి హృదయాంతరాళాలలో ధ్వనించిన ప్రమాణాలని ఆలకించాడు అగ్నిదేవుడు. వివాహమంటపంలోని విద్వాంసులకు ఆ వధూవరులు శబ్దార్థాలవలె ఒకరికొకరు సరిపోయినట్లు కనబడ్డారు !

బంధువులూ, మిత్రులూ లభించిన కానుకలతో తిరిగి వెళ్లిపోయారు. నూతన వధూవరులు వెళ్లే రోజుకూడ వచ్చింది. వధువు తల్లిదండ్రులకెప్పుడూ ఇది క్లిష్టమయిన సమయమే. శేషజీవితాన్ని భర్తతో గడపటానికి అత్తవారింటికి వెళ్లేది వధువే కదా ఎప్పుడూనూ! గద్గద కంఠంతో అల్లునితో భారతి తల్లిదండ్రులన్నారు "బరువెక్కిన మనస్సులతో మా చిన్నారిని నీకు అప్పగిస్తున్నాం నాయనా. తన ఇష్టం వచ్చినట్లే ఆటపాటలతో ఇన్నాళ్లూ గడిచాయి, మా అమ్మాయికి . ఎంతో సున్నితమైన మనస్సు కలది, విమర్శకి తాళలేదు. ఇంటిపనులు మేము నేర్పలేదు – ఇది ఒక లోపంగానే నీకు కనబడవచ్చు. మీ అమ్మగారిని కాస్త ఓపిక పట్టమనీ తన కన్నబిడ్డవలె చూచుకోమనీ చెప్పు. అమ్మాయిని ప్రేమానురాగాలతో చూచుకొని మంచి గృహిణి అయ్యేట్టు నీవే తీర్చిదిద్దాలి. ఒక అన్నవలె ఆమె తప్పులనన్నిటినీ మన్నించు. ఒక స్నేహితుని వలె ఆమెకన్నీటిలోనూ మార్గదర్శకత్వం వహించు. ఎంతో మెత్తనిదనీ, ప్రేమపాత్రురాలనీ నీవే గ్రహిస్తావు."

పుత్రిక వంక తిరిగి "అమ్మా భారతీ– మమల్ని విడిచి నీ భర్తతో అత్తవారింటికి వెళ్లవలసిన సమయం వచ్చింది. అక్కడ మర్యాదగా మసలుకొంటే నీకేకాక మాకు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కూడా మంచిపేరు వస్తుంది. నీవింకా పసిపిల్లవి కావనీ, నీవు జీవితంలో ఇంకొక దశలోకి అడుగుపెట్టుతున్నావని, నీకే కాదు మాకు కూడా ఇంకా బాగా నమ్మకం కుదరటంలేదు. తల్లిదండ్రులలాగ అందరూ అన్ని విషయాలూ సరిపుచ్చుకొంటారని అనుకోకు. ఇప్పుడు నీవు ధరించవలసిన పాత్ర కొత్తది, కష్టమైనది. భార్యలందరూ అవలంబించవలసిన ప్రవర్తన ఒకటి ఉంది. ఆ ఆచారం ప్రకారమే నీవూ నడుచుకో నీ భర్త కంటె ముందు నీ వెప్పుడూ భోజనం చేయకు. ఆయన చెంత లేనప్పుడు పువ్వులతో, నగలతో సింగారించుకోకు. ఆయన కోపంగా ఉన్నప్పుడు, శాంతం వహించు. నీ భర్త ఎదుట క్రొత్తవారి కళ్లల్లోకి సూటిగా ఎప్పుడూ చూసి మాట్లాడక- తనులేనప్పుడు కూడా నీవు అట్లానే చేస్తావని ఆయనకి అనిపించవచ్చు. ఆయన బయటనుండి తిరిగి రాగానే చల్లని మంచినీళ్లను, ఫలహారాన్నీ ఇచ్చి సేద తీర్చు. భర్త అవసరాలను తీర్చటం కన్నా పతివ్రతకి సంతృప్తికరమైనదేదీ లేదు. ఇరుగు పొరుగు వారితో పిచ్చాపాటి కబుర్లు చెప్తూ కాలం వృధా చేయకు. నీ అత్త మామలను నీ తల్లిదండ్రులులాగా, నీ భర్త అన్నదమ్ములను నీ సోదరులులాగా భావించు. ”

విష్ణుమిత్రుడు కుమార్తెను హృదయానికి హత్తుకొని కంట తడిపెట్టుతూ మెల్లగా అన్నాడు “అమ్మా! నేనూ మీ అమ్మా ఈ విషయాలను నీకు చెప్పినందుకు ఏమీ అనుకోకు. ఇవన్నీ నీకు తెలుసు. మన ఆచారాలూ, విధులూ నీకు తెలిసినవే. నిన్ను చూచి మేమెప్పుడూ గర్విస్తూంటాం. ఈ నియమాలు వధువును కొంచెపరచటానికి ఏర్పడినావు కావు - భర్త ఇంట్లో సామరస్యం నెలకొల్పటానికి ఏర్పడినవే. నిజానికి తన పట్ల భార్య ఎంత అనురాగంతో ఉంటుదో, యోగ్యుడైన భర్తకూడా భార్యపట్ల అట్లాగే ఉంటాడు. ఈ నియమాలన్నీ, భార్య కొత్త యింట్లో కలసి పోవటానికి వీలు కల్పించేవే. భార్య తక్కువదన్న ఉద్దేశమే లేదు వీటికి. కొన్ని కుటుంబాలలో మగవారిని కంటె ఆడవాళ్లనే ఎక్కువ గౌరవిస్తారు. ఈ మాత్రం నీవు అర్థం చేసుకోగలవనే అనుకుంటాను.”

తెచ్చికోలు ధైర్యంతో భారతి అన్నది “నా కర్థమయింది నాన్నా”. సెలవుతీసుకుంటూ ఆయనకి పాదాభివందనం చేసినప్పుడు ఆమె కంటినీరు జాలువారి ఆ పాదాలకభిషేకం చేసింది. నూతనవధువే గొప్ప విద్వాంసురాలనీ, తన భర్తకీ ఆచార్యవర్యునికీ జరిగే వాగ్వివాదంలో తీర్పరి అనీ ఎవరు ఊహించగలరు ?

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

12

మండనమిశ్రునితో సమావేశం

విశ్వరూపుని వివాహవార్తతో బాటు పండితునిగా అతని ఖ్యాతి బాగా వ్యాపించింది. ప్రగాఢమైన ఆతని విద్వత్తును అందరూ గౌరవించేవారు. ఆ ప్రాంతాలలో అతనిని పేరుపెట్టి ఎవ్వరూ పిలిచేవారు కారు, విద్వాంసులలో శ్రేష్ఠుడనీ, మండనమిశ్రుడనీ అనేవారు. భారతి ప్రత్యేకత అత్తవారింట్లో అందరికీ తెలిసింది. అటు పుట్టినింటా, ఇటు మెట్టినింటా కూడా విభూషీమణి అని అందరూ అంగీకరించటం వల్ల, ఆమెని 'ఉభయభారతి' అనేవారు.

కుమారిలుని అంతిమసూచననుసరించి ఆచార్యులవారు మాహిష్మతికి వెళ్లి, మండనమిశ్రుని, అద్వైతమార్గానికి మళ్లించటానికి ఉద్యుక్తులయినారు. ప్రయాగనుండి నర్మద చేరటానికి మాకు కాలినడకన ఒక మాసం పట్టింది. ఆ నగరం నర్మదకు ఉత్తరదరిని ఉంది. ఉదయసంధ్యామష్నానం ముగించుకొని ఆచార్యులు నదీతీరాన, నదిపై నుండి వచ్చే చల్లని గాలులు వీవగా విశ్రమించారు. మధ్యాహ్నానికి ముందుగానే నగరం ప్రవేశించి చెంతనే బావి నుండి నీరు తీసుకొంటున్న కొందరు స్త్రీలను మండమిశ్రుని గృహానికి దారి చెప్పని అడిగాము. వారికి ఆ యిల్లు సుపరిచితమే. వాళ్లు, ఊరిమధ్యలో ఉన్న అతిపెద్ద భవనానికి వెళ్లమన్నారు. ఇంకొక గుర్తుకూడా చెప్పారు. ఆ ఇంటి ముఖద్వారం వద్ద అనేక రామచిలుకలు, "వేదాలు స్వయంభువాలా? తాత్త్వికచింతనకన్నా కర్మాచరణ ఉత్తమమా? ఈ విశ్వం సత్యమా లేక కాల్పనికమా", ఇత్యాది తాత్త్విక చర్చలు జరుపుతూంటాయని.

ఈ వివరణకి మేము ఆశ్చర్యపోయాం. ఈ మండనమిశ్రుడెంతటి వాడో ననుకుంటూనే – ఆ భవంతిని చేరుకొన్నాం. ఆ భవంతి చుట్టూ కొన్ని ఇళ్లూ, పెద్ద పెద్దగదులూ, ఉన్నాయి. ఆ తోటలూ, భవనాలూ సూర్యకాంతిలో మిరుమిట్లు గొల్పాయి. ఆ గృహస్థ సంపదనీ, ఆయన వాటిని పరిరక్షించుకొనే తీరునీ తెల్పాయి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆ ఇంటి ముఖద్వారం తాళం వేసియుంది. మమ్మల్ని చెంతనున్న చెట్ల నీడలో ఆగమని ఆచార్యుల వారు భవంతి వెనుకవైపుకు వెళ్లారు. గోడనానుకొని ఉన్న వేపచెట్టు పుణ్యమా అని పదహారేళ్ల ఆచార్యులు, మండనమిశ్రుడు పితృదేవతలకు శ్రాద్ధం జరుపుతున్న ప్రదేశాన్ని చేరగలిగారు. శ్రాద్ధకర్మ ప్రారంభించే ముందు తన తపోబలంతో వ్యాసుని, జైమినిని ఆవాహనం చేసి వారి పాదాలను భక్తితో కడుగుతున్నాడు మండనమిశ్రుడు . అప్పుడు ఆ ఋషులిద్దరూ ఆచార్యుని చూచి చిరునవ్వు నవ్వారు. సవినయంగా ఆచార్యులు వారిద్దరికీ వందనమాచరించారు. కాని తాను క్రతువు జరుపుతున్న వేళ ఒక పిన్నవయస్కుడైన సన్న్యాసి రావటం చూచి ఆశ్చర్యపోయాడు మండనమిశ్రుడు. అటువంటి వేళ, సన్న్యాసిని చూడటం అశుభం. అందువల్లనే వాకిలి తలుపును మూయించాడతను. ఈ సన్న్యాసి దొంగచాటు రాక మరీ అపచారం. తన కార్యక్రమానికి కలిగిన అంతరాయానికి చకితుడై కోపంగా ఆ బాలుడెచ్చటనుండి వచ్చాడో తెలిసికో గోరాడు "కుతో ముండి? నీ వెక్కడనుంచి వచ్చావు?" ఈ ప్రశ్ననే ఇంకొక విధంగా అన్వయించుకొంటే "నీ వెంతవరకు ముండనం చేయించుకొన్నావు" అవుతుంది.

పరిస్థితి తన కైవశమయిందని గ్రహించారు ఆచార్యులు: మండనునిపై ఇంక లంఘించాలనుకున్నారు. వాగ్వివాదానికి దింపాలనుకున్నారు. కర్మకాండకు సంబంధించిన తత్త్వాన్నే మండనుడు అవలంబిస్తాడు – కాని ఆచార్యుల వారి అనుభవం దృష్ట్యా అది సమర్థనీయం కాదు. కావాలనే, ఆచార్యులు అతనిని పురిగొల్పారు. పండితునిగా మండనుని తాము ఎంతగా గౌరవించినా, కొంత ఆటపట్టిదామనుకున్నారు.

"మీకు కనబడుతూనే ఉంది కదా – మెడపై భాగాన్నంతా ముండనం చేయించుకొన్నాను."

"నేనడిగేది దాని సంగతికాదు – నీవు ఆదరించే మతమేమిటి? నీవే మార్గాన్ని అవలంబిస్తున్నావు? పంథాస్తే పృచ్చతేమయా" మళ్లీ ఆ ప్రశ్నలోని ద్వంద్వార్థాన్ని తీసికొని ఆచార్యులు అడిగారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"మార్గాన్ని అడిగారా? ఏమన్నది మార్గం?"

ఈ బాలుని వద్దనుంచి సూటియైన సమాధానం పొందటం కష్టమని మండనుడు గ్రహించి "నీవొక విధవకుమారుడవని చెప్పింది" అన్నాడు "నీవొక విధవకుమారుడవని చెప్పిందా. నిజమేనేమో, పాపం! ఇది వినటానికి ఎంతో విచారంగా ఉన్నది నాకు."

మండనునికి విసుగు ఎక్కువౌతున్నకొద్దీ - ఆచార్యునకు సరదా ఎక్కువౌతోంది.

'బాలకా ! నీవు తాగి ఉన్నావా - పీతాకిము సురా?" మళ్లీ ద్వంద్వార్థాన్ని ఆసరాగా తీసుకొని, ఆచార్యులు "కల్లు పచ్చగా ఉంటుందా అనా మీరడిగేది - కాదు, తెల్లగా ఉంటుంది"

"అయితే కల్లు రంగు కూడ తెలుసునన్నమాట నీకు"

"కాని మీ కయితే దాని రుచికూడా తెలుసు" మండనునికి కోపం రెచ్చిపోయి "నీ పిచ్చిప్రేలాపనకి కారణం నీవు కుళ్ళిపోయిన మాంసం తినటమా, మత్తోజాతఃకలం జాశీ" అని అడిగాడు.

ఈ వాక్యంలోని విపరీతార్థం : "నాకు పుట్టిన నీవు, చెడిన మాంసం తిన్నావా" అని. దీనిని తీసుకొని ఆచార్యులన్నారు "తండ్రి ఎట్లాగో తనయుడూ అట్లే" అన్నారు.

ఇంకొక వైపు నుండి మార్కొండామని మండనుడు "సరేగాని, నాకు ఒక చిత్రం కనబడుతోంది. మెడలో జంధ్యాన్నీ, తలమీద పిలకనీ తీసివేశావు - అవి బరువై పోయాయా నీకు? అయినా, నీ భుజం మీద చాలా బట్టలున్నాయే గాడిద బరువులాగ" సన్న్యాసాశ్రమం తీసుకొన్నవారికీ, గృహస్థులకూ గల తేడాగురించి ఈ ప్రస్తావన.

"నిజమే. మీ తండ్రిగారు భార్యని భరించారు కదా - అంత కంటె ఇదే నయం. దానికి ఫలితం కనబడుతూనే ఉంది. ఈ చిన్న విషయాన్ని గ్రహించలేకపోయారు. ఇక బ్రహ్మవిద్యని తెలుసుకోవటం మీ వల్లనేమౌతుంది?"

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri
"నా కన్నీ తెలుసు. చింపిరి బట్టలు కట్టుకొని, కొందరిని వెనుక వేసుకొని అన్నానికై బిచ్చమెత్తుకోవటమే సన్న్యాసమంటే, సోమరితనానికి అదొక సాకు".

"అట్లా అయితే, గార్హస్థ్యమంటే ఏమిటో? బ్రహ్మచర్యాన్ని పాటించలేక, తన కామాన్ని అదుపులో పెట్టుకోలేక ఒక స్త్రీని చేర్చి కామవశుడై ఉండటమే కదా?"

"స్త్రీలను అట్లా నిందించటం అపరాధం. నీకు జన్మనిచ్చి, నిన్ను పెంచి పెద్ద చేసింది ఒక స్త్రీయే అని మరచిపోకు. అంత కృతఘ్నత పనికిరాదు".

"అయితే స్త్రీ గర్భంనుంచే పుట్టి ఆమె స్తన్యాన్ని తాగినా - జంతువు వలె స్త్రీ పక్కలో పడుక్కుందామని ఎట్లా అనిపిస్తోంది."

మండనుడు ఇంకొక విషయాన్ని లేవనెత్తుతూ "శాస్త్రాలు నిర్దేశించిన అగ్నిహోత్రాన్ని నిర్లక్ష్యం చేయటం పితృహత్యతో సమానం" అన్నాడు.

"తానే బ్రహ్మమని బోధించే ఆత్మవిద్యని నిర్లక్ష్యం చేయటం ఆత్మహత్యతో సమానం."

"నువ్వు దొంగవి - నా యింట్లోకి దొంగచాటుగా ప్రవేశించావు."

"అసలు దొంగవి నీవే. శాస్త్ర ప్రకారం సన్న్యాసులకు ఆహారం ఇవ్వటం లేదు నీవు. వారికి ఆహారం కొరత కలిగిస్తున్నావు"

ఏమీతోచక, మండనుడు "నీ వంటి మూర్ఖునితో మాట్లాడుతూ నా క్రతువుకు అంతరాయం కల్పించుకొన్నాను. అయినా, ఈ అంధకార యుగంలో నిజమైన సన్న్యాసులూ, యోగులూ ఎక్కడున్నారని? నీ వంటివారు సమాజానికి చీడపురుగులు."

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"ఈ రోజులలో, పవిత్రాగ్ని హోత్రాలు ఎక్కడున్నాయి? కర్మకాండ వల్ల స్వర్గసుఖాలను సాధించిన ఆ మహనీయులెక్కడ ఉన్నారు ఇప్పుడు? స్త్రీ పొందును కోరాలనే కాంక్షను కప్పిపుచ్చుకోవటానికి మి వంటివారు ఈ క్రతువులను చేస్తూంటారు."

ఆ మహనీయులిద్దరూ ఒకరినొకరు ఇట్లా అవమానించుకొంటూనే ఉన్నారు. కాని ఇద్దరిలో ఒక తేడా ఉంది. ఇద్దరిలోకీ పెద్దవాడయిన మండనుడు కోపిష్ఠి, గర్విష్ఠి. ఆచార్యులు మాత్రం చమత్కారంగా ప్రత్యుత్తర మీయటానికే పరిమితమయ్యారు. ఆయనకు సంతోషాన్ని కలిగించింది ఇది.

ఆ సమయంలో వ్యాసులవారు జోక్యం చేసుకొని అభ్యాగతుడైన సన్న్యాసిని అవమానిస్తున్న మండనుని మందలించారు.

ఏమయినా సరే, భోజనం వేళ వచ్చిన అతిథిని, విష్ణునితో సమానంగాఎంచి సత్కరించాలి. మండనుడా తరువాత మర్యాదగా ఆచార్యుని ఆహ్వానించి భోజనం చేయమని కోరాడు. ఆచార్యులు" విద్వన్మణీ, నేను భోజనం చేయటానకి రాలేదు ఇక్కడికి. మీతో వాగ్వివాదమే నేను కోరే భిక్ష. వేదాంతమే చరమావధి అని నేల నాలుగు చెరగులా చాటటమే నా లక్ష్యం. వేదాంతాన్ని మరచినవారు కేవలం కర్మలతో, క్రతువులతోనే, కాలం వ్యర్థపుచ్చుతారు. వీటి వల్ల సంసారబంధం వీడదు. వేదాంతమే పరమోత్కృష్టమని మీరంగీకరిస్తే ఇక వాదనే అవసరముండదు. మీ రంగీకరింపక పోతే మనం వాదించుకొందాం. ఓడినవారురెండవ పక్షం చేరాలని నియమం పెట్టుకుందాం. " అన్నారు.

"తప్పకుండా చర్చని ఏర్పాటు చేసుకుందాం. ఆఖరికి ఆదిశేషుడు కూడా నన్ను వాగ్వివదంలో ఓడించలేడు నీ వాక లెక్కా? నీ బోధనలలోని లోపాలను ఎత్తిచూపే అవకాశం నాకు వస్తుంది. ప్రతిభావంతుడైన ప్రత్యర్థులతో వాగ్వివాదం జరపాలనే నా కోర్కె ఎప్పుడూను – నీ రాకకి నా స్వాగతం. నీవూ, నీ శిష్యులూ వాగ్వివాదం కొనసాగినంతకాలమూ నా అతిదులుగా ఉండండి. వివాదాన్ని రేపు మొదలుపెట్టుదాం".

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇటువంటి వాదనలకి ఒక సంచాలకుడుండి వాదనా రీతిని గమనించి, చివరకి ఎవరు నెగ్గారో తీర్పు ఇవ్వటం సంప్రదాయం. అందువల్ల అక్కడ ఉన్న ఇద్దరు ఋషులనూ ఈ భారాన్ని నిర్వహించమని మండనుడు కోరాడు. వారు మర్యాదగా ఈ ఆహ్వానాన్ని కాదని, భారతికే ఆ గౌరవం దక్కాలన్నారు. ఆచార్యుల వారు ఈ సూచనను వెంటనే అంగీకరించారు.

మేమంతా బయట ఆత్రుతగా ఉన్నచోటుకి వచ్చారు ఆచార్యులు. మండనునితో తన సంభాషణను సరదాగా వివరిస్తూ ఆ మర్నాడే వాదన ప్రారంభమవుతుందని చెప్పారు.

* * *

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

13

వాదోపవాదములు

అనుకొన్న ప్రకారం మర్నాడు ఉదయాన్నే ఆచార్యులవారు మండనునితో వాదనకు సిద్ధమయ్యారు. ఉదయం ఆహ్లాదకరంగా ఉంది. చల్లని గాలి తెమ్మెరలు వీస్తున్నాయి. నిండుగా ముస్తాబయి తాను కూడ ఈ వాదనని చూడబోతున్నట్లు సూర్యభగవానుడు శోభాయమానంగా బయటకు వచ్చాడు. అప్పటికే ఎందరో పౌరులు వచ్చి, అనువైన స్థానాలను ఆక్రమించుకొన్నారు. మరికొందరు ఆ పెద్ద గదిలో స్తంభాల ప్రక్కగా స్థానాలని వెతుక్కున్నారు. అలసిపోతే జారగిలటానికి వీలుగా ఉంటుందని! మేమూ, మండనుని శిష్యులూ ఒకరికి ఎదురుగా ఒకరు, మా మా గురువులు చర్చజరపటానికి ఏర్పరచిన వేదికకి, వెనుకగా కూర్చున్నాం. మండనుడూ, భారతీ గదిలో ప్రవేశించారు. ఆచార్యునితో సహా అందరి అభివాదాలని స్వీకరించారు.

భారతి అధ్యక్షత వహించింది. తన తొలిపలుకులలో ఆమె "మాహిస్మతి నగర పండితులకు, పౌరులకు స్వాగతం. పరమాచార్యులు, పరివ్రాజక శిఖామణులు, శంకరాచార్యుల వారికి స్వాగతం. మీరంతా మండనమిశ్రుడంటూ గౌరవంగా పిలిచే నా భర్త విశ్వరూపునితో, ఆచార్యుల వారు వాగ్వివాదాన్ని కొనసాగింపనున్నారు. ఇరువురూ నేను మధ్యవర్తిగా ఉండి ఎవరు గెలుపొందారో తీర్పు చెప్పటానికి అంగీకరించారు. కానినాకు ఎన్నో పనులుండటం వల్లా, భోజన ఏర్పాట్లు చూడవలసిన అవసరముండటం వల్లా, ఈ చర్చ కొనసాగుతున్నంత సేపూ నేనిక్కడ ఉండలేను. అందువల్ల, ప్రత్యర్థులిద్దరికీ, చెరిఒక పూలమాలనూ ఇచ్చి, వాదనముగిసే సరికి ఎవరి చేతిలోని మాల వాడిపోకుండా ఉంటుందో వారిని విజేతగా ప్రకటిస్తాను. ఇక చర్చ ప్రారంభించండి" అంటూ ఇద్దరికీ చెరిఒక పూలమాలా ఇచ్చిందామె.

వాదన - ఆ ఇరువురూ - తమతమ సిద్ధాంతాలని ప్రతిపాదించటంతో ప్రారంభమైనది. ముందుగా మండనుడు ఇట్లా అన్నాడు. "నేను వేదాలనే ప్రమాణంగా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

స్వీకరిస్తాను. వేదోక్తమైన క్రతువులను వేదోక్తమైన రీతిలో చేయటం వల్ల పుణ్యం లభిస్తుందని అవి చెప్తాయి. ఈ క్రతువులను నిర్వహించినవాడు స్వర్గానికి వెళ్లి అక్కడ ఇంద్రునిదీ చేవాంగనలదీ సాంగత్యం పొందుతాడు. ఆ పుణ్యఫలం పరిసమాప్తం కాగానే మళ్లీ పుణ్యాన్ని ఆర్జించి ఇంకా ఎక్కువ కాలం దేవలోకంలో ఉండటానికి వీలుగా అతడు భూమి మీద పుట్టుతాడు. ఈ యజ్ఞయాగాదుల నిర్వహణకి సంబంధించిన నియమాలు కూడా వేదాలలో ఉన్నాయి." స్పష్టమైన ఈ వివరణకి సభికులంతా హర్షధ్వానాలు చేశారు.

తరువాత ఆచార్యుల వారి వంతు వచ్చింది. గంభీరమైన ఆయన స్వరం మంటపమంతటావ్యాపించింది. "నేను కూడా వేదాల ప్రామాణికతను అంగీకరిస్తాను. కాని వాటి ననుసరించి బ్రహ్మమొక్కటే సత్యం, దృశ్యమానమైన ప్రపంచం మిథ్య, అంతరాత్మ బ్రహ్మానికి భిన్నంకాదు. వేదాలలో యజ్ఞయాగాదుల గురించిన భాగాలు అంత ప్రధానమైనవి కావు. ఆత్మజ్ఞానం గురించీ, దానిని పొందే తీరును గురించీ చెప్పే భాగాలే ముఖ్యం. ఈ క్రతువులను చేయటం వల్ల కలిగేది కర్మే - అది మంచిదైనా కావచ్చు, చెడుదైనా కావచ్చు. కాని ఇవి ఆత్మసాక్షాత్కారానికి ఏ మాత్రమూ తోడ్పడవు. ఆత్మసాక్షాత్కారాన్ని సాధించటానికి అవసరమైన సామర్థ్యాన్ని పొందగోరే అపరిపక్వమానసులకి కర్మ ప్రారంభ దశలలోనే ఉపయోగిస్తుంది."

ఈ మాటలకి హర్షధ్వానాలు మరీ ఎక్కువైనాయి. ఈ సిద్ధాంతాల ప్రవచనం తరువాత అనేక ప్రశ్నలూ, వాటికి సమాధానాలూ చెలరేగాయి. ఉద్రిక్త వాతావరణం నెలకొన్నది. విచిత్రమేమిటంటే ఒకే పవిత్రగ్రంథాలని రెండు భిన్న కోణాలనుండి వేరువేరు విధాలుగా చూడటం, ఆయా విశ్లేషణలు సమర్థనీయ మవటమూను.

ఆచార్యులని మండనుడిట్లా ప్రశ్నించాడు "పరివ్రాజకోత్తమా! అంతరాత్మా - బ్రహ్మమూ ఒకటేనని మీరు గట్టిగా నమ్ముతున్నారు. ఈ నమ్మకాన్ని సమర్థిస్తూ మన పవిత్ర గ్రంథాలలో ఏమైనా ఉన్నదా?"

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"తప్పకుండాను. "తత్త్వమసి" "అదే నీవు" - "తదాత్మానాం ఏవవేదాహం" "బ్రహ్మస్మితి" - నీవే ఆ బ్రహ్మమని గ్రహించు "తస్మాత్ సర్వం అభవత్-" "ఇదంతా దానినుండి ఉద్భవించినదే "- "ఇత్యాది వాక్యాలు".

"ఈవాక్యాలకి ప్రత్యేకమైన అర్థాలంటూ ఏమీ లేవు - అవి మామూలు మంత్రాలలో చివరిగా వచ్చే శబ్దాలు - స్వాహా, వసట్, ఫట్ వంటివే" "కాని మీరుదహరించిన ఈ శబ్దాల వలెకాక, నేను ఉదహరించిన వాక్యాలకు విశిష్టమైన అర్థాలున్నాయి రెంటినీ సమానం చేయరాదు". "అర్థాలున్నాయనే అనుకుందాం, అయితే మాత్రమేం? క్రతువుల ఉత్కృష్టతని తెలిపే వాక్యాలే అవి. వేరే బ్రహ్మమంటూ ఉన్నదనీ, దానిని కనుగొనాలనీ చెప్పే వాక్యాలెక్కడా లేవు. ఈ వాక్యాలు - యజ్ఞయాగాదుల నిర్వహణకు సూచికలు మాత్రమే, అంతకంటె వాటికేమీప్రాముఖ్యం లేదు."

"కానేకాదు. ఆత్మను గురించిన ప్రస్తావనలోనే ఈ వాక్యాలు కనబడుతాయి - క్రతువులు నిర్వహణ సందర్భంలోకాదు. బ్రహ్మమొక్క అస్తిత్వాన్ని గురించి, సందిగ్ధంలేని పాఠాలున్నాయి - "ఆదిలో ఆత్మ ఒక్కటే ఉంది", "సత్యమొక్కటే ఆదిలో ఉంది." "బ్రహ్మరూపాంతరం లేనిది-" ఇత్యాది "

"ధ్యానం కొరకు చెప్పబడినవేనేమో అవి! "బ్రహ్మము నేనే" నంటూ ధ్యానిస్తే, యాగం యొక్క మహిమ ఎక్కువౌతుంది. అంతకుమించి ఇంకేమి విశిష్టత లేదు వాటికి"

"కాని మహనీయా, వేదాలలో- ధ్యానానికి సంబంధించిన ఉపదేశాలన్నీ విధ్యర్థకాల రూపంలో ఉన్నాయి- అంటే - 'మనస్సే బ్రహ్మమనుకొని ధ్యానించు" "ఇంద్రియాలే బ్రహ్మమనుకొని ధ్యానించు" ఇత్యాది. కాని "తత్త్వమసి' అన్నది ఒక నిశ్చిత వాక్యం".

"మనిషి పుణ్యాన్ని ఆర్జించుకోవటానికి తగిన ఉపదేశాలు లేని వర్ణనలు, వాక్యాలూ నిష్ప్రయోజనం, ఈ వాక్యాల అర్థమేమంటే - 'నీవే బ్రహ్మమని ధ్యానిస్తే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నీకు మోక్షం లభిస్తుందని" పవిత్రగ్రంధాలలో "ద్వంద్వవర్ణన లేని వన్నీ అటువంటివే. సాధకునికి మోక్ష ప్రాప్తికి ఉపయోగిస్తాయి ."

"మీరు చెప్పేదానిబట్టి, మోక్షమన్నది ఒక కార్యానికి ప్రతిఫలం, దేనికైనా ఒక ప్రతిఫలితమైతే అది అశాశ్వతం – ఆ కారణంగా అది సత్యం కానేరదు. ధ్యానమూ, కర్మకాండా ఇత్యాదివన్నీ ఫలాపేక్షగల కార్యాలు. కాని బ్రహ్మమన్నద్ జ్ఞానము. అట్టి జ్ఞానం కలిగి ఉండటమే, ఎఱిగి ఉండటమే, మోక్షమంటే. ఆహారమూ, లైంగికసంబంధమూ, అధికారము వంటి వాటిని అనుభవించినట్లే మోక్షంకూడ అనుభవనీయం కాదు. దేహానికీ, మనస్సుకీ, సుషుప్తికీ అతీతంగా, స్నిగ్ధంగా ఉండటమే మోక్షమంటే, అది ఎదో కొత్తగా వచ్చే స్థితిగాని, పరిణామంగాని కాదు – అదే సహజమైన స్థితి"

తాను కొంత క్రిందికి దిగవలసిన అవసరమేర్పడిందని గ్రహించి మండనుడు "నీవే బ్రహ్మము" అనటం కంటే "నీవు బ్రహ్మమువంటి వాడవు" అను కొన్నా మనుకోండి. అప్పుడు ఈ సృష్టికి మూలం వివేకమని అర్థం చేసుకోగలుగుతాం. మనకిగల వివేకాన్ని ఆ మూలానికి పోల్చుకొని అర్థం చేసుకోగలుగుతాం."

"ఆ పద్ధతిలో కొన్ని సమస్యలున్నాయి. ఈ పోలిక దేనిలో ఉంది? సర్వజ్ఞతలోనా? సర్వశక్తిమంతత్వంలోనా? నిత్యత్వంలోనా?"

"వ్యక్తి ఆత్మా, బ్రహ్మమూ రెండూ సచేతనాలే కాబట్టి, ఒకటి వేరొక దానిని పోలిఉంటుంది. కాని విశ్వవ్యాప్తతలోనే రెంటికీ తేడా ఉంటుంది. వ్యక్తి ఆత్మ అజ్ఞానంతో, పరివృతమై ఉంటుంది – బ్రహ్మమో – శుద్ధ జ్ఞానం మాత్రమే. ఈ విశ్లేషణకి అభ్యంతరమేమిటి?"

"ఒక వంక ఆత్మా, బ్రహ్మమూ శాశ్వతంగా సచేతనంగా ఉంటాయని ఒప్పుకొంటూ , మళ్లీ రెంటికీ ఏదో తేడా ఉన్నదంటారేమిటి? ఈ సంకోచాన్ని పోగొట్టుకొని, వేదాలలోనే అనేక చోట్ల చెప్పబడినట్లు, రెండూ ఒకటేనని ఒప్పుకోండి."

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మండనుడు ఇంకొక ప్రామాణ్యాన్ని, బయటపెట్టాడు. "మన నిత్యజీవితంలో మన ఆత్మా, పరబ్రహ్మమూ ఒకటేనన్న అనుభవముండదు. ఇట్లా అసహజమైన దానిని, సత్యమనిఎట్లా ఒప్పుకోవటం?"

"మీరు సహజమని అనుకొనేది అవిద్యారూపమైన మనస్సు చేసే గారడీ. ఇంకొక సమస్యకూడా ఉంది. ఏదైనా లేదు అని చెప్పాలంటే దానికి ఒక ఉనికి అంటూ ఉండాలి. ఆ ఉనికి దృగ్గోచరమవాలి, లేదా, అనుభవసిద్ధమవాలి. ఇప్పుడు 'ఆత్మ'ని మనమెవ్వరమూ చూడలేదు. అటువంటప్పుడు అది లేదనిగాని. దానికీ ఇంకొక దానికీ భేదముందని గాని అనలేము" .

వ్యక్తిపరమైన ఆత్మకూ, విశ్వమయమైన ఆత్మకూ గల అభేద్యాన్ని మండనుడింకా అంగీకరింపలేక –

"సరే మానవునికీ సృష్టికర్తకీ గల సంబంధాన్ని అర్థం చేసుకోవటానికి ఈ దృక్పథాన్నిగాని, సహజజ్ఞానాన్ని గాని విడిచిపెడ్డాం. సృష్టికర్త సర్వజ్ఞుడని మనకు తెలుసు, మానవుడు అజ్ఞాని అని కూడా తెలుసు. మట్టికుండా, కుమ్మరీ ఒకటేనంటే ఎట్లా?"

"మీరు తెచ్చిన పోలిక అసమంజసమైనది. రెండు సచేతనమయిన వాటిని గాని, లేక రెండూ అచేతనమయిన వాటిని గానీ పోల్చవచ్చు. ఒక సచేతనమయిన దానిని, మరొక అచేతనమయిన దానితో పోల్చటం సమంజసం కాదు."

"నేను ఒప్పుకోను, నేనిచ్చిన దృష్టాంతం సరియైనదే. నా దృష్టిలో సృష్టికర్తా – మానవుడూ, కుమ్మరీ–కుండా – భిన్నమైనవే. ఆత్మజ్ఞానం ఈ వ్యత్యాసాలను పోగొట్టలేదు."

"మీరు చెప్పేది భౌతికమైన వ్యక్తిరూపానికి వర్తిస్తుందేగాని, అమరమైన ఆత్మకి కాదు – ఇది శుద్ధజ్ఞానమే. అసలు ఈ భౌతికకాయం అజ్ఞానప్రవృతి కలది కాబట్టి అది చర్చనీయాంశమే కాదు."

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"పరబ్రహ్మం వేరే అంశమనే నా నమ్మకం – పరబ్రహ్మతత్త్వం తెలిసినంత మాత్రాన వ్యక్తి దానికి సముడు కాడు".

"మీరు ఏ పరబ్రహ్మం గురించి మాట్లాడుతున్నారు? రాముడూ, కృష్ణుడూ, ఇంద్రుడూ వంటి లక్షణాలు కల దానిగురించా లేక నిర్గుణమూ, అవిభాజ్యమూ, పరిపూర్ణమూ అయిన దాని గురించా. మొదటి వర్గానికి చెందితే వ్యత్యాసాలుంటాయి. రెండవ వర్గానికి చెందితే వ్యత్యాసాలకు తావేలేదు. జగత్తునంతా ఆ ఆత్మ ఆవహించి ఉన్నప్పుడు ఇక వ్యత్యాసాలెక్కడ నుంచి వస్తాయి?"

"వ్యక్తి ఆత్మా, సృష్టికర్తా హృదయాంతరాళాలలో ఉంటాయన్న వేదవాక్కు, ఆ రెంటికీ గల తేడాని స్పష్టం చేస్తున్నది కదా".

"ఆ ద్వంద్వ భావం కల వాక్యమూ, అటువంటివే మరికొన్ని వాక్యాలూ సాపేక్షస్థితికే గాని, కేవలమైన స్థితికి వర్తించవు. అద్వైత సిద్ధాంతాన్ని చెప్పే గ్రంథాలు – విశిష్టమైన జ్ఞానం గురించి చెప్తాయి. అది ఒక గొప్ప ఆవిష్కరణ. ఏ ఇతర వాక్యాలూ వాటిని ప్రభావితం చేయవు. అవి స్వతఃగానే సజీవాలు, ప్రామాణికాలు".

మండనునికి కూడా వేదాల ప్రామాణికత్వానికి తిరుగులేదని తెలుసు కాబట్టి, ఇక వేరే ఏమీ వాదాలే లేకపోయాయి. అయినా , ఆ చర్చ ఇంకా కొన్ని రోజులు సాగింది. ఎన్నో విషయాలు ముచ్చటింపబడ్డాయి. ఇద్దరూ బుద్ధికుశలతను ప్రదర్శించారు. వాదాలనూ, ప్రతివాదాలనూ మార్చుకొంటూ వచ్చారు. మొదట్లో ఆచార్యుని పట్ల వైరిభావమున్నా, క్రమంగా మండనునికి ఆయన పట్ల గౌరవమధికమయింది. కుమారిలుని అంతేవాసికి గల జ్ఞానమెంత విస్తృతమో, ఎంత గంభీరమో ఆచార్యులు కూడా గ్రహించి సమ్మోహితులయారు.

కుమారిల భట్టారకుడే ఆచార్యుల వారి నిర్దుష్టమైన తర్కానికీ, రచనలలోని ఉటంకింపులకీ దాసులై వారినుండి ఉపదేశం పొందారు. తన వాదనలోని బలహీనతని గ్రహించిన మండనుడు కూడా గురువుని అనుసరించాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

14

మండనుని ఓటమి, అద్వైత సిద్ధాంతావలంబన

చర్చ ప్రారంభమై పదైనిమిది దినాలయినాయి. ఆనాడు సభాసదులైన పండితులను, ప్రేక్షకులను ఉద్దేశించి గంభీరమైన స్వరంతో భారతి ఇట్లా పలికింది. "ఆచార్యుల వారి మెడలోని పూలమాల వాడలేదు. దీనిని బట్టి, వారే జయించారని నాకు తోస్తోంది. నా భర్త వాదనలు ఎంతటి పాండిత్యాన్ని ప్రదర్శించినా, ఆచార్యుని తర్కం ముందు నిలువలేక పోయాయి. ఇది కేవలం తర్కమే కాదు. ఆచార్యుల వారి ప్రతిపాదనలు సాధికారంగా, నిస్సందేహంగా ఉండటం వల్లకూడ ఆయననే ఈ చర్చలో విజేత అని విధిగా ప్రకటించాలి నేను. పర్యవసానం వేరొకవిధంగా ఉంటే బాగుండేది నాకు, కాని నేనెంతో తటస్థంగా ఉండాలి. ఆచార్యుల వారి విద్వత్తుకీ, వాదనాపటిమకీ నా శిరస్స్యంజలి ఘటిస్తున్నాను."

ఇంకా ఆమె ఇట్లా కొనసాగించింది, "అయినా ఆచార్యుల వారి విజయం పరిపూర్ణం కాదు. మండనుని భార్యని, సహాధ్యాయిని అయిన నన్ను కూడ ఆయన పరాజయమొనరించాలి. అప్పటివరకూ, నా భర్తని ఆస్తిపాస్తులనూ, కుటుంబాన్నీ త్యజించమని కోరలేము", ఆచార్యుని వంక తిరిగి "ఎంతో ప్రఖ్యాతుడయిన నా భర్తను ఓడించటం వల్ల మీరు విద్వన్మణులని ప్రతిష్టింపబడింది. అయినా, మీతో నేను కూడ చర్చకు దిగాలని ఉంది." అన్నది.

ఆచార్యునికిది ఆశ్చర్యం కలిగించింది. ఆమె సాహితీప్రకర్షను ఆయన గౌరవిస్తారు, ఆమెను తమ చర్చకు సంచాలకురాలిగా అంగీకరించటానికి వెనుకాడలేదు. కాని ఆమెతో వివాదమా? ఇది వేరే విషయం.

"మండనమిశ్రుని ధర్మపత్నీ! మీ విద్వత్తు నాకు సుపరిచితమే. మీ భర్తవలె మీరు కూడ ప్రత్యర్థిగా నిలవటానికి యోగ్యులే. కాని ఒక స్త్రీతో నేను వాదనకి దిగలేను. "

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అసమర్థనీయమైన ఈ సంప్రదాయం గురించి భారతికి తెలుసు. "మీ సిద్ధాంతాలకు ఆక్షేపణ వస్తున్నప్పుడు ఎవరితో వాదిస్తేనేం? వాటిని సుస్థిరంగా స్థాపించవలసిన బాధ్యత లేదా మీకు? ఇటువంటి వాదనలు జరిగాయనటానికి మనకెన్నో దృష్టాంతాలున్నాయి. యాజ్ఞవల్క్యుడు గార్గితోను, జనకుడు సులభతోను దీర్ఘమైన చర్చలు జరపలేదా? ఆ యోగులకు, స్త్రీలతో వివాదం కొన సాగించటానికి అభ్యంతరం లేక పోయినప్పుడు, మీరెందుకు వెనుకాడుతున్నారో నాకర్థం కావటం లేదు."

భారతి పలుకులలోని నిజాన్ని గ్రహించి ఆచార్యుల వారు ఆమెతో వాదనకి ఒప్పుకొన్నారు. ఈ వాదనలు చూడటానికి ఇంకా ముచ్చటగొల్పాయి. ఆచార్యులు కర్మకాండను విమర్శించే తీరును బాగా గమనించిందామె. అందుచే, క్రొత్తక్రొత్త వాదనలను లేవనెత్తింది. వీటికి ఆచార్యులవారు కూడ కొత్తపద్ధతిలో అభ్యంతరాలు చెప్పవలసి వచ్చింది. కాని, ఆచార్యుల వారి ఆవిష్కరణా పాటవము ముందూ, అసాధారణమైన ధారణా శక్తిముందూ ఆమె ఎత్తులు ఎక్కువ కాలం నిలువలేక పోయాయి. ఆమె పాండిత్యమేమీ తక్కువది కాకపోయినా చివరకు ఆచార్యుల వారి జ్ఞానము అజేయమని ఆమె అంగీకరింపక తప్పలేదు. చివరికి ఆ సన్న్యాసికి అపరిచితం కాగల కామకళలో పరీక్ష పెడ్డామనుకొన్నది. ఈ కళకూడ గౌరవప్రదమైనదే. నిశ్చయమైన పరాజయం నుండి తననూ, తనభర్తనూ పరిరక్షించుకోవటానికి ఇదొక్కటే మార్గమని ఆమెకు తోచింది. ఆచార్యునితో ఆమె "ఇప్పటివరకూ జరిగిన వాదనలో మీదే పై చేయి అని ఒప్పుకొంటాను. నా ప్రశ్నలన్నింటికీ మీరు సమాధానాలు చెప్పారు. నా వాదలనన్నిటినీ ఖండించారు. కాని మీరు కామకళలో కూడ నిష్ణాతులని నిరూపింపబడే వరకు మిమ్మల్ని సర్వజ్ఞులుగా అంగీకరింపలేను. చతుషష్టి కళలలోనూ అదికూడా ఒకటని మీరెరుగుదురు. సరే, శృంగార ప్రకటన ఏ ఏ రీతులలో జరుగుతుందో చెప్పండి. శారీరకమైన శృంగారం యొక్క లక్షణమేమిటి? అది ఎక్కడ ప్రకటితమవుతుంది. చంద్రుని కళలకూ, స్త్రీ పురుషుల వాంఛకూ గల సంబంధమేమిటి? స్త్రీని పురుషుడెట్లా వశం చేసుకోవాలి? పురుషుని స్త్రీ ఎట్లా లొంగదీసుకోవాలి?" అని అడిగింది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పటానికి ఆచార్యులు సంకోచించారు. ఆయన వాత్సాయనుని సూత్రాలను చదివియుండటం వలన సమాధానమీయ గలిగిన వారే. కాని ఒక సన్న్యాసి అటువంటి ప్రశ్నలకు ప్రత్యుత్తర మీయటంలోని ఔచిత్యం గురించే ఆయన సంకోచం. ఆ పరిజ్ఞానం తనకి ఉన్నట్టు బయటపెట్టటమిష్టం లేక ఆమెతో, "అమ్మా భారతీదేవీ, కామశాస్త్రంపై మీరు నన్ను ప్రశ్నించటం సమంజసమే. కాని ఒక సన్న్యాసిగా ఆ విషయాలు నాకంతగా తెలిసే అవకాశం లేదు. అయినా నాకొక్కమాసం వ్యవధి ఇస్తే ఆ జ్ఞానాన్ని కూడా సంపాదించి, మీ ప్రశ్నలకు సమాధానమిస్తాను. ఇటువంటి సందర్భాలలో వాదనకు పూనుకొనేవారు, చర్చప్రారంభానికి పూర్వం కాలవ్యవధిని కోరటం, ఇవ్వటం పరిపాటే నని మీరు ఎరుగుదురు. మిగిలిన విషయాలను చర్చించి నప్పుడు నాకటువంటి వ్యవధి అవసరం లేకపోయింది. కాని ఈ విషయమైన చర్చకు వ్యవధి కావాలి– కారణం మీకూ తెలుసు". కొన్నాళ్లపాటైనా తన చేతిలో చిక్కాడని గ్రహించి, ఆమె ఆక్షేపణ లేకుండా ఆయన అడిగిన వ్యవధిని అంగీకరించింది.

మండనుని భవనం నుండి బయటకువచ్చి మాహిష్మతి సమీపానగల అరణ్యానికి వెళ్లాము. ఆచార్యులు భారతీదేవితో వివాదాన్ని నెగ్గటానికి మేమెట్లా సహాయపడగలమా అనుకొన్నాం – ఏ ఉపాయమూ తోచలేదు. అంతలోనే, ఒక చెట్టునీడను కొందరు మంత్రులూ, సామంతులూ దుఃఖంలో ముణిగి ఉండటం గమనించాం. దగ్గరకి వెళ్ళి చూస్తే తెలిసింది – ఆ దేశపురాజు చనిపోయాడనీ, అతని బంధుమిత్రులు శోకిస్తున్నారనీను. ఆచార్యులవారు నావంక తిరిగి రహస్యంగా ఇట్లా అన్నారు "నాకొక ఉపాయం తట్టింది, పద్మపాదా. ఇది అమరకుడనే రాజు శరీరం. బహుయోగ్యుడు. అతనికి నూరుగురు రాణులున్నారు, వారంతా అంతఃపురంలో ఉన్నారు. వారెవ్వరికీ రాజు చనిపోయినట్టు ఇంకా తెలియదు. ఇక్కడి వేటకై రాజు నిన్న వచ్చాడు. గుండెపోటు వల్ల రాత్రి చనిపోయాడు. అతని శరీరంలో ప్రవేశించటానికి నాకు ఇది మంచి అదను ఆ విద్యను నేను చిన్నప్పుడు నేర్చుకొన్నాను. అట్లా చేస్తే, రాజు శరీరంలో , రాణుల మధ్య ఉండి కామశాస్త్ర విద్యలో కూడా భారతీదేవిని ఓడించి, మండనమిశ్రుని నా శిష్యునిగా పొంద

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గలుగుతాను. సాన్నాసినైన నేను ఈ పనిచేయటం వల్ల నా బ్రహ్మచర్య దీక్షకి ఏమీ భంగంకాదు – ఎందుకంటే, నా అనుభవాలు రాజు శరీరానికే పరిమితమవుతాయి గాని ఏ పాపమూ ఆత్మకి అంటదు. నేను ఇంకొక శరీరంలో ఉన్నంతకాలమూ, నా దేహాన్ని జాగ్రత్తగా కాపాడండి."

ఆచార్యుల వారిఆలోచనకునాకు ఆందోళన కలిగింది. ఈ ఆందోళన ఆయనకు పాపమంటుతుందేమోనన్న నైతికభీతి వల్లకాదు, ఆత్మకి పాపం సోకదని నాకు తెలుసు. కాని ఆయన ఆలోచన సాధ్యమేనా అని నా బెంగ. ధైర్యం చేసి వారితో "అయ్యా మీకు తెలియనిదేదీ నాకు తెలియదు. మీరు సర్వజ్ఞులు, మీరు చేసిన ప్రతిపాదనకు అభ్యంతరం పలుకుతున్నానంటే నాకు మీ పట్ల గల భక్తి భావం వల్లనే సుమండీ. కాపట్యానికి స్త్రీలు పెట్టింది పేరు. అటువంటి స్త్రీ సాంగత్యం మీపై ఎటువంటి ప్రభావం చూపుతుందో అని నా ఆందోళన – ఇంద్రియలోలత్వంలో చిక్కుకోవటం తేలిక, దానినుండి బయట పడటం కష్టంకదా. వ్యాసమహర్షి అన్నట్టు, ఎంతటి తాపసికైనా స్త్రీ వ్యామోహం నుండి తప్పించుకోవటం దుష్కరం. ప్రజల క్షేమానికై, మత్స్యేంద్రుడనే యోగి రాజు శరీరంలో ప్రవేశించటం మన మెరిగిన కథే. ఆయన మహత్వం వల్ల, ఆయన ఏలుబడిలో పంటలు పుష్కలంగా పండాయి, ప్రజలు సుఖసంతోషాలతో, పరస్పర అనురాగంతో నడచుకోవటం ప్రారంభించారు రాజ్యంలో. కొన్నాళ్ల తరువాత, రాజు ప్రవర్తనలో వచ్చిన మార్పును మంత్రులు గమనించారు. ఆయన ఇప్పుడు యోగి వలె ఉండటం కనిపెట్టారు. ఆయనలో వచ్చిన ఈ కొత్తశక్తి శాశ్వతంగా నిలపటానికై వారు రాణులను హెచ్చరించారు, కామకళలో తమ నైపుణ్యంతో ఆ రాజుని ఆ కేళిలో శాశ్వతంగా ఉండేట్టు చేయమని . క్రమంగా మత్స్యేంద్రుడు తన పవిత్రమైన ప్రకృతిని మరచిపోయి ఇంద్రియ లోలుడైనాడు. సమాధికంటె కామకేళి, విష్ణువు కంటె స్త్రీపొందు – ఎక్కువ ఆకర్షవంతములయాయి అతనికి.

"అతని శరీరాన్ని కాపలాకాస్తున్న శిష్యుడు, విధేయుడు గోరక్ష అనేవాడు, గురువుగారు అనుకొన్న ప్రకారం తిరిగి రాలేదేమో అన్న ఆందోళన చెందాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నాట్యాచారునిగా రాజమందిరంలో ప్రవేశించి, రాజుగారి చెంత చేరాడు. అతి సున్నితంగా , నేర్పులో మళ్లీ రాజుకి వేదాంతం వైపు మనస్సుని తిప్పి, అసలు శరీరంలో ప్రవేశించేట్టు చేశాడు. మీ నిర్ణయాన్ని కాదనటానికి కాక, నా భయాన్ని వెలిబుచ్చటానికే ఈ వృత్తాంతాన్ని మనవి చేశాను. మర్యాదను అతిక్రమించి నేను ప్రవర్తించినట్లైతే నన్ను మన్నించడ"న్నాను.

నా ఆందోళనను ఆచార్యుల వారు అర్థంచేసుకొని, "నాయనా, నీవు చెప్పినది వాస్తవమే. ఇందులో తప్పుపట్టటానికి ఏమీ లేదు. మత్స్యేంద్రుని పూర్వకర్మవల్లనే అతను అట్లా అధోగతిలో పడ్డాడు. అతని కర్మ పరిపక్వం కాగానే బయట పడ్డాడు. ఇంకొక విషయమేమంటే - వజ్రోలిలో ప్రావీణ్యమున్న యోగి ఎందరి స్త్రీల చెంతచేరినా బ్రహ్మచారిగానే ఉండగలుగుతాడు. అన్నిటికన్నా ముఖ్యం, మనస్సుని అదుపులో పెట్టుకోవటం. ఆ నిగ్రహమున్న వాడు, వాంఛకి అతీతుడు. శ్రీకృష్ణుడే ఇందుకు నిదర్శనం, ఆతనికి ఎనమండుగురు భార్యలూ, పదహారువేల గోపికలూను కదా! నా విషయంలోనూ అంతే. సంసారంలో చిక్కుకొన్నట్టు కనబడినా, నా పై ఏ ప్రభావమూ ఉండదు. స్వప్నం వలె తప్ప నాకు ఈ ప్రపంచం మరొక విధంగా కనబడదు. నాకు ఈ శరీరం మిథ్య. దానికీ ఆత్మకూ సంబంధంలేదు. శరీరమే ఆత్మ అనుకొనే అజ్ఞానుల కోసమే, శాస్త్రాలలో ఏర్పడిన నియమాలన్నీ. ఇదంతా కలలో జరిగే వ్యవహారం కాబట్టి కర్మ సోకదు. అంతా పరబ్రహ్మ స్వరూపమేననీ, పరబ్రహ్మం తప్ప వేరేమీలేదని, మట్టిలేకుండా కుండలేనట్టు, గ్రహించిన వాడికి పాపమూ లేదు, పుణ్యమూ లేదు. కొన్నివేల సాధువులను తోడేళ్లకు ఎఱగా వేసిన ఇంద్రునికి ఏ విధమైన అపకారమూ కలగలేదని ఉపనిషత్తులు చెప్పటం లేదా. కొన్ని వేల యాగాలను నిర్వహించిన జనకమహారాజు ఆ సత్ఫలితాలను అనుభవించటానికై మళ్లీ జన్మనెత్తవలసిన అవసరం లేకపోయింది, ఆయన ఆత్మజ్ఞాని కావటం వల్ల, ఏ పనిచేస్తున్నా బ్రహ్మానందలోలుడు అయినాడు. అట్లాగే, నేను ఇంద్రియభోగాలను అనుభవిస్తున్నట్టు కనబడినా, నాకేహానీ కలుగదు. సన్న్యాసులకు చెడు దృష్టాంతమవుతున్నదన్న కారణమే లేకపోతే నేను ఈ శరీరాన్ని కూడా మార్చుకోవలసిన అవసరం లేదు." అన్నారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆత్మసాక్షాత్కారం పొందిన ఆ మహనీయునికి నేను ఏదో చెప్పబోవటం అవివేకమని, ఆయన పల్కులు విన్న తరువాత గ్రహించాను. దూరంగా, ఒక కొండగుహని చేరుకొన్నాం. తన శరీరాన్ని జాగ్రత్తగా కాపాడవలసిందని ఆచార్యులు మాకు చెప్పారు. పద్మాసనం వేసుకొని కూర్చుని, కళ్లు మూసుకొని, శ్వాస బంధించారాయన. ఆయన గుండెనుండి ఒక జ్యోతి ఉద్భవించి, ఆ రాజు మృతదేహం వైపు వెళ్లటం చూశాం. ఆ రాజు మేల్కొంచి, మెల్లగా తన చుట్టూ గుమికూడి, దుఃఖిస్తున్న మంత్రులను, ఇతరులను చూచాడు. రాజు బ్రతికే ఉండటం వారినందరినీ ఆనందపరచింది. ఆయనకి తాత్కాలికంగా స్పృహ తప్పటం చూచి, తామంతా ఆయన మరణించాడని భ్రమ పడ్డామని అనుకొన్నారు. ఆనందోత్సాహాలతో వారంతా రాజనగరు వైపు వెళ్లారు.

రాజమందిరంలోని అందరికీ ఆ మంత్రులు జరిగిన వృత్తాంతాన్ని వివరించి, ప్రభువుపై ఆశలు వదులుకొన్నట్లు చెప్పారు. మూడు రోజుల పాటు ఉత్సవాలు జరపాలనీ, పాపపరిహారార్థమూ, కృతజ్ఞతా సూచకమూ అయిన పూజలు ఒరిపించాలనీ ఆదేశించారు. దివ్యమైన న్యాయబుద్ధితో ఆచార్యుల వారు పరిపాలన కొనసాగించారు. పట్టమహిషులకు సాక్షాత్తు మన్మథుని వలె అగుపించారు. వేదలకు దానాలు చేయటంలో, అధికారాన్ని ధిక్కరించిన వారిని అణచివేయడంలో, సారస్వత చర్చలలో వాక్పటిమను ప్రదర్శించటంలో - అనన్యసామాన్యులుగా వ్యవహరించేవారు. తోటలూ, తోపులూ పుష్కలంగా ఫలభరితాలయ్యాయి. గోవులు సమృద్ధిగా పాలివ్వసాగాయి. సకాలంలో వర్షాలు పడటం వల్ల సశ్యశ్యామలమయింది భూమి, రాజ్యంలో ఏమూలా అసంతృప్తిగాని, వైరిభావంగాని లవలేశమైనా లేకుండా పోయింది. వ్యాధులు మటుమాయమయాయి. అమరుకుడు అడవికి వెళ్లేముందు ఎప్పుడూ ఇట్లా జరుగలేదు.

రాజు దేహంలో ఒక మహనీయుని ఆత్మ ప్రవేశించి ఉంటుందని మంత్రులు పసిగట్టారు. నిజంగానే, తమ ప్రభువు అడవిలో మరణించాడాయె. అయినా లోపల ఏ శక్తి ఉంటేనేం, ఈ రాజునీ, ఆ శక్తినీ భద్రపరచుకోవాలని వారనుకున్నారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ కొత్త రాజు అంతిపురిలోని స్త్రీగణంతో నిర్విరామంగా కామకేళిలో మునిగి తేలుతున్నాడని మంత్రులకు తెలియదు. ఆయన జూదమాడినప్పుడల్లా గెలుస్తూండేవాడు. పందెమెప్పుడూ కామకళకి సంబంధించిన విన్యాసమే అవుతూ వచ్చింది. ఆ స్త్రీలతో బాటు బంగారు గిన్నెలలోని సురాపాన సేవనం చేస్తూనే ఉండేవాడు. ఆ మత్తువల్ల పూర్తి సుఖానుభూతిని పొందుతూనే ఉండేవాడు. వాళ్లని ముద్దాడేవాడు. లతలవలె కోమలమైన వారి దేహాలు బంధించేవాడు. బిగువైన వారి వక్షోజాలను తన వక్షానికి గట్టిగా అదుముకొనేవాడు. తానట్లు చేసినప్పుడు ఆ అనుభూతి ఇంకా కావాలని వారు కోరుకోవడం చూచి ఆశ్చర్యపడేవాడు. వాళ్లని కామకేళిలో ముంచి తేలుస్తున్న కొద్దీ వారు ఇంకా ఆశించే వారు, రాజు పునరుజ్జీవితుడు కావటం వారికి ఆనందదాయకమయింది. ఆ రాజులోని ఆచార్యుడు శృంగారమర్మాలను అతిశీఘ్రగతిని అభ్యసింపసాగారు. అమరుకమనే శృంగార ప్రధానమైన గ్రంధాన్ని రచించారు. ఆచార్యుడు ఏకసంథగ్రాహి కదా!

ఆచార్యులవారు రాజమందిరానికి వెళ్లటం వల్ల మా రోజులు మెల్లగా, బాధగా సాగాయి. అసలు తన దేహం గురించీ, తన అనుచరుల గురించీ, ఆచార్యునకు జ్ఞప్తి ఉన్నదా అన్న సందేహం కూడ కొందరికి కలగింది. ఆయన త్వరలోనే తిరిగి వస్తారని చెప్తూ వారి భయాన్ని పోగొట్టటానికి ప్రయత్నించే వాడిని . కొన్నాళ్ళు గడిచాయి. ఒకనాటి సాయంత్రం ఒక శిష్యుడు గుహకి ఒక వర్తమానాన్ని తెచ్చాడు. దహింపబడని కళేబరాలన్నిటినీ పట్టుకొని, దహనం చేయమని మంత్రులు ఆజ్ఞాపించారట! మాకు ముప్పే తెచ్చిపెట్టింది ఇది. ఆచార్యుని దేహాన్ని రాజ భటులు కనుగొనక మానరు, మాకు ఆపద తప్పదు! కొందరం రాజమందిరానికి వెళ్ళి, అమరకుని రూపంలో ఉన్న ఆచార్యుని వెంటనే తన దేహంలో ప్రవేశించమని హెచ్చరించాలని నేనన్నాను. అంతఃపురంలోకి వెళ్లటానికి,. ఎప్పుడూ అక్కడే కాలంగడిపే రాజుని దర్శించటానికి నట గాయకులకు అడ్డు ఉండదని తెలుసుకొని, మేము ఆ వేషాన్నే వేసుకొన్నాం

ఆ మర్నాడు అనుకొన్న ప్రకారం లోపలికి వెళ్లి రాజుని సందర్శించాం. బంగారు జరీ అంచులు గల చీనాంబరాలను ధరించి ఆయన సూర్యభగవానుని వలె

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రకాశిస్తున్నారు. అతిలోక సౌందర్యవతులు – అర్ధనిమీలిత నేత్ర పద్మాలతో, లేతగులాబి వన్నెతో, ఆయనను పరవశులై తిలకిస్తున్నారు. గది పూలపరిమాళాలతో అగరువత్తులతో గుబాళిస్తోంది. మత్తుకొలిపే స్వరాలతో కొందరు పాడుతున్నారు, కొందరు వాద్య గోష్ఠి సలుపుతున్నారు. మరికొందరు నాట్యమాడుతున్నారు. ఆ గదినంతా కామవాంఛ అలముకొన్నది. ఆ మత్తుకొల్పే వాతావరణం నుండి మరలి రావటానికి మాకొక క్షణం పట్టింది. రాజు మమ్మల్ని చూడలేదు. చూచినా గుర్తించలేదు. ఈ సామాన్యగాయకులను చూచే తీరికే లేక పోయిందాయనకి. అప్పుడే ఒకామె ఒక శృంగార గీతాన్ని పాడి రాజును పరవశింప చేసింది. అది ముగియగానే మేము అందుకొన్నాము. "అమరుక మహాశయా! మీ పాతస్నేహితుల సవినయ అభివాదాలను అందుకోండి! మేము మీ వశులము, అందుచే మీ మిత్రులము. ప్రభువు ప్రజలకు తండ్రి వంటివాడు, అందుచే మేము మీ పుత్రులము. రాజు ప్రజలకు గురువువంటి వాడు, అందుచే మేము మీ శిష్యులము. కొండలకావలి వైపు నుండి వచ్చిన మీ శిష్యులను ఒక్కసారి వీక్షించండి. ఆ కొండలలో ఒక గుహను వెదుక బోయాము. కాని అక్కడ మాకొక దేహం కనబడింది. దేహము అవిద్యే! గుహకూడా అవిద్యే! అవిద్యే అవిద్యని చుట్టివేసింది, ఆచార్యసత్తమా! మీరు జగద్గురువులు, ఈ అజ్ఞానాన్ని ఈ దేహావలంబనాన్ని ఎట్లా విడనాడాలో బోధించండి. ఆత్మజ్ఞానాన్ని మేమెట్లా పొందగలమో బోధించండి. అంతా బ్రహ్మమయమే ననీ – ఇదంతా బ్రహ్మానందమే ననీ వేదాలు ఘోషిస్తున్నాయి. కాని,మూర్ఖులం మేముకేవలం దేహాన్ని పరిరక్షించుకోవటంలోనే మునిగి ఉన్నాం. అదే ముఖ్యమని మా ఉద్దేశం. అయినా, అది అపాయస్థితిలో ఉన్నదేమో ఎవరికెరుక? భౌతిక దేహాన్ని కాదని ఆత్మ సాక్షాత్కారాన్ని ఎట్లా పొందగలుగుతాం? మాకు మీ బోధన అత్యవసరం! ఒక సంజ్ఞతోనైనా మాకు మార్గం చూపండి. మాతో దయ చేయండి. అజ్ఞానపు కుహరం నుండి బయటపడే మార్గం చెప్పండి."

తన కర్తవ్యాన్ని గుర్తుచేయటానికి ఆచార్యులవారికి ఈ సునిశితమైన సూచనల అవసరం లేకపోయింది. ఆయన కాలగమనాన్ని గమనిస్తూనే ఉన్నారు. ఆయనకి తెలియనిదల్లా ఒక్కటే. తన శరీరాన్ని దహనం చేయమని మంత్రులు ఆదేశించిన విషయం. తాను తన శరీరంలో తిరిగిప్రవేశించాలని శిష్యులు ఎంతో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆతురతగా ఉండడం వల్ల ఆయన యోగశక్తితో మరల తన శరీరంలో ప్రవేశించారు. సకాలంలో జరిగిందాపని. ప్రొద్దుటివేళ నెరవేర్చుకొన వలసిన అనుష్ఠానానికై శిష్యులు ఆ శరీరాన్ని విడిచి బయటకు వెళ్లిన సమయంలో, రాజభటులు ఆ శరీరానికి నిప్పు అంటించారు. ఆచార్యుల వారి కుడిచేయి కాలిపోయింది. కాని వారు "మమదేహి కరావలంబ" మంటూ లక్ష్మీనృసింహునికి చేసిన స్తోత్ర మహిమ వలన చెయ్యి మామూలుగా మారింది. ఆచార్యులవారిని తిరిగి కలసికోవటంతో మా ఆనందానికి అవధులు లేవు. మాకు ఆ ఎడబాటు వలన కల్గిన వేదనని ఏ ప్రేయసీ ప్రియులూ అనుభవించి ఉండరు.

భారతీదేవితో శృంగారకళ విషయమై ఎటువంటి వాగ్వివాదానికైనా ఆచార్యులు సన్నధమయారు. ఆచార్యుల వారి ఒప్పందాన్ని నెరవేర్చటానికై, రాచనగరుకి తిరిగి వెళ్లాము. మేము నగరాన్ని విడచి అప్పటికి సరిగ్గా ముప్పై రోజులు గడిచాయి. ఆచార్యుని చూచి మండనుడు సంతోషించాడు. సాదరంగా ఆహ్వానించి, ఆయనకు పాదాభివందనమాచరించాడు. తన యావదాస్తినీ, భార్యనూ, సంసారాన్నీ – త్యజించటానికి సిద్ధంగా ఉన్నాడు.

భారతీదేవి అతి వినమ్రంగా "ఆచార్యవర్యా! ఇంక ఏ వివాదానికీ అవసరం లేదు. ముల్లోకాలలో మీరే అత్యధికజ్ఞాన సంపన్నులని అందరూ అంగీకరిస్తారు. మీరు తలచుకొంటే, ముప్పై దినాల క్రితమే నన్ను ఓడించగలిగేవారు. కాని, అట్లా చేయటమనుచితమని మీరు భావించారు. మీరు వైరాగ్యంలో మదనాంతకుడైన పరమశివుని పోలినవారు, కాని, విషయాసక్తతలో మదనుని మించినవారు! నేను మిమ్మల్ని మార్కొనటమేమిటి? బ్రహ్మజ్ఞానకోవిదునికి ఇతర విద్యలేపాటి? అసలు ఈ విషయం ప్రస్తావించటంలో నా ఉద్దేశమొక్కటే – అజేయుడైన మండనుని వాదనలో నెగ్గిన మహనీయుడు సకల విద్యాపారంగతుడని లోకానికి చాటిచెప్పడమే. అటువంటి విశిష్టవ్యక్తి చేతిలో ఓటమి అవమానం కానేరదు. నా భర్త సన్న్యాసాన్ని స్వీకరించి తమ అనుచరుడవుతాడు. అంతటి విద్వన్మణి నా భర్త కావటం, నాకు గర్వ కారణం. వ్యవహారం ఈ రూపం దాల్చటం నాకేమీ ఆశ్చర్యాన్ని కలిగించనే లేదు. నాకున్న కొద్దిపాటి జ్యోతిష జ్ఞానం వల్ల నాకు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri
ముందే తెలుసు ఏదో ఒకనాడు, ఒక విరాగికి భర్తను కోల్పోతానని! నేను నా పుట్టింటికి వెళ్ళి శేషజీవితాన్ని అధ్యయనంలో, ధ్యానంలో గడుపుతాను. వాగ్వివాదాన్ని అర్థిస్తూ వచ్చి, తమరు వారినే భిక్షగా పొందటం, ఆశ్చర్యం!" అన్నది.

మండనుడు తన ఆస్తినంతా పేదలకు దానం చేసి, భార్యనుండి సెలవు తీసుకొన్నాడు. ఆ సాధ్వి త్యాగనిరతినీ, విజ్ఞతనూ ఆచార్యులవారు కొనియాడారు. మండనుని తన శిష్యకోటిలో చేర్చుకొని , కుమారిలభట్టు కోర్కెను తీర్చారు. అతనిని నది నడుమకు తీసుకువెళ్లి "తత్త్వమసి" అన్న మహా తోక్తిని అతని చెవిలో చెప్పారు. కొత్తశిష్యునికి, సురేశ్వరుడన్న పేరు పెట్టారు!

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

15

మండనుని ఆఖరి సందేహం

ఆచార్యుల వారి వాదనలో, సిద్ధాంతంలో తిరుగులేని సత్యమున్నదని గ్రహించినా, మండనుని ఒక సందేహం పీడిస్తూనే ఉంది. ఈ సందేహాన్ని కూడా నివృతి చేసుకోవాలనుకొన్నాడు. కర్మకాండప్రాశస్త్యాన్ని చాటిన జైమిని, జ్ఞానం కన్నా కర్మే ఉత్కృష్టమైనదని ఎందుచేత అన్నాడు? ఆచార్యులవారో, ఆత్మజ్ఞానమే పరమోత్కృష్టమైన దన్నారాయె- మరి, ఈ సందేహాన్ని తీరిస్తే బాగుండును.

8629

ఆచార్యుల వారు ఎంతో సహనంతో, సానుభూతిలో ఆ సమస్యగురించి ఇట్లా వివరించారు. 'మండనా, నీవు లేవదీసిన సందేహం సహేతుకమైనదే. కర్మకాండను ప్రశంసించే జైమినీ, అద్వైతాన్ని అవలంభించే వ్యాసమహర్షీ - తమతమ వాదాలకి వేదాలే ఆధారమన్నారు. అంతేకాదు, జైమిని వ్యాసుని శిష్యుడు కూడా. కర్మకాండ ద్వైత సిద్ధాంతంపై ఆధారపడి ఉండటం, పైకి ఇది అద్వైత సిద్ధాంతానికి విరుద్ధంగాకనబడటం మనకి జైమిని వంటి తపస్స్యుల ప్రవచనాలు సరిగ్గా అవగాహన కాకపోవటం వల్లనే. ఎప్పుడూ యోగులూ, ఋషులూ తమ బోధనలను సమకాలీన పరిస్థితులకు అనువుగా మలచుతూంటారు. వారి బోధనలు - ఆయా స్థితిగతులకు, సమాజిక రాజకీయ పరిస్థితుల ప్రభావాలకూ లోనైన జనావళికి సులభంగా అర్థమయ్యేట్టుంటాయి. అసలు పరమ సత్యమొక్కటే, అది ముక్కలు కాలేదు, కాని ఆ పరమసత్యంలోని కొన్ని అంశాలను మాత్రమే సామాన్యులు గ్రహింపగలిగారు. అదే జరిగింది, జైమిని విషయంలో కూడా. ఆయన చెప్పినదానికీ అద్వైత సిద్ధాంతానికీ పెద్దతేడా ఏమీ లేదు. సంసారంలో చిక్కుకు పోయిన సామాన్యునికి ఆత్మజ్ఞానాన్ని సంపాదించాలన్న కోరిక హఠాత్తుగా రాదని జైమిని ఎఱుగును. తన దినచర్యకి అనువైనది, తనకి ఆలంబనమైనదీ ఒకటి అవసరమైనది అందువల్ల అతనిని ఆత్మ సాక్షాత్కారానికి అభిముఖంగా పోయేట్టు శిక్షణ ఇవ్వవలసిన అవసరమేర్పడింది. తనకి మారుగా ఒక దేవుడున్నాడనీ, ఆ దేవుని మెప్పు సంపాదించటానికి క్రతువులు చేసి తనకి కావలసిన సంతతినీ, సంపదనూ, సంతోషాన్నీ పొందవచ్చనీ అతడు ఊహించటం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తేలిక. ఇదీ కొంత నిజమే. వేదాలు, యజ్ఞయాగాదులు ఫలవంతములని చెప్పుతాయి. కాని అవే పోనుపోను, దేవతలూ వారు నివసించే స్వర్గమూ తాత్కాలికాలే అని కూడా చెప్తాయి. అనలు ఈ క్రతువులు ముఖ్య ప్రయోజనమేమంటే - బ్రహ్మజ్ఞానాన్ని సంపాదించటానికి వీలుగా మనిషిని తయారుచేయటం. ఒకసారి ఆ జ్ఞానం లభించిన తరువాత, ప్రతిఫలాపేక్షతో చేసే కర్మని వెంటనే ఆపివేస్తాడు మనిషి."

మండనుడు అడ్డు తగిలి అడిగాడు. "వేదాలు కూడా జననమరణాలు లేని నిత్యమైన పరబ్రహ్మమొకటి ఉన్నదని అంటే, కర్మాచరణం వల్ల ఫలితం వస్తుందంటూ జైమిని ఎందుచేత ప్రతిపాదించాడు".

"దానిలో తప్పేమీ లేదు. మనం గమనించినా గమనింపకపోయినా ఏ పనికైనా ప్రతిఫలం ఉండి తీరుతుంది. ప్రతి నిమిత్తానికీ ఫలితమున్నట్లే ఇది కూడా. అందువల్లనే, విశ్వాన్ని సృష్టించి, లయింపచేయటానికి భగవంతుని అవసరం లేదన్నాడు జైమిని. అత్యుత్తమైన భావనలో, విశ్వం కార్య నిమగ్నమవటం వల్ల స్వయంగానే జనిస్తుంది, నశిస్తుంది. కర్మకిఅతీతుడైన వానికి ప్రపంచమంటూ ఏదీ లేదు.ప్రపంచమంతా పరబ్రహ్మకు చ్ఛాయ మాత్రమేననీ, తానే పరబ్రహ్మమనీ అతనికి ఎఱుక కలగటమే దీనికి కారణం."

ఈ వివరణ విన్న తరువాత మండనుని మనస్సు తేలికపడింది. తానిన్నాళ్లూ నమ్మిన సిద్ధాంతాన్నిప్రతిపాదించిన మహనీయుని తిరస్కరించవలసిన అగత్యం తప్పింది. పారపాటున తాను లొంగిపోవటం లేదని రూఢి చేసుకోవటానికి జైమినిని ధ్యానించాడు. అవసరమైన మద్దతు అతనికి దివ్యదృష్టివల్ల లభించింది. "మండనా, నాయనా, ఈ ఆచార్యుడు చెప్పినది నిజమే అతను చెప్పినది పరిపూర్ణ సత్యమే. నా గురువు, వేదవ్యాసునికి భిన్నంగా నేను మాత్రం వేదాలని ఎట్లా అర్థం చేసుకోగలను? పరమసత్యం పరబ్రహ్మమొక్కటే - కర్మ ఆ లక్ష్యాన్ని సాధించటానికి ఒక సాధన మాత్రమే. కాబట్టి నీ సందేహాలని ప్రక్కకు పెట్టి జీవితం గురించి పరిపూర్ణమైన అవగాహనకై ఈ ఆచార్యుని అనుసరించు.!"

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మేము అక్కడినుండి బయలుదేరేలోగా ఆచార్యులవారు, గృహస్థు జీవితం కంటె బాధ్యత అంటూ లేని సన్న్యాసి జీవితమే మెరుగంటూ కొన్ని శ్లోకాలు రచించారు. "కేవలం కౌపీనాన్నీ, చేతిలో బిచ్చపు పాత్రనీ, మనస్సులో వేదమంత్రాల ప్రతిధ్వనినీ కలిగిన వాడు ధన్యుడు. ఏ చెట్టు నీడనో కూర్చుండి, కొద్దిపాటి ఆహారంతో దేహాన్ని కాపాడుకొంటున్న వాడు మహారాజునన్న భావనలో ఉంటాడు. వాంఛలనన్నిటినీ పూర్తిగా నిగ్రహించటం వల్ల అంతరంగంలోని ఆనందాన్ని అనుభవిస్తూంటాడు".

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

16

కాపాలికుడు ఆచార్యుని శిరస్సునుకోరటం

మండనుడు ఓడి, వేదాంతంవైపు మళ్లిన తరువాత ఆచార్యుల వారు దక్షిణ దిశకు పయనిద్దామన్నారు. వారితో అడవులలో, ఎడారులలో, కొండలలో కోనలలో పయనిస్తూండటం మహదానందకరంగాఉండేది. ఈ ఏశ్వం గురించీ, విశ్వాంతరాళం గురించీ క్షుణ్ణంగా తెలుసుకోవటానికి గురువుతో దేశాటనం చేస్తూండటంకంటె ఉత్తమమైన మార్గంలేదు - అందులోనూ, మా ఆధ్యాత్మిక, భౌతిక ప్రయోజనాల గురించి ప్రత్యేకశ్రద్ధ చూపే మా ఆచార్యుని వంటి వారితో. వేదాలనుండీ, ఉపనిషత్తులనుండీ ఉపాఖ్యానాలు చెప్తూ, వాటి విశిష్టత ఏమిటో మమ్మల్ని చెప్పమంటూండేవారు. ఎవరుఏ అభిప్రాయం వెలిబుచ్చినా దానిని వెంటనే ఖండించక, ఆ సమస్యనే వేరే కోణం నుండి వీక్షించే పద్ధతి నేర్పేవారు. మాకు మామా శాఖలలో ప్రత్యేకమైన జ్ఞానమున్నా, వారికి అన్ని శాఖలూ సుపరిచితాలవటం వల్ల ఎటువంటిప్రశ్నకైనా సమాధానమీయ గలిగేవారు. సన్న్యాసి అయినా వారికి హాస్యరసమంటేమక్కువ ఉండేది. ఏ ఛలోక్తికైనా మా అందరితో పాటే నవ్వేవారు.

తన దర్శనానికి పుణ్యతీర్థాలనో, ద్వైత సిద్ధాంతాన్ని బోధించే మహనీయులుండే పునీత ప్రదేశాలనో ఎంచుకొనేవారు, ఆచార్యులవారు. వీటి మధ్య, దారిలో తారసిల్లే చిన్నచిన్న యాత్రాస్థలాల్లో ఆగి, చర్చలు కొనసాగిస్తూండేవారు. ఎవరైనా ప్రతిఘటిస్తే, అజేయమైన తార్కిక బుద్ధి కుశలతతో వారిని లొంగదీసుకునేవారు. ఆయనకి అన్యమతస్థులపట్ల వైరిభావం లేకపోయినా, కొందరు వారిపట్ల అంత సుహృద్భావము కనబరచే వారు కారు. అంతేకాక, అటువంటి వారి వాదనలు అసందర్భంగా ఉన్న కొద్దీ ఆచార్యుల వారు వారి పట్ల ఓర్పుతో, క్షమతో వ్యవహరించేవారు. మా యాత్రలో జరిగిన ఒక సంఘటన దీనిని స్పష్టపరుస్తుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చాలా రోజుల ప్రయాణం తరువాత ఒక నదీతీరాన్ని చేరుకొన్నాం. ఆ నదీజలాలు నిర్మలంగా ఉన్నాయి. ఆ నది ఒడ్డున రకరకాల ఫలవృక్షాలున్నాయి. పూవులతో నిండిపోయిన ఆ చెట్టుకొమ్మలమీద నుండి వీచేగాలి సుగంధపూరితమై మా శరీరాలికీ, మనస్సుకీ హాయిగొల్పేది. అక్కడ కొంతసేపు విశ్రమిద్దామనిమించింది మాకు. మేమీ సలహా ఇవ్వకముందే, మేము శ్రీశైలాన్ని చేరుకొన్నామనీ, అక్కడ పరమశివుని ఆలయమొకటి ఉన్నదనీ ఆచార్యుల వారు చెప్పారు. ఆ దేవాలయం పవిత్రమైన ఇంద్రకీలాద్రిపై ఉన్నది. సదాశివునికీ, పాండవయోధుడు అర్జునికీ, అక్కడే ఒక భీకర సంఘర్షణ జరిగింది. అర్జునిని న్యాయబుద్ధినీ, ధీరత్వాన్నీ మెచ్చుకొని శివుడు అతనిని ఆశీర్వదించి, అసమానమైన మంత్రోపదేశం చేశాడు. అదే ఉత్తరోత్తరా అర్జునునికి భారత యుద్ధంలో ఉపకరించింది. మేమా దేవాలయంలో పూజలు చేసుకొని, ఆ ప్రక్కనే కొంతకాలం విశ్రమించాం.

శ్రీశైలం సమీపాన కాళికాదేవిని పూజించే ఆటవికులు కొందరున్నారు. వారిని కాపాలికులంటారు. వారు కపాలాల హారాలని మెడలో వేసికోవటం వల్ల వారికాపేరు వచ్చింది. అమ్మవారికి నరబలి ఇవ్వటం ఫలప్రదం అన్న నమ్మకం వారికుంది. అంతేకాక, ఎంత ఉత్తముడివి బలిఇస్తే అంత గొప్ప ఫలితం లభిస్తుందనీ నమ్మేవారు.

ఈ ఆటవికులకి తత్త్వమంటూ ఏమీ లేక పోవటం వల్ల, వాళ్ల నమ్మకాలు ఎంత మూఢమైనవో నిరూపించటం ఆచార్యుల వారికి తేలికైన పని అయింది. నరబలిగాని ఏ ఇతర జంతుబలియైనా గాని లేని కాళికాపూజావిధానం వారికి చెప్పారు. ఆ ఆటవికుల నాయకుడైన క్రకచుడనే వానికి ఇది నచ్చలేదు. ఆ మూఢనమ్మకం పోతే తనకు జనులపై నున్న ఆధిపత్యం దెబ్బతింటుందని భయపడ్డాడు. అందువల్ల, ఆచార్యుల వారిని ఎట్లాగైనా వదిలించుకొందామను కొన్నాడు. శిష్యుల మధ్య ఆయన ఉండగా ఇది సాధ్యంకాదని, ఒక పన్నాగం పన్నాడు. ఒకనాడు, ఆచార్యుల వారు విశ్రమిస్తున్న వేళలో సన్న్యాసి వేషంలో వారి వద్దకు వచ్చాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"పరివ్రాజక మహాశయా! మీ విద్వత్తుగురించీ, మీ నిర్విజ్ఞత గురించీ, మీ గొప్పదనాన్ని గురించీ విని మిమ్మల్ని ఒక చిత్రమైన కోర్కెని అడగాలని వచ్చాను. మీరు అద్వైతాన్ని బోధిస్తారు. దాననుసరిస్తూ తు.చ. తప్పకుండా జీవిస్తారు. మీ దయాశీలత గురించికూడా చాలా విన్నాను. మీరెంతో పుణ్యాత్ములు. ఒకే వ్యక్తిలో ఇన్ని సుగుణాలుండటం అసంభవం. నా పుణ్యఫలితం వల్ల మిమ్మల్ని ప్రత్యక్షంగా కలిసికోగలిగాను. మీ వంటి అద్వైతులు సంసారంలో పడకపోయినా, పరోపకారార్థమే జీవించి వుంటారు. శరీరం కేవలం రక్తమాంసాలూ, మలమూ కల తోలుతిత్తె అని గ్రహించి దానికి ఎక్కువ ప్రాముఖ్యమివ్వరు. మానవాళికి ఏ విధంగానైనా ఉపకరిస్తుందని పిస్తే శరీరాన్ని త్యజించటానికి వెనుకాడరు. సరే, నా సమస్యేమిటో, నేను మిమ్మల్ని కోరే సహాయమేమిటో విన్నవించుకోనీయండి.

"భైరవుడ్ని సాక్షాత్కరించుకోవాలన్న కోర్కెతో నేను ఎన్నో సంవత్సరాల పాటు అడవులలో తపస్సు చేశాను. చివరికి నాకు ఆ సాక్షాత్కారమయినది. బొందెతోనే స్వర్గానికి వెళ్ళి అక్కడ సుఖాలని అనుభవించాలని నా కోరికను చెప్పగానే అట్లా కావాలంటే నేను ఒక మహారాజునో, గొప్ప సన్న్యాసినో బలి ఇవ్వవలసి ఉంటుందని ఆయన చెప్పాడు. నాకు అటువంటి వ్యక్తి తారసపడలేదు. మిమ్మల్ని చూడగానే నా ఆశ చిగురించింది. మిమ్మల్ని బలి యివ్వటానికి మీరు ఒప్పుకొంటే నా ఆశా ఫలిస్తుంది, ఇంకొకరి సౌఖ్యంకోసం ప్రాణత్యాగం చేసిన మనిషిలా మీ పేరూ ఎల్లకాలమూ నిలచిపోతుంది. మీరెలాగూ, శరీరం నుండి ఆత్మని వేరు చేసేసుకున్నారాయె. అన్ని వాంఛలనూ విడనాడిన వారికి ఈ శరీరం ఒక భారం తప్ప మరేమిటి?"

ఈ కోర్కె అసందర్భంగా తోచలేదు ఆచార్యునికి. ఆ ప్రార్థేయపడిన వానినీ శంకించలేదాయన. తాను ఎంత ఖండించినా ఇటువంటి అనాగరికమైన పూజలు జరుగుతూంటాయని ఆయనకి తెలుసు. ఆయన కాపాలికుని కోర్కె తీర్చటానికి సన్నద్ధమవటమే కాక, ఆ బలిని ఎట్లా చేయాలో కూడా అతనికి చెప్పారు. పగటివేళ తాను శిష్యులమధ్య ఉంటారు కాబట్టి, అర్ధరాత్రివేళ ఒంటరిగా తామే భైరవుని గుడికి వస్తామనీ, అక్కడ బలి ఇవ్వవచ్చనీ చెప్పారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తన ముఖాని ముక్కలు చేసిన ఆచార్యునిపై పగదీర్చుకోవటానికి వీలవుతుంది కదా అని కాపాలికుడు సంతోషించాడు. అర్ధరాత్రివేళ ఆచార్యులు మా విడిది నుండి కాపాలికుని కలసికోవటానికి జారిపోయారు. కాపాలికుడు కత్తిని సిద్ధం చేసుకొని బలికి ముందు జరుపవలసిన తంతుని చేస్తూ వేచియున్నాడు.

ఎప్పుడూ నా ధ్యాస ఆచార్యుని మీదనే ఉండటం వల్ల నేను ఆయన పరుండేస్థలం వైపు అదే సమయాన చూచాను. నా మనస్సు కీడుని శంకించిందేమో చెప్పలేను. తన వాదనలతో పెద్ద శత్రువర్గాన్ని ఆచార్యుడు కల్పించుకున్నారేమోనని పించిందేమో నా మనస్సుకి , అర్ధరాత్రిపూట ఆయన ఎక్కడికి వెళ్లి ఉంటారో అంతుపట్టలేదు. నాకు ఆందోళనా, ఆగ్రహమూ కలిగాయి. ఆ కోపంలో నేనే నృసింహస్వామిగా మారినట్టు ఊహించుకొన్నాను. ఆచార్యునికి హాని తలపెట్టిన వానిని చీల్చి చెండాడుదాముకొన్నాను. నాకు ఏమిజరిగిందో సరిగ్గా గుర్తులేదు. కాని అంతా పూర్తయిన తర్వాత, నా స్నేహితులు చెప్పిన దాని బట్టే ఇది తెలిసింది. నేను గర్జన చేసుకుంటూ అడవిని చొరబడి ఆ గుడివైపు పరుగెత్తాను. నా వెంట నా స్నేహితులు నేనెక్కడికి పోతున్నానో తెలియక వారూ భయంతో పరుగెత్తారు. ఆ గుడిలో ప్రవేశించాను. అక్కడ, ఇంద్రియాలను మనస్సులోకీ, మనస్సును ఆత్మలోకీ లీనం చేసికొని సమాధిలో ఉన్నట్టు నిశ్చలంగా ఉన్నారు ఆచార్యుల వారు. చేతిలో కత్తినెత్తి ఇక ఆచార్యుల శిరచ్ఛేదం చేయటానికి సిద్ధంగా ఉన్న కాపాలికుని చూచి కోపం పట్టలేక పోయాను. ఒక్క క్షణంలో అతనిని వీపు మీద దెబ్బ వేసి, నేలకూల్చాను. నా చేతి గోళ్లలో, కోరలతో అతనిని చీల్చాను. అతని ఏడ్పులు నన్ను ఇంకా ఉత్తేజితుని చేశాయి. అతని శరీరంలోని భాగాలని వెలికితీసి రక్తపుమడుగులో విసిరేసేదాకా నేను ఆగలేదు.

ఇది జరిగిన తరువాత కొంతసేపు నేను నిశ్చేష్టుడనై ఉండగా, ఆచార్యులవారు తిరిగి తెలివి తెచ్చుకొన్నారు. నాకు కూడ స్పృహ వచ్చేప్పటికి, ఎంతో ప్రేమతో నాకు ఉపచారం చేస్తున్న ఆచార్యులవారు కనబడ్డారు. మా ప్రక్కనే ఆ కాపాలికుని కళేబరం జుగుప్సకొల్పేట్టు పడిఉంది. మా గురుదేవుని నేను కాపాడినందుకు మిత్రులంతా సంతోషించారు. ఆ కాపాలికుని నేనెట్లా చంపగలిగానంటూ ప్రశ్నల

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వర్షం కురిపించారు. నృసింహస్వామి అంశ నాలో ఎట్లా ప్రవేశించిందో వాళ్లకి చెప్పాను.

"నాకు చిన్నతనం నుండీ భగవంతుని నరసింహమూర్తి నాకు ఆకర్షకంగా ఉండేది. ఆ మూర్తి యొక్క రహస్యాన్నికనుగొనటానికి ఆ రూపాన్నే ధ్యానిస్తూండే వాడిని. అందుకై నేనొక కొండగుహకి వెళ్ళిపోయాను. నేను తపస్సులో ఉండటం ఒక కోయవాడు చూచి నా కోరిక ఏమిటో తెలుసుకో గోరాడు. భక్తుల పాలిట అతి దయతో ఉండే నరసింహమూర్తి సాక్షాత్కారం కొరకు తపస్సు చేస్తున్నానన్నాను. "ఈ కొండమీదే ఉన్న ఆయనని చూడటానికి ఇంత ఘోరతపస్సు ఎందుకు నీ విక్కడే ఉండు, నేను తీసుకువస్తాను" అని అదృశ్యమైనాడు. మళ్ళీ తిరిగి వచ్చేప్పుడు అతని వెంట చెట్ల తీగెలతో బంధింపబడిన ఒక మూర్తి మెల్లగా నడుస్తోంది. దగ్గరగా చూస్తే అది నృసింహమూర్తి అని తెలిసింది. ఆశ్చర్యంతో సాగిలపడి మ్రొక్కాను. మహామహాఋషులకు కూడ సాక్షాత్కరింపని ప్రభువు ఈ సామాన్యకోయవాని చే బంధింపబడటానికి ఎట్లా అంగీకరించాడని అడిగాను.

"గంభీరమైన స్వరంతో స్వామి పలికాడు "ఈతనికి నాపైనున్న భక్తి ఎంతటి ఋషులకైనా ఉండదు. భక్తితో నన్ను సులభంగా వశం చేసుకోవచ్చు. చిత్తశుద్ధితో చేసే ప్రార్థనలకునేను బదులు పలుకుతాను. నాకు నీవు నచ్చావు. నీకు నా అవసరమేర్పడినప్పుడు నేను నీకు సహాయపడుతాను. అటువంటి వేళలో నీవు నన్ను తలచుకుంటే చాలు- నా అంశనీలో ప్రవేశిస్తుంది. నీవు చేయ దలచుకున్న పని నెరవేరుతుంది", ఈ పలుకులంటూ, నన్నూ ఆ కోయవాడినీ దీవించి ఆ మూర్తి అంతర్ధానమయింది."

ఈ వృత్తాంతం విన్న తరువాత ఆచార్యుల వారూ, నా స్నేహితులూ నృసింహస్వామి స్తోత్రం చేయటం ప్రారంభించారు. నేను కూడ వారితో కలిశాను. కృపాళుడైన ప్రభువుకు నివాళులర్పించాను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

17

హస్తామలకుడు బృందంలో చేరటం

మా యాత్రలలో శ్రీబలి అన్న గ్రామం ద్వారా వెళ్లాము – అక్కడ మధ్యాహ్నం భిక్షను కూడ యాచించాము. ఆ గ్రామం చాలా విశిష్టమైనది. రెండువేల బ్రాహ్మణకుటుంబాలున్నాయి. అక్కడ అందరూ, ఎవరి విధులను వారు నిర్వహించుకుంటూ, నిత్యాగ్నిహోత్రాన్ని కాపాడుకొంటూ, ఎంతో సామరస్యంతో ఉన్నారు. పక్షులకిలకిలారవలనీ, పసివాళ్లకేరింతలనీ, దాటి వేదమంత్రఘోష వినవస్తూండేది. ఆ గ్రామప్రజలు సత్యశీలురు, దయాశీలురు, మర్యాదస్థులు. అకాలమరణాలను వారెరుగరు.

ప్రభాకరుడనే సంపన్నబ్రాహ్మణునికి ఏడుసంవత్సరాల వయసుగల కొడుకొకడున్నాడు. ఆ పిల్లవాడు మూగవాడు. మందబుద్ధి. అతని ప్రవర్తన వెఱ్ఱిగా ఉండేది. ఎవరైనా తినిపిస్తే ఆహారం తినేవాడు. ఎవరైనా పడుక్కోపెట్టితే నిద్రపోయేవాడు. స్వయంగా ఏమీ చేసుకొనేవాడుకాడు. ఎవ్వరితోనూ ఆడుకొనేవాడు కాడు. చదువు జోలికి పోయేవాడు కాడు. తోటిపిల్లలు తనని ఆటలు పట్టించినా, హింసించినా పట్టించుకునేవాడు కాదు. పరిసర గ్రామాలలో చనిపోయిన ఒక పసివానిని ఆచార్యుల వారు కేవలం తన చూపుతోనే బ్రతికించారని, ప్రభాకరుడు విన్నాడు. మహాయోగులకూ, తాపసులకూ గల దివ్యశక్తులకు పంచభూతాలే వశమవుతాయని ఆయనకి తెలుసు. తన అదృష్టమెట్లా ఉంటుందోనని ప్రయత్నం చేద్దామనుకున్నాడు. మేము భోజనానంతరం విశ్రమిస్తున్న చెట్టునీడకు పిల్లవానిని తీసుకొని వచ్చాడు. ఆచార్యుల వారికి పాదాభివందనం చేసి తన సమస్యను నివేదించుకున్నాడు. పిల్లవానిని సాష్టాంగప్రణామం చేయమన్నాడు. ఆ పిల్లవాడు సాగిలపడ్డాడే గాని, తిరిగి లేవటానికి ఇష్టపడలేదు.

తండ్రి తన ఆవేదను ఇలా వెళ్లబుచ్చుకున్నాడు. "ఈపిల్లవానికి ఏడవ సంవత్సరం వచ్చింది – అక్షరం ముక్క రాలేదు ఇప్పటిదాకా. చదువంటే ఏ మాత్రమూ ఆసక్తి లేదు – అసలు దేనిలోనూ ఆసక్తి లేదు. వీళ్ల అమ్మా, నేనూ చాలా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆందో ; పడుతున్నాము. ఈ పిల్లవాని విపరీత ప్రవర్తనకు కారణమేమిటో మీరు చెప్పగలుగుతారు, చెప్పండి. మీకు ఋణపడి ఉంటాం. ఆచార్యవర్యా"

ఆచార్యులవారు ఆ విన్నపం విని, ఆ బాలునికి గల ఇంగితమేమిటో తెలుసుకుందామని చిన్నచిన్న ప్రశ్నలు వేశారు - "నీవెవరవు? ఎక్కడికి వెళ్తున్నావు? నీ ముఖంలో సంతషమూ, సంతృప్తి కనబడుతున్నాయి. కాని జడపదార్థంలాగ ప్రవర్తిస్తావెందుకు? చెప్ప నాయనా."

అందరూ ఆశ్చర్య చకితులుకాగా, తండ్రి ప్రభాకరుడు విస్మయమొందేరీతిగా పదిశ్లోకాలలో ఆచార్యునికి ఆ బాలుడు ప్రత్యుత్తరమిచ్చాడు. "జగద్గురూ! నేను జడపదార్థాన్ని కాను - నా సహచర్యం వల్ల అన్ని పదార్థాలు సచేతనమవుతాయి. ఆరులోకాలూ, ఆరు అవస్థలూ, కులమూ, జాతీ, శరీరమూ, మనస్సూ, ఆలోచనా, అంతర్ దృష్టీ - వీటన్నిటికీ అతీతమైన, అవిభాజ్యమైన ఆత్మను నేను. అన్నిటినీ కాంతిమయం చేసే పరమాత్మను నేను. మనస్సుని అధిగమించి, వాంఛను అణిచివేసిన వారు మాత్రం గుర్తించగలిగే చేతనత్వాన్ని నేను. ముల్లోకాలలో జరిగే పనులకు ద్రష్టనునేను - కాని వాటితో నాకు నిమిత్తం లేదు. ఉనికి యొక్క ఉద్దేశమే నేను. ఆనందమే నేను. "

ఈ పిల్లవాడు సామాన్యుడు కాడనీ, అతని ప్రవర్తనలోని వైపరీత్యం పైపైది మాత్రమేననీ, ఆచార్యులవారు వెంటనే గ్రహించారు. ప్రభాకరుని చూచి, "ఈ జన్మలో ఎవ్వరూ నేర్పకపోయినా, పూర్వజన్మ సుకృతం వల్ల మీ అబ్బాయికి దివ్యజ్ఞానం సంక్రమించింది. ఈ ప్రపంచంలో జరిగే కలాపాలతో తనకు నిమిత్తం లేదనీ, తానెప్పుడూ చిదానంతస్థితిలో ఉండాలనీ- మూగవానిలాగ ప్రవర్తిస్తున్నాడంతే. ఈ లోకంతో తనకి పనిలేదని అతని ఉద్దేశం. ఈ పరిస్థితులలో అతను మీకు గాని, మీ కుటుంబానికి గాని ఎందుకూ పనికిరాడు - నా దగ్గర విడిచి పెట్టగలరా?" అని అడిగారు.

తనకుమారుడు గొప్ప జ్ఞాని అని తెలుసుకొని ప్రభాకరుడు సంతోషించాడు. కాని, ఆ సన్యాసికి అప్పగించటానికి వెనుకాడాడు. అతని సంకోచాన్ని గమనించి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆచార్యులవారు "ప్రభాకరా, ఈ పిల్లవాని జీవితంలోజరిగిన ఒక సంఘటనని చెప్పుతాను మీ సంకోచం అంతటితో తీరుతుందేమో. ఈ పిల్లవానికి మూడోఏట మీ దంపతులు ఇద్దరూ స్నానం చేయటానికి వెళ్తూ అతనిని కూడ ఒక చెరువు దగ్గరకు తీసుకువెళ్లారు. పిల్లవానిని గట్టుమీదు ఉంచి, మీరిద్దరూ నీటిలోకి వెళ్లారు. మీరు మీ పనిలో నిమగ్నమై ఉండగా , పిల్లవాడు మెల్లగా వెళ్లి నీటిలో పడిపోయాడు. మీరు తిరిగివచ్చి, జీవంలేని ఆ శరీరాన్ని చూచి బాగా విలపించారు. ఆ పక్కనే తపస్సు చేసుకొంటున్న ఒక యోగి దీనిని చూచి, దయాళుడువటం వల్ల, తన దేహాన్ని విడిచి ఈ బాలునిలో ప్రవేశించాడు. ఆ కారణం వల్లనే, ఈ పిల్లవానిలో మార్పును అప్పట్నుంచే మీరు గమనించి ఉంటారు. మీ పిల్లవాని శరీరంలో ఉండేది ఆ యోగే" అని చెప్పారు.

తన కుమారుడిని కొన్ని సంవత్సరాల క్రితమే పోగొట్టుకున్నామని గ్రహించి, ఆచార్యుని వద్ద ఆ బాలుని విడవటానికి ప్రభాకరుడు ఒప్పుకున్నాడు.

"నీవెవ్వరవు' అన్న ప్రశ్నకు ఆ బాలుడు ఇచ్చిన సమాధానం , మహోన్నతమైన వేదాంతసూత్రాలను అతితేలికగా అర్థమయ్యేరీతిలో ఉండటం వల్లా, చేతిలోని నిమ్మకాయవలె అందుబాటులో ఉండటం వల్లా , అతని పేరు హస్తామలకుడయింది. అతనిని మా బృందంలోకి ఉత్సాహంతో ఆహ్వానించాం. కాని అతను మాత్రం పరిసరాలని పట్టించుకోనేలేదు. అతని శూన్య దృక్కులలోనే తెలిసింది మాకు : పారమార్థిక చింతనలోను, అనుభవంలోనూ అతడు మాకంటె ఎంతపురోగమించాడని.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

18

నాల్గవ శిష్యుడు, తోటకుడు

హస్తామలకుడు మా బృందంలో చేరిన తరువాత మేము దక్షిణానగల శృంగేరి వైపు పయనం కొనసాగించాం. ఆచార్యులవారు ఇంటినుండి మొదటిసారి ప్రయాణం చేసినప్పుడు శృంగేరీ ప్రశాంతవాతావరణం ఆయనకెంతో నచ్చింది. ప్రక్కనేపారే తుంగానది ఆ ప్రాంతపు సౌందర్యాన్ని అధికం చేసింది.

అక్కడ తన వేదాంత సూత్రాలను చెప్పి, వాస్తవమైన జ్ఞానమూనూ, వివేచననూ ప్రజలకు అందిస్తూ కొంతకాలం గడిపారు. ఆ నగరమధ్యంలో ఒక దేవాలయాన్ని నిర్మించి, దానిని సాంస్కృతిక, విద్యావిషయక కేంద్రంగా రూపొందిస్తే బాగుంటుందని వారికి అనిపించింది. ఆ ప్రాంతపు ప్రభువు సహాయంతోనూ, వ్యాపారస్థుల సహాయంతోనూ ఈ కార్యం నిర్వహించారు. విద్యలవేల్పు సరస్వతిని, శారద నామంతో ఆవహించారక్కడికి. ఆచార్యుల వారు ఉత్తరోత్రానెల్కకొల్పిన మఠానికి ఇది అంకురార్పణ అయింది.

ఆ దేవాలయ ప్రతిష్ఠాపనకు సంబంధించిన వేడుకలు జరుగుతూండగా, ఒక బ్రాహ్మణుడు ఆచార్యుని సమీపించి, శిరస్సువంచి, చేతులు జోడించి నిలబడ్డాడు. అతనికేమి కావాలో ఆచార్యులవారు విచారించగా, అతను సంస్కృతంలో "ఆర్యా నా పేరు గిరి. కొందరు నన్ను ఉదంకుడని కూడ అంటారు. నా తండ్రి శీలుడు. నాకే మమకారాలూ లేవు. ఈ ఊరివాడినే. నాకు చదువు రాదు. అందువల్ల శాస్త్రాలను చదువుకోలేను. నాకెవ్వరూ ఆధ్యాత్మిక విద్యలో ప్రవేశం కలిగించలేదు. అందువల్ల నాకా విషయాలేమీ తెలియవు. నాకు డబ్బు లేదు. అందువల్ల నేనే వ్యాపారమూ చేయలేను. కాని ఏ మహనీయునికైనా సేవ చేసుకొంటూ, జన్మని ధన్యం చేసుకోవాలన్న కోరిక ఉంది నాకు. మీ కంటె మహనీయుని నేనెక్కడా చూడలేదు, మీ దర్శనమవగానే నాకెంతో మనశ్శాంతి కలిగింది. మీకు మంచి పండితులైన శిష్యులున్నట్టు కనబడుతోంది. కాని మామూలు పనులు చేయటానికి వారెవ్వరూ పనికిరారు. నాకు ఆ అవకాశమిప్పించాలి. నేను మీ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బట్టలను ఉతుకుతాను, మీ అంట్లను తోముతాను, ఇల్లు చిమ్ముతాను– ఇంటిని మీకూ మీ శిష్యులకూ కావలసినంత పరిశుభ్రంగా ఉంచుతాను. నన్ను కాదనకండి" అన్నాడు.

గిరిచేసిన ఈ విన్నపానికి ఆచార్యులవారు చలించిపోయారు. నిజంగా తనకి సేవకుని అవసరం లేదు. అయినా, అతనిని తన పనివానిగా నియమించుకొన్నారు. ప్రతిరోజూ అతను ఉదయమే స్వామికన్నా ముందే నిద్రలేచి వారి బట్టలను ఉతికి, నేలను చిమ్మి, వారి అనుష్ఠానానికి కావలసిన ఏర్పాట్లన్నీ చేసేవాడు. ఆయనకి ఎప్పుడు, ఏది అవసరముంటుందో కనిపెట్టి ముందే ఏర్పాటు చేసేవాడు. ఆయనను నీడవలె వెన్నంటే వాడు. ఆయన పాఠాలు ప్రారంభించేప్పటికి , అల్లంతదూరాన చేతులు కట్టుకుని నిలబడేవాడు. స్వామి ఆజ్ఞలకై అప్రమత్తంగా ఉంటూనే, వారి బోధనలను అర్థంచేసుకొనే జ్ఞానం తనికి లేదే అని చింతించేవాడు. కాని, అంతటి ఆచార్యవర్యునికి సేవచేసే భాగ్యం తనకి లభించిందని ఎంతో పొంగిపోయేవాడు.

ఆచార్యునికీ, గిరికీ ఈ సంబందం కొన్నాళ్ళు గడిచింది. ఒకనాడు, శిష్యులంతా చేరి పాఠం ఆరంభించకముందు జరిపే ప్రార్థనలుజరుపుతున్నారు. ఆచార్యులవారు పాఠం ప్రారంభించక అటూ , ఇటూ చూస్తున్నారు. ఆయన ఎవరికోసమైనా ఎదురు చూస్తున్నారేమో నని నేనే ఆయనను అడిగాను. "అవును గిరి ఇంకా రాలేదు. ఎక్కడైనా ఆలస్యమయిందేమో" నన్నారు. నేనూ, నా సహచరులూ ఆశ్చర్యపోయాము. అక్షరజ్ఞానంలేని గిరిని మా సహాధ్యాయునిగా మేమెన్నడూ అనుకోలేదు. పైగా అతని కోసం పాఠం ప్రారంభించక గురువుగారు ఆగటం విడ్డూరంగా కనబడింది మాకు. "అయ్యా, ఇంటిపనులు చేసే సేవకుడి కోసం మీరు పాఠం ప్రారంభించక పోవటం ఆశ్చర్యంగానే ఉంది. ఇక్కడేం జరుగుతుందో అతనికి బోధపడదాయె, అతనూ మాతోబాటు ఉండటం వల్ల అతనికి ఒరిగేదేమిటి? ఏగోడకో, బండరాయికో బోధన చేసినట్టే కదా?" అన్నాను.

"నిజమే, పద్మపాదా, మన పాఠాలని అర్థం చేసుకోవడానికి సంబంధించినంత వరకూ, గిరికీ బండరాయికీ తేడాలేదు ని అతను ఎంతో శ్రద్ధగా వింటూంటాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri
అందుకోసం, ఆగుదామనుకొన్నాను" అన్న ఆచార్యుల వారి మాటలు నాకర్థం కాలేదు. అయినా, వారిని ఇంకా వివరంగా చెప్పమని అడగటానికి సాహసించలేకపోయాను.

మేమీ మాటలు అనుకొంటున్న వేళ, గిరి నదిఒడ్డున బట్టలు ఉతుకుతున్నాడు. కేవలం ఇతరుల సేవకే బ్రతుకు వెళ్లబుచ్చుతున్న వానిపై ఆచార్యునికి జాలి కలిగింది. ఆయన కాస్సేపు గిరిని తలచుకొంటూ కళ్లు మూసుకున్నారు. అదే సమయానికి, తనని ఏదో ఆనందమావహించు కొంటున్నట్లనిపించింది గిరికి. గురువు గారి నుండి విద్యుత్ప్రవాహం వలెజ్ఞానమూ, శక్తీ అతనికి పాకాయి. చేతిలో తడిబట్టలతో, పరుగెత్తుకొంటూ ఆచార్యుల వద్దకు వచ్చాడు. ఆయన పాదాలకు మ్రొక్కి, కళ్లలోనీళ్లతో , ఆచార్యుని ప్రస్తుతిస్తూ, స్వచ్ఛమైన సంస్కృతంలో ఇట్లా అన్నాడు "ఆచార్యవర్యా! సకలశాస్త్ర పారంగతులు మీరు. ఆత్మజ్ఞాన సంపన్నులు. దయాసముద్రులు.అజ్ఞానపర్వతం వంటి వీనిని అందులో ముంచి వేయండి. పండితులలో సూర్యుని వలె ప్రకాశిస్తూంటారు మీరు. పాండిత్యంలో మీసాటి వెరు? మీకు అంకితమైన నా వంటి వారికి అతిసులభులు. మీ పాదధూళిని సైతం శిరస్సున ఉంచుకోవటానికి అర్హతలేని నేను మీ పాదాక్రాంతుడనవుతున్నాను. అనుగ్రహించండి".

ఏడుశ్లోకాలను తోటకవృత్తంలో ఆలపించాడు. ఆ స్తోత్రపు అందాన్ని చూచి ముగ్ధుడనయ్యాను. నావైపు తిరిగారు ఆచార్యులవారు "ఆ బండరాయి గురించి ఇప్పుడేమంటావ" న్నట్టుంది వారి చూపు. అందరి ఎదుటా, నా ప్రవర్తనకి నాకే సిగ్గు వేసింది. మిగిలిన వాళ్లంతా ఏం జరుగుతోందో అర్థం చేసుకుంటూండగానే ఆచార్యులవారిలా అన్నారు. "పారమార్థిక కృషిలో జ్ఞాన సముపార్జనతో బాటు, విశ్వాసగుణాన్ని కూడా పెంచుకోవాలి. విశ్వాసం వల్ల ధారణశక్తి పెరుగుతుంది. అప్పుడది నిర్మలమవుతుంది. ఎటువంటి బోధనైనా స్వీకరించటానికి సిద్ధమవుతుంది.'

గురువుగారి కటాక్షం వల్లనే గిరి అజ్ఞానం పటాపంచలయిందని గ్రహించాం. అంతటి అనుగ్రహానికి పాత్రుడవటానికి గిరికి గల విశ్వాసమూ, సేవాతత్పరతే కారణాలు. ఆచార్యులవారు అతనిని ఆశీర్వదించి, మనోహరమైన అతని స్తోత్రానికి మెప్పుదలగా, అతనికి తోటకుడన్న పేరు పెట్టారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

19

"బ్రహ్మం" గురించి బోధన

శాంతిమంత్ర పఠనంతో పాఠం ప్రారంబించాం ఆనాడు

"పూర్ణమదః పూర్ణమిదం! పూర్ణాత్ పూర్ణముదచ్యతే ।
పూర్ణస్య పూర్ణమాదాయ ! పూర్ణమేవావశిష్యతే ।"

"అదిపూర్ణము. ఇది పూర్ణము. పూర్ణనుండి పూర్ణముదయిస్తుంది. పూర్ణం నుండి పూర్ణం తీసివేసినా పూర్ణమే మిగులుతుంది."

కొద్ది క్షణాలపాటునిశ్శబ్దం. తన సహజ గంభీర స్వరంలో ఆచార్యులవారు ఉపక్రమించారు. "ఆత్మజ్ఞానమే నిజమైన జ్ఞానమని నేను ముందే చెప్పాను. ఇప్పుడు యాజ్ఞవల్క్యుడు తన భార్యతో అన్న మాటలను గుర్తుచేసుకుందాం. 'మైత్రేయీ! నేను గృహస్థాశ్రమాన్ని వదలి తపస్సు చేసుకోవటానికి అడవులకు వెళ్ళదలచుకొన్నాను. నేను వెళ్ళేముందు నా యావదాస్తినీ నీకూ, నా రెండవభార్య కాత్యాయనికీ పంచిపెట్టుదామనుకుంటున్నాను" అందుకు మైత్రేయి అంది, "ఆర్యా! నాకు అమరత్వమీయని దానితో నాకేం పని. అమరత్వం గురించి మీకేమి తెలుసో చెప్పండి" ఋషి ఇట్లా బదులు పలికాడు. "నీ వెప్పుడూ నాకు ప్రీతిపాత్రురాలవే, ఈప్రశ్న నడిగి ఇంకా దగ్గరయ్యావు. శ్రద్దగా విను. భర్తకి భార్య ప్రీతిపాత్రురాలవటం కేవలం భార్య అవటం వల్లనే కాదు. ఆమె పరమాత్మ స్వరూపిణి అవటం వల్లనే. అట్లాగే భార్యకూ భర్త, తండ్రికి కొడుకూ, కొడుకుకు తండ్రీను. అందుచేత , పరమాత్మను చూడాలి, వినాలి, ధ్యానించాలి. బ్రహ్మానందమంటే ఏమిటో చెప్పనీ. మానవుడికి ఎంతో సంతోషాన్ని కలిగించేది ఆరోగ్యంగా, ధనవంతునిగా, అధికారయుతంగాఉండటం. పితృదేవతల ఆనందం దీనికి వందరెట్లు ఎక్కువ. దేవతల ఆనందం పితృదేవతల ఆనందానికి వందరెట్లు ఉంటుంది. వేదాధ్యయనం చేసి, వాంఛారహితుడైన వాని ఆనందం దేవతల ఆనందానికి వందరెట్లు. రాగద్వేషాలు లేని వేదపండితుని ఆనందానికి వెయ్యిరెట్లు ఉంటుంది బ్రహ్మానందం. లోకోత్తముడు, ఆఅనంతమైన ఆనందంలో సహస్రాంశం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కూడా అనుభవించలేడు, మైత్రేయి" మైత్రేయి సంతోషించి, బ్రహ్మవిద్యను యాజ్ఞవల్క్యుని నుండి పొందింది. రెండవభార్య యావదాస్తి తీసికొంది."

ఆచార్యులవారు ఇంకా కొనసాగించారు "బ్రహ్మము తేజోమయము, అగ్నిగోళం. విశ్వమంతా అగ్నిమయం. వరుణుడు అగ్నిరూపం. సంవత్సరం ఇంధనం. మేఘాలు పొగ. మెఱుపు తీగె అగ్నిజ్వాల. ఉఱుములు నిప్పుకణాలు. ఈ అగ్నికే దేవతలు సోమరసాన్ని అర్పిస్తారు. ఆ యజ్ఞం నుండే వర్షం వస్తుంది.

"ఈ ప్రపంచం అగ్ని, భూమి ఇంధనం, రాత్రి దాని పొగ. నక్షత్రాలు దాని రవ్వలు. ఈ అగ్నిలో వర్షాన్ని కురిపిస్తారు దేవతలు. అందుండి ఆహారమున్న మవుతుంది.

"మానవుడు అగ్ని - తెరుచుకొన్న ముఖద్వారం ఇంధనం. ఉచ్ఛ్వాస నిశ్వాసాలు పొగ . వాక్కు అగ్నిజ్వాల. కళ్లు నిప్పుకణాలు. ఈ అగ్నికి ఆహారాన్ని అరిపిస్తారు దేవవతలు . రేతస్సు జనిస్తుంది.

"స్త్రీ అగ్ని . ఆమె ఉపస్థ ఇంధనం, రోమసంపద ధూమం, యోని అగ్నిజ్వాల, సమాగమం అంగారాలు, ఆనందం విస్ఫులింగాలు, ఈ అగ్నికి దేవతలురేతస్సు నర్పిస్తారు. ఇందుండి జనిస్తాడు మానవుడు. బ్రతికినన్నాళ్లు బ్రతుకుతాడు. అతడు చనిపోగానే, అగ్నికి అర్పిస్తారు. అందువల్ల అంతా అగ్నే. అంతా బ్రహ్మమే".

ఉపోద్ఘాతాన్ని ఆపి, మేమవ్వరమైనా ఏదైనా ప్రశ్న నడుగుతామోమోనని మా అందరివంకా చూచారు. నేనే అడిగాను. "ఆచార్యవర్యా, ఆత్మగాని, బ్రహ్మం గాని ఉన్నట్లు ఎట్లా తెలుస్తుంది అసలు?"

ఆచార్యుల వారు నవ్వి "పద్మపాదా, ఆ ప్రశ్నని సమాధానాన్ని నీవే చెప్పవచ్చు. ఒక్క నిముషమాలోచించు నీవా ప్రశ్న వేసినప్పుడు, నిజంగా ఆ ప్రశ్నని వేసిందెవరు? "నేను" అని నువ్వన్నప్పుడెల్లా ఆ "నేను" ఎవరు?నీ గురించి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నీవు చెప్పుతున్నప్పుడెల్లా నిజానికి నీవు నీ ఆత్మ గురించే చెప్పుతున్నావు గాని, నీ శరీరం గురించి కాదు. నిత్యవ్యవహారంలో ఈ "ఆత్మ" "నేను" గా కనబడుతుంది. "నేను" అన్నది మొదటి మాట, మాటే శబ్దం కూడా. నిశ్శబ్దానికి రూపాంతరమే శబ్దం. నిశ్శబ్దమే బ్రహ్మం. ఆత్మలేదనటం, తానే లేననటంతో సమానం. ఈ మౌలికమైన విషయానికి ఆక్షేపణ ఎట్లా ఉంటుంది?" అన్నారు.

"ఇంకొంచెం వివరంగా చెప్పండి. "ఆత్మ" నైన నాకూ, నాకుకనబడే ఇతర వస్తువులకూ భేదమేమిటి?"

"ఈ ప్రశ్నని తార్కికంగాగమనిద్దాం. వస్తువుని చూడటం జరుగుతుంది. చూసేది కన్ను. కాని ఈ కన్ను కూడా చూడబడేదే, మనస్సు కంటి ద్వారా చూస్తుంది కాబట్టి. దానిని కూడ చూచేది ఇంకొకటి ఉన్నదనమాట. వీటినన్నిటినీ చూచే చిట్టచివరిది ఆత్మ. మొదట నీవంటూ ఉండాలి. ఆ తరువాతనే నీవు ఆలోచించినా, చూచినా, ఏ పనికైనా చేసినా, ఈ క్రమానికి వ్యతిరేకం లేదు.

"సంస్థితమైన ఈ శక్తి, ఈ చేతనత్వం, ఉదయించదు, వాలిపోదు, వృద్ధిచెందదు, తరగిపోదు. అది స్వయంప్రకాశం – ఇతర శక్తులని దేదీప్యమానం చేస్తుంది ఇతర శక్తులన్నీ అచేతనములే. కాని, ఆత్మ సంపర్కం వల్ల సచేతనాలుగా భాసిస్తాయి. అగ్నికీ, వేడి ఇనుపగోళానికీ గల సంబంధమిటువంటిదే. వేడి ఉన్నంతసేపూ గోళం ఎఱ్ఱగా కనబడుతుంది, వేడిగా ఉంటుంది. లోహం నుండి వేడిమిని విడదీయలేము. అంతే కాకుండా, ఆ వేడిలోహాన్ని మన ఇష్టం వచ్చిన ఆకారంలోకిమార్చుకోవచ్చు – కాని వేడిమికి ఆకారమంటూ లేకపోవటం వల్ల ఏ మార్పూ చెందదు. ఇంకొక ఉదాహరణ, నీటికీ, తరంగాలకీ, నురగకీ ఉన్న సంబంధం. నీరు అడుగున ఉంటుంది. తరంగాలూ, నురగా పైకి కనబడేవి మాత్రమే. బ్రహ్మానందం కంటె ఉత్తమమైన దేదీ లేదు. "

మా అందరిలోనూ మెదిలే ప్రశ్నని సురేశ్వరుడడిగాడు "ఆ పరబ్రహ్మ సాక్షాత్కారం పొందటమెట్లా?"

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"దానికి కొన్ని ప్రాథమిక అర్హతలున్నాయి. మమకారం లేకుండా ఉండాలి. ఏది నిత్యం, ఏదనిత్యం అనే విచక్షణ ఉండాలి. దేహంపైనా, మనస్సుపైనా నిగ్రహముండాలి. అన్నిటికన్నా ముఖ్యం, విముక్తి చెందాలన్న తపన ఉండాలి.

"సత్యాన్వేషకుడు ఈ ప్రపంచం కేవలం కాకిరెట్ట వంటిదే అని గ్రహించి, దాని పట్ల విముఖుడై ఉండాలి. దుఃఖాన్ని, శోకాన్ని తట్టుకోగల ఓర్పు కలిగి ఉండాలి. ఇవే కాక, ఇంకా కొన్ని లక్షణాలు కలిగి ఉండాలి.

"చింతన లేకుండా జ్ఞానం పొందలేమని తెలిసి ఉండాలి. అందువల్ల నీవెరివో, ఈ విశ్వం ఎట్లా సృష్టింపబడిందో, ఎవరిచే సృష్టింపబడిందో ఇత్యాది ప్రశ్నల గురించి చింతన ఉండాలి. తన దేహానికీ, ఆత్మకీ భేదం లేదనుకోవటం మనిషికి ఉండే భ్రమలలో ముఖ్యమైనది. అంతకంటె మూర్ఖమైన భావం ఇంకొకటి లేదు.

"ఆత్మ అవిభాజ్యం, నిర్మలం, శాశ్వతం, దేహమో అనేకభాగాలు కలది, నశించిపోయేది. పడవలో వెళ్లేవానికి ప్రపంచమంతా ఊగుతున్నట్లు అనిపిస్తుంది. కామెర్లు వచ్చిన వానికి ప్రపంచమంతా పచ్చగాకనిపిస్తుంది. 'ఎండమావి' జలాశయం లాగ తోస్తుంది, మేఘాలు కదులు తున్నప్పుడు, చందమామ కూడ కదులుతున్నట్లనిపిస్తుంది – అలాగే, కేవలం భ్రమవల్లనే ఈ దేహం కూడ ఆత్మేనని పిస్తుంది. కాని, బ్రహ్మజ్ఞానం కలగగానే, ఈ భ్రమ పోతుంది. తాను పాము అని భయపడిన త్రాడు, పరిశీలన మీద తాడు అని తేలినట్టు !

"విజ్ఞులకు దృశ్యమానమైన ప్రపంచం, దాని వెనుక ఉన్న ఆధారమేమిటో తెలుసుకోవటానికే ఉపయోగిస్తుంది. ఆ రహస్యం తెలుసుకున్న తరువాత వారికీ ప్రపంచంతో నిమిత్తం లేదు."

ఈ విషయాలను మననం చేసుకోమంటూ, ఆనాటి పాఠమంతటితో ఆపేశారు!

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

20

శిష్యుల మధ్య పోటీ

తమ శిష్యులపై దృష్టిని కేంద్రీకరించి ఆచార్యులవారు, కొన్నాళ్లు శృంగేరీలో గడిపారు. సురేశ్వరుడూ, హస్తామలకుడూ, తోటకుడూ– మా బృందంలో బాగా కలిసిపోయారు. ఆచార్యుల వారు చేసే ప్రచారంలో బాగా పాలుపంచుకొంటున్నారు. నా సేవలను కూడా ఆచార్యుల వారు బాగానే మెచ్చుకునే వారనుకుంటాను. మా పని ఇంకా సఫలమవటానికీ, పండితులకుపకరించటానికీ ఆచార్యులవారి భాష్యాలపై ఒక టిప్పణి అవసరమనిపించింది. పోతే, ఈ పనిని ఎవరు నిర్వహించాలన్న ప్రశ్న వచ్చింది.

గురువుగారి పట్ల తన భక్తినీ, వారి బోధన పట్ల తన అనురక్తినీ ప్రకటించటానికి ఇది మంచి అవకాశమని భావించి, సురేశ్వరుడు వారిని చేరి "ఆచార్యా! మీరు బోధించిన ఆత్మజ్ఞాన సంపత్తినంతా సంపూర్ణంగా అవగాహన చేసుకొనే శక్తి నాకు లేదని నాకు తెలుసు. కాని, తమ అనుగ్రహముంటే ఈ కార్యాన్ని సులభంగా చేయగలుగుతాను" అన్నాడు. తాను వ్రాసిన భాష్యాన్ని ఇంకా ఎక్కువమంది చదవగలుగుతారని సంతోషించి, గురువుగారు సమ్మతించారు. కాని, ఈ ప్రతిపాదన నాకేమీ సంతోషాన్ని కలిగించలేదు. మిగిలిన శిష్యులకు కూడ సురేశ్వరుడు ఈ పనికి పూనుకోవటం అంతగా రుచించలేదు. నిన్నటి దాకా ఈ సురేశ్వరుడు కర్మకాండ ప్రాశస్త్యాన్ని బాగా నమ్మిన వాడే కదా! వాదనలో ఆచార్యులవారి చేతిలో ఓడిపోయి, ఒప్పందం ప్రకారం సన్న్యాసం స్వీకరించినంత మాత్రాన, అతనిలో పూర్తి పరివర్తన కలిగిందని ఎట్లా అనుకోవటం? అంతేకాక, ఆచార్యుల వారి భాష్యానికి వక్రంగా వ్యాఖ్యానం వ్రాసి, అద్వైత సిద్ధాంతానికే ముప్పు తెస్తేనో?

నా అనుమానాలని ఆచార్యుల వారికి చెప్పాను. వారేమీ అనలేదు. అయినా "హస్తాములకున్ని ఈ పనిచేయమనండి! లేదా మీ దయకి పాత్రుడైన తోటకుడిని అడండి! నాకా సమర్థత ఉన్నదని తమకి తోస్తే ఆ ప్రయత్నమేదోనేనే చేస్తాను. ఈ పనిచేయటానికి ఏ అర్హతా లేని వాడు సురేశ్వరుడు అని మా అందరి ఉద్దేశమూను" అన్నాను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆచార్యుల వారు "నీ అందోళన నాకర్థమయింది. సురేశ్వరుడు బాగా చదువుకొన్నవాడు, ధర్మాచారపరాయణుడు. అందువల్ల అతనే ఈ పనికి తగినవాడనుకొన్నాను. కాని మీరంతా వేరేవిధంగా భావిస్తే అతని సంగతే మరిచిపోదాం. హస్తాములకుడు ఎప్పుడూ ఆత్మ చింతనలోనే ఉంటాడు. ఏ ప్రాపంచిక విషయమూ తనికి పట్టకపోవచ్చు. ఇక తోటకుడంటావా, అతనికి నా పరిచర్యలో, మీ అందరిసేవలో ఆసక్తి ఎక్కువ అవటంవల్ల, విద్యావిషయకమైన ఈ వ్యాసంగంలో ఆసక్తి ఉండకపోవచ్చు. పైగా, ఇది చాలా కాలం పట్టే పనికూడాను. పద్మపాదా! నీవే అన్నివిధాలా సమర్థుడవు. నీకు ఈ పనిచేయాలని ఉంటే, నాకేమాత్రమూ అభ్యంతరం లేదు" అన్నారు.

ఆచార్యులవారు సురేశ్వరుని ఒంటరిగా కలసి కొన్నప్పుడు పరిస్థితిని వివరించి చెప్పి "ఇంతకన్నా, నీవే వేరే ఒక గ్రంథాన్ని వ్రాసి నా దగ్గరకు తీసుకురా. నా భాష్యానికి టిప్పణిని పద్మపాదుణ్ణి వ్రాయనీ" అన్నారు. ఆచార్యుల వారి ఆదేశానుసారం, సురేశ్వరుడు "నైష్కర్మసిద్ధి" అన్న గ్రంథాన్ని వ్రాశాడు. ప్రతిఫలాపేక్ష లేని కర్మ చేయటం వల్ల మోక్షప్రాప్తి ఎట్లా లభిస్తుందోసాధికారంగా వివరించే గ్రంథమిది. ఆ గ్రంథాన్ని మా అందరికీ చూపారు. ఆ శైలీవిన్యాసానికి, వాదప్రతివాదనలకీ మేమంతా ముగ్ధులమయ్యాం. నేను కూడ "విజయడిండిమ" మనే నా గ్రంథాన్ని తయారుచేశాను. అందులోని పాండితీప్రకర్ష అద్వితీయమని ఆచార్యులవారు కొనియాడారు.

ఆ తరువాత నాకు తెలిసింది జరిగిన దానికంతకీ సురేశ్వరుడు తన ఆక్షేపణను ఆచార్యులవారికి విన్నవించుకొన్నాడని అతను "ఆచార్యవర్యా! కీర్తికాంక్షతో తమ భాష్యానికి టిప్పణి వ్రాద్దామని నేనెన్నడూ అనుకోలేదు. తమ ఆదేశాన్ని శిరసావహిద్దామనే సుమా! నేను గృహస్థాశ్రమంలో ఉండగా కర్మకాండ ప్రాశస్త్యాన్ని కొనియాడిన మాటనిజమే. మాయింట్లో శ్రాద్ధం జరుగూతూండగా తమ రాకని అధిక్షేపించిన మాట కూడ నిజమే. కాని, అప్పటి నా ఆశ్రమధర్మాన్నే పాటించాను. సన్యాసికి నేను వ్యతిరేకినయితే, మిమ్మల్ని పద్దెనిమిది రోజులు నా యింట్లో ఎందుకుంచుకుంటాను? వాదనలో ఓడిపోయిన కారణంగా నేను సన్యాసాన్ని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri
స్వీకరించానన్నది సత్యంకాదు – మీ సిద్ధాంతం నిరభ్యంతకరమైనదని, వాస్తవమైనదనీ నమ్మకం కుదరటం వల్లనే. నాది నిష్కపటమైన మనస్సని దీనివల్ల తెలియటం లేదా? ఇంకొక సంగతి కూడ చెప్పాలి. మీరు నా యింటికి వచ్చినప్పుడు – జైమిని, వ్యాసుడూ కూడా నా అతిథులే నని మీరు గమనించి ఉంటారు. నా సహాధ్యాయులు నా గురించి చేసినవ్యాఖ్యలు అనుచితమని నా ఉద్దేశం" అన్నాడు.

సురేశ్వరుడెంతో బాధపడుతున్నాడని గ్రహించి ఆచార్యులవారు అతనికి వీలయినంత ఉపశమనం కలిగించారు. అంతేకాక, నా 'విజయడిండిమము' తయారవు చున్న రోజులలో గ్రహచారం బాగులేనందువల్ల ఆ గ్రంథానికి మంచి భవిష్యత్తు లేదని కూడ చెప్పారు. నాలుగుసూత్రాల వివరణకి సంబంధించిన అయిదు అధ్యాయాలు మినహాయిస్తే మిగిలిన గ్రంథమంతా ధ్వంసమవుతుందనీ, మరొక జన్మలో సురేశ్వరుడు వాచస్పతిగా ఉదయించి, తన భాష్యానికి విపులమైన టిప్పణి వ్రాస్తాడనీ, దానికి చాలా ప్రచారం కలుగుతుందనీ చెప్పారు.

ఈ విషయాలేమీ నాకప్పుడు తెలియలేదు. కాని జరిగిన వృత్తాంతాన్నంతా వెనుకకు తిరిగి చూచుకొనినప్పుడు నా పాత్ర నాకే తప్పుగా తోచింది. నా మిత్రుడు, సురేశ్వరుని పట్ల, నేనన్యాయంగా వ్యవహరించానని స్పష్టమైంది. ఆచార్యుల వారి నిర్ణయాన్నే శంకించే హక్కు నాకేమాత్రమూ లేదు. మనశ్శాంతికై తీర్థయాత్రలకు వెళ్లటం తప్ప వేరే మార్గం నాకు కనబడలేదు. దక్షిణాన మూడుసాగరాల కూడలి అయిన రామేశ్వర తీర్థానికి వెళ్లాలని నిశ్చయించుకొన్నాను. నా ఉద్దేశాన్ని ఆచార్యులవారికి చెప్పాను. వారు దానిపట్ల ఎక్కువ ఉత్సుకత చూపలేదు. "పద్మపాదా! ఈ శ్రమ అంతా ఎందుకు? గురుసాన్నిధ్యమే అన్ని కోర్కెలనీ తీరుస్తుందనీ, అన్ని విధాలా శుభాన్ని చేకూరుస్తుందనీ అంటారు. ప్రయాణం చేయటం కష్టం, ఎన్నో రకాల ప్రయాసలు ఎదుర్కోవాలి. ఇది కాకపోయినా, ఎప్పుడూ నీ ఆహారం గురించీ, నీ అనుష్ఠానం కొనసాగించుకోవటానికీ, ధ్యానం చేసుకోవటానికీ ఏర్పాటు చేసుకోవలసిన ప్రదేశాలగురించి ఏదో ఒక చింత ఉంటూనే ఉంటుంది. అందువల్ల నీ చింతనకీ, ఆత్మశోధనకీ వీలే ఉండదు. ఇవన్నీ కాక, నీవు ఒంటరిగా ఉన్నప్పుడు, ఇతర సహాయమంటూ లేనప్పుడు, జబ్బు పడితేనో? నీ నిశ్చయాన్ని పునరాలోచించుకో" అంటూ నన్ను వారింపబోయారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఎలాగైనా వెళ్లాలని నిశ్చయించుకొన్నాను కాబట్టి, ఆచార్యుల వారికిట్లా బదులు చెప్పాను. "గురువుగారిని ధిక్కరిస్తున్నందుకు మన్నించాలి. మీరు చెప్పినవన్నీ యదార్థాలే, అయినా, నా మనశ్శాంతి కోసం, నేను తీర్థయాత్రలను చేయదలచాను. పైగా, సన్న్యాసి ఏ ఒక్క ప్రదేశంలోనూ ఎక్కువ కాలం గడపకూడదు. అతనికి ఆ ప్రదేశం పట్ల మమకారం పెరిగే ప్రమాదముంది. ఇక రోగమూ, మరణమూ అంటారా అవి మనిషి కర్మమీద ఆధారపడి ఉన్నాయి. ఎక్కడ ఉన్నా వాటి నుండి తప్పించుకోవటం అసాధ్యం కదా. పోతే, నిత్యనుష్ఠానం ఎక్కడ ఎట్లా వీలయితే అట్లా జరపుకోవచ్చని శాస్త్రకారుడు చెప్పాడు. గురువుగారి ఆశీర్వచనమున్న వానికి ఎక్కడ ఉన్నా సమాధిలో ఆనందం లభిస్తూనే ఉంటుంది. తీర్థయాత్రలో ఎందరో పండితులని కలిసికోవటానికీ, వారి ఆశీస్సులను పొందటానికీ, విశాలదృక్పథం అలవరచుకోవటానికీ అవకాశాలున్నాయి. వీటివల్ల మనిషికి వివేచన ఎక్కువవుతుంది. ఆఖరికి, సన్న్యాసికి లక్ష్యం ఇదేకదా"

నా ధృడ నిశ్చయాన్ని చూచి, ఆచార్యుల వారు అంగీకరిస్తూ ఇట్లా అన్నారు "నీ సంకల్పమెంత బలీయమైనదో తెలుసుకొందామనే నేను అట్లా అన్నాను. అంతగావెళ్లాలని నీకుంటే తప్పకుండా వెళ్లు. నీవెక్కడ ఉన్నా, నా ఆశీస్సులు నీకుంటాయి. ప్రయాణం చేసేప్పుడుమంచి జనసమ్మర్థం ఉన్న రహదారుల వెంటే వెళ్లు- వక్కదోవలూ, నందులూ విడనాడు - అక్కడ దొంగలభయముంటుంది. నీ గమ్యస్థానానికి నేరుగా వెళ్లిపో, అక్కడా ఇక్కడా ఆలస్యం చేసికోక. కాని ఎక్కడైన సజ్జనులతో స్నేహమేర్పడితే వారితో కొంత కాలక్షేపం చెయ్యి. కాని, నీ స్నేహితులను ఎంపిక చేసుకొనేప్పుడు జాగ్రత్తగా ఉండు - వారి దుస్తులకూ, పై ఆడంబరాలకూ, తియ్యనిమాటలకూ - మోసపోకు. కొత్తవారిని జాగ్రత్తగా గమనించు, లేకపోతే, నీ వస్తువులు పోయే ప్రమాదముంది. అన్నిటినీ మించి, సద్వర్తనని ఎప్పుడూ విడనాడకు. నీకు మేలు కలుగుగాక!" నా పట్ల వారి శ్రద్ధకు తబ్బిబ్బై వారి పాదాలమీద వాలి, సెలవు తీసుకొన్నాను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

21

పద్మపాదుని రామేశ్వర యాత్ర

ఆచార్యుల వారి ఆశీర్వచనాలతో నా యాత్రని ప్రారంభించాను. మొదటగా, పవిత్రసువర్ణముఖీతీరాన ఉన్న కాళహస్తిని చేరుకొన్నాను. అక్కడనుండి కంచికీ, పుండరీకపురానికీ వెళ్లాను.ఈ రెండూ నదీ తీరాలనున్నప్రసిద్ధమైన శైవ క్షేత్రాలు. ఈ క్షేత్రాలన్నిటా పరమశివుడు సతీసమేతుడై వెలిశాడు. ఆమే ఆదిశక్తి. శివలీలలన్నిటా ఆమె సలహా, సహకారాలుండేవి. ఆ పిదప, కావేరీ తీరాన శ్రీరంగంలో వెలసిన మహావిష్ణువును సేవించాను. ఎంతో అందమైన ప్రదేశమిది – దివ్యమైన శాంతిని, ఆనందాన్ని కలిగిస్తుంది.

అక్కడనుండి రామేశ్వరానికి వెళ్లే మార్గమధ్యంలో ఉన్న నా స్వగ్రామానికి వెళ్లాను. ఆ గ్రామంలో మా మేనమామున్నాడు. నన్ను చూచిఎంతో సంతోషించాడు. మా మిగిలిన బంధువులు కూడా వచ్చారు. కొందరు దుఃఖమాపుకోలేకపోయారు, కొందరు పరిహాసం చేశారు, మరికొందరు పరివ్రాజకునికి ఉచితరీతిని ప్రణమిల్లారు. బ్రహ్మచర్యదీక్షలో ఉండటానికి నేను తీసుకొన్న నిర్ణయాన్ని కొనియాడారు. ఏది శాశ్వతమో, ఏది కాదో విచక్షణ చేసుకొని, విముక్తి నొందటానికి అది ఉత్తమమైన మార్గం. చేతిలో దండమూ, పైన జింకచర్మమూలతో జీవ యాత్రను సాగించే వాడు ధన్యుడు.

వారికిట్లా బదులు చెప్పాను: "సన్న్యాసి అవటం వల్ల కొన్ని సమస్యలుండవు నిజమే. కాని అది చాలా కఠోరమైన దీక్ష. ఏ కొద్దిమందికో గాని, ఆ మార్గాన పోయే స్తోమత ఉండదు. ఎక్కడ ఉన్నా, ఎవరైనా సమాజానికి సేవచేయవచ్చు. గృహస్థునికి విముక్తిమార్గాన్ని బోధించవలసింది, సాన్న్యాసి ధర్మమైతే, పుణ్యపురుషులనూ, యోగులనూ ఆహ్వానించి ఆతిథ్యమిచ్చే విధి గృహస్థుది. యోగికి అన్నదానం చేసినవానికి, ఆ యోగి సంపాదించుకొన్న పుణ్యంలో కొంతభాగం లభిస్తుందంటారు. అంతే కాకుండా, తనకి విధింపబడిన క్రతువులను చేసి గృహస్థు తన కోర్కెలనే కాక, మనశ్శాంతిని కూడ పొందగలడు. ప్రతిఫలాపేక్ష లేకుండా తన విహితకృత్యాన్ని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri
నిర్వహిస్తే ఆత్మజ్ఞానం వల్ల కలిగే ఆనందాన్ని కూడ పొందగలుగుతాడు. ప్రాపంచిక సుఖాలని తృప్తి పరచుకునే గృహస్థు ఆత్మజ్ఞానాన్ని పొందలేడనో, ఆధ్యాత్మిక చింతనకి పనికిరాడనో అనుకోవడం అవివేకం. తానెవరని బాగా తరచి చూడటం ప్రారంభించినవాడు, ఈ వాంఛలు వృథా అనిపించి, ఆత్మపరీక్ష చేసికొంటాడు."

నాయీ మాటలకు మా మామా, ఇతరులూ సంతోషించారు. బంధువులతో ప్రమేయముండటం సన్యాసికి నిషిద్ధమే అయినా నేను వారి యింట్లోనే భోజనం చేశాను. ఆ సమయంలో నేను ఆచార్యుల వారి భాష్యానికి వ్రాసిన టిప్పణిని, మా మామ చూచి తన మేనల్లుడు వ్రాసిన గ్రంథాన్ని చదవాలని ఉబలాట పడ్డాడు. నేనూ వారించలేదు. ఆయన విజయడిండిమను చదువుతూన్నంత సేపూ ఆ గ్రంథాన్ని ఆయన మెచ్చుకొంటూండం గమనించాను. చివరికి ఆయనే అన్నాడు, " సనందనా నిన్ను చూచి నేనెంతో గర్వపడుతున్నాను. చిన్నతనంలో మమ్మల్ని విడిచివెళ్లినప్పుడు నీవింతటి విద్వాంసుడవుతారని ఊహించలేకపోయాను. మీ గురువుగారూ, నీవూ కూడా ఇతర సంప్రదాయాలను ఖండించటానికి చాలా బలీయమైన వాదనలు చేశారు. నాకొక విషయం చెప్పు ఈ వాదనలలో నిజంగా నీకు నమ్మకమున్నదా లేక వాదన చేయాలి కదా అని అట్లా అన్నావా? ఈ వాదనలలో అంతిమ సత్యమున్నదనే నీ ఉద్దేశమా?"

ఆ వాదనలలో నమ్మకంగాని, వాటిని నిరూపించటానికి అవసరం గాని లేదనీ, అవి కొన్నివేల సంవత్సరాల క్రితమే ఋషులకు వెల్లడి అయిన నిత్యసత్యాలని అన్నాను. మిగిలిన సిద్ధాంతాలకీ బలం లేకపోవటానికి ముఖ్యకారణం- అవి అనుభవసిద్ధంకాక, కేవలం బుద్ధికుశలతమీదే ఆధారపడి ఉండటమని కూడ చెప్పాను. నా మాటలని పైకి అంగీకరించినట్టు కనబడ్డా మా మామకి ఏదో దిగులు ఉన్నట్టు పొడగట్టాను.

మధ్యాహ్నమయింతరువాత నా ప్రయాణానికి సమయమైంది. "డిండిమ"తో సహా, నా ఇతర సామాన్లను మా మామ దగ్గర విడచి బరువులేకుండా ప్రయాణం కొన సాగిద్దామనుకొన్నాను. అంతేకాక, గ్రంథం ఆ యింట భద్రంగా ఉంటుందనుకొన్నాను. మా మామ చూపులో కొంత కొంటెతనముందేమో, నేను

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri
గమనించనేలేదు. వెళ్తూ ఆయనతో, "నా సామగ్రినంతా ఇక్కడే విడిచి వెళ్తున్నాను. తిరిగి వచ్చినప్పుడు తీసుకుంటాను. వాటినన్నిటినీ,ముఖ్యంగా నా గ్రంథాన్ని, జాగ్రత్తగా ఉంచండి. నాకీ ప్రపంచంలో ఉన్న సాత్తంతా అదే" అన్నాను. "నీ వస్తువులకే ప్రమాదంలే"దంటూ నాకు ధైర్యమిచ్చారు. రామేశ్వరం వైపు నడువనారంభించాను.

రావణాసురుని సంహరించి లంకలో ధర్మాన్ని పునస్థాపించిన శ్రీరాముని గురించి యోచింపసాగింది నా మనస్సు. దారిలో సీతాన్వేషణలో శ్రీరాముడు మెట్టిన ఎన్నో ఆశ్రమాలూ, చారిత్రాత్మకమైన ప్రదేశాలూ చూస్తూ చివరకు రామేశ్వరం చేరుకొన్నాను. సముద్రాన్నే ఆపోశనం పట్టిన అగస్త్యముని సలహా మేరకు సేతువు నిర్మించాడు శ్రీరాముడు. కావాలంటే మళ్లీ ఆ మహత్కార్యాన్ని చేస్తానని ముని అన్నాడు. కాని, ఆయన అట్లా చేస్తే తన శక్తిని ప్రజలు శంకిస్తారంటూ శ్రీరాముడు వారించాడు. ఇప్పుడా వారధి లేదు. కాని మొదటి భాగాన్నే సేతువంటారు. ఇప్పటికీ అది పవిత్రమైన ప్రదేశమే. రామేశ్వరమంటే ఎన్నో అర్థాలు చెప్పుకోవచ్చు. రామునికి ప్రభువనో, ఎవరికైతే రాముడు ప్రభువనో, లేక అందరికీ ప్రభువైన రాముడనో! నా చుట్టూ ఉన్నవారంతా ఇది చమత్కారంగానే ఉన్నదనుకొన్నారు. ఆచార్యుల వారిని తలచుకొంటూ, ధ్యానం చేసుకొంటూ కొన్నాళ్లక్కడ గడిపాను. ఇక ఆచార్యుల వారిని, నా మిత్రులని కలసికోవాలనిపించింది. తిరుగు ప్రయాణం ప్రారంభించాను. మా మామయింట్లో నేను విడిచిన సామగ్రిని తీసుకోవటానికై మాగ్రామం చేరుకున్నాను. విచారంతో అన్యమనస్కంగా ఉన్న మా మామను చూచి ఆశ్చర్యపోయాను. నాతో ఆయన ఇట్లా అన్నాడు. "సనందా, నీకెలా చెప్పను! మనకో పెద్ద ఆపదవచ్చింది. నువ్వు వెళ్లిన తరువాత ఒకనాడు, మామూలుగానే హోమం చేసుకొని పడుకొన్నాను. అర్ధరాత్రి వేళ ఎంతో వేడిమివల్లా, వెలుగువల్లా మెలుకవ వచ్చింది. చూతును కదా - గుడిసె కాలిపోతోంది. చెక్కపెట్టెలోని నీ గ్రంథాన్ని రక్షిద్దామని ప్రయత్నించాను. కాని అప్పటికే అది దగ్ధమై పోయింది. చూరు విరిగి మీద పడేలోగా, అతికష్టమ్మీద, బయటపడ్డాను. ఈ విషయం నాకెంతో బాధ కలిగించింది. నిన్నెలా ఊరటపరచాలో తెలియటం లేదు. నువ్వువ్రాసిన ఆ ఉద్గ్రంథాన్ని లోకం చూడలేక పోవటానికి నేను విచారిస్తున్నాను."

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ వార్త నాకు అశనిపాతం వలె తగిలింది. యావత్ప్రపంచంలో నాకున్న ఆస్తి అంతా ఆ గ్రంథమే. ఆ గ్రంధానికి మంచిపేరు వస్తుందని ఎంతగానో ఆశించాను. ఇక ఏమీ మిగిలలేదు. మా మామ పట్ల కూడా జాలికలిగింది. ఆయన యిల్లు నాశనమై పోయింది. నా గ్రంథాన్ని రక్షించటానికి ఆయన చేసిన ప్రయత్నం వల్ల ఆయన ప్రాణాలకే ముప్పు వచ్చింది. ఏమి అనాలో తోచలేదు నాకు.

పారమార్థిక చింతనలో శిక్షణ పొంది ఉండటం వల్లకాబోలు, ఆ విషాద మానసిక స్థితినుండి త్వరగా తేరుకొన్నాను. అయినా, ఆ గ్రంథం పోయినా నేను మళ్లీ తిరిగి వ్రాయగలను. మా మామని ఉపశమింప చేయటానికై ఈ మాట చెప్పాను. మా మా సంతోషించాడు. ప్రయాణబడలిక తీర్చుకోవటానికి కొన్నాళ్లక్కడ విశ్రమించమన్నాడు. నేను అంగీకరించాను. మొదటిసారి కంచె ఎక్కువగా , నా సదుపాయాలని గమనించాడు. నా భోజనం విషయంలో ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొన్నాడు - వివిధ భక్ష్యాలను స్వయంగా వడ్డించాడు. అవేమిటో నాకు తెలియలేదు. వాటిలో కొన్నిటికి విచిత్రమైన రుచి ఎందుకుందో కూడా తెలియలేదు. అయినా నేను వాటి సంగతి పట్టించుకోలేదు. నా గ్రంథాన్ని మళ్లీ వ్రాయబూనాను. కాని రోజులు గడుస్తున్న కొద్దీ, మూలంలోని జీవాన్ని మళ్లీ రాబట్టలేకపోయాను. తరచు తల తిరుగుతూండేది. రచనను కొన్నాళ్లు నిలిపివేశాను.

ఒక వారం గడిచిన తర్వాత - తీర్థయాత్రలకు వెళ్తున్న నా మిత్రులు ఆ గ్రామానికి రావటం తటస్థించింది. ఒకళ్లనొకళ్లం చూసుకొని సంతోషించాం. ఆచార్యుల వారియోగక్షేమాల గురించి వాళ్లనడిగాను. వారు తమ యాత్రానుభవాలు చెప్తూ నా వంకచూచి, "పద్మపాదా, అట్లా వెలవెలబోతున్నావు - ఏమైంది నీకు? సుస్తీగా ఉందా?" అని అడిగారు. నాకు జబ్బేమీ లేకపోయినా, ఏదో అస్వస్థతగా ఉంటోందని చెప్పాను. మామ సరిగ్గానే చూసుకొంటున్నాడని చెప్పాను. అయినా ఏం జరిగిందో చెప్పలేనన్నాను. తిరిగి గురువుగారి దర్శనం చేసుకోవాలని అన్నాను.

నేను తిరిగి వెళ్లటం మా మామకి ఇష్టం లేకపోయింది. అయినా, ఆనాడే మా ప్రయాణం ప్రారంభమయింది. దారిలో, గురువుగారి తల్లిగారు పోయారనీ, ఆయన మా కొరకు మహాసూరపురం వద్ద ఎదురుచూస్తున్నారనీ విన్నాము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఎంతోకాలం ఎడబాటు తరువాతనారిని కలిసికొందామని మేమంతా ఆత్రపడ్డాం. ఆయన దర్శనమవగానే, ఆయనకు పాదాభివందనం చేశాము. ఆచార్యుల వారు మా అందరినీ దయతో పలుకరించి, ఒక్కొక్కరినీ వారి వారి అనుభవాల గురించి తరచి తరచి అడిగారు. మా అలసట తీరిన కొంతసేపటికి నా పరిస్థితిని ఆచార్యుల వారికి నా మిత్రులు వివరించి నాకేమి జరిగిందంటూ అడిగారు. కరుణామయుడు ఆచార్యులవారు, నావంక తదేకంగా చూచి ఇట్లా అన్నారు. "పద్మపాదునికి ఏమీ జరగలేదు. అతని మామ ఆహారంతో బాటు ఒక మత్తుమందును కూడ కలిపి ఇచ్చాడు. అందువల్ల బుద్ధిమాంద్యం వచ్చింది. కొన్నాళ్లలో ఇది పోతుంది, అతను మామూలు మనిషి అవుతాడు."

ఈ మాటలతో నాకూ, నా మిత్రులకూ ఉపశమనం కలిగింది. అప్పుడర్థమయింది, నాకు మా మామ నా భోజనం పట్ల అంత శ్రద్ధ ఎందుకు చూపేవాడో, తానే స్వయంగా ఎందుకు వడ్డించేవాడోనని. అయినా నాకు మందు పెట్టవలసిన అవసరం ఆయనకెందుకు కలిగిందో నాకు అర్థంకాలేదు. ఆచార్యుల వారింకా ఇట్లా చెప్పారు. "పద్మపాదుడు తన "విజయడిండిమ"ను చూపగానే వాళ్ల మామ ఎంతో సంతోషించినట్టు నటించాడు. తన మేనల్లుడు గొప్ప విద్వాంసుడని సంతోషించినా , ఆ గ్రంథంలో ఉన్న విషయం అతనికి ఆందోళన కలిగించింది. ఆయన ద్వైత సిద్ధాంతాన్ని నమ్మినవాడు, వేదాంతానికి వ్యతిరేకి. పద్మపాదుని పుస్తకం ప్రచారంలోకి వస్తే తన సిద్ధాంతానికి దెబ్బ అని తెలుసునాయనకి. దీనిని ఆయన సహించలేక పోయాడు. అందువల్ల ప్రమాదం జరిగినట్లు అనిపించటానికి, తన యింటికి తానే నిప్పు పెట్టుకున్నాడు. తాము నమ్మిన సిద్ధాంతాలను సమర్థించుకోవటానికి, మనుష్యులు ఎంతకైనా తెగిస్తారు."

నావంక ఎంతో ఆప్యాయతతో చూస్తూ, నాకు నిండు మనస్సుతో ఊరట కల్పించారు. "పద్మపాదా, నీ గ్రంథం పోయిందని విచారించకు. కర్మ ఫలితాన్ని ఎవ్వరూ తప్పించుకోలేరు. నీ రచనకి ముప్పు వాటిల్లు తుందని నాకు ముందే తెలుసు. నా శంకలను సురేశ్వరునికి చెప్పాను. ఈ కారణం చేతనే నిన్ను ప్రయాణం మానుకోమని కూడా చెప్పాను. నా మాటని నీవు ఆలకించలేదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నాకంటె బలీయమైనది కదా విధి. నీవు మొదటి అయిదు అధ్యాయాలను వినిపించావు. వాటిని నేను తిరిగి చెప్పగలను. దానిని నీవు వ్రాసుకో. నీ గ్రంథంలోని ఈ భాగం "పంచపాదిక" అని ప్రసిద్ధమవుతుంది. ఇది నీకు సంతృప్తినిస్తుంది కదా"

నా రచనలో కొంతభాగమైనా మిగిలి, భావితరాలవారికి అందుతుందన్న సంతోషాన్ని పట్టలేకపోయాను "ఆచార్యవర్యా! నేను మీకెంతో ఋణపడి ఉన్నాను. మీ మేలు ఎన్నటికీ మరువను" అని మాత్రం అనగలిగాను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

22

మాతృవియోగం

నేను శృంగేరిని విడచి రామేశ్వరానికి బయలుదేరిన కొద్దిరోజుల తర్వాత ఆచార్యుల వారికి ఏదో శంకపట్టుకొందని, నాకు తిరిగివచ్చిన తర్వాత తెలిసింది.

ఆ శంకకి కారణమేమయి ఉంటుందోనని ఆచార్యులవారు చింతింపసాగారు. ఆయన ఆలోచనలు, తన ముసలితల్లి వైపు మళ్లాయి. ఆమెకు అంతిమ ఘడియలు దగ్గర పడ్డాయని పించింది కాబోలు తన మాట ప్రకారం కొడుకు తన వద్దకు తప్పక వస్తాడని ఆమె ఎదురుచూస్తోందేమో ననిపించింది. తాను వెళ్లి ఆమెకు ఊరటకలిగించి పరలోకయాత్రని సుకరం చేయాలి. అట్లా అనుకొన్న వెంటనే ఖేచరీయోగ మహిమతో శరీరం తేలిక చేసుకొని అతి శీఘ్రంగా గగనతలాన ప్రయనించి తల్లిని చేరుకొన్నారు.

తల్లీకొడుకుల సమావేశం అశ్రుభరితమయింది. అతిక్లిష్ట సమయంలో కొడుకు రావటం ఆమెకి మహదానందం కలిగించింది. అద్వైత సిద్ధాంతం ప్రకారం, తల్లీ లేదు, కొడుకూ లేడు, కాని తాత్కాలికంగా ఆచార్యులవారు మరచి సామాన్యుని వలె రోదించారు. కాని వెంటనే ఇద్దరూ కోలుకొన్నారు. క్షణికమైన విలహీనతనుండి తెప్పరిల్లిన ఆచార్యులవారు, తల్లిని అడిగారు, ఆమె అంతిమ కోరిక ఏమిటని. ఒక ఉత్తమునికి ఇల్లాలు, మరొక ఉత్తమునికి తల్లీ అయిన ఆ మహాసాధ్వి "నాయనా! నిన్ను చూడాలని తప్పనాకు వేరే కోర్కె లేదింతవరకూ, ఈ చితికిపోయిన గూడులో ఇంకా జీవించాలని నాకేమాత్రమూ లేదు. నీకు వీలయితే ఆ పరమస్వతం యొక్క రూపాన్ని నాకు చూపించి నా ఆధ్యాత్మిక ప్రగతికి దోహదం చెయ్యి" అన్నారు.

నిజమైన జ్ఞానాన్ని తల్లికోరటం విని ఆచార్యుల వారు సంతోషించారు. ఆమె కుడి చెయ్యిని తన చేతుల్లో తీసుకొని, ఆయన తల్లికి అచంచలమైన బ్రహ్మము, చైతన్యం యొక్క అభిన్నత్వము గురించి బోధించారు. మరణమంటే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri
ముసలితనానికి, ఆనారోగ్యానికి గురవయ్యేవరకూ ఆగవలసిపోతుంది అని చెప్పారు. కోర్కెకి ఫలితం కర్మ - కర్మశేషముంటే, ఆత్మమరొక దేహాన్ని వెతుక్కుంటుంది. నిష్కామ స్థితిని చేరుకొంటే జననమూ లేదు. మరణమూ లేదు ఇంక. ఈ కర్మ అన్నది అందరికీ - మానవులకీ, దేవతలకీ కూడా వర్తిస్తుంది. దీనికి కారణం రూపాంతరమంటూ లేని బ్రహ్మానికి అందరూ వివిధ రూపాలవటమే. అందుచేతనే ఈ సత్యాన్ని అనుభవపూర్వకంగా ఎవరికి వారు తెలుసుకోవాలి.

ఆ తల్లికి ఇదంతా అయోమయంగా తోచింది నిరాకారుడైన పరబ్రహ్మగాని, కొడుకు ఉపయోగించిన పదజాలంగాని ఆమెకు అంతుపట్టలేదు. నామ రూపాలున్న కరుణామయుని దర్శనానికి ఇప్పించమని మాత్రం కోరింది. ఆమె, తన భర్తవలె, చిరకాలం శివుని భక్తురాలవటం వల్ల శివుని రూపంలో బ్రహ్మమును స్తుతించారు. "నిత్యుడు, జ్ఞానస్వరూపుడు, బ్రహ్మవిష్ణువులకు అవగతం కానివాడు, వాగ్మనోతీతుడు అయిన శివునికి ప్రణామములు. బాలగణేశునకు, ఎడమ స్తనమునుగ్రోలి ఆవలిస్తనము వెదుకబోవగా అచట సర్పమును తారసిల్లచేసి, తన దేహము పైనే దేవిని నిల్పుకొన్న ఆ శివునకు ప్రణామములు. తన జటాజూటంలో గంగను, శిరస్సుపై చంద్రవంకను నిలుపుకొన్న శివునకు ప్రణామములు. స్మరించినంత మాత్రాన జననమరణముల నుండి విముక్తి కలిగించు శివునకు ప్రణామములు. జ్ఞానానికీ, వేదాలకీ మూలము నీవే. నీ దర్శన భాగ్యమిచ్చి నా తల్లిని కటాక్షించు స్వామీ!"

ఏ దేవుని ఉద్దేశించి గురువుగారు స్తోత్రం చేసినా వారి ముఖం ఉద్వేగంతో ఎఱ్ఱబడేది. తన్మయత్వంతో కన్నులు మూసుకుపోయేవి. ఆయన ఈ స్తోత్రం చేస్తున్నంతసేపూ ముసలితల్లి తన ఆకర్షణాలు దగ్గరబడ్డాయన్న ధ్యాసే లేక, ఆనందంతో తేలిపోయింది. ఆ చీకటిగదిలో బ్రహ్మాండమైన వెలుగువచ్చింది - త్రిశూలాలూ, కపాలాలూ పుచ్చుకొని, ఎన్నో గణాలు తమ ప్రభువైన పరమశివుని రాకకై ఎదురుచూస్తూ నృత్యమాడుతున్నాయి. ఈ దృశ్యాన్ని ఆమె తట్టుకోలేక, ఆమె కుమారుని కోరింది. అంతకంటె ప్రసన్నమైన దర్శనం చేయించమని. అంతలో గురువుగారు శ్రీ మహావిష్ణు స్తోత్రం చేశారు. ఇరువురు దేవేరుల

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri
సమేతుడై, సర్వాభరణ భూషితుడై, నీలమేఘాన్ని ఆవరించుకొన్న విద్యుల్లత వలె, శ్రీ మహావిష్ణువు ప్రత్యక్షమయ్యాడు. ఆమె ఈ దృశ్యానికి ఎంతో ప్రసన్నమయింది. ముఖంలో శాంతి నెలకొన్నది. కొడుకుకి కృతజ్ఞత తెల్పి, దేహాన్ని విడిచింది. ఆమె చెంతనే కూర్చొని ఓంకార నాదం చేస్తూ రెండు కన్నీటి చుక్కలు రాల్చారు ఆచార్యుల వారు.

తల్లి దేహానికి దహన సంస్కారం చేయటానికి బంధువుల సహాయమర్థించారు గురువుగారు. వారెవ్వరూ సానుభూతి చూపలేదు. సహాయపడటానికి ముందుకు రాలేదు. పైగా, సన్న్యాసి తల్లిదండ్రులకు దహన సంస్కారం చేయటానికి అనర్హ లంటూ అభ్యంతరాన్ని లేవదీశారు, శాస్త్రమూ, ఆచారమూ దీనిని సమ్మతించవన్నారు. ఆచార్యులవారినిది తలక్రిందులు చేసింది. వారిలాగ, ఆయనకీ సంప్రదాయం తెలుసు, కాని తల్లి కోరిక, తానే అంత్యక్రియలు జరపాలని . అందువల్ల తానే ఆ దేహాన్ని పెరటిలోకి తీసికొని వెళ్లి, ఎండిన ఆకులతో, బెండుతో చితినేర్పర్చారు. అగ్నిదేవుని ఆవహించి మంటను లేపారు. ఒంటరిగా దహన సంస్కారాన్ని పూర్తి చేసి, గ్రామంవైపు చూచి కోపంతో కన్నా వేదనత " ఈ గ్రామాన్ని ఏ సన్న్యాసీ దర్శించకుండా ఉండుగాక! ఇక్కడి బ్రాహ్మణులకు వేదాలు చదువుకొనే హక్కు లేకుండుగాక! వారంతా కళేబరాలకు తమ పెరడులలోనే దహన సంస్కారం చేసికోగాక!" అనుకొన్నారు.

ఈ శాపవిమోచనం కాలడికింకా కాలేదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

23

ఒక పేదపిల్లవానికీ, అతని తల్లికీ ఆచార్యులవారు ఊరట కల్పించుట.

రామేశ్వర యాత్రలోని నా అనుభవగాధలు నా మిత్రులకే కాక, ఆచార్యుల వారికి కూడ స్ఫూర్తినిచ్చాయి. అవసరమైన విశ్రాంతి తీసికొన్న తరువాత, మందు మత్తు ప్రభావం నాకు వదిలిన తరువాత, మేమంతా ఆ నగరానికి బయలుదేరాం. సామాన్యజనులు కూడా మాతోబాటు ఈ తీర్థయాత్రలకు వచ్చేవారు – వారి సాంగత్యమూ, వారి వల్ల భద్రతా కూడా మాకు లభించేవి. కొందరికి, పారమార్థిక చింతన ఉండే ఆ వాతావరణం విలువైనది. ఈ సారి మా బృందంలో హస్తాములకుడు, సురేశ్వరుడు, తోటకుడే కాక ఉజ్జయినీ రాజ్యాధీశుడు, శుర్దన్నుడు, సమిత్పాణి, చిద్విలాసుడు, జ్ఞానాకాండుడు, కృష్ణదర్శనుడు, ఆనందగిరి వంటి విద్వన్మణులు, శిష్యులు కూడ ఉన్నారు. వీరేకాక, మా పరిచర్యలకై ఎందరో సేవకులు ఇంకా ఉన్నారు. మా పుస్తక భండారాలను, ఇతర దినుసులను మోయటానికి అనేక గుఱ్ఱాలు, ఏనుగులూ కూడా ఉండేవి. సేవకులు మాత్రం విడివిడి గుంపులుగా చీలిపోయేవారు. ముందు వెళ్లేగుంపు మా బృందం వస్తున్నట్లు అచ్చటి సామంతులకూ అధికారులకూ శంఖారవాలు చేస్తూ, గంటలు మోగిస్తూ తెలియచేసేది. అప్పట్ల అధికారులు మమ్మల్ని పట్టణ ప్రాంగణంలో కలిసికొని, మా వసతికి తగిన ఏర్పాట్లు చేసేవారు.

ఆచార్యులవారు ప్రజల నుద్దేశించి ప్రసంగించేవారు. వారి సమస్యలకు ఉచితమైన సలహాలనిచ్చేవారు. ఈ పర్యాటనం లక్ష్యం– తూర్పునుండి పడమరకూ, ఉత్తరం నుండి దక్షిణానికీ – దేశ ఐక్యతను తెలియజేయటమే. ఆ పర్యటన ఎంతో శ్రమని కలిగించినా, ప్రత్యక్షంగా దేశప్రజల జీవితాన్ని వారి సమస్యలనీ గమనించే అవకాశాన్ని కల్పించింది. గురువుగారితో కలసి సందర్శించటం వల్ల రామేశ్వరం నాకెంతో ప్రీతిగొల్పింది, రెండవసారి. పరమశివుని దేవేరికి అంకితమైన ఆలయం బహుప్రసిద్ధం ఆ ఆలయావరణలో నూట ఎనిమిది బావులున్నాయి. ఒక క్రమంలో ప్రతి నూతిలోని నీటినీ ఒక పాత్రలో తీసికొని, స్నానం చేయటం వల్ల ఎంతో పుణ్యం వస్తుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రామేశ్వరంలో ఒక వారం రోజులు గడిపిన తర్వాత మళ్లీ ప్రయాణం కొనసాగించటానికి సిద్ధమయ్యాం. శేషతల్పంపై పవళించే శ్రీ మహావిష్ణు ఆలయం కల శ్రీరంగపట్టణానికి బయలుదేరాం. ఇది కావేరీనదీ తీరాన ఉంది. ఆ ఆలయశోభ వర్ణనాతీతం. అక్కడ ఆరువర్గాల విష్ణుభక్తులున్నారనీ, ఎవరికి వారే తాము ఆరాధించే పద్ధతే గొప్పదని వాదులాడుకొంటున్నారనీ ఆచార్యుల వారు గమనించారు. వారిలో వారికి మన్పర్థలు తీవ్రంగానే ఉన్నాయి. వారినందరినీ సమావేశపరచి, వారు అవలంబించే సంకుచితమైన ఆరుమార్గాల వెనుకా ఒకేఒక సూత్రమున్నదని వివరించారు. అనేక రూపాలుగా కనబడే వాటి వెనుక సారూప్యమేమిటో తెలిసికొని, విభేదాలను సాధ్యమైనంతవరకూ తగ్గించుకోవాలని చెప్పారు. ఇది సమంజసం కూడా – విశ్వాసానికి సంబంధించినంతవరకూ గమ్యం ఒకటే అయినా, మార్గాలు వేరువేరు కావచ్చు!

శ్రీరంగంనుండి కంచివెళ్లేప్పుడు అతిసామాన్యమైన గ్రామం ద్వారా వెళ్లవలసి వచ్చింది. మధ్యాహ్నవేళ అవటం వల్ల, అక్కడే మధూకరం చేసికొని, భోజనం చేసుకొందామనుకొన్నాం. ఏ ఒక్క గృహస్థుకీ, మా అందరికీ భోజనం పెట్టే స్తోమత ఉండక పోవచ్చని గ్రామంలో వివిధ ప్రాంతాలలో వేరువేరుగా యాచనకి ఉపక్రమించాం. మాలో కొందరం ఆచార్యులవెంట ఉన్నాం. ఒక శిథిలమైన యింటిముందు ఆగి ఆచార్యులవారు "భవతి భిక్షాందేహి" అన్నారు. కొద్ది నిమిషాలపాటు ఏ ప్రత్యుత్తరమూ లేకపోయింది. మేము అక్కడనుండి, ప్రక్కయింటికి వెళ్లబోతూండగా, మెల్లగా తలుపు తెరచి ఆ యింటి ఇల్లాలు మమ్మల్ని లోపలికి ఆహ్వానించింది. "మహాత్ములారా! మీ గురించీ, మీ యాత్రలగురించీ విన్నాను. జ్ఞానాన్ని కాపాడే సన్న్యాసులకు ఆతిథ్యమివ్వటం కంటె పుణ్యమేమీ లేదని నాకు తెలుసు. ఈ వేళ మీకు ఆతిథ్యమిచ్చే భాగ్యం నాకివ్వండి. మీరు స్నానాధికాలు ముగించుకొనేలోగా వంటచేస్తాను. కాని, మీకు పెద్దవిందునిచ్చే స్తోమత నాకు లేదు. అంతమాత్రాన నా ఆతిథ్యాన్ని కాదనకండి. మీరట్లా అంటే నాకు నరకం తప్ప వేరేమీ దొరకదు. మా ఇంటాయన బయటకు వెళ్లారు. నేను అతిథిమర్యాద చేయలేదని తెలిస్తే నన్ను ఎప్పటికీ క్షమించరు."

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ మాటలంటూ ఆమె వంటింట్లోకి వెళ్ళింది. మేమూ మా కార్యక్రమంలో నిమగ్నమయాం. అరగంటలో, "వంట సిద్ధమయింద"ని ఆమె చెప్పింది. ఆమె అరటి ఆకులను శుభ్రపరచి వరుసగా వేసింది, మేమంతా వాటి ముందు కూర్చున్నాం. మాకు కొంత దూరంగా ఒక ఆకుముందు ఆమె ఐదు సంవత్సరాల ప్రాయపు కొడుకు కూర్చున్నాడు, మంకుతనంతో . ఆమె మాకు అన్నం వడ్డించి దానితో బాటు తీసుకోవటానికి అట్ట అడుగున మిగిలిన ఉసరికాయ ఊరగాయని వడ్డించింది. అంతకంటె తానేమీ వడ్డించలేనందుకు క్షమాపణ చెప్పుకొంది. మేము పెద్దవిందుని ఎదుయచూడటం లేదనీ, వడ్డించింది చాలనీ ఆమెకు నచ్చచెప్పాం. కాని ఆ బాలుడు అన్నం ముట్టకుండా కూర్చున్నాడు. తల్లి ఎంత బుజ్జగించినా లాభం లేకపోయింది. క్రొత్తవారి ఎదుట అతని ప్రవర్తన ఆమెకి ఇబ్బంది కలిగించినా, ఏమీ చేయలేకపోయింది.

దీన్నంతా గమనిస్తూన్న ఆచార్యులవారు ఆమెనడిగారు. "తల్లీ ఏమిటి సమస్య? పిల్లవాడు భోజనం చేయడెందుచేత? వంట్లో బాగులేదా? ఇంకేమన్నా కావాలంటాడా?" ఆమె జవాబు చెప్పటమిష్టంలేక పిల్లవానికి మంచీ మర్యాదా తెలియనందువల్ల ఒకోసారి మారాం పెడ్తాడని అన్నది. పిల్లవాడుఏడుస్తూ "అమ్మా నేను అల్లరివాణ్ణికానని నీకు తెలుసు. నా కంచాన్ని తీసుకురా" అన్నాడు ఆమె విలవిలాడింది. "నేనెంత దురదృష్టవంతురాలిని! పిల్లవాడి కంచాన్ని కుదువపెట్టి అప్పుతీసుకురాకుండా, నలుగురు సన్న్యాసులకు భోజనమైనా పెట్టలేనిదాని. భగవంతుడా, మరో జన్మలోనైనా ఆతిథ్యం ఇవ్వగల స్తోమతని అనుగ్రహించు" అన్నది.

ఈ నిరాశాపూరితమైన మాటలకు ఆచార్యులవారి కళ్లు చెమ్మగిల్లాయి. ఆయన కళ్లుమూసుకొనే కలుములరాణి, లక్ష్మీదేవిని మనసారా స్మరించారు. ఆ స్తోత్రం అతి సోహరం. అప్రయత్నంగా వెలువడే ఏ కవిత్వమన్నా అంతేకదా.

"అంగం హరేపులక భూషణమాశ్రయన్తీ
భృంగాంగనేవ ముకుళాభరణం తమాలం
అంగీకృతాఖిల విభూతిరసాంగ లీలా
మాంగల్యదాఽస్తు మమ మంగళ దేవతాయా"

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

(మాంగల్యనిధి , ఎల్లవేళలా విష్ణుసాన్నిధ్యంలో ఆనందపడే జనని, నా యందుండుగాక! ఒక్క క్షణమైనా లక్ష్మీదేవి దివ్యమైన దృక్కులు నాధునిపై గాక నాపై ప్రసరించుగాక! దానితో నేను పునీతమగుగాక! పద్మాసనయైన దేవి నాకన్ని శుభములూ అనుగ్రహించుగాక! వేదస్వరూపిణి, శ్రీ దేవి, నా అజ్ఞానాన్ని పారద్రోలి, నన్ను దీవించుగాక.")

ఆచార్యులవారి అర్ధనిమీలితనేత్రాలనుండి జాలువారే కన్నీటిచుక్కలనూ, వణికే పెదవులనూ చూడగానే మాకు తెలిసింది. ఆయనకు దేవిదర్శనమయిందని, ఆ తరువాత వారే మాకు చెప్పారు. తల్లి ఇట్లా ప్రశ్నించిందట : "నిన్ను ఆశీర్వదించమని నీవు వేడుకొన్నా, ఈ వేదకుటుంబం కోసమే నన్ను అర్థించావని ఎఱుగుదును. అయినా, వారికేమాత్రమూ పూర్వకృతపుణ్యం లేనందువల్ల, వారినెట్లా కటాక్షించను? నీవేచెప్పు". ఆచార్యులవారిట్లా విన్నవించుకొన్నారట . "కరుణామయీ! వారికి పూర్వపుణ్యమేమీ లేనేలేదేమో కాని, ఈ సాధ్వి తనకున్న సొత్తునంతా వెచ్చించి, శ్రమపడి, మాకు ఉసరికాయ ఊరగాయతో రుచ్యమైన భోజనం పెట్టింది. దీనికేమీ ఎలుఎలేదా? నీకు నమ్మకం కుదరకపోతే, మాకు భోజనం పెట్టటానికై కుమారుని కంచుపళ్లెరాన్ని కుదువపెట్టవలసి వచ్చింది. దాన్నైనా గమనించు తల్లీ . అతిథులు వచ్చినప్పుడల్లా వాళ్లకిటువంటి సంకటస్థితి రాకుండా వారి దారిద్ర్యాన్ని రూపుమాపుతల్లీ."

తల్లి ఒక చిరునవ్వు వేలార్చింది. బంగారు ఉసరికాయలతో నిండిన ఒక కంచుపళ్లెం మా ఎదుట కనబడింది. ఆ ఇంటి ఇల్లాలు మహదానందభరితురాలైంది. ఎందరు సన్న్యాసుల వచ్చినా ఆమె భోజనం పెట్టగలదిప్పుడు! తన కంచం నుండే ఆ పిల్లవాడు సంతోషంగా భోజనం చేయగలిగాడిప్పుడు.

మహనీయుల సాంగత్యం ఒక్క క్షణం లభించినా, శాశ్వతమైన ఆనందాన్ని కలిగిస్తుంది. లవలేశమైనా లేకుండా దుఃఖం పోతుంది అదేగ్రామంలో మరో భాగంలో భిక్షాటనం చేస్తున్న మా మిత్రులకు ఈ అద్భుత కార్యం గురించి చెప్పుదామన్న ఆత్రుతతో మేం బయలుదేరాం. కాని ఆచార్యుల వారు ఈ ప్రసక్తినే ఎప్పుడూ తీసుకురాలేదు. అదంతా ఆ మహాఇల్లాలి అదృష్టఫలమన్నారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పాండిత్యం యొక్క స్థానం

ఆచార్యులవారి దృక్పథంలో ఒక ముఖ్యాంశం : లక్ష్యాలనూ, వాటిని సాధించే క్రమాన్నీ నిర్ణయించటం. అన్నిటికీ సమయమూ, సందర్భమూ ఉన్నాయనీ, ఒక్కొక్క పనిని జీవితంలో ఒక్కొక్క దశలో చేయాలని వారి అభిప్రాయం. జీవిత పరమావధి తనని తాను తెలుసుకోవటం. అన్నిటినీ సమదృష్టితో చూడటం అలవర్చుకోవాలి. నామరూపాలలో ఏ విభేదాలున్నా, అందరూ సములేనన్న నమ్మకం కలిగి ఉండాలి. పరమసత్యాన్ని వివేకం ద్వారా గ్రహించటమే, విద్యయొక్క లక్ష్యం. పాండిత్యం వ్యక్తిని సంస్కారవంతునిగా చేయాలి. అహంకార పూరితునిగా గాని, తనకన్నా తక్కువ పాండిత్యం కలవారి పట్ల చిన్నచూపు కలవానిగా, గాని చేయరాదు. తమ తమ ప్రవృత్తులను బట్టి విద్యనీ, విత్తాన్నీ, దేహబలాన్నీ సద్వినియోగం చేసేవారూ ఉన్నారు, దుర్వినియోగం చేసేవారూ ఉన్నారు. ఇందులో మొదటి వర్గం వారు జ్ఞానానికీ, దాతృత్వానికీ, పరోపకారానికీ వాటిని ఉపయోగిస్తే, రెండవ వర్గం వారు వాగ్వాదాలకీ, ఆర్భాటానికీ, పరపీడనకీ ఉపయోగిస్తారు. ఆధ్యాత్మిక విషయంలో నీ ప్రజ్ఞతో ఏమి సాధించావన్నదే ప్రశ్నగాని, ప్రజ్ఞ కలిగి ఉండటం కాదు. అంత పిన్నవయస్కునిలో ఇంతటి పరిపక్వదృష్టి ఎట్లా ప్రతిపనిలోనూ ప్రస్ఫుటమయేదో విస్మయం కొల్పే విషయం.

దారిలో చిన్నా, పెద్దా ఎన్నో రకాల తాత్కాలిక సిద్ధాంతాలను జయించుకొంటూ దక్షిణ దిశనుండి కాశీపురానికి చేరుకొన్నాం. కాశీకి రావటం ఆచార్యులవారికీ, నాకూ ఇది రెండవసారి. పన్నెండు సంవత్సరాల క్రితం , నేను మొదటిసారి అక్కడికి వెళ్ళినప్పుడు, వారి దివ్యచరణాల శరణుజొచ్చాను. ఈసారి మా బృందమక్కడ మూడు నెలలు గడిపింది.

మేము ఒకనాడు వీధి వెంట వెళ్తూండగా, ఒక వృద్ధుడు దేనినో కంఠస్థం చేయటానికి తిప్పలు పడుతూండటం గమనించారు ఆచార్యులవారు. అదేమిటో అ~ిద్దామని కాస్సేపు ఆగారు. ఆ వృద్ధుడు అంతశ్రమపడటం అనుచితమనిపించింది

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri
వారికి. తానెప్పుడూ నేర్చుకోవడమే తప్ప ఇతరులకు చెప్పగలనేమో అనిపించింది. అందువల్ల దగ్గరగా వెళ్లారు. వెళ్తే తెలిసిందేమిటంటే, ఆ వృద్ధుడు పాణిని సూత్రాలలో, "డుకృఞ్ కరణే" అన్నదానిని కంఠస్థం చేస్తున్నాడని. ఆచార్యులవారికి వ్యాకరణంలో చాలా పాండిత్యముంది. అయినా ఒక చిన్న బాలుడు ఆ పాఠాన్ని నేర్చుకోవడంలో అర్థముంది గాని, వయస్సుమీరి , చరమదశకు చేరుకొన్న ఆ వృద్ధునికి అప్పుడు ఆ పాండిత్యం వృధా అనిపించింది వారికి. ఆ దశను దాటింతర్వాతనే వివేకం కలిగేది!

ఆచార్యులవారు ఆ వృద్ధుని సమీపించి, ఆ వయస్సులో వ్యాకరణమెందుకు నేర్చుకొంటున్నారని అడిగారు. తన పాఠంతో సతమతమవుతున్న ఆయనకి ఈ అంతరాయం చికాకు కలిగించింది. విసుగుతో ఆయన, "నా సంగతి మీకెందుకయ్యా, వీధులవెంట తిరిగి, ఎవరింట్లోనో భోజనం చెయ్యటం తప్ప మీకు వేరే పనీపాటాలేదు, నా మానాన నన్ను వదిలెయ్యి" అన్నాడు. తిరిగి తన వ్యాకరణ సూత్రాన్ని వల్లె వేయటం ప్రారంభించాడు.

ఆయన మూర్ఖత్వాన్ని చూచి, జాలిపడి, ఒక చక్కని శ్లోకంలో, తన దుస్థితిని తెలిసికొమ్మని బోధించారు. "నా మీద మీకంత విసుగెందుకు కలిగిందో నాకు తెలియటం లేదు. మీలో, నాలో అందరిలో వసించేది విష్ణువే. కాబట్టి అందరినీ సమదృష్టితో చూచి, అందరిలోనూ మీరే ఉన్నారని గ్రహించండి. గోవిందుని సేవ చేసుకొంటూ కాలాన్ని సద్వినియోగం చేసుకోండి. మృత్యువు దగ్గర పడినప్పుడు ఈ వ్యాకరణ సూత్రాలెందూ పనికిరావు "

"భజగోవిందం భజగోవిందం
భజగోవిందం మూఢమతే
సంప్రాప్తే సన్నిహితేకాలే
నహినహిరక్షతి డుకృఞ్ కరణే."

బాల్యావస్థనంతా ఆటలలో, యౌవ్వనదశలో స్త్రీపొందులో, వృద్ధాప్యంలో వృధాఆలోచనలతో కాలాన్ని వ్యర్థపుచ్చుతారు. బ్రహ్మం గురించి విచారించే సమయేదీ? సంసారాన్ని తరించటానికి కావలసిన శక్తిని ప్రసాదించమని ప్రార్థించు, మళ్ళీ మళ్ళీ పుట్టటం అంత సుఖమైనది కాదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"పునరపి జననం పునరపి మరణం
పునరపి జననీ జఠరేశయనం
ఇహసంసారె బహుదుస్తారే
కృపయాపారే పాహి మురారే."

భూమిపై మనుష్యుల జీవితం తామరాకుమీద నీటిబొట్టు వంటిది. రోగము, దుఃఖములతో కూడుకొని ఉన్నది. మనిషి బ్రతికి బాగా ఉన్నంతకాలమూ బంధువులంతా ఆప్యాయంగా ఉంటారు. అతను చనిపోయిన తరువాత, అతని భార్యకి కూడ అతని దేహమంటే భయం కలుగుతుంది.

ఐశ్వర్యం వల్ల ఆందోళనేగాని సుఖంలేదని గ్రహించు. శరీరం ముసలిదై, రోగపీడితమవుతుంది. దంతాలూ, జుట్టూ రాలిపోతాయి. చేతిలో కఱ్ఱపెట్టుకొని వంగి నడిచే ముసలివాడు కూడా డబ్బువెంటపడుతాడు.

"అంగం గలితం పలితం ముండం
దశనావిహీనమ్ జాతమ్ తుండమ్
వృద్ధోయతిగృహీత్వాదండం
తదపి నముచ్చతే ఆశాపిండం

డబ్బు తరువాత, మనిషిని అధికంగా ఆకర్షించేది స్త్రీ. అంగసౌష్టవం కలిగిన స్త్రీ నాభిని చూచినంతనే నీలో కామవాంఛని పాంగనీయకు. ఆ శరీరం వెగటుకొల్పే చీమూ, రక్తమూ, ఎముకలూ, మాంసమూ కల ముద్ద అని గ్రహించు. నీ ఐశ్వర్యాన్ని, బలగాన్ని, యౌవ్వనాన్ని చూచి మురిసిపోకు, అన్నీ ఒక్కక్షణంలో మాయమవగలవు. అంతా ఒక మహామాయలో భాగాలేనని తెలిసికో.

సజ్జనులతో సాంగత్యం నీకు నిస్సంగత్వంకలిగిస్తుంది. అది మోహం నుండి విముక్తినిస్తుంది. ఆ పిదప నీ మనస్సుకి ప్రశాంతత కలుగుతుంది. జీవన్ముక్తుడవటానికి అదే ప్రథమ సోపానం.

"సత్సంగత్వే నిస్సంగత్వం
నిస్సంగత్వే నిర్మోహత్వం
నిర్మోహత్వే నిశ్చల తత్త్వం
నిశ్చలతత్త్వే జీవన్ముక్తః"

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చివరిమాట : నీవు భోగంలో కాలం గడిపినా, భోగవిహీనంగా కాలం గడిపినా, నీ మనస్సు పరబ్రహ్మమందు లగ్నమయితే అనంతమైన ఆనందం నీదవుతుంది.

యోగార్తో వా భోగార్తో వా
సంగర్తో వా సంగవిహీనః
యస్య బ్రహ్మని రమతే చిత్తం
నందతి నందతి నందతి ఏవ."

భావివై య్యాకరుణనకు జ్ఞానోదయమయింది. పాణినిని కంఠస్థం చేయటంలో అర్థమేమిటి? ఆ జ్ఞానం తనకెంతవరకు ఉపకరిస్తుంది? అధ్యాపకునిగా ప్రారంభమవటానికి చాలా ఆలస్యమయిపోయింది. పైగా, ఆచార్యులవారు సూచించిన చింతనని వాయిదా వేయతగునా? తానేల ప్రయత్నించరాదు? ఆచార్యులవారి శిష్యబృందంలో చేరి – ఆత్మజ్ఞానమనే విద్యని నేర్చుకొందామని నిర్ణయించుకొన్నాడు.

ఈ చిన్నస్తోత్రం అటు పండితునకూ, ఇటు పామరునకూ ప్రీతిపాత్రమయింది. లయబద్ధమైన ఆ స్తోత్రం పిల్లలకు ఎంతో ఆకర్షవంతం. తన గురువు గోవిందపాదునికి నివాళిగా కూడా ఉద్దేశించారేమో, ఆచార్యులవారు!.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

25

వేదాంతం ఎందుకు ?

భాష్యాలను వ్రాసుకొంటూనే ఆచార్యులవారు తమ సిద్ధాంతాలను మాపై ప్రయోగించేవారు. మా అందరికీ ఆమోదయోగ్యమయితే, వాటిని గ్రంథస్థం చేసేవారు. ఈ వాదనలలో నేనెప్పుడూ ప్రతిపక్షమే ఉండేవాడిని. ఏ విషయానికైనా తార్కిక ప్రతిపత్తి యివ్వాలంటే ఇదే సరియైన పద్ధతి – అందువల్ల, నా ధోరణి ఆచార్యుల వారికి నచ్చింది.

ఒకనాడు ఆయనని కొన్ని కఠినమైన ప్రశ్నలు వేశాను. ఆయనకి సమాధానం చెప్పటమంత కష్టం కాదని తెలుసునాకు – అయినా, ఆయనతో వాగ్వివాదంలో దిగటం ఒక సరదా. అస్పష్టమైన ఆలోచనాసరళిని అతిసునాయాసంగా ఆయన భేదించగలరు!

"అయ్యా! తమరు చైతన్యమంతా ఒకటేననీ, కార్యకారణాలకి వ్యత్యాసం లేదనీ చెలవిచ్చారు. కాని యోగశాస్త్ర ప్రకారం, బ్రహ్మంవేరు, ప్రకృతి వేరు కదా. మానవరూపంలో బ్రహ్మం పరిమితమైనది – ఆత్మజ్ఞానమంటే ఈ పరిమితిని తొలగించుకొని ఆ పరబ్రహ్మత్వాన్ని గ్రహించటమే కదా. పైగా ఈ శాస్త్ర ప్రకారం– ఈ వ్యత్యాసం మన పవిత్ర గ్రంథాలలో సూచింపబడినదేనాయె. ఈ రెండు భావాలకీ పొత్తు ఎట్లా కుదురుతుంది?"

ఈ ప్రశ్న ఆచార్యులవారిని ప్రసన్నం చేసింది. "పద్మపాదా, పవిత్రగ్రంథాలు సచేతనమూ, అచేతనమూ అయిన రెండూ సృష్టికి అవసరమేనంటాయి. నిజమే, కాని, చేతనరూపమే సృష్టికి కారణం. ఈ శాస్త్రం గ్రహించనిదేమిటంటే, అచేతనమైన ప్రకృతిలో కూడ ప్రకటితం కాని చైతన్యమున్నదన్న సత్యాన్ని. వేదాల అర్థం కూడా అదే. ఒకే ఒక చేతనత్వమే అంతిమ విషయమని. దీనిని అర్థం చేసికోవటమంత కష్టం కాదు. సచేతనుడైన మానవుడు, అచేతనములైన కేశాలను, గోళ్లనూ పెంచుకోవటం లేదా? సచేతనమయిన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వాటికీ, అచేతనమయిన వాటికీ ఇట్లాగే నిరంతరం మార్పులు ఉంటూనే ఉంటాయి. అంటే, అంతా ఒకే చైతన్యమేనని, బ్రహ్మమేనని తెలియటం లేదా? బ్రహ్మంతో సంబంధలేని ప్రకృతి అంటూ ఏమీ లేదు. కాని సత్యాన్వేషణకి యోగం కూడ ఒక సాధనేనని వేదాలు చెప్తున్నాయి. సమాధ్యవస్థ అందుకోవటానికి ఉపయోగిస్తుందది అంతే. అంతిమదశలో - ద్రష్టాలేడు, దృశ్యమూ లేదు. పోనీ సామాన్యంగా ఆలోచించినా - మానవుని సృష్టించినవాడు జడపదార్థాన్ని సృష్టించలేడా?" అన్నారు.

సృష్టికి వేరే కారణముండవచ్చంటూ, నేను ఇట్లా అన్నాను. "సృష్టికి చైతన్యమే అవసరం లేదన్నామనుకోండి - నిత్యసంస్థితపరమాణువుల కలయిక వల్లనే పదార్థాలేర్పడ్డాయన్నది ఈ వాదంలో ప్రధానమైన అంశం. కాబట్టి, ఆత్మ అంటూ ఉంటే అది కూడ ఒక పదార్థమే. ఈ కలయికలన్నీ యాదృచ్ఛికము - ఏ నియమాన్నీ అనుసరించి ఏర్పడినవి కావు. ఈ దృక్పథానికి అభ్యంతరమేమిటి?"

"బోలెడంత అభ్యంతరముంది. అచేతనములయిన పరమాణువులు ఎట్లా పడితే అట్లా కలిసిపోతే వాటి నిర్నిబద్ధమైన కలయికని అదుపులో పెట్టేదెవరు? అసలు వాటి కలయిక ఎవరివల్ల కలుగుతుంది? సరియైన కారణం లేనిదే ఏ కార్యమూ సంభవం కాదన్నది తెలిసిన విషయమే. మహాప్రళయవేళలో ఏమిటి జరుగుతుంది? అవన్నీ విడిపోతాయా? ఎవరి వల్ల అట్లా విడిపోతాయి? అసలు ప్రశ్న ఇంకొకటుంది. నియమమంటూ లేని పరమాణువుల సమ్మేళనమే అంతా అనుకొంటే - సజీవమైన శరీరానికీ, మృతకళేబరానికీ వ్యత్యాసమేమిటి? ఇవన్నీ చాలా గంభీరమైన సమస్యలు తెలుసా?" అన్నారు.

నేను ఒప్పుకోక తప్పలేదు. అయినా ఇంకొక వైపునుంచి మొదలుపెట్టాను.

"బాహిరవస్తుజాలమంతా సత్యమే అనుకొంటే, వ్యక్తిగత చైతన్యం అవసరమేమిటి?"

"బాగానే ఉంది. కాని బయటివన్నీ సత్యమేనని నీకెట్లా తెలుసు?"

"చూడటం వల్ల- మరింకెట్లా?"

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"చూచేదెవరు?"

"కన్ను - మరేమిటి?"

"ఒక మృతకళేబరానికి - కళ్లు తెరచి ఉంచావనుకో - ఆకళ్లు చూడగలవా?"

"చూడలేవేమో - చూచేవానికి లిప్తపాటు చేతనత్వముంటుందని ఒప్పుకొందాం - అతను చూడటానికి మాత్రం పనికి వచ్చేట్టు".

"అయితే , చేతనత్వం క్షణికమంటావు! అయితే ఒక వస్తువును కన్ను చూడనంతసేపూ, ఆ వస్తువు లేదన్నమాటేగా? కాని "బాహిరవస్తుజాలమంతా సత్యమే" అని కూడా అంటున్నావే?"

నాకే ప్రత్యుత్తరమూ స్ఫురించలేదు.

"నిత్యమూ, అచంచలమూ, స్వయంప్రకాశమూ అయిన చేతనత్వమే గ్రాహకునకు లేకపోతే, గ్రహింపే ఉండదు. గ్రాహకునికి జ్యోతివంటిది చేతనత్వం - కాని ఆ చేతనత్వాన్ని తన అజ్ఞానంతో కప్పిపుచ్చుతాడు గ్రాహకుడు. ఈ అజ్ఞానానికి కారణం గ్రాహకుడు. తనకు గల భౌతిక - మానసిక పరిమితత్వంతో తన చేతనత్వాన్ని కప్పిపుచ్చటం. ఈ కప్పి పుచ్చటమే తప్పుడు అవగాహనకి కారణం. చేతనత్వం యొక్క తాత్కాలికత్వానికి కాదు. ఈ తెరతెరిచినప్పుడు, అంటే, చేతనత్వానికి మార్పూ, పరిమితీ లేని స్థితిలో, మిగిలేదల్లా శుద్ధచైతన్యమే. అప్పుడు గ్రాహకుడూ లేడు, గ్రహింపబడేది లేదు. రెండూ మిథ్యే కాబట్టి."

"భగవంతుడే సృష్టికర్త అనుకొందాం. ఆయనే ప్రపంచవ్యవహారాలన్నిటికీ, పర్యవేక్షకుడవుతాడు".

"భగవంతుడు, ఆత్మ, ప్రకృతీ- ఇవన్నీ వేటికవే ఎల్లప్పుడూ ప్రత్యేకమంటావు?"

"అవును"

"అయితే , భగవంతునికీ, ఆయనసృష్టికీ గల సంబంధమేమిటి?"

"ప్రభువు - భృత్యుడు వంటి సంబంధం"

"అయితే భృత్యుని వ్యవహారాలు ప్రభువు ఎట్లా నిర్వహిస్తాడు? ఏ నియమావళి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రకారం? తనకి తోచినట్టా? అట్లా అయితే, ఆయనని నిరంకుశుడనీ, న్యాయం చేయని వాడనీ, అనవచ్చు కదా".

"అద్వైతంలో అనుకున్నట్టు, కర్మప్రాతిపదిక మీద కావచ్చు కదా".

"అప్పుడు కూడ అది పొసగేది కాదు. తనకి ఆసక్తి లేని ఇతరుల వ్యవహారాలలో భగవంతుడు ఎందుకు జోక్యం కలిగించుకోవాలి? అంటే ఏదో స్వార్థచింతన ఉండాలన్నమాటే కదా భగవంతునికి? దీనిని మనం ఊహించనైనా ఊహించలేము.".

చిట్టచివరగా ఒక విసురు విసిరాను.

"సరే, ప్రతివ్యక్తి యొక్క ఆత్మ భగవంతుని సృష్టేననీ, దానికి ఆయన చేతనత్వంలో భాగముందనీ అంటాను".

"అయితే మాత్రమేం? వ్యక్తి ఎక్కడనుంచి ఉద్భవించినా ఏ ఇతర పదార్థం వలెనే, ఆశాశ్వతమే కదా. అంతేకాదు, భగవంతుడు గొప్పా, అతని సృష్టిగొప్పా అన్న ప్రశ్న కూడా వస్తుంది. అసలు ఆ రెండూ వేరు వేరా? నీవన్నట్టు ఆ రెండూ వేరే అయితే పుట్టినది చావకమానదు. రెండూ అన్నివిధాలా సమమైతే, ఏదో ఒకటి చాలుకదా. రెంటి అవసరమే లేదు. ఇంకా ఏమైనా సిద్ధాంతాలున్నాయా నీకు?"

నాకు ఇక లేవు. అయినా మా చర్చ నాకూ, మా మిత్రులకూ ఎంతో ప్రీతికొల్పింది. అద్వైత సిద్ధాంతం తార్కికంగా, వ్యావహారికంగా అత్యుత్తమైనదన్న మా విశ్వాసం ధృడపడింది.

అయినా ఎవరైనా, "ఈవేదాంతంతో నాకు పనేమిటి? నేను బాగానే ఉన్నానుకదా, నాకేసమస్యలూ లేవు కదా" అంటారేమో?"

"ఈ మనిషి నిజంగా సంతుష్టుడే అయితే, మంచిదే" అతను ఆత్మజ్ఞాని అవవచ్చు. కాని అతను సామాన్యుడే అయి, నిజాన్ని తెలుసుకోవటానికి బద్ధకిస్తున్నట్టయితే, అతను జీవితాన్ని వృథా చేసుకొంటున్నాడన్నమాట. అతను ఏ జంతువులాగానో, జడపదార్థంలాగానో మసలుతున్నాడన్నమాట!"

ఆచార్యుల వారి సమాధానం – ఆలోచనను ప్రేరేపించేది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శివభక్తుడు, నీలకంఠుడు.

మా బృందం పశ్చిమ తీరాన పయనిస్తోంది. సముద్రం అల్లకల్లోలంగా కనబడింది. ఆచార్యుల వారు సముద్రం వైపు నిశ్చలంగా, తేరిపారి చూచారు. ఆ కెరటాలు, చిన్న చిన్న వివాదాలని లేవనెత్తి, మూకగా వచ్చి, ప్రతిద్వంది చేత పరాజితులై తిరిగి వెళ్లి పోతున్న వారి వలె కనబడ్డాయి.

గోకర్ణం చేరుకొన్నాం. స్నానానంతరం ఆచార్యులవారు దేవాలయంలోని పరమశివుని పూజించారు. తమకి నివాళులర్పించటానికి వచ్చిన ఊరి ప్రజలనుద్దేశించి ఉపన్యసించారు. జీవితంలోని ఒడిదుడుకులనెట్లా ఎదుర్కొనాలో చెప్తూ ప్రతిరోజూ కొంతసేపైనా ధ్యానానికీ ఆత్మవిచారానికీ వినియోగించాలని చెప్పారు. చేతనయితే పరిపూర్ణంగా భగవదంకితం కావాలన్నారు. వివేచన ఉంటే ప్రపంచమంతా మిథ్యే అని తెలుస్తుందన్నారు. అప్పుడు ఏదీ ముఖ్యం కాదు. తన వినోదం కోసం భగవంతుడు ఆడిస్తున్న నాటకం వలె గోచరిస్తుంది. ఇటువంటి సమయాలలో అద్వైతసిద్ధాంతం గురించిగాని, జీవాత్మ – పరమాత్మల అభిన్నత్వం గురించి గాని ఆయనమాట్లాడేవారు కారు. తరగతిలోని విద్యార్థుల గ్రాహకశక్తిని గమనిస్తాడు ఏ గురువైనా.

అప్పుడే ఊరిలోకి వెళ్లిన ఒక క్రొత్త శిష్యుడు పరుగెత్తుకొంటూ తిరిగి వచ్చాడు. ఆచార్యులవారి దృష్టి అతనిపై పడగానే, "మీకు అంతరాయం కలిగిస్తున్నందుకు మన్నించండి. – ఇది మరీ మితిమీరి పోతోంది. దీని విషయం మీరేదైనా చేయాలి, మీ శిష్యులం మాకెంతో అవమానకరంగా ఉందిది" అన్నాడు గుక్క-తిప్పుకోకుండా!

అతనిని శాంతపరచి ఆచార్యులవారు అడిగారు. "ఏమి జరిగింది నాయనా! ఏమిటానితిమీరి పోయేది? నిన్నెవరు అవమానించారు? ఎందుకవమానించారు?"

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కాస్తతెప్పరిల్లి, ఆ శిష్యుడిట్లా అన్నాడు "కొద్దిసేపటి క్రితం వీధివెంబడి వెళ్తూ ఒక పెద్దయింట్లో ఒక శైవవిద్వాంసుడినీ, అతని చుట్టూ ఉన్న శిష్యులనీ చూచాను. వారిలో ఒకడు నన్ను చూపిస్తూ 'అడిగో, ఆ వెళ్లేవాడు మన ఊరికి క్రొత్తగా వచ్చిన ఆచార్యుని శిష్యుడు. శంకరాచార్యుడు ఉత్తరాన, దక్షిణాన, తూర్పున ఉన్న పండితుల నందరినీ వాదంలో ఓడించాడట, ఆయనని ఎవ్వరూ ఓడించలేరట" అన్నాడు. ఆ విద్వాంసుడు, అతని పేరు నీలకంఠుడనుకొంటాను, "ఏమిటి నువ్వు అనేది? నేను ఈ నీలకంఠుణ్ణి బ్రహ్మసూత్రాలకి శైవసిద్ధాంతానుసారం భాష్యం వ్రాశాను. ఈ ప్రాంతాలలో ఎవరికైనా సరే తత్త్వ సంబంధమైన వాదన నాతోపెట్టుకోవటానికి భయమే. ఈ శంకరుడనే వాని పేరైనా వినలేదు నేను - అతను నా కంటె గొప్ప వాడంటావా? అతడు నా సాటేకాడు నన్ను జయించమేమిటి ఇంక? నాతో సమానం కూడా కాలేడు. నా వాదనా పటిమ వల్ల ఆచార్యుణ్ణని చెప్పుకొనే ఇతని అజ్ఞానాన్ని రూపుమాపుతాను. నీవే చూస్తావుగా!" అన్నాడు. కాస్త ఊపిరి పీల్చుకొని శిష్యుడు మళ్లీ అన్నాడు "ఈ వార్తని మీకు చేరవేద్దామని పరుగెత్తుకొంటూ వచ్చాను. ఈ నీలకంఠుడూ, అతని బృందమూ సమీపంలోనే ఉన్నారు. మీ కోసం కాకపోయినా మా కోసమైనా మీరు అతనిని వాదనలో ఓడించాలి, అతనికి తన స్థానమేదో తెలియజెప్పాలి" అన్నాడు.

ఆచార్యులవారు శిష్యుడ్ని శాంతించమన్నారు. "సరే, నీ కోసం ఆ నీలకంఠునితో వాదిస్తాను. నీవేమీ కంగారుపడకు" మన్నారు.

ఇంతలోనే నీలకంఠుడు తన శిష్యగణంతో వచ్చాడు. శిష్యులకంటె అతడే కయ్యానికి ఉవ్విళ్లూరుతూ వచ్చాడు. అమర్యాదకరమైన అతని ప్రవర్తనను చూచి, సురేశ్వరుడు, ఆచార్యుని వద్దకు వెళ్లి "అయ్యా ఆ ఆడంబరపరుణ్ణి నాకు విడిచిపెట్టండి. మీరు వృధాగా శ్రమపడనవసరం లేదు" అన్నాడు. ఆచార్యుల వారు సమాధానం చెప్పేలోగానే నీలకంఠుడు, ఆచార్యుల వారివైపు తిరిగి, " నేను నీతోనే వాదిస్తాను, నీ శిష్యులతో కాదు. నీవే నా ప్రత్యర్థివని నా ఉద్దేశం. నీవు సిద్ధంగా లేకపోతే ఓటమిని ఒప్పుకో" అంటూ పెద్ద కేకలు వేశాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆచార్యులవారు వాదనకి అంగీకరించటంతో, నీలకంఠుడు తన వాదాన్ని ప్రారంభించాడు, "జీవాత్మా, సృష్టికర్తా ఒకటే అని చెప్పే అద్వైత సిద్ధాంతం హాస్యాస్పదమయినది. సూర్యుడూ - నీటిలోగాని, దర్పణంలోగాని కనడే ప్రతిబింబమూ, వంటివే అంటూ పోలికతేవటం అసందర్భం. ఎందుచేతనంటే, సృష్టికర్తా, జీవాత్మా వేరువేరు కాబట్టి, కాని సూర్యుడూ, రవిబింబమూ, ఒకటేనని ఎవరైనా ఒప్పుకొంటారు. ఆయా జంతువులప్రత్యేక లక్షణాలను ప్రక్కకుపెట్టితే ఆవూ, గుఱ్ఱమూ ఒకటేను. అని అనటం కూడా అర్థం లేనిమాటే. రెండు విభిన్నపదార్థాల వ్యత్యాసాలను ఎన్నడూ తొలగించలేము."

అద్వైతం పై ఈ దాడికి ఆచార్యులవారేమీ చలించలేదు. ఈ వాదనలను ఆయన లంతకుపూర్వం వినే ఉన్నారు. తన భాష్యంలో వాటికి సమాధానం కూడా యిచ్చారు. ఇప్పుడు మెల్లగా ప్రారంభించారు. "విద్వన్మణీ, మీ అభిప్రాయాన్ని చెప్పారు. ఇప్పుడు వినండి. "తత్త్వమసి" అన్న ఉపనిషద్వాక్యంలో "తత్"కీ 'త్వమ్"కీ పైకి కనబడే తేడా ఉన్నమాట నిజమే. "అతడు ఒక మనిషి" అన్నప్పుడు "అతడు" అన్నపదానికీ "మనిషి" అనే మాటకీ ఉన్న తేడా వంటిదే ఇది కూడ. కాని ఈ వ్యత్యాసం ఆయామాటల బాహ్యార్థాలకి సంబంధించినదే కాని, వాటి నిగూఢమైన అర్థాలకు సంబంధించినది కాదు. "తత్" అన్నప్పుడూ, "త్వమ్" అన్నప్పుడూ సూచింపబడేది శుద్ధచైతన్యం. "తత్" అంటే సృష్టికర్త "త్వమ్" అంటే రూపం వహించిన రెండవ వ్యక్తి, అందువల్ల సృష్టికర్తా, రక్తమాంసాలున్న వ్యక్తీ ఒకటే కాకపోయినా, , రెంటి వెనుకా ఉన్న చైతన్య మొక్కటే. మీరు చెప్పిన ఆవూ, గుఱ్ఱమూ విషయంలో రెంటి వెనుకా చైతన్యమున్నా, శుద్ధచైతన్యం లేదు. అందువల్ల వాటి సారూప్యం కొంచెం క్రింది మెట్టుకి సంబంధించినది. అసలు విషయమేమంటే, సృష్టిలో చైతన్యం సర్వత్రావ్యాపించి ఉంది, ఆ చైతన్యపు ఉనికి విషయంలో ఒక దానికీ, మరొక దానికీ తేడా ఉంది. ఈ చైతన్యం శుద్ధరూపంలో ఉండేది మనిషిలోనే - కానీ ఈ విషయాన్ని చాలా మంది గమనించరు."

నీలకంఠుడు వదలలేదు. "ఎవరి సుఖదుఃఖాలను వారే అనుభవిస్తున్న రెండు ప్రాణులు ఒకటే అని మీరెట్లా అనగలరు? ద్వయీభావం మనం నిత్యం చూస్తున్నదే.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రాజు యొక్క అనుభవాలకీ, బిచ్చగాని అనుభవాలకీ గల తేడాని మీ సిద్ధాంతం ద్వారా అర్థం చేసికోలేము. అనుభవంలో ద్వంద్వత్వాన్ని అర్థం చేసికోవాలంటే, కారకులలో ద్వంద్వత్వాన్ని ఒప్పుకోవాలి. రెండురకాల కారకులు -రెండు రకాల అనుభవాలూ! అంతే . విముక్తి అంటే పరమానందస్థితినొందటం మీ ఉద్దేశంలో. కాని ద్వైతులమైన మేము, నిర్వేదమే విముక్తి అంటాం. కేవలం ఆనందమే అయితే ఎప్పుడైనా దుఃఖం తారసిల్లవచ్చును కదా. ప్రకృతిలో రెండూ కలిసే ఉంటాయి కదా!" అన్నాడు.

సాధికారమైన సమాధానమిచ్చారు ఆచార్యులవారు "ద్వంద్వాలు- అంటేసుఖదుఃఖాలు, శీతోష్ణాలు, వంటి అనుభవాలు మనస్సు వల్ల కల్పింపబడేవే. జీవాత్మను అవి ఏ విధంగానూ ప్రభావితం చేయలేవు. అందువల్ల వాటికి నిజమైన ఉనికి లేదు. ఆత్మ ధరించే పై తొడుగులకే, అంటే రాజుశరీరమూ, బిచ్చగాని శరీరమూ, చోరుని శరీరమూ, వంటి వాటికే అవి వర్తిస్తాయి. కారకుడన్న భావం కూడ వీటికే వర్తిస్తుంది. శుద్ధచైతన్యానికి కార్యకారణ భేదం లేదు. మీరు చెప్పే సుఖదుఃఖాలు ఇంద్రియాలకి సంబంధించినవి. అద్వైతికి సంతోషమంటే బ్రహ్మానందమే. సంస్థితమవటమే ఆ ఆనందం. అది ఏ బాహిరపరిస్థితి మీదా ఆధారపడి ఉండదు. ఏ పరిస్థితీ దానిని ప్రభావితం చేయదు."

నీలకంఠుని వాదనా పటిమగాని, ధర్మశాస్త్ర పరిజ్ఞానం గాని ఆచార్యులవారు పరమసత్యం గురించి చెప్పిన తీరు ముందు తాళలేదు. గొప్ప విద్వాంసుడవటం వల్ల నీలకంఠుడు ఆచార్యులవారి వాదంలోని బలాన్ని గ్రహించగలిగాడు.

దీనికంతా కారకుడైన మా మిత్రుడు అందరికన్నా ఎక్కువ సంతోషించాడు!.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

27

సత్యం గురించిన అపోహలు

ద్వైతవాదులు ఆచార్యులవారితో వాగ్వివాదాలకి దిగుతూండేవారు. కాని ఒకోసారి ఆచార్యుల వారే ప్రసిద్ధులైన ద్వైత విద్వాంసులను మార్చ్‌కొనాలని ఉబలాటపడేవారు – కొన్నికొన్ని ప్రదేశాలను సందర్శించటం కూడా ఈ కారణం వల్లనే జరిగేది.

సిప్రానదీ తీరాన ఉన్న ఉజ్జయినీ నగరాన్ని చేరుకొన్నాం. ఇక్కడ మహాకాలరూపుడుగా పరమశివుడు వెలిశాడు. కొంత విశ్రమించిన తరువాత ఆచార్యులవారు నాతో అన్నారు : "పద్మపాదా, ఇక్కడ చాలా ప్రఖ్యాతుడయిన పండితున్నాడు. అతని పేరు భట్టభాస్కరుడు, అతడు బాగా చదువుకొన్నవాడు, చాలా పెద్దశిష్యగణమున్నవాడు. వెళ్ళి ఆయన్ని కలిసికొని, నేను ఊళ్లో ఉన్నాననీ, వారి వీలుని బట్టినన్ను కలిసికోవచ్చనీచెప్పిరా."

ఆచార్యులవారి మెప్పుపొందిన ఈ విద్వాంసుని గురించి వినటం నా కాశ్చర్యం వేసింది. అయినా ఆచార్యులవారి అంతస్థుకు సరితూగ గలవారెక్కడా ఉండరని కూడా అనుకొన్నాను. కాబట్టి నేను ఇచ్చిన సందేశంలో కొంత మాట మార్పు జరిగింది. "నన్ను పద్మపాదుడంటారు.పరమగురువులైన శంకరాచార్యులవారి శిష్యుణ్ణి. మీరు వారి గురించి వినేయుంటారు. అద్వైత సిద్ధాంతాన్ని కాదన్నవారి ననేకమందిని ఆయన వాదనలో ఓడించారు. తన బ్రహ్మసూత్రాల భాష్యంలో అనేక వాదనలని ఆయన ఖండించారు. వీటిలో మీ వాదనలు కూడా ఉన్నాయి. అవన్నీ హాస్యాస్పదమైనవని నిరూపించారు. మిమ్మల్ని స్వయంగా కలిసికోవాలని అనుకొంటున్నారు. అదైనా, మీరు మీ వితండ వాదాన్ని విడిచి , ఆయనకు పాదాక్రాంతం కాకపోతేనే" అన్నాను.

నా సందేశానికీ, అది నేను పలికిన తీరుకీ, భాస్కరుడు కోపగించుకున్నాడు, సహజంగానే. 'ఏమిటీ? మీ ఆచార్యుడు నా వాదనలు ఖండించాడా? తామరతూండ్ల

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri
మధ్య తిరిగే హంసవు. నీ ప్రశ్నకు సమాధానం చెప్పలేనంగాస్తానని ఆయనకు తెలియదేమో! కపిలుడు, కనాదుడు వంటి మహామహులనే తప్పు పట్టాను. మీ గురువు ఏ పాటి. నాముందు మీ గురువు ఎంత చిన్నవాడో నిరూపిస్తాను" అన్నాడు.

నేను "భట్టార్యా, మీరు తామరతూండ్లమధ్య హంసే కావచ్చు, కాని మా గురువుగారు సాక్షాత్తూ శ్రీ మహావిష్ణుని వాహనమైన గరుడుడే. ప్రతివాదులనే చిన్న చిన్న గుట్టలను తొలిచే ఉలివంటి వారేమో మీరు, మా గురువుగారు మేరు సమానులు, వజ్రం వంటివారు. అయినా, ఈ మాటలన్నీ ఎందుకు? మా గురువుగారి చేతిలో చిత్తుగా ఓడిపోవటానికి సిద్ధమవటం శ్రేయస్కరం మీకు" అన్నాను.

నేను గురువుగారి వద్దకు తిరిగివచ్చాను. నా వెనువెంటనే భట్టారకుడూ వచ్చాడు. ఆయనని సాదరంగా గురుపుగారు ఆహ్వానించటం నాకు కొంత ఇబ్బంది కలిగించింది. ఆచార్యుల వారి సమ్మోహనాశక్తికి వశుడై, భట్టారకుడు కొంత మెత్తబడ్డాడు. కాని అద్వైత సిద్ధాంతాధిక్యతను అంగీకరించటానికి ఏ మాత్రమూ ఇష్టంలేక , తనవాదనని మొదలుపెట్టాడు.

"వ్యక్తికీ, భగవంతునికీ భేదమున్నదన్న భావానికి కారణం మాయేనంటారు మీరు. అయితే ఈ మాయ ఎక్కడ్నుంచి వస్తుంది? అది ఈ రెంటిలో ఏదో ఒకదాని నుండి ఉద్భవించాలి కదా, అట్లా అయినప్పుడు, రెంటికీ భేదమున్నదని తెలుస్తూనే ఉన్నది కదా? ఏమంటారు?"

"కాదు. మాయ అన్నది శుద్ధ చైతన్యముపైనే ఆధారపడి ఉంది - భగవంతుని పైన గాని, వ్యక్తిపైనగాని కాదు. దర్పణంలో ఒక వస్తువు యొక్క ప్రతిబింబం వంటిది. ప్రతిబింబం కంటె ముందు వస్తువుంటుంది. మాయ శుద్ధ చైతన్యంయొక్క ప్రతిబింబమ. భగవంతుడూ, వ్యక్తీ కూడా శుద్ధ చైతన్యం యొక్క ఈ లక్షణం కలవారే. కాని తాత్కాలికంగా ఆ సంబంధాన్ని విస్మరించిన వారవుతారు. ఈ కారణం వల్లనే భగవంతునికీ వ్యక్తికీ తేడా ఉన్నట్టు పైకి కనబడుతుంది. జగన్నాటకంలో ఎవరి పాత్రను వారు ధరిస్తున్నట్లని పిస్తుంది. రెండూ ఒకే స్థానం నుండి ఉత్పన్నమవటం వల్ల, నిజానికి వాటిలో తేడా ఉండటమెట్లా సాధ్యం?"

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri
"అచేతనమైన మాయ శుద్ధ చైతన్యంలో ఎలా ఉంటుంది?" అది, "నేను అజ్ఞానిని" అనే వ్యక్తి లోనే ఉండాలి" అన్నాడు భాస్కరుడు.

"మనమట్లా అనుకోవటానికి వీలులేదు. ఆ వ్యక్తే "నాకు నా నిజతత్వం తెలిసింది." అనికూడా అనవచ్చుకదా" అన్నారు గురువుగారు.

"మాయ జడపదార్థమైన మనస్సుపై ఆధారపడటం వల్ల, మనిషిలో అజ్ఞాన భావాన్ని కలిగిస్తుంది."

"కాని మనస్సే మాయవల్ల కలుగుతుంది. రెండూ జడపదార్థాలే. అంతేకాదు, గాఢ నిద్రలో మనస్సు పనిచేయదు, కాని మాయ ఎప్పుడూ ఉంటుంది."

"దీనిని నేను ఒప్పుకోను. గాఢనిద్రలో మాయ ఉండదని శాస్త్రం" అన్నాడు భాస్కరుడు.

"కానేకాదు, శాస్త్రప్రకారం 'మాయ' ఉంటుంది. ఎటొచ్చీ గాఢనిద్రలో దాని ఉనికి తెలియదు. దేని గురించైనా ఎరుక ఉండాలంటే, ఆ పదార్థమంటూ ఉండాలి కదా".

"మాయ శుద్ధచైతన్యంలో ఉండేదయితే, అది శాశ్వతస్థితా? అది శాశ్వత స్థితి అని నేననుకోను. ఒకేసారి చేతనస్థితీ, అపస్మారకస్థితీ ఉండలేవు కదా. పోనీ, తాత్కాలిక స్థితే అయితే, శుద్ధచైతన్యం నుండి ఎట్లా వెలికి తీయబడుతుంది? అసలు అట్లా తీయటం సాధ్యమేనా? అట్లా తొలిగించటం సాధ్యమేనని బ్రహ్మజ్ఞానం పొందిన వారి వల్ల తెలుస్తుంది. అందువల్ల అవిద్య అన్నది శాశ్వతమూ, కాదు తాత్కాలికమూ కాదు. దానికీ చైతన్యానికీ ఏ సంబంధమూలేదు. ఇకపోతే, తేల్చవలసిన ప్రశ్న ఇదే, "ప్రపంచాన్ని ఎట్లా అవగాహన చేసుకుంటా"మని. దానికి నా సమాధానం "మిథ్యావలోకనం వల్ల" నని"

వెంటనే ఆచార్యుల వారన్నారు "ఈ మిథ్యావలోకనం అంటే ఏమిటి? "నేను మనిషిని" అన్నది భ్రమ. "నేనే పరబ్రహ్మను" అన్నది సరియైన జ్ఞానం."

"మీరు ప్రతిపాదించిన "ఏకత్వంలో భిన్నత్వ"మనే సిద్ధాంతం చెప్పేది అదికాదే. మీ సిద్ధాంతం ప్రకారం అన్ని అవలోకనాలూ సరియైనవే. అన్నిటిలోనూ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri
ఏకత్వమూ, భిన్నత్వమూ ఉండటంవల్ల" అంటూ భట్టారకుడు ఇంకా సాగదీశాడు, "ఇది సత్యం కాజాలదు. ఒక అవగాహన సరియైనది అని తెలిసినప్పుడు, అంతకు ముందుండిన అవగాహన భ్రమ అని వదిలివేయబడుతుంది. "బ్రహ్మాస్మి" అన్న అవగాహన సరియైనదని అనుభవం కాగానే, "నేను మనిషిని" అన్న పూర్వపు అవగాహన వదిలివేయబడుతుంది."

ఆచార్యులవారు చిరునవ్వు నవ్వి, "కాస్త ఆగండి, ఏకత్వమూ, భిన్నత్వమూ ఎల్లవేళలా ఉంటే, వ్యక్తి తానే పరబ్రహ్మమన్నా, తానొక మనిషినన్నా – సత్యాలే అయి ఉండాలి. మొదట కలిగిన తప్పుటవగాహనని, తరువాత కలిగినది కొట్టివేస్తుందని మీరనటంలోనే, మీరు మాతో ఏకీభవిస్తున్నారని తెలుస్తోంది."

"ఇది అన్నిటికీ వర్తించదు. భిన్నత్వంలో ఏకత్వమన్నది కొన్ని జతలకే. అంటే, పూర్ణము – అంశము, కారణము – కార్యము వాటి సందర్భంలోనే చెప్పుతాము"

"సరే, పూర్ణము– అంశము అన్న సంబంధాన్నే తీసుకుందాం. దీనిప్రకారం దేహము – ఆత్మ రెండూ సత్యమే. అటువంటప్పుడు "నేను దేహాన్ని" అన్న భావం ఎప్పటికీ పోదు"

ఎంతో చిత్తశుద్ధితో భట్టారకుడడిగాడు "చైతన్యస్థితమైన మాయని జయించటమెట్లా"గని.

ఆతని సందేహనివృత్తి చేస్తూ ఆచార్యులవారన్నారు. "మాయ చైతన్యంలో పాతుకుపోయిందనటం సరికాదు. అది ఒక ప్రతిబింబం మాత్రమే. జ్ఞానం వల్ల, పరివర్తనలేని మానసికస్థితిపై చింతనవల్లా, దాని రూపుమాపవచ్చు. చైతన్యమొక్కటే సత్యం. చైతన్య జనితమే అయినా మాయ సత్యం కాదు. అందువల్లనే "బ్రహ్మాస్మి" అన్న వాక్యం సత్యం. కాని "నేను మనిషిని" అన్నప్పుడు దానికి మూలాధారం అవిద్య, అందువల్ల అది సత్యం కాదు."

ద్వైతసిద్ధాంతంపై ఆధారపడ్డ తన దృక్పథంలోని లోపాన్ని గ్రహించాడు భట్టారకుడు. తాను కూడ ఆచార్యులవారి శిష్యుడుకాగోరి తన భాష్యాన్ని ధ్వంసం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చేశాడు.

* * *

ఆచార్యుల వారికీ, భట్టారకునికీ జరిగే వాగ్వివాదాన్ని తిలకిస్తున్న సభ్యులలో తాను సర్వజ్ఞుణ్ణి అన్న భావం కల ఒక జైనమతస్థుడు కూడ ఉన్నాడు. ఆచార్యుల వారు లేవనెత్తిన వాదాలన్నిటికీ తన వద్ద సమాధానాలున్నాయని అతని తలంపు. అందువల్ల వాదానికి దిగాడు.

"జైనుల దృష్టిలో సత్యం సప్తాంశసమన్వితం – అంటే ఆత్మ – అచేతనవస్తుజాలము, శరీరాకర్షణ, ఇంద్రియనిగ్రహము, తపస్సు, బంధము, విముక్తి కలది. ఈ సత్యాన్ని ఎందుకంగీకరించరు?"

ఆచార్యుల వారి ఓర్మి అతి ప్రగాఢం. ఎదరి వాదనలు సమర్థనీయాలు కావని సూటిగా చెప్పగలిగినా, అట్లా చేయక , వారితో వాదనకు దిగి, వారిని ఒప్పించేవారు. ఇప్పుడూ అట్లాగే చేశారు. జైన స్థాపకుడైన వర్ధమానుడు కూడ సిద్ధార్థుని ఫలానే గొప్ప ముని అని అంటూ , ఆ గురువు చెప్పిన దానిని అపార్థం చేసుకున్న శిష్యులతోనే చిక్కంతా అన్నారు. ఆ జైనుడిని ఆచార్యుల వారడిగారు. "మీమతంలో జీవాత్మప్రకృతి ఏమిటి."

"జీవాత్మ తాను ఆక్రమించే దేహమంత ఉంటుంది. అది ఎనిమిది రకాల కర్మల అధీనంలో ఉంటుంది. అవి–"

"కర్మలమాట అట్లా ఉంచుదాం. జీవాత్మ తాను ఆక్రమించే దేహమంత ఉంటుందన్నారు కదా – అంటే ఏనుగు జీవాత్మ, దోమ జీవాత్మ కంటె ఎంతో పెద్దదయి ఉంటుందన్నమాట. అంతేకాకుండా దేహం పెరుగుతున్న కొద్దీ పెరుగుతూ, తరుగుతున్నకొద్దీ తరుగుతూ ఉంటుందన్నమాట."

"అవును"

"అయితే మీరు చెప్పేదిజీవాత్మ గురించి కాదు. భౌతిక దేహం గురించి. ఆత్మకి రూపాంతరమంటూ ఏమీ లేదు. మృతి అంటూ కూడా ఏమీ లేదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri
దేనికైనా వృద్ధి క్షయాలుంటే దానికి నాశనం కూడా ఉండితీరుతుంది. అందుచేత, అది ఆత్మకాజాలదు. అదిసరే, ఆత్మ సచేతనమా, అచేతనమా?"

"ఆత్మ సచేతనమే. ఒక పెద్దకాయంలో ప్రవేశించాలంటే ఒకటి కన్న ఎక్కువ ఆత్మలు అందులో ప్రవేశిస్తాయి.

"సచేతనమయిన అనేక ఆత్మలు ఒకే దేహంలో ఇమడటం విడ్డూరంగా తోచ లేదా మీకు? అవి వేరు వేరు దిక్కులకు లాగుతూండవా?"

"అట్లాకానేకాదు. ఎన్నో గాట్లాలున్నరథం ఒకే దిక్కుకి వెళ్లటం లేదా?"

"మీరు సమన్వయకర్త అయిన సారథి మాట మరుస్తున్నారు. అనేక ఆత్మలున్న దేహానికి సమన్వయకర్త ఎవరు?" జైనుడికి తెలియలేదు. అయినా, ఈ విషయమతనికి ముందే ఎందుకు తట్టలేదో!

ఇంకొంచెం పడమరగా ద్వారకా నగరం, శ్రీకృష్ణుని స్వస్థలమున్నది. అక్కడ వాగ్వివాదాలలో చతురులైన వీరవైష్ణవులున్నారు. వారంతా తమ మతాన్ని ప్రదర్శించుకోవటానికా అన్నట్లు తులసిదళాలను చెవులలో పెట్టుకొంటారు. వారిని కూడ ఆచార్యులవారు ఓడించారు. వారి వాదనలు చాలావరకు వేదానుసారమే ఉంటాయి. కాని ఒక ముఖ్యమైన లోపం ఉంది. విష్ణులోకంలో లీనమయిపోయినా, తమ ఆత్మలకి ఇంకా ప్రత్యేకమైన ప్రతిపత్తి ఉన్నదనుకుంటారు వారు. అట్లా లేకపోతే, వారు తమ భక్తికి తగిన ఫలాలని అనుభవించలేమంటారు. ఈ వాదన ఎంత నిరర్థకమో ఆచార్యుల వారు చెప్పారు. బ్రహ్మానందం కన్నా తక్కువ దానితో ఎవరు సరిపెట్టుకుంటారు? వారికి స్వర్గసుఖాలూ, దేవతల సాంగత్యమే కావాలనుకుంటే, వారు సంపూర్ణంగా ఆత్మజ్ఞానం పొందలేదనమాట. కించిత్తైనా బంధభావముంటే, విముక్తి పొందలేదనమాటే.

* * *

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆచార్యులపై దుష్టమంత్ర ప్రయోగం

ఆచార్యుల వారు ఇప్పుడు తూర్పుదిక్కున కామరూపం వెళ్లారు. అక్కడి శక్తిస్వరూపిణి అయిన కామాఖ్యదేవాలయం ప్రసిద్ధం. మూఢ నమ్మకాలూ, పైశాచిక ప్రవృత్తికల శాక్తేయులైన తాంత్రికులకు కూడ ఆ ప్రదేశం ప్రసిద్ధమే.

నవగుప్తుడనే శాక్తేయుల నాయకుడిని ఆచార్యులవారు వాదనలో ఓడించారు. అతను వారిని చంపివేయాలనుకొన్నాడు. అట్లా చేస్తేనేగాని, తన మతశాఖ నిలిచే అవకాశం లేదని అనుకున్నాడు. వెనుక శ్రీశైలంలో క్రకచుడూ ఇట్లాగే అనుకున్నాడు. తన మంత్ర శక్తులను వినియోగించి లక్ష్యాన్ని సాధిద్దామనుకున్నాడు. తనకి ఏ తంత్రం ఉపయోగిస్తుందో కూడ తెలుసుకున్నాడు. "అభిచారి" అనే దుష్టమంత్రాన్ని ఉపయోగించి ఆచార్యులవారికి అతి బాధాకరమైన భగందర వ్యాధి కలిగించాడు.

వ్యాధి తీవ్రత రోజురోజుకీ ఎక్కువ అవుతూనే ఉంది. ఆయన ఈ మాట ఎత్తకున్నా, ఆయన రోజురోజుకీ క్షీణిస్తున్నట్టూ ఆహారం తగ్గించివేస్తున్నట్టూ గమనించాం. ఆయన బట్టలను ఉతుకుతున్నప్పుడు తోటకుడు వాటికి గల మరకలను చూచాడు. ఆ వ్యాధి అంటే భయం కలిగిందే కాని, ఏమి చేయాలో తోచలేదు మాకు. ఆచార్యులవారినే అడుగుదామనుకొన్నాం.

"అయ్యా, మీరు గుర్తించారో లేదో రోజురోజుకీ మీరు నీరసించిపోతున్నారు. మీ శిష్యులందరికీ తీవ్రమైన ఆందోళన కలుగుతోంది. మీ జీవనాడులను పట్టి బాధిస్తున్న జబ్బు ఏదో ఉంది. దాని విషయమేమైనా చేయండి. మీకు మీ శరీరంపై ఆసక్తి లేకపోయినా, మీ శిష్యులమైన మాకు, మీరు స్వస్థతతో ఉండటమవసరం. దేశంలో ఎటువంటి వ్యాధినైనా గుర్తించి నయం చేయగల వైద్యులెందరో ఉన్నారు. వాళ్లని పిలచి మీకు వైద్యం చేయించటానికి మాకు అనుమతి నీయండి. మా అందరికీ మీరే దిక్కు. మీ దివ్యమంగళ విగ్రహం చూడకుండా ఉండలేం".

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మేమనుకున్నట్లే, వారికి ఆరోగ్యం గురించి చింతేలేదు. "వ్యాధులు పురాకృతకర్మ ఫలితాలు. కర్మక్షీణించగానే వ్యాధికూడా పోతుంది. వాటి గురించి తాపత్రయ పడటమనవసరం. తాపత్రయపడినంత మాత్రాన వ్యాధి నయం కాదుకదా. నాకే వైద్యుని చికిత్సలోనూ నమ్మకం లేదు. నాకేమీ ఇబ్బంది లేదు" అన్నారు.

"మీకు ఈ శరీరాన్ని నిలుపుకోవాలని ఆసక్తి ఏమాత్రమూ లేదని మాకు తెలుసు. కాని మీరు మందుపుచ్చుకోవాలి. మేమే కాదు, యావత్ప్రపంచమూ మీపైన ఆధారపడి యుంది."

ఆచార్యులవారు మౌనం వహించారు. వారి మౌనమే అంగీకారమని, ఎంతో ప్రయాసపడి పొరుగురాజ్యంలో ఉన్న ఇద్దరు వైద్యులను వెదకిపట్టుకొన్నాము. వారు తమకి ముట్టవలసిన పైకాన్ని ముందుగానే అడిగి తీసుకొన్నారు. దీనికై మేమొక వ్యాపారస్థుడి సహాయం తీసికోవలసి వచ్చింది. వారు ఆచార్యులవారిని పరీక్షించి , తమలో తాము సంప్రదించుకొని ఏవేవో మందులు వాడారు.కాని ఏ మాత్రమూ లాభంలేకపోయింది. వారెంతో శ్రమపడటం చూచి ఆచార్యులవారు, "వ్యాధిగ్రస్తునికి ఔషధం గంగాజలం వంటిదనీ, వైద్యుడు నారాయణుని వంటివాడనీ మననమ్మకం. కాని నా విషయంలో, నా కర్మ బలీయమవటం వల్ల మీ లేపనములేవీ పనిచేయటం లేదు. ఇది మీసామర్థ్యలోపంవల్ల కాదు. మీరు చింతించకండి. మీరు మీ కుటుంబాలని విడిచి చాలా రోజులైంది. వారు ఎదురుచూస్తూంటారు పైగా, మీరిక్కడ ఉండటం వల్ల మీ దేశరాజుకు మీ ఉపచారాలు కరువైనాయి. మీరు తిరిగి వెళ్లి వారందరినీ సంతుష్టలను చేయండి. ఇక నా సంగతంటారా, నేనీ బాధని మరికొన్నాళ్లు అనుభవించాల్సిందే."

ఆ వైద్యులకు అహంకారం తగ్గింది. వ్యాధిని కుదర్చకపోయినా, డబ్బు తీసికొన్నామే నని బాధ కూడా కలిగింది. అయిష్టంగానే, వారు తిరిగి వెళ్లారు. ఇంకా కొన్ని రోజులు గడిచాయి. ఆచార్యుల వారి పరిస్థితిలో మార్పేమీ రాలేదు. పైగా అధ్వాన్నమయింది. ఉత్సుకతతో, మా అందరి ప్రోద్బలంతో, వ్యాధికి కారణమేమిటో తెలుసుకోవటానికి ఆచార్యులవారంగీకరించారు. దేవాలయ ఆవరణలో ఒకమూల

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri
ధ్యానం చేస్తూ కూర్చున్నారు. ఒక అరగంట తరువాత తిరిగి వచ్చి నవ్వుతూ నవగుప్తుడు ప్రయోగించిన దుష్టమంత్రాలే కారణమనీ దానికి మందులేదనీ చెప్పారు. అందువల్లనే ఆ వైద్యులు తనకేమీ ఉపయోగించలేదన్నారు.

ఏ మాత్రమూ చలించకుండా ఆచార్యులవారు చెప్పిన మాటలకు నాకెంతో కోపం వచ్చింది. నా ఒళ్లంతా వేడెక్కిపోయింది. ఈ శాక్తేయులనందరినీ నాశనం చేసేయాలనిపించింది. మా గురువుగారి కింత అపకారం చేయటానికి ఎంత సాహసం! అసలు ఈ తాంత్రికులను భూమిపై నిలువనీయరాదు! ఈ నవగుప్తుని ద్రోహం నుండి ఆచార్యుని ఎట్లా కాపాడాలి? నృసింహమూర్తిని ఆవాహిస్తేనో. తక్షణమే వైరిని తుదముట్టించటానికి అది ఉపయోగిస్తుంది. కాని ఈ నవగుప్తని విషయంలో నా ఆలోచన వేరు. మా ఆచార్యుల వారి కన్నా పదిరెట్లు ఎక్కువగా, దీర్ఘకాలం అదేవ్యాధితో అతను బాధపడాలి, ఆ బాధతో గిలగిలా కొట్టుకుచావాలి. నేను చేయబోయే పని ఆచార్యుల వారికి మాత్రం తెలియకూడదు. తెలిస్తే వారు నన్ను వారిస్తారు. అర్ధరాత్రి వేళ మిత్రులనుండి కొంత దూరంగా వెళ్ళి కూర్చుని ప్రణవ మంత్రాన్ని – నవగుప్తుడు నాశనమయి పోవాలనే లక్ష్యంతో జపించాను. ఆ ప్రణవ మంత్రమే నిష్కామంగా జపిస్తే జ్ఞానాన్నీ పరమశాంతినీ ప్రసాదిస్తుంది. సాధారణ మానవులకు పూర్తిగా అర్థంకాదు. శబ్దం యొక్క మహిమ.

వ్యాధి ఆచార్యులవారి శరీరాన్ని విడిచి, ఆ శాక్తేయుణ్ణి పట్టుకొంది. అంతటితో నవగుప్తుని పని సరి.

* * *

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

29

సర్వజ్ఞతా పీఠాన్ని ఆచార్యులవారధిరోహించటం

నవగుప్తుని మంత్రజాలం నుండి బయటపడ్డ కొన్ని రోజుల తరువాత నీరు ఇంకిన ఒక నది నడుమ ఆచార్యుల వారు ధ్యానమగ్నమై కూర్చున్నారు. ఇంద్రియాలను ఉపసంహరించి, సృష్టితో ఏకమైపోయే చైతన్యస్థితిని అందుకొన్నారు. తాను ప్రచారం చేస్తున్న 'సత్యాన్ని' అనుభవంలోకి తెచ్చుకొన్నారు. ఆ సత్యాన్ని గురించి వారు తమ గురువైన గోవిందపాదుని ముఖతః తెలుసుకొన్నారు. ఆ సత్యం గురించే వారు గౌడపాదుని మండూక్య ఉపనషద్వ్యాఖ్యానంలో చదివారు. దానిపై టీక వ్రాశారు. ఆ గౌడపాద మహాయోగిని వారు స్మరిస్తూండగా ఆ మహనీయుడే ఆయనిక దర్శనమిచ్చి ఇట్లా అన్నారు.

"శంకరా – నా శిష్యుడు గోవిందపాదుడు నీకు ఆత్మజ్ఞానం కలిగించాడు. దానిని సద్వినియోగం చేసి , ఇతర సిద్ధాంతాలలోని దోషాలను బయటపెట్టావు. నాకెంతో సంతోషం కలిగింది."

ఆచార్యులవారు గురువులకు గురువైన ఆ యోగి దయకు ఆనందభరితులై "మహనీయా! నాకేమాత్రం పాండిత్యమున్నా అది మీ కృపచే , మాగురువుగారి కృపచే కలిగినదే. గురుకృప కలిగిన వానికి అసాధ్యమంటూ ఏమీ లేదు. కొద్దికాలంలోనే మూగవాడు చక్కగా మాట్లాడ గలుగుతాడు, కుంటివాడు కొండనెక్కగలుగుతాడు, మూఢుడు వేదపండితుడవుతాడు. శుద్ధచైతన్యస్వరూపమైన తమరిని దర్శించగలగటం నా భాగ్యం."

"నాయనా, నా కృతిపై నీవు వ్రాసిన భాష్యం గురించి నా శిష్యుడు గోవిందపాదుడు చెప్పాడు. నీ వింకా ఏమి చేశావో వివరంగా తెలుసుకోవాలని ఉంది. రాగమంటూ నాకేమీ లేకపోయినా, నీ సాంగత్యం నాకెంతో సంతోషాన్ని కలిగిస్తోంది".

అతి వినయంతో వారికి మ్రొక్కి, ఆచార్యులవారు తన రచనను ఆయనకు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri
వినిపింపసాగారు. తన కృతిలోని, ప్రాథమిక సూత్రాలను ఆచార్యులవారు విశ్లేషించిన తీరుని విని, తాను కూడ సరిగ్గా అట్లాగే చేసియుండేవాడినని, సంతోషించారు గౌడపాదులు. ఆచార్యులవారిని ఏదైన వరం కోరుకొమ్మన్నారు, గౌడపాదులు. దానికి వీరు "ఋషిపుంగవా, మీ కృపకే నన్ను పాత్రుణ్ణి చేశారు అంతకంటె వరమెందుకు"? అన్నారు. దానికి గౌడపాదులు సంతోషించి వీరిని ఆశీర్వదించి, అంతర్ధానమయ్యారు.

ఈ ఉదంతాన్ని ఎంతో ఉత్కంఠతతో మాకు వివరించారు ఆచార్యుల వారు.

* * *

ఆ మర్నాడు మేమంతా గురువుగారి చుట్టూ చేరి, దేశంలోని ప్రసిద్ధ విద్యాకేంద్రాలగురించి మాట్లాడుకొంటున్నాం. అన్నిటి కంటె ఉత్తమమైనది కాశి అని కొందరంటే, దక్షిణాన కంచి అని మరికొందరు, ఇంకాకొందరు కాశ్మీరమంటే, మరికొందరు తక్షశిల అనీ అంటున్నారు. ఈ చర్చలో, కాశ్మీరంలోని శ్రీనగరానికి సమీపాన శారదాపీఠమన్న ప్రసిద్ధమైన సరస్వతీనిలయమొకటి ఉన్నదన్నారెవరో. అక్కడ శారదాదేవికి అంకితమైన దేవాలయమొకటి ఉంది. ఆ ఆలయానికి నాలుగువైపులా ముఖద్వారాలున్నాయి. ప్రతిముఖద్వారమూ, మరికొన్ని ద్వారాలకూ, అవి ఒక పెద్దమంటపానికి దారినిస్తాయి. ఈ మంటపంలో కొన్ని వేలమంది కూర్చోవటానికి వీలుంటుంది. ఆ మంటపం మధ్యలో పాలరాతితో చెక్కబడి, వజ్రాలూ వైడూర్యాలూ పొదగబడిన సింహాసనమొకటుంది. ఆ రత్నాల కాంతి, మంటపమంతా వ్యాపించేది, దీనిని సర్వజ్ఞుని సింహాసనమంటారు. అన్ని విద్యలలోనూ ప్రవీణుడైన వానికే దానిపై కూర్చునే అర్హత ఉంది. ఆ సింహసనంపై కూర్చోవటం ఎంతో గౌరవప్రదం. ఏ కొద్దిమందో ఆ సింహాసనాన్ని అధిరోహించటానికి సాహసించేవారు. ఆ వచ్చిన వారిని అక్కడ ఉండే వందలాది పండితులు అనేక విధాల పరీక్షించేవారు. అందుచే కొద్దిమందికే ఆ సింహాసనమెక్కే అవకాశం దొరికేది. సింహాసనమెక్కాలని ఆశించేవాడు దేశంలో తాను ఏ ప్రాంతానికి చెందిన వాడో, దాని బట్టి ఉత్తర, దక్షిణ, పశ్చిమ, పూర్వ ముఖద్వారాలలో ఏదో ఒక దాని ద్వారా ప్రవేశించాలి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అప్పటివరకూ దక్షిణ ప్రాంతానికి చెందిన పండితుడెవ్వడూ ఆ సింహాసనాన్ని అధిరోహించే ప్రయత్నమే చేయలేదు. ఆచార్యులవారి సర్వజ్ఞతని లోకానికి వెల్లడి చేయవలసిన అవసరముందనిపించింది మాకు. వారిని ముక్తకంఠంతో, "అయ్యా మీరు దక్షిణ ముఖద్వారం ద్వారా వెళ్లి ఆ సింహాసనాన్ని ఎక్కాలి. దీనివల్ల రెండుప్రయోజనాలున్నాయి. లోకానికి మీరు సర్వజ్ఞులనే కాక దక్షిణ ప్రాంతం నుండి కూడ సర్వజ్ఞులు వచ్చారని తెలుస్తుంది. అంతేకాదు, మీరు ఆ సింహాసనాన్ని అధిరోహించటమంటే, అద్వైత సిద్ధాంతానికే పట్టంకట్టినట్లూ పరమసత్యమదే అని ఒప్పుకొన్నట్లూను. మా కోరికను మన్నించండి" అని వేడుకొన్నాం.

సర్వజ్ఞతా సూచకమైన ఆ సింహాసనం గురించి ఆచార్యులవారు విన్నా, దానిని అధిరోహించటానికి ఏ ఉత్సాహమూ చూపలేదు. వాదనలో సిద్ధహస్తులే అయినా, ఆధ్యాత్మిక విషయాలలో వాదన నిష్ప్రయోజనమని ఎరిగిన వారాయన. అంతేకాక, అప్పటికే ఎందరో వైరిమతస్థులను ఓడించి, వేదధర్మాన్ని ప్రతిష్టించారు. తాను సర్వజ్ఞుడనని నిరూపించుకోవలసిన అవసరమేమీ లేదాయనకు. కాని మా ప్రోద్బలం వల్ల కాశ్మీరానికి ప్రయాణంకట్టవలసి వచ్చింది.

శారదాలయాన్ని మేము సమీపిస్తూండగా, మా పరిచారకులు నినాదాలు చేయనారంభించారు. "ఆచార్యునకుజై! ప్రతివాదభయంకరునకు జయము! ద్వైత మతావలంబ మత్త గజముల పాలిట అద్వైతమతావలంబ కేసరికిదారి విడవండి! సర్వజ్ఞతా సింహాసనాన్ని అధిరోహించటానికి వచ్చిన ఆచార్యునకు దారివిడవండి!" అంటూ.

ఆచార్యులవారు దక్షిణ ముఖద్వారాన్ని సమీపించిలోపలికి వెళ్లటానికి సిద్ధమయినప్పుడు కొందరు పండితులు వారినడ్డగించి, "కీర్తికాముడవై లోనికి ప్రవేశించటానికి అంత తొందరపడకు! సర్వజ్ఞుడవని నిరూపించుకొన్న తరువాతే నీకు ప్రవేశం." అన్నారు. ఆచార్యులవారు. అక్కడి నిబంధనలకు కట్టుబడుతాననీ, అక్కడి ప్రవీణుల ప్రశ్నలకు సమాధానాలిస్తాననీ అన్నారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri
కణాదుని పరమాణు సిద్ధాంతాలను అనుసరించే ఒక పండితుడు వచ్చి "పరమాణువులుకలసి సూక్ష్మమైన కణంగా తయారవుతాయి. సర్వజ్ఞుడనని చెప్పుకుంటున్నావే, వాటి కలయికకు కారణమేమిటో చెప్పు" అన్నాడు.

ఆచార్యులవారు వెంటనే, "ఆ పరమాణువుల సహజ లక్షణమే ఆ కలయికను కలిగిస్తుంది" అని సమాధానమిచ్చారు.

తరువాతి ద్వారం వద్ద ఒక దురహంకారుడైన తర్క విద్వాంసుడు తారసిల్లి "నీ సర్వజ్ఞత బూటకమే కాకపోతే, మోక్షానికి సంబంధించినంత వరకూ గౌతముని తర్కానికీ కణాదుని తర్కానికీ గల తేడా ఏమిటో చెప్పు" అన్నాడు.

"కణాదుని దృష్టిలో మోక్షస్థితికి ఏ లక్షణాలూ ఉండవు. అది అంతరిక్షం వంటిది. గౌతముని దృష్టిలో అది ఆనందమయము, సజీవమూను. ఇద్దరూ భగవంతుని సృష్టికర్తగా ఒప్పుకొంటారు కాని వర్గీకరణలో కణాదుడు ఏడింటిని గుర్తిస్తే గౌతముడు పదమాడింటిని గుర్తించారు". తార్కికుడు సంతృప్తినొందాడు.

ఆ తరువాతి ద్వారం వద్ద ఒక సాంఖ్యసిద్ధాంతి వేచి యున్నాడు, ఆచార్యుల వారి కొరకు. "ప్రకృతి ఒక వివేకిపై ఆధారపడిఉందా? లేదా?' అని అడిగాడు. ఇది పాతప్రశ్నే. "మూడుగుణాలు కలిగి, విశ్వమే రూపంగాకల ప్రకృతి ఏ వివేకిపైనా ఆధారపడిలేదు, సాంఖ్య సిద్ధాంత ప్రకారం. కాని, అది సృష్టికర్తపై ఆధారపడి ఉందనిమా మతం" అన్నారు.

ఇక బౌద్ధులు అడిగారు : "స్థూల ప్రపంచం కల్ల" అనే మా వాదానికీ మీ తత్వానికీ బేధమేమిటి?"

"మీరు చైతన్యాన్ని తాత్కాలికమంటారు. కాని మేము అది శాశ్వతము, అచ్యుతము, అభిన్నమూ అంటాము"

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బౌద్ధుడు మరొక ప్రశ్న వేశాడు. "వాస్తవానికి ప్రబంధించిన రెండు వాదాలలో భేదమేమిటి?"

"ఒక వాదం ప్రకారం హేతుబుద్ధి వల్లనే వస్తువులను గుర్తించగలుగుతాము, మరొకవాదం ప్రకారం, వాస్తవాన్ని గమనించటానికి కావలసింది కేవలం గ్రహణ శక్తే."

తరువాత జైనుడు తటస్థించాడు. "మా మతంలో "అస్తికాయం' అంటే మిటి?"

"జైనులు అయిదు అస్తికాయాలను, లేక వర్గాలను, గుర్తించారు. అవి దేహానికీ, పుణ్యానికీ, పాపానికీ, అంతరిక్షానికీ, ఆత్మకీ సంబంధించినవి" జైనమతం గురించి ఆచార్యుల వారికి గల విపుల పరిజ్ఞానానికి ఆశ్చర్యపోయాడతను. ఆఖరి వాడు జైమిని నిర్దేశించిన కర్మకాండను అనుసరించేవాడు, అతడడిగాడు "శబ్దము పదార్థమా లేక ఒక లక్షణమా" అని, "శబ్దం ప్రణవ స్వరూపమైనది, మీ మతం ప్రకారం సర్వవ్యాప్తమయిన పదార్థం."

చుట్టూ కలయజూచి, ఆచార్యులవారు గంభీరంగా అడిగారు. "ఇంకా ఏమైనా ప్రశ్నలున్నాయా" అని ఎవ్వరూ ముందుకు రాలేదు. నా చేయిని పట్టుకొని సింహాసనం వైపు నడిచారు. వారు దానిపై ఆసీనులవబోతూండగా, సింహాసనం వెనుక ఉన్న శారదాంబ ప్రతిమనుండి దివ్యగానం వినబడింది. ఒక వాణి కూడ విననయింది. "శంకరా – నీవూ అన్ని శాస్త్రాలనూ, అన్ని తత్త్వాలనూ క్షుణ్ణంగా అభ్యసించావని అందరినీ తృప్తి పరచావు. కాని ఈ ఆసనంలో కూర్చోబోయే పండితునకు మరొక అర్హతకూడ ఉండాలి. అట్టివాడు పరమపవిత్రమయిన జీవితం గడిపి ఉండాలి. అమరకమహారాజు దేహంలో ఉండగా నీవు కొంతకాలం స్త్రీల సాంగత్యంలో గడిపావు. నీవు ఆ అర్హత కలవాడిననే అనుకొంటున్నావా?"

ఆ వాణి దేవిదేనని గ్రహించారు ఆచార్యుల వారు. ఆ ప్రశ్నకు కూడ సమాధానమిచ్చారు. "తల్లీ శారదాంబా, నేను మరొక కాయంలో ఉండి చేసిన పని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri
నేను ఇప్పుడున్న శరీరం యొక్క ప్రస్తుతానికు ఏ మాత్రమూ భంగం కలిగించదు. నేను సుప్రసిద్ధమైన ఈ పీఠాన్ని అధిరోహించగోరేది ఈ శరీరంతోనే కదా. ఈ శరీరం పుట్టినప్పటినుండీ ఏ రకమైన ఉల్లంఘననూ చేయలేదు. అందువల్ల , మీరు చెప్పిన అర్హత కూడ నిస్సందేహంగా నాకున్నది." ఈ వివరణని అంగీకరించి, ఆ వాణి మెదలకుండింది.

సర్వజ్ఞతకి చిహ్నమైన ఆ పీఠంపై ఆచార్యులవారు కూర్చున్నారు. వారి శిష్యులలోను, ఇతర ప్రేక్షకులలోను ఆనందోత్సాహాలు వెల్లివిరాశాయి. పైనుండి పుష్పవృష్టి కురిసింది. ఆనాటి పుష్పవృష్టి ఫలితంగా చాలాదినాలవరకు దేవలోకం లోని అప్సరసల కేశాలంకరణకు పూవులే లేకపోయాయట!

* * *

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మరికొన్ని ప్రశ్నలకు సమాధానాలు

ఒకనాడు ఆచార్యులవారు, "ఇవాళ ప్రశ్నోత్తరాలకు వినియోగిద్దా" మన్నారు. ఎటువంటి ప్రశ్ననైనా వేయవచ్చని కూడా అన్నారు. వయస్సులో నాకన్నా సురేశ్వరుడే పెద్దవాడయినా, క్రొత్తగా వచ్చిన శిష్యులు మాత్రం తమ నాయకునిగ నా వంక చూచారు. మొదటి ప్రశ్నను నేనడిగాను.

"బ్రహ్మజ్ఞానం పొందటానికి ఒక మార్గం, మనమెవ్వరమో తెలుసుకోవట మన్నారు మీరు. నేనాపని చేయబోతే, నాకు వచ్చే సమాధానం నేను పద్మపాదుడననీ, ఏదో వంశజుడననీ, శంకరాచార్యుల వారి శిష్యుడననీను. అంతేకాక, నేను వేదాలను, శాస్త్రాలను చదువుకొన్నాననీ ఇతర లక్షణాలు కలవాడననీను. ఇటువంటి చింతన ఏ విధంగా ఉపయోగిస్తుంది చెప్పండి."

"పద్మపాదా, మీలో కొందరికి నీ ప్రశ్నకు సమాధానం తెలిసే ఉంటుంది. అయినా మన చర్చని ప్రారంభించటానికి మంచి ప్రశ్న అది. "నేను" అని నువ్వు అనేది నీ అంతరాత్మ కాదు. నీ మనస్సుతో ఇంద్రియాలతో కూడిన "అహం" దాని వల్లనే "నేను కర్తను" అన్న భావమేర్పడుతుంది. కార్యకారణాలకి సంబంధించిన జ్ఞానాన్ని సాపేక్షంగానే కలిగిస్తుంది, గాని,కేవలజ్ఞానాన్ని కాదు. షుషిప్తిలో ఉన్నప్పుడు ఈ జ్ఞానం మాయమవుతుంది."

"అయితే చింతననెట్లా చేయాలి, గురుదేవా!"

"పైకి కనబడే ఈ "నేను" గురించీ దాని ఉత్పత్తి గురించీ తీవ్రంగా ఆలోచించగా తేలేదేమిటంటే అసలైన "నేను" అంటే ఆత్మ అన్నది. కర్మకి, బుద్ధికీ, వివేకానికీ అతీతమయినదనీ, వీటన్నిటికే కాక ఇతర మానసికావస్థలకు, అంటే, మేల్కొని ఉండటం, నిదురించటం, షుషుప్త్యావస్థకు అదే మూలాధారమనీను. ఈ చింతననే ఇంకా కొనసాగిస్తే దృశ్యమానమైన జగత్తు యొక్క యునికి సాపేక్షమేననీ మేల్కొన్నప్పుడే ఉంటుందనీ తెలుస్తుంది. కాని నీ ఆత్మ, చైతన్యం, ఎల్లవేళలా ఉంటూనే ఉంటుంది."

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"అయితే ఈ ఆత్మవిచారం ముక్తిగా చేయటానికి ఇతర మార్గాలకంటే తేలికైన మార్గం వలె ఉన్నదే, అంతేనా?"

"ఒక విధంగా, అంతే. ముక్తికై ఆత్మవిచారంతో బాటు కొందరు తపస్సునీ, పూజనీ కర్మనీ కూడ ఆచరిస్తారు. ఆత్మవిచారం అన్నిటి కంటె సూటియైన పద్ధతి. కాని ఒక విషయం గుర్తుంచుకోవాలి. విముక్తి అన్నది ఏదో కొత్తస్థితి కాదు. అది ఎప్పుడు ఉండనే ఉంది. దానిని అనుభవసిద్ధం చేసుకోవటమే. అహం వెనుకకు వెళ్తున్న కొద్దీ, ఆత్మజ్ఞానం ముందుకు వస్తూంటుంది. అహం లేకపోవటమే, సత్యమంటే"

"ఈ ఆత్మ అన్నది శరీరం కాకూడదా?"

"షుషిప్తిలోనూ చనిపోయినప్పుడూ, దేహం లేదు. కాని ఆత్మ ఉంది. కళేబరముంది గాని ఆత్మ లేదు."

కొత్త శిష్యులు కూడా రంగంలోకి దిగి, అసందర్భములే అయినా, వారికి తోచిన ప్రశ్నలను వేయనారంభించారు.

"మృత్యువుని గురించి చెప్పండి గురువుగారూ"

"పుట్టుక మాదిరిగానే, చావుకూడా అతిసామాన్యమైన విషయం. నిజం చెప్పాలంటే ఎవ్వరూ పుట్టరూ, చావరూ. అసలు, ఈ చావుపుట్టుకలు దేహాన్ని ఆశ్రయించి యున్న అహానికి సంబంధించినవి. జ్ఞాని ఈ రెంటి పట్లా ఉపేక్షా భావం కలిగి ఉంటాడు. ఎవరైనా దేహానికే పరిమితం అనుకోవటం వల్లనే ఈ పుట్టుకా, చావూను. కాని ఈ ఆలోచనాధోరణిని ప్రక్కకు పెడితే శరీరం - ఏ శరీరమైనా సరే- లేనేలేదు. నీ నిజతత్త్వానికి చావూలేదు, పుట్టుకాలేదు. అది నిరంతరం. ఈ అహం అన్న తప్పు భావాన్ని తొలగించుకో".

"చనిపోయినప్పుడేమవుతుంది"

"వాక్కు మనస్సులోనూ, మనస్సు శ్వాసలోనూ, అంతర్ధానమై పోతాయి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri
శ్వాసభ్ంతుని, అంటే ఆత్మని, ఆశ్రయిస్తుంది. ఈ ఆత్మ, కర్మతో, దశాంగాలూ, మనస్సూ, బుద్దీలతో పరివేష్టింపబడి వేరొక దేహాన్ని కర్మానుసారం వెతుక్కుంటుంది"

"చనిపోయిన తరువాత ఏమౌతుంది? చనిపోయిన తరువాత ఎంతకాలానికి పునర్జన్మ కలుగుతుంది?"

"ఈ విషయాన్ని తెలుసుకోవాలని ఎందుచేత అడుగుతున్నావు? "అహం' ఎంత సత్యమో ఈ పరిజ్ఞానం కూడా అంతే. అసలుసత్యాన్ని ఇవేవీ మార్చలేవు. కర్మశేషానన్నుసరించి కొందరు వెంటనే మళ్లీజన్మనెత్తుతారు, మరికొందరు, ఆలస్యంగా. కొందరీభూతలంపై తిరిగి పుట్టరు, వేరొక తలంలో విముక్తి చెందుతారు. చాలా కొద్దిమందికి మాత్రమే ఇక్కడే వెంటనే విమోచనం కలుగుతుంది."

"అయితే, ఆచార్యా చావంటే భయపడనవసరం లేనప్పుడు ఇక లోకంలో భయమే లేదన్నమాట"

"అవును భయమన్నది లేదు. అసలు భయమన్నది పరాయివ్యక్తి వల్ల కలుగుతుంది. వేరొకవ్యక్తి అంటూ ఎవరూ లేనప్పుడు భయమెక్కడనుంచి వస్తుంది? ఈ భయమన్నది మనస్సు చేసే గారడీయే. ఆత్మ భయాన్నెరుగదు. అట్లాగే దుఃఖంగాని, బాధగాని లేవు. అవికూడా మనస్సుకి సంబంధించినవే. మనస్సు అహానికి ఒక సాధనం"

"అంటే నన్నెవరైనా గాయపరిస్తే నాకు బాధకలుగదా?"

'అవును నీ శరీరం నుండి నీ ఆత్మను వేరుగా చూడగలిగితే అది సాధ్యం. నీ చైతన్యాన్ని, నీ ఆత్మనీ, నీ మెదడునుండీ దాని చేష్టలనుండీ ఉపసంహరిస్తే బాధతో సహా అన్ని రకాల అనుభూతులూ సమసిపోతాయి. అటువంటి ఉపసంహారం ధ్యానం వల్లా, యోగంవల్లా సాధ్యం. ఇటువంటి దాన్ని చిన్న ఎత్తున మనం మామూలుగా చూస్తూనే ఉంటాం. "నాకు ఈ గాయమెప్పుడు తగిలిందో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri
తెలియదు, కాని ఇప్పుడు మాత్రం ఆ మచ్చకనబడుతోంది" అని తరచూ అంటూంటాం."

"అయితే సుఖం కూడా మిథ్యేనా?"

"తప్పకుండాను. నీ మనస్సుని జోడించటం వల్లనే ఏదైనా సుఖంగా తోస్తుంది. ఒకసారి మనస్సుని అవతలపెట్టేసి, ఈ సుఖదాయకమైన దాన్ని అనుభవించటానికి ప్రయత్నించు. ఆ సుఖానుభూతి కలుగదు. భౌతికమూ, ఇంద్రియపరమూ అయిన ఏ సుఖమైనా అంతే. లైంగిక సుఖమూ అంతే, అప్పుడు స్త్రీ వక్షోజాలు కేవలం క్రొవ్వు ముద్దల వలె కనబడుతాయి. అంతకు మించి ఇంకేమీ కాదు. మనసు ఒక రకమైన భావనకు లోనై, స్పర్శ కలిగినప్పుడే ఆ సుఖానుభూతి కలుగుతుంది. దీని అర్థమేమిటంటే నీ అహానికి సంతోషాన్నో విచారాన్నో కలిగించే పదార్థం తటస్థించినప్పుడు, ఆ అహం నీకు చెప్తుంది.దానిని పొందమనో, దూరంగా ఉంచమనో. కాని ఒక్కక్షణం ఆగి, ఉద్రేకం కలిగించే దానిని వాస్తవ దృష్టితో చూస్తే నీలో ఏమార్పూ రాదు. దీనిని గ్రహించటానికి నీవు పెద్ద తత్త్వవేత్తవిగాని, ఋషివి గాని కానక్కరలేదు."

"పూర్వజన్మలంటూ ఉన్నట్లు ఎట్లా తెలుస్తుంది?"

"ప్రతిపనికీ అనుగుణమైన ప్రతిఫలముంటుంది. భౌతికమైనా సరే, మానసికమైనా సరే. ఈ సూత్రానికి ఎవ్వరూ ఆక్షేపణ చెప్పలేరు. చనిపోయేటప్పుడు ఆత్మకు అనేక వాసనలంటుతాయి. ఉత్తరజన్మలో ఆ మనిషి సజ్జనుడుగానో, దుష్టునిగానో, పండితునిగానో, మూఢునిగానో ఎట్లా పుట్టతాడో నన్న విషయం, వాటి బట్టే నిర్ణయమవుతుంది. విశ్వస్మృతి నుండి ఏదీ తుడిచి పెట్టుకుపోదు. మనుష్యులలో కనబడే తారతమ్యాలకు వేరే సమాధానం లేదు. కొందరిని ప్రతిభావంతులంటాము ఆ బిడ్డకి ప్రతిభ ఎక్కడ నుండి వచ్చింది ? ఎలాంటి జ్ఞానియైనా, తన జ్ఞానసంపద వల్ల కర్మఫలితాన్ని కొంతమేరకే అధిగమించ గలుతాడు. కర్మ ఫలాన్ని పూర్తిగా తప్పించుకోవడం అసాధ్యం".

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"పరబ్రహ్మను తెలుసుకోవటానికి, కుటుంబాన్ని త్యజించాలా ?"

"ఏ మాత్రమూ అవసరం లేదు. మమతాదూరుడవటం గృహస్థుకు కష్టమే, కాని ఆత్మతత్త్వవిచారం చేసుకోటానికి అతడూ, సన్యాసి వలే అర్హుడే. నీ మనస్సుని ఎట్లా ఉపయోగించుకుంటున్నావన్నదే కీలకమైన విషయం. ఇద్దరిమిత్రుల గురించి ఒక కథ ఉంది వినండి. ఆ ఇద్దరిలోఒకడు భక్తుడు, బ్రాహ్మణుడు. ప్రతిగోజూ ఆలయానికి వెళ్తూంటాడు. రెండవవాడు, వైశ్యుడు. అతడు వేశ్యావాటికకు క్రమం తప్పకుండా వెళ్తూంటాడు. ఈ రెండవ వాడు ఎప్పుడూ దేవాలయంలో ఉన్న తన మిత్రుని గురించి ఆలోచిస్తూంటే, మొదటివాడు వేశ్యవద్ద కులాసాగా కాలం గడుపుతున్నతన మిత్రుని గురించి ఆలోచించేవాడు. చనిపోయిన తరువాత, బ్రాహ్మణుడు నరకానికి, రెండవవాడు స్వర్గానికి పోయారు! మనస్సు మనతో ఆటలాడుతుంది. అందువల్ల జాగ్రత్తగా ఉండాలి. దాని అవసరం కొంత వరకే . చితికి బాగా నిప్పు పాకడానికి వాడుకునే వెదురు బద్దలాగా కొంత మేరకే దానిని వాడుకోవాలి. ఆత్మతత్త్వాన్ని తెలుసుకోవాలంటే దానిని ధ్వంసం చేయాలి."

"సమాజంలో సన్యాసుల స్థానమేమిటి? వారు సమాజానికి బరువుకాదా?"

"ఏ మాత్రం కాదు, అసలు, వారి అవసరాలు చాలా స్వల్పం. రెండవది వారి బోధనల వల్ల సామాజికులకు మంచి నడవడి అలవడుతుంది. వారి జీవితాలపై మంచి ప్రభావముంటుంది. వారి ఉనికే, చికాకైన మనస్సులకు, సేద తీర్చే ఔషధం వంటిది."

"యోగులకు, సిద్ధులు సమకూడుతాయంటారు, నిజమేనా"

"నిజమే. అద్భుతమైన పనులు చేయటం జన్మతః గాని, కొన్ని మాదకద్రవ్యాల వల్లగాని, ఇంద్రజాలం వల్ల గాని, ధ్యానం వల్ల గాని సాధ్యమే. కాని ఆత్మసాక్షాత్కారాన్ని పొందగోరే వాడు వాటికి దూరంగా ఉంటాడు. దీనికి కారణమిది. ఆ శక్తులు అహాన్ని ఇంకా పటిష్టం చేయడమే. అందువల్ల వాటి బోలికి పోడు. ఈ అద్భుతకార్యాలు చేస్తూండే వారు తాము అటువంటి పనులను చేస్తున్నట్లు చెప్పుకోరు. అవి అతిసహజమైన పనులు. వారు సామాన్యుల కంటే, భిన్నమైన నియమాలకు వశులు కావటం వల్ల. మనస్సుని స్వాధీన పరచుకున్న వారికి ఏ పదార్థమైనా కైవశమే. కాని నిజమైన యోగికి వాటితో ప్రయోజనం లేదు"

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"మాదకద్రవ్యాలకు గల ప్రభావమేమిటి? అద్భుతకార్యాలను చేయడానికి వాటిని ఉపయోగించరాదా?"

"నేనిదివరకే చెప్పాను కదా. ఈ అద్భుతకార్యాలు 'అహం' వల్ల ప్రేరేపింపబడేవి, ఆత్మతత్త్వాన్ని తెలుసుకోవటానికి అడ్డుపడేవనీనూ. అందువల్ల వాటిని వర్జించాలి. ఈ మాదక ద్రవ్యాల వల్ల ఆలోచనా సరళి అస్తవ్యస్తమవుతుంది. అంతే కాదు, అవి చైతన్యాన్ని మరి కొంత మరుగు పరుస్తాయి. ఉన్నకాస్త చైతన్యాన్నీ మత్తు మందులో ముంచేసుకొవటమెందుకు?"

మా బృందంలో చేరిన ఒక కొత్త శిష్యుడు కొంత జంకుతూనే ఆచార్యుని ఇట్లా అడిగాడు "అయ్యా ! నన్ను కొంత కాలంగా వేధిస్తున్న ఒక విషయాన్ని అడగాలను కొంటున్నాను. అడగనా?"

"తప్పకుండా, నాయనా! ఇక్కడ దాచవలసినదేమీ లేదు. మనము మన అజ్ఞానాన్ని పాగొట్టుగోవడానికే ప్రయత్నిస్తున్నాం ఇప్పుడు" అన్నారు ఆచార్యులవారు.

"భౌతిక వాంఛలన్నిటిలోకీ బలీయమైన కామవాంఛని తప్పించు కోవడమెట్లా? ఆహారావసరము, కామవాంఛ, నిద్ర– మనిషితో సహా అన్ని జీవులకు ప్రత్యేకమైన లక్షణాలంటారు కదా!"

"మనమిదివరకే చెప్పుకున్నాంకదా– ఏ కోరికైనా కలగటానికి కారణ మొక్కటే. అదేమిటంటే, నిజానికి అన్నీ పరబ్రహ్మస్వరూపాలే అయినా తరతమ భేదముందనుకోవడం. పరబ్రహ్మ ఒక్కటే– లింగ బేధమంటూ ఏమీ లేదు. రెండవ వ్యక్తి అంటూ లేనప్పుడు, కామవాంఛెల్లా కలుగుతుంది? పైగా నీ శరీరంలో తాదాత్మం చెందకూడదెప్పుడూ-- ఆపరబ్రహ్మ స్వరూపులవవటం వల్లనే ఆందరినీ ప్రేమించాలి!"

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"విశ్వమంతా ఒకే శుద్ధచైతన్యమై, అవిభాజ్యమైనదయితే ఇంత భిన్నత్వంతో వస్తు జాలమేల సృష్టింపబడింది?

"ఆ పరబ్రహ్మం యొక్క లీల ఇది. ప్రయోజనమున్నా లేకపోయినా మనం అనేక వినోదాలు కల్పించుకున్నట్టే ఇదేను".

"గురువర్యా, ధ్యానం వల్ల ఆత్మతత్వం తెలిసికో గలుగుతామని సెలవిచ్చారు ఇందాక. దాని నైజమేమిటో మాకు తెలియజేస్తారా?"

"అసలు, ధ్యానమంటే శుద్ధచైతన్యంలో లీనమవటం, కాని మామూలు వ్యవహారంలో ఆ లీనమవటానికి కావలసిన ప్రయత్నాన్నే ధ్యానమంటున్నాం. ఈ చైతన్యంలో లీనమవటమన్నది సుషుప్తిలో అనుభవమవుతూనే ఉంటుంది. నిత్యమూ. ఆ సుషుప్తిలో ఏమి జరుగుతోందో నీకు తెలియక పోవటమే ఇది. అటువంటి స్థితిని స్వచ్ఛందంగా సమాధిలో సాధించవచ్చు. అప్పుడు చైతన్యం పరిశుద్ధమైన స్థితిలో ఉంటుంది."

ఆనాటి సమావేశం పూర్తయే ముందు నేనొక ప్రశ్నవేశాను "ఒక మానవాతీత చైతన్యమున్నదనీ, అదే మన జీవితగతిని నిర్ణయిస్తుందనీ, దానిని సాక్షాత్కరించుకోవటమే జీవిత లక్ష్యమనీ అనుకోవటం కేవలం భ్రాంతి కాదని ఎట్లా గ్రహించటం?"

ఆచార్యులవారి చిరునవ్వులో ఎంతో సహనం కనబడింది. "ఈ ప్రపంచమూ, అందులోని బాధలూ, పరీక్షలూ నిజమేననుకోవటం కేవలం భ్రాంతి కాదని నీకెట్లా తెలుసు? అసలు భ్రాంతి ఏమిటి? నీవే ఆత్మవవటమా? సుషుప్తిలో మటుమాయమైపోయే ఇంద్రియాలా? లేక, విశ్వంలో ఉండే చైతన్యమే నీలోనూ ఉండటమా? శుద్ధచైతన్యమే మన నిజస్వరూపమని గ్రహించటం అంత కష్టమా? కోరికలనీ, కార్యాలనీ అప్పుడప్పుడు వ్యతిరేకించే అంతరాత్మ అంటూ ఉందంటారే ఏమిటది? పునర్జన్మ వృత్తాంతం వల్లా, అలౌకిక సంఘటనలవల్లా మన జీవితాలకి గోచరం కాని ఇంకొక పరిమాణం ఉందని స్పష్టంగా తెలియటం లేదా? దీని గురించే తపస్వులు, యోగులు కనుగొన్నారు. వేదాలలో, ఇతర శ్రుతులలో, వాటినే మనకి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri
దయచేశారు. పారమార్థికమైన ప్రయోగాల వివరణలే వేదాలు. అవివల్లనే అవి ప్రామాణికమయాయి. మనలో నిద్రాణమైన శక్తులను వివరిస్తాయవి. యోగీశ్వరులూ తాపసులూ కేవలం భ్రాంతులని అనలేవు కదా పద్మపాదా" అన్నారు.

"గురువర్యా! నా ప్రశ్న అసందర్భంగా తోస్తే మన్నించండి. తమనోట సాధికారంగా వెలువడితేనే నా పారమార్థిక భావన పటిష్ఠమవుతుందని ఆ ప్రశ్న వేశాను. చింతననుండి ధారణకూ, అక్కడినుండి సమాధికీ వెళ్తూంటే ఆత్మ శక్తి వృద్ధి అవుతూంటుందని నా పరిమితమైన అనుభవం వల్లనే నాకు తెలిసింది. అంతేకాదు కేవలం భౌతికవాదం ప్రతిపాదించే చార్వాకుల సిద్ధాంతాలకు సాధికారమైన మీ ఖండన నాతోటి శిష్యులకు ఉపయోగిస్తుందని కూడ ఆ ప్రశ్న వేశాను."

"నువ్వన్నట్లు చార్వాకులు మతం తప్పుత్రోవన పడింది. వాళ్ళ అవివేకాన్ని అతి తేలికగా పసిగట్టవచ్చు. చార్వాకుడు కోరినదల్లా ఒక్కటే. అది, శ్రమ అంటూ లేని సుఖమయమైన జీవితం. అది ఎంతో స్వార్థపూరితమూ, ఆచరణీయమూ కాని మతం. ఈ రకమైన భోగ ప్రియత్వంలో ఉన్న చిక్కేమిటంటే కేవలం భౌతికంగా కూడా అది ఎల్లప్పుడూ పనిచేయదు. ఎల్లప్పుడూ సంతోషంగా ఉండగలమన్న నమ్మకం ఏమిటి? చావు మాటేమిటి? భౌతికవాదులూ ఎదుర్కోవాలి కదా చావుని? దాన్ని ఉపేక్ష చేస్తారా? లేదని కళ్లు మూసుకుంటారా? వారి దృష్టిలో ఉన్నదల్లా దేహమే. అది కూడ అంతమయేముందు వ్యాధికి గురి అవుతుంది కదా. అటువంటప్పుడు సంతోషంగా ఎట్లా ఉండగలుగుతారు? పైగా అటువంటి సిద్ధాంతం ఏ రకమైన సమాజాన్ని నెలకొల్పుతుంది? ఒకడి సుఖానికీ, వేరొకని సుఖానికీ ఘర్షణ రావచ్చుకదా? అంతేకాక,ఎవరో ఒకరు పని అంటూ చేయాలి కదా? ఈ ప్రశ్నలకి సమాధానమేమిటి? ఆత్మ లేదని వారంటే దాని స్థానంలో మరొక దానిని ప్రతిపాదించాలి కదా. అటువంటి దేమీ చేయలేదు వాళ్ళు. అసలు దాని గురించే వాళ్లు ఆలోచించలేదు. చార్వాకుని భౌతికవాదం స్వార్థంతో, బోళాతనంతో కూడుకున్నదే తప్ప మరేమీ కాదు. గంభీరుడెవ్వడూ దాని వంక కన్నెత్తి చూడడు."

సాయం సమయమయింది, అనుష్ఠాన నిర్వహణకు, ఆ సుదీర్ఘమైన సమావేశం నుండి, అయిష్టంగానే లేవవలసి వచ్చింది.

* * *

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విలక్షణతకిది అంతమా – లేక ఆరంభమా?

సామాన్య మానవులకసాధ్యమయ్యే అన్ని రంగాలలోను ఉన్నతశిఖరాలను ఆచార్యులవారధిరోహించారు. వారి బాల్యం అద్భుతావహం. బ్రహ్మచారిగా వేదోక్తకర్మలను క్రమం తప్పకుండా ఆచరించారు. ఎనిమిదవ యేటనే సన్న్యాసాన్ని స్వీకరించారు. ప్రధానమైన అద్వైత గ్రంథాలన్నిటిపైనా భాష్యాలు వ్రాశారు, దేశాటనం పలుమార్లు చేశారు, ప్రత్యర్థుల నోడించారు, అద్వైత సిద్ధాంతాన్ని ప్రతిష్ఠించారు. సర్వజ్ఞతను సూచించే సింహాసనాన్ని అధిరోహించటం వారి అతి నూతన విజయం. దానిని కూడా మా ప్రోద్బలంమీద. తమ సిద్ధాంతాల నిరూపణకే తప్ప తమ గొప్పతనాన్ని చాటుకోవటానికి కాక చేశారు.

కాశ్మీరుని విడచి దక్షిణ ముఖంగా ప్రయాణం చేద్దామన్నారు ఆచార్యుల వారు. కొందరి శిష్యులను శృంగేరి వైపు వెళ్లమన్నారు. నేనూ, మరికొందరూ ఆయన వెంట బదరికి వెళ్లాలన్నారు. బదరిలో తన ప్రవచనాలను కోరిన వారందరికీ వినిపించారు. ఆధ్యాత్మికంగా అటు గృహస్థుకూ ఇటు సన్న్యాసికీ అవి ఎంతో తృప్తి నిచ్చాయి. అందరికీ అన్ని వేళలా అందుబాటులో ఉండేవారు. వారి సహనమూ, మర్యాదా, కరుణా – అపారములు. ఎల్లవేళలా బోధనలోనో, ధ్యానంలోనో గడిపేవారు. పరమ సంతుష్టులై యుండేవారు. వారింకేమీ కోరలేదు. వారికి కీర్తికాంక్ష లేనేలేదు. వారి ప్రతిభ ననుసరించి యశస్సు తానంతటతానే వచ్చింది. తనలోనూ, ఇతరులలోనూ గల పరమాత్మను ప్రతివ్యక్తీ దర్శించేట్టు చేయటమే ఆయన లక్ష్యమూ అభిమతమూను. వారికేమాత్రమూ మమకారం లేదు, సంచలనం లేదు. దేనికీ ఉప్పొంగిపోయేవారు కారు, కృంగిపోయేవారూ కాదు. ఉష్ణంగాని, శీతలంగాని వారికి పట్టేవి గావు. జగమంతా ఛాయాసదృశమే వారికి. కాని వారు మమ్మల్నందరినీ అతి కోమలంగా తల్లి వలె, ఎట్లా ప్రేమించగలిగేవారో నాకెప్పుడూ ఆశ్చర్యం కొల్పేది. ఆయన ఒకే సమయంలో రెండు తలాల చైతన్యంలో ఉండేవారేమో. ముప్పై రెండు సంవత్సరాల ప్రాయానికే ప్రపంచంలో కెల్లా అతి పరిపక్వమైన మహనీయుడాయన.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మేము బదరీనాథ్‌లో స్థిరపడకపూర్వమే గురువుగారు కేదార్‌నాథ్ కు పయనమవాలని సూచించారు. అక్కడికి కేదార్‌నాథ్ ఎక్కువ దూరం కాదు. పరమశివునికి అంకితమైన ఆ ప్రదేశం హిమాలయాల పాదాల చెంత నుంటుంది. అతి రమణీయమైనది. ఎక్కువగా వస్త్రధారణ ఉండని సన్న్యాసులకు అక్కడి చలి దుర్భరం. దీనిని చూచి ఆచార్యుల వారు శివుని పాదాలమధ్య శిరస్సు నుంచి ప్రార్థించారు – అందరి బాధా తీర్చటానికి వేడి ఊటజలం వచ్చిందక్కడ వెంటనే. ఈ నాటికీ హిమాలయాల చలిబారినుండి యాత్రీకులను కాపాడటానికి ఆ వేడి ఊట నీరు వస్తూనే ఉంది. మా అందరి అవసరాలను అతి సూక్ష్మంగా గమనిస్తూండే మా గురువుగారు ప్రతిగా ఏమీ కోరేవారు కాదు. వారికేదైనా సేవ మేము చేయటం మా తృప్తికోసమే గాని వారడిగారని కాదు.

మేము కేదార్‌నాథ్ చేరిన మూడవదినాన మమ్మల్నందరినీ సమావేశపరచారు గురువుగారు. ఆయన ముఖం అలౌకికమైన శోభతో వెలిగిపోయింది. ఎంతో ఆప్యాయతతో, వారిట్లా అన్నారు. "నాయనలారా, నేను మీకొక విషయాన్ని చెప్పదలచుకొన్నాను, శ్రద్ధగా వినండి. నేను చెప్పబోయే దాని గురించి మీరేమీ చకితులవకండి. మనమంతా కలసి ఇన్నేళ్లూ చాలా పనులను సాధించాం. కలసి ప్రయాణాలు చేశాం. దేశ కాల ఆచారాలను శ్రద్ధగా పాటించాం. ప్రజలు తప్పు దారిన పోతున్నప్పుడు వారిని సరిదిద్దడానికి పాటుపడ్డాం. మనమంతా కలసి ఎన్నో ఉపద్రవాలను, కష్టాలను ఎదుర్కొన్నాం. కలసి చదువుకొన్నాం. జగమంతటి వెనుకా ఉన్న ఏకతను కనుగొన్నాం. లోకం మిథ్య అనీ, బ్రహ్మమే సత్యమని, మన అందరిలో ఉన్న ఆత్మ ఆ బ్రహ్మమేననీ మనందరికీ ధృడంగా తెలిసింది. మన పరిజ్ఞానం యొక్క సారాంశమిదే. మన జీవితలక్ష్యం కూడ ఈ సాక్షాత్కారమే. అయినా, మనం మానవమాత్రులం కాబట్టి మనకీ కొన్ని బలహీనతలున్నాయని నాకు తెలుసు. మన విజ్ఞానాన్నంతా ఆచరణలో పెట్టం, అసలు సత్యాన్నే మరచిపోతూంటాం. మనం చేసుకొన్న సుదీర్ఘమైన చర్చలవల్ల ఈ అవరోధాన్ని మీరు అధిగమించగలుగుతారని నేను నమ్ముతున్నాను. ఈ అవరోధం, అవిద్య వల్ల సంభవించేదే. దానికి విరుగుడు, జ్ఞానమే. మీరు ఇప్పుడు ముఖ్యంగా జ్ఞాపకముంచుకోవలసిన అజ్ఞానం, దేహం శాశ్వతమన్న భావాన్ని. మహాభారతంలో ధర్మరాజుని యక్షుడు అడిగి ప్రశ్నజ్ఞాపకముంది కదూ "ప్రపంచంలో కెల్లా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri
వింతయైనదేమిటి" దానికి ధర్మరాజు సమాధానమిది "పుట్టిన ప్రతిదానికీ ఎప్పుడో ఒకప్పుడు చావు ఉన్నదని ప్రతివానికీ తెలుసు, తన చుట్టూ మనుష్యులు ప్రతిరోజూ చనిపోవటం చూస్తూనే ఉంటాడు కాని తాను మాత్రం శాశ్వతుణ్ణను కొంటాడు.'

ఆయన దేనిగురించి మాట్లాడబోతున్నారో మాకు అర్థమవలేదు. ఇంతలోనే పిడుగువంటి వార్త చెప్పారు. "మీరు సముపార్జించిన విద్యను మీ అంతట మీరే నలుగురికీ తెలియజెప్పండి. నేను నేర్చినదంతా మీకు చెప్పాను. అయినా, చెప్పటానికేముంది? మీకు తెలుసు, అంతే. చైతన్యం విషయంలో "చేయట" మంటూ ఏమీ లేదు, కేవలం 'ఉండటమే' పరమ శివుడు, వ్యాసమహర్షి నాకు చెప్పిన పనిని నేను చేశాను. ఈ దేహంతో నాకిక నిమిత్తం లేదు. ఈ నాటి సంధ్యాసమయానికి ఈ దేహం మీకిక ఉండబోదు."

ఈ వార్త మాలో ఇంకేప్పటికి పూర్తిగా మౌనం నెలకొన్నది. గురువుగారు లేని రోజులు వస్తాయని మేము ఎప్పుడూ అనుకోలేదు. వేదాంతులమే అయినా మా దుఃఖానికి అవధులు లేకపోయాయి. మాకు ఉపశమనమే లేకపోయింది. మమ్మల్ని విడిచివెళ్లవద్దని వారిని ఎంతగానో వేడుకొన్నాం.

తలచినంతనే దేవుళ్లనూ దేవతలనూ రప్పించగలరాయన. నర్మదానదిని నిరోధించారాయన. ఆ బ్రహ్మజ్ఞానికి అసాధ్యమైనదంటూ ఏదీ లేదు.

మళ్ళీ చిరునవ్వుతో ఆయన "మీ వాదన అంతా వింతగా ఉంది. బ్రహ్మజ్ఞాని, పంచభూతాత్మకమూ, అశాశ్వతమూ అయిన దేహం గురించి చింతిస్తాడా? నా శరీరం రాలిపోయే సమయం వచ్చింది. అయినా, నేనెక్కడికి పోతున్నాను? మీతో బాటే ఉంటానెప్పుడూ – మీలో ఉంటాను, మీ చుట్టూ ఉంటాను. నేను లేని సమయం లేదు, ఉండబోదు. శరీరమనే భ్రమ మాత్రముండదు. ఇప్పుడింకా అడగవలసినదమైనా ఉందా?" అన్నారు.

ఆయనతో మాట్లాడే శక్తి మాకు లేకపోయింది. గద్గదమైన స్వరంతో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri
మాలో ఎవరో అడిగారు. మీరు ఆత్మ, పరమాత్మ అనవసరమనుకుంటే ఎలా? అన్నిటి సరియైన జ్ఞానమేమిటో సెలవీయండి!". గురువుగారు తన ఎనిమిదవయేట గోవిందపాదుల వారి ప్రశ్నకు తాను సమాధనంగా చెప్పిన శ్లోకాలను గుర్తుచేశారు. ఆ ప్రశ్న "ఎవరు నాయనా నీవు" అని. అద్వైత సత్యాన్ని గ్రహించటానికి ఒకే ఒక మార్గమేమిటంటే, అసత్యాలన్నింటినీ తిరస్కరించటం. అశాశ్వతమైన ప్రతిదాన్నీ తిరస్కరిస్తూంటే చివరికి మిగిలేది శాశ్వతమైన సత్యమొక్కటే. ప్రతి అద్వైతీ తన ఆధ్యాత్మిక సాధనలో ఇది గుర్తుంచుకోవాలి. మరికొంచెం సేపు ఆగి, సాలోచనగా గురువుగారన్నారు, "మనం గ్రహించటానికి ప్రయత్నించిన సత్యమూ, మనం వివిధ దేవాలయాలలో నిర్వహించాలని చెప్పిన పూజలూ, కాలక్రమేణా ఆదరణ లేక శిథిలమయిపోయే ప్రమాదముంది. అట్లాకాకుండా చేయటానికి నిర్దిష్టమైన కట్టుబాట్లూ, ఏర్పాట్లూ చేయాలి. పైగా, అంతా ఒకే ఒకచోట ఉండి, ఇంత విశాలమైన దేశపు ప్రజల ఆధ్యాత్మికాభివృద్ధికి కృషిచేయటం కష్టం. అందువల్ల, దేశంనాలుగుమూలలా నాలుగు మఠాలని ఏర్పర్చి, నలుగురు ఆచార్యుల ఆధ్వర్యంలో ఆయా ప్రాంతాల ప్రజల యోగక్షేమాలకి కృషి చేయాలి. తత్త్వంకన్నా, ధర్మంకన్నా ముందు భౌతికమైన రక్షణ అవసరమెవరికైనా ఇది జ్ఞాపకముంచుకోండి. కాబట్టి ఈ నాలుగు ఆచార్యులూ దేశంలోని ఎంతటి చిన్నరైతన్నా సంతోషంగా ఉండేట్టు చూడాలి. ఈపేదప్రజల పక్షాన వారు రాజులతో సామంతులతో మాట్లాడాలి. అది జరిగినప్పుడే ఉన్నతమైన ఆదర్శాల జోలికి పోగలుగుతారు.

"ఈ దేహం హేయమైనదని నేను ఎన్నోసార్లు అన్నాను. కాని మనం భౌతికపరిధులను దాటనంతవరకూ మనకు గల సాధనం ఇదే. అందువల్ల దానిని పరిరక్షించుకోవాలి. శారీరక అవసరాలు తీరనంతవరకూ ఏ వేదాంత ప్రసంగాలూ పనికిరావు. అంటే చమత్కారమేమిటంటే, ఈ శరీరం ద్వారానే పనిచేసికుంటూ, శరీరాన్ని ఉపేక్షచేయాలి. ఆత్మతత్త్వాన్ని గ్రహించటానికి మనస్సునుపయోగించి, దానినే విస్మరించాలి. మీరు సకుటుంబంగా ఉంటూనే, అది ఒక భ్రమ అని గుర్తించాలి. పునర్జన్మ అంటూ లేనంతవరకూ, ధర్మబద్ధమైన సంతతిని పొందటానికి గార్హస్థ్యమే సాధనం. గృహస్థులలో కొందరు మహాత్ములవుతారు. సమాజం సవ్యంగా కొనసాగటానికి దానికి కొన్ని అంతర్గతమైన నియమాలున్నాయి. అందరూ సన్న్యసుకాలేరు కానవసరమూ లేదు. తనలోని పశుత్వాన్ని అదుపులో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉంచి, మానవత్వాన్ని పెంచితే మనిషి తన నిజతత్వాన్ని గ్రహించగలుగుతాడు. అప్పుడే ప్రపంచం జీవన్ముక్తులతో నిండిపోతుంది. అటువంటి చింతనా వ్యాసంగంతో ఈ మానవాళి ప్రగతి నిండిపోవాలి. ప్రతి స్త్రీ, పురుషుడూ, బాలుడూ ఆధ్యాత్మిక విషయాలలో స్వేచ్ఛగా ఆలోచించాలి. నీ దృక్పథాన్ని ఎవరిపై నా రుద్దకూడదు. ఒకే ఒక సత్యాన్ని పలువురు పలువిధాల గ్రహిస్తారు, దీనిని గుర్తుంచుకోండి."

ఆయన సూచించిన మఠాల స్థాపన విషయంలో వారి ఉద్దేశమేమిటో వివరంగా చెప్పమని అడిగాను. వారిట్లా అన్నారు" ఇది నా సూచన మాత్రమే. దీనిని మీరు మీ యిష్టం వచ్చినట్లు మార్పు చేసుకోవచ్చు. పారమార్థిక విజ్ఞాన కేంద్రాలను నాలుగుచోట్ల నెలకొల్పవచ్చు. తూర్పున పూరిలో, దక్షిణాన శృంగేరిలో, పశ్చిమాన ద్వారకలో, ఉత్తరాన జ్యోతిర్ధంలోను, ఇంకొక సూచనకూడా చేస్తున్నాను. నీవూ, సురేశ్వరుడూ, హస్తామలకుడూ, తోటకుడూ ఈ పీఠాలకు మొదటి అధిపతులుగా వ్యవహరించవచ్చు" మేమింకా ఏమైనా అంటేమేమోనని మా వైపు చూశారు. మేమేమీ అనలేక పోయాం. జరుగుతున్నదేమిటో గ్రహించటం ఇంకా మావల్ల కావటంలేదు. ఆయా మఠాలను ఎట్లా నిర్వహించాలో సుధన్వభూపాలునకు చెప్పి వ్రాయించారు. ఈ నిబంధనావళి కల గ్రంథంపేరు "మహానుశాసనం"

ఒక బిల్వవృక్షాన్ని ఆనుకొని, అర్ధనిమీలిత నేత్రాలతో గురువుగారు విశ్రమించారు. మెల్లగా, మళ్లీ మాట్లాడారు. "నేనింక చెప్పవలసిందేమీ లేదు. నాకు మీరెంతో సేవచేశారు, మీ అందరికీ కృతజ్ఞత. నా ప్రాణాలని రెండుసార్లు కాపాడాడు పద్మపాదుడు. నా బట్టలను ఉతికి, నా నిత్యకృత్యాలకు కావలసిన ఏర్పాట్లు చేసి, నా ప్రతిచిన్న కోరికనూ, ఆజ్ఞగా శిరసావహించాడు తోటకుడు. ఇన్నేళ్లూ ప్రతి ఒక్కరూ అనేక విధాల నాకు సహాయపడ్డారు. మీరంతా నిరంతరం బ్రహ్మానంద భరితులగుదురుకాక".

మాపట్ల వారు కృతజ్ఞత తెల్పటాన్ని నేను భరించలేకపోయాను. కన్నీరు కార్చాను. వారు స్వయంగా చేసికోలేనిదేదీ మేమెవ్వరమూ వారికి చేయలేదు. ఆయన మాకు చేసిన మహోపకారం మాటేమిటి? ఆయన అపారకరుణా కటాక్షాలే లేకపోతే తోటకుడెక్కడుండేవాడు, నేనెక్కడ ఉండేవాడిని? వారికి మేమెట్లా కృతజ్ఞత తెల్పుకోగలం?

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రత్యేకించి ఎవ్వరివైపూ చూడకుండానే గురువుగారన్నారు "భగవంతుడా! మూడురకాల నా తప్పిదాలను మన్నించుస్వామీ. నీవు సర్వాంతర్యామివని ఎరుగుదును. అయినా అనేక దేవాలయాలకు యాత్రలు చేశాను. నీవు మనస్సుకి అతీతుడవని ఎరుగుదును, అయినా మనస్సుతోనే నిన్ను ధ్యానించాను. నీవు వాగతీతుడవని ఎరుగుదును, అయినా నిన్ను ప్రస్తుతిస్తూ స్తోత్రాలు కూర్చాను. నీవూ నేనూ ఒకటే అయినప్పుడు ఇటువంటి పనులు నేనెలా చేయగలిగానో రెంటికీ భేదం లేదు. ఉన్నదల్లా ఒక్కటే, ద్వితీయమంటూ ఏమీలేదు".

పశ్చిమాకాశాన భానుడు క్రుంగుతున్నాడు. ఆవైపు తదేకంగా చూచి ఆచార్యులవారు ఉత్సాహంతో అన్నారు, "అందరం కలిసి ఓంకార నాదం చేద్దాం. ఆ తరువాత నిత్యసత్యాలను పలుకుదాం.

ఓం ప్రజ్ఞానాం బ్రహ్మ !
ఓం అయమాత్మా బ్రహ్మ!
ఓం తత్త్వమసి !
ఓం అహం బ్రహ్మాస్మి !

మేము ఆ ఆఖరి పదాలను ఉచ్చరిస్తూండగా ఆచార్యులవారి ముఖం తేజోవంతమయింది. తన గంభీరస్వరంతో మాతో శ్రుతి కల్పారు. "అహం బ్రహ్మాస్మి! అహం బ్రహ్మాస్మి! అహం బ్రహ్మాస్మి" ఈ బృందగానం పరాకాష్ట నందుకొంటూండగా ఒక కాంతిపుంజం వెలిసింది. అందరికీ అలౌకికమైన ఆనందంలో తన్మయత్వం కలిగింది. మేము తేరుకొనేప్పటికి అక్కడ బిల్వవృక్షం మిగిలింది. జ్యోతి అదృశ్యమైంది!

* * *

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చివరిమాట

8629

వారి పన్నెండవయేట ఆచార్యుల వారిని కలిసికొన్నాను. వారితో రెండు దశాబ్దాలు గడిపాను.

వారు లేని ఈ జీవితం రసవిహీనం. ఎవరిపైనా, దేనిపైనా మమత ఉండరాని ఎరుగుదును. కాని, వారినెలా విస్మరించగలను ?

ఆయన పలికారు. ఆ పలుకే దైవం. ఆయనే ఆ పలుకు. ఆ పలుకే మౌనం.

ఆచార్యుల వారు మౌనం వహించారు.

ఆచార్యునకు మంగళం!

* * *

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



NATION

Forwarded free of cost, and with the compliments of the Department of Education, Government of India New Delhi.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శంకరాచార్యుల వారి జీవితకథను ఒక కొత్తవిధంగా చెప్పే పుస్తకం.

భగవత్పాదుల మొదటి శిష్యుడు పద్మపాదుడు. గురువుగారి జీవిత విశేషాలనీ, ప్రవచనాలనీ మనముందుంచుతాడు ఇక్కడ.

శంకరాచార్యుల వారి బోధనలకు, వారి జీవిత వృత్తాంతాన్ని జోడిస్తూ ఒక నవల వలె సాగిపోయే పుస్తకం.

ఒక తత్త్వవేత్త యొక్క జీవితం కూడా ఎంత ఆసక్తిదాయకంగా ఉంటుందో చూపే పుస్తకం.

Forwarded free of cost, and with the compliments of the Department of Education, Government of India New Delhi.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar